© THE LARGEST CIRCULATED TELUGU WEEKLY

ESTABLISHED 1984

ఈవారం కథ

₹20
2.11.2018

చోళ శింగారిలు



GRT
JEWELLERS
Since 1964

స్వర్ణ దీపావళి

బంగారానికి వెండి ఉచితం*



ఈ దీపావళి ఉత్సవాలకు కొన్ని కొత్త కాంతులని చేర్చండి.

కాంతులు చిందించే ఆఫర్లు	
మీరు కొన్న బంగారానికి సమాన బరువున్న వెండిని పూర్తిగా ఉచితంగా పొందగలరు.	ప్రతీ 1 (ఒక్క) కేరట్ డైమెండ్స్ పై 25 గ్రాముల వెండిని ఉచితంగా పొందగలరు.



మైమరిపించే
వజ్రాల
నెక్లెస్ సెట్
₹4,99,900*
నెక్లెస్, రెండు గాజులు, చెవి రింగులు,
ఉంగరం ఇవన్నీ కలిపి పై ధరలో.
*నియమ నిబంధనలు వర్తిస్తాయి.

UPI
UNIFIED PAYMENTS INTERFACE
చెల్లింపులను అంగీకరిస్తాము.

*ఈ ఆఫర్ బంగారు కాసులు / నాణెములు కొనుగోలుకు వర్తించదు. వెండి వస్తువులకు VA మరియు MC వర్తిస్తాయి.
పరిమిత గడువు ఆఫర్. నిబంధనలు వర్తిస్తాయి. 7%కు తగ్గిన తరుగు (VA) గల బంగారు ఆభరణాలకు ఈ ఆఫర్ వర్తించదు.

బంగారం • వజ్రాలు • ప్లాటినం • వెండి • జెమ్‌స్టోన్స్

GUNTUR

BRODIPET
Ph: 0863-221 1515

TIRUPATHI

PRAKASAM ROAD
Ph: 0877-228 1515

VISAKHAPATNAM

SAMPATH VINAYAGA TEMPLE ROAD
Ph: 0891-253 1515

GAJUWAKA
Ph: 0891-257 1515

HYDERABAD

CHANDA NAGAR
Ph: 040-4020 1515

KUKATPALLY
Ph: 040-4025 1515

SOMAJIGUDA
Ph: 040-2333 1515

TAMIL NADU | PUDUCHERRY | KARNATAKA

Dubai | Singapore

Shop online at: www.oriana.com | mail@grtjewels.com

Butterfly®

www.butterflyindia.com

Butterfly®

పండుగ క్షణాలు



Boring వంటలకు Bye.

Butterflyku Hi...



FREE

STANDARD 5 LTR COOKER WORTH ₹1733*

SIGNATURE 2B

GLASS TOP STOVES



FREE

STANDARD 3 LTR COOKER WORTH ₹1269*

CYCLONE 3 JAR

MIXER GRINDERS



FREE

2 PCS NON-STICK SET WORTH ₹1908*

RHINO PLUS

TABLE TOP WET GRINDERS



FREE

SIGNATURE 2B GLASS TOP STOVE WORTH ₹6878*

FORTIS

ELECTRIC CHIMNEYS



FREE

STANDARD 3 LTR COOKER WORTH ₹1269*

RAGA

ELECTRIC RICE COOKERS

UPTO 35% OFF*



NON-STICK COOKWARE

ATTRACTIVE OFFERS*



PRESSURE COOKERS



SS VACUUM FLASKS

*Conditions apply. Offer valid on MRP and until stocks last.

LPG STOVES | MIXER GRINDERS | TABLE TOP WET GRINDERS | CHIMNEYS
PRESSURE COOKERS | NON-STICK COOKWARE | POWER HOBS | ELECTRIC RICE COOKERS
WATER KETTLES | HAND BLENDERS | DRY IRONS | FLASKS | AIR COOLERS | TOWER FANS

AVAILABLE AT ALL LEADING STORES
CUSTOMER CARE: **9362 01 9362**

Watch Video

Butterfly®
Good for a lifetime

Andhra Pradesh: Butterfly Gandhimathi Appliances Ltd: No. 23-16-20, Ramamandiram Street, Near Rajan Pan Shop, Satyanarayanapuram, Vijayawada-520011. **Authorised Distributors: Krishna District:** Siva Krishna: 9392231666, Rakesh: 9618877773, Kishore: 9248777067, Sri Venkateswara Enterprises: 9866450505, Sainath Agencies: 9866260606, Narayana Agencies: 9000594444, **Guntur & Prakasam:** Sagar: 7893666998, Kishore: 9396677877, A.R. Enterprises: 9396666688, Sigma Enterprises: 9440968750, Kohinoor Enterprises: 9849382480, **West Godavari:** Phani Kumar: 9032228188, Sai Ram Agencies (Governerpet): 9849613301, Sri Sai Ram Agencies: 9291758474, **East Godavari:** Srinivasarao: 9866550603, Mohana Krishna: 9550062779, D V R Enterprises: 08842323801, Sri Sai Lakshmi Enterprises: 9392443634, **Vishakapatnam:** Varaprasad: 9703709988, Srinivas Pudi: 9966097606, Srinivas Patnana: 9951618887, Geethika Enterprises: 9705527999, Vignesh Marketing Agencies: 9885095590, Goutham Enterprises: 9849582382, Sri Barfani Agencies: 9705322766, **Srikakulam & Vizianagaram:** Satish: 9010340176, Jeetendar: 9885220145, VK Enterprises(Vizag): 9866196222, Vignesh Marketing Agencies: 9885095590, Shankar Light House: 9440749815, **Nellore:** Supreme Services: 9396666688, Sri Lakshmi Narasimha Agencies: 9912123460, **Chittoor:** Amar: 9392256151, Mahesh(Chittoor): 9912227712, Venkataramana(Chittoor): 9502398598, GDS Electronics(Tirupathi): 9160932959, Lalit Marketing: 9397101014, Popular Agencies: 8019919944, Bhaskar Babu (Cuddapah): 9000886943, Mahalakshmi Steel House: 9966787590, Prakash Marketing: 9440088981. **Modern Trade & Institutional Enquiries:** Sk.A.Rassul: 9392231555.

Telangana: Butterfly Gandhimathi Appliances Ltd: No. 3-4-616/1/1, Lingampally Street Number 7, Narayanguda, Hyderabad, Telangana-500029, bmhyd@butterflyindia.com. **Authorised Distributors: Hyderabad & Secunderabad:** Amar Electricals and Appliances: 9396205060, Devguru Marketing: 9849670654, Durga Enterprises: 9246599984, Om Sakti Enterprises: 9908200155, Rama Mayur Enterprises: 9246242280, Sana Distributors: 9030722758, Sri Rama Marketing: 9849009874, Virtual Assets India Pvt. Ltd: 9246599982, **Nizamabad:** Reena Agencies: 9246537230, Tanushree Electronics: 9912801188, **Karimnagar:** Sri Lakshmi Krupa Agencies: 9248856800, Nandini Agencies: 8074921529, Sri Srinivasa Enterprises: 8886042020, **Adilabad:** Reena Agencies: 9246537230, Tanushree Electronics: 9912801188, Ladda Electronics: 9505455502, **Warangal:** Manikanta Agencies: 9246896535, **Khammam:** Sri Venkata Krishna Home Appliances: 08742228181, **Nalgonda:** Sri Venkata Krishna Home Appliances: 08742228181, **Kurnool:** Satish Traders: 9912899969, Sai Krishna Trading Company: 9441082696, **Anantapur:** Lakshmi Srinivasa Enterprises: 9490604477, **Mahabubnagar:** Reena Agencies: 9246537230, **Medak:** Reena Agencies: 9246537230, **Ranga Reddy:** Reena Agencies: 9246537230.



© THE LARGEST CIRCULATED TELUGU WEEKLY

స్వాతి వారపత్రిక

FOUNDER PROPRIETOR EDITOR : VEMURI BALARAM



పాఠక దేవుళ్ళకు నమస్కారం

ఎడిటర్

వేమూరి బలరాం

ESTABLISHED 1984 | సంపుటి 35 | 2.11.2018 | సంచిక 18

అనిల్ బిల్డింగ్స్ సూర్యారావుపేట పోస్ట్ బాక్స్ 339 విజయవాడ 520 002

for our enemies you have to be close

సీరియల్స్

పరదేశీ ప్రేమకథ	గొర్లి శ్రీనివాసరావు	22
ఉచ్చు	కె.కె.భాగ్యశ్రీ	38
డబ్బులెవరికీ ఊరికే రావు	సూర్యదేవర రామ్‌మోహనరావు	52
నానితో నిత్య	సాయిరాం ఆకుండి	64

కథలు

అపురూప దృశ్యం	గంటి రమాదేవి	14
కిరాక్‌పార్టీ (బహుమతి కథ)	తిరుమలశ్రీ	32
పాము శేషగిరిరావు	వెంకటమణి ఈశ్వర్	46
ఆదిశక్తి (బహుమతి కథ)	రవళి	58



ముఖచిత్రం నిధి అగర్వాల్

శీర్షికలు

ఒక చిన్నమాట 8 అంతా రాజకీయమే 10
బాపుబొమ్మ 11 సత్యాన్వేషణ 19 పర్సనల్ 27
ఎజెండా 27 అనిల్ 29 చందమామ రావే 30
ఫర్ U 35 సెక్స్&సైకాలజీ 36 వరఫలం 43
Whatsapp 51 నేనెవరో తెలుసా! 57
హెల్త్ బిట్స్ 61 కదిలే బొమ్మల కబుర్లు 70
చివరిరోజుల్లో...73 ఈ శీర్షిక మీదే 74

స్పెషల్ ఫీచర్స్

మీటూ ఉద్యమం ఎందుకు? ఎటువైపు? 6
స్ట్రెస్... మహిళలకు మినహాయింపు లేదు 12
మీరు ఏమి తింటున్నారు 18 షోలా సింగారాలు 20 మీ బ్రెయిన్ పవర్ ఎంత! 28
మీ పిల్లలు మంచివారు 44 స్థూలకాయమా 50
అందాల 'నిధి' 62 గుండెమంట 69

సద్వినియోగం

సత్యం దేనికీ లొంగదు. భుజబలం, అంగబలం, ఆయుధబలం, ధనబలం, బుద్ధిబలం, అధికారబలం, సత్యధర్మాలకు లొంగవలసిందే కాని, సత్యధర్మాలు దేనికీ లొంగవు. విజయం ఎప్పటికీ వాటిదే. మానవుని జీవితంలో ప్రధానంగా వుండవలసింది మానవత.

ఎన్నివిద్యలు నేర్చినా,ఎంత అధికారం సంపాదించినా, మానవతా విలువలను మనం మరువ కూడదు. యువతీ యువకులు మన పవిత్రమైన,దివ్యమైన, ఆదర్శవంతమైన దేశంపై భక్తి పెంచుకోవాలి. ఇంత ప్రేమపూరితమైన దేశాన్ని విడిచి, విదేశాలకు వెళ్తున్నారు. భారతదేశంలో లేనటువంటిది ఏ దేశంలోనూ లేదు.

భారతదేశంయొక్క విశిష్టతను గుర్తించాలి. యువతీయువకులు దేశ సమస్యలను తమ సమస్యలుగా భావించాలి. స్వార్థమును, అహంకారాన్ని వెనక్కినెట్టి, సమాజ సమస్యలను ఎదుర్కోవాలి. పది చెప్పుటకన్నా ఒక్కదానిని ఆచరించుటకు కంకణం కట్టుకోవాలి. మీరు గృహానికి, గ్రామానికి, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి తగిన సేవచేయడానికి సిద్ధంగా వుండాలి.

ఇంట గెల్చి రచ్చగెల్చినట్లు ఇంటి విషయమై సంతృప్తిపరుచుకున్నాకే దేశానికి సేవచేయగలం. ముందు తల్లిదండ్రుల్ని సంతృప్తిపరచాలి. 'మాతృ దేవోభవ, పితృదేవోభవ' అని మాతాపితరుల్ని దైవంగా భావించడం మన సంస్కృతి.

చైతన్యుడు, పుండరీకుడు, తల్లిదండ్రుల్ని సంతృప్తిపరచడానికి తమ జీవితాలను త్యాగం చేశారు. మాతాపితరులకు సంతృప్తినందించి, దేశానికి సేవచేయాలి.

కాలాన్ని వ్యర్థం చేయకూడదు. కాలం వ్యర్థమైతే జీవితం వ్యర్థమవుతుంది.

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా

చందాను www.swatipublications.com వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చు
E-mail: advtswati@gmail.com swativja@eth.net

విడిప్రతి ₹20 12 నెలలకు ₹1076
విదేశాలకు సంవత్సరచందా (ఎయిర్ మెయిల్) ₹6666 (100 డాలర్లు)

Editor : VEMURI BALARAM Swati Publications Anil Buildings Suryaraopet Vijayawada 520 002 Printed and Published by the owner VEMURI BALARAM
Printed at Anil Swati Press Autonagar Vijayawada Cover at Kala Jyothi Process Pvt.Ltd., Hyderabad
Tel.: (0866) 243 1862 243 4017 Advt. 243 1233 Mktg. 243 3938 Fax: 0866-243 0433



స్వాతి
19.10.2018

వచ్చేవారం స్పెషల్

దీపావళి సంచిక

నాలుగు వైవిధ్యమైన కథలతో, రెగ్యులర్ సీరియల్స్‌తో, నిండుగా, పరిపుష్టి కలిగి ఉంది స్వాతి.

'నేర్చుకుంటా' కథ ఇగో గల రచయితలకు చక్కని గుణపాఠం.

కామెడీ కథ 'బ్రో...చే...'వా...రెవరురా' కథ బాగా నవ్వించింది.

సరసమయిన కథ 'కన్నీవైన కల' ఎంతో కన్విన్సింగ్‌గా ఉంది. అలాగే 'శుక్రుడు ప్రవేశించాడు' కథ జీవిత సత్యాలను తెలియజేస్తుంది.

'ఉచ్చు', 'పరదేశి ప్రేమకథ', 'డబ్బులెవరికీ ఊరికే రావు', 'నానితో నిత్య' సీరియల్స్ బాగున్నాయి.

స్పెషల్ అట్రాక్షన్. కత్తిపట్టిన నవాబు వేషంలో 'అనిల్' అదుర్స్.

పి.సుబ్రహ్మణ్యం విజయవాడ

జీవన విధానం మార్చుకుంటే మానవ జీవితం సుఖమయం అవుతుంది అన్న శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానందస్వామివారి మాటలు బంగారు మూటలు.

గంగమ్మ గర్వభంగం తానొకటి తలిచిన దైవమొక్కటి తలుచును అనే నానుడిని బలపరిచిన కథగా చెప్పుకోవచ్చును. కన్నీరుకు కారణాలు,రకాలు, ప్రయోజనాలు తెలుసుకున్నాం.

'డబ్బులెవరికీ ఊరికే రావు', 'పరదేశీ ప్రేమకథ', 'నానితో నిత్య', 'ఉచ్చు' సీరియల్స్ ఆకట్టుకున్నాయి.

పంజాల నరసయ్య హైదరాబాద్

'ఆమెకోసమే ఆ జాబ్' స్పెషల్ ఫీచర్ ప్రస్తుతం స్త్రీయొక్క ప్రాముఖ్యత గురించి సంస్థలు, కంపెనీలు ఎలా సౌకర్యాలు కల్పిస్తున్నాయో చక్కగా తెలిపారు.

బహుమతి కథ 'నేర్చుకుంటా'లో కథలు వాస్తవ పరిస్థితుల్ని ప్రతిబింబించేలా వుండాలని చాలా సంస్కారవంతంగా తెలియజేశారు.

శీర్షిక 'హెల్త్ బిట్స్' ఉపయుక్తంగా వుంది. మహిళా వైద్యుల హస్తవాసి మంచిదన్న విషయం ఆశ్చర్య ఆనందాల్ని కలిగించింది.

'చివరిరోజుల్లో...' మహారాజా హరిసింగ్ కాశ్మీర్ గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకున్నాం.

టి.రవి తేజస్వి ఏలూరు

'అమృతబిందువు'లో జీవితాన్ని సుఖమయం చేసుకోవడం ఎలాగో సచ్చిదానంద స్వామిజీ విడమరిచి చెప్పటం మంచి ఆలోచనలకు నాంది పలుకుతుంది.

'అవిసెగింజల్లో అద్భుతాలు' అద్భుతంగా వుంది. 'చివరి రోజుల్లో...' హరిసింగ్ కాశ్మీర్‌వెనుక ఆనాటి జరిగిన పరిస్థితులు ఆసక్తిగా వున్నాయి

టి.వెంకయ్యమ్మ అర్తమూరు

ఇది మంచి సమయం



25.10.2018 నుండి 31.10.2018 వరకు శ్రీ విలంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, కృష్ణపక్షం.

25.10.2018 గురువారం
తిథి: బహుళ పాడ్యమి రా. 9.24వరకు
నక్షత్రం: అశ్విని ప. 9.26 వరకు
వర్జ్యం: ...శే.వ. ఉ. 7.02 వరకు. సా. 6.53-8.27 వరకు
దుర్ముహూర్తం: ప. 9.52-10.40 వరకు. మ. 2.37-3.25 వరకు
రాహుకాలం: మ. 1.20-2.49 వరకు
మంచి సమయం : ఉ. 7.40 నుండి 9.50 వరకు
సూర్యోదయం: 6.00కి
సూర్యాస్తమయం: 5.34కి

26.10.2018 శుక్రవారం
తిథి: విదియ ఉ. 6.07 వరకు. తదియ తె. 5.28 వరకు
నక్షత్రం: స్వాతి ప. 10.30 వరకు
వర్జ్యం: సా. 4.08-5.45 వరకు
దుర్ముహూర్తం: ప. 9.52-10.40 వరకు. మ. 2.37-3.25 వరకు
రాహుకాలం: మ. 1.20-2.49 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 6.01కి
సూర్యాస్తమయం: 5.34కి

27.10.2018 శనివారం
తిథి: తదియ సా. 6.38 వరకు
నక్షత్రం: కృత్తిక ప. 8.20 వరకు
వర్జ్యం: రా. 11.42-1.14 వరకు
దుర్ముహూర్తం: ఉ. 5.55-7.30 వరకు
రాహుకాలం: ప. 8.54-10.23 వరకు
మంచి సమయం: ప. 8.30-9.00 వరకు. మ. 2.00-3.20 వరకు
సూర్యోదయం: 6.01కి
సూర్యాస్తమయం: 5.33కి
అట్లతద్ది

28.10.2018 ఆదివారం
తిథి: చవితి సా. 4.55 వరకు
నక్షత్రం: రోహిణి ఉ. 7.23 వరకు
వర్జ్యం: మ. 12.44-2.16 వరకు
దుర్ముహూర్తం: సా. 4.11-4.58 వరకు
రాహుకాలం: సా. 4.16-5.46 వరకు
మంచి సమయం: ఉ. 7.30-9.40 వరకు. మ. 1.50-3.00 వరకు
సూర్యోదయం: 6.01కి
సూర్యాస్తమయం: 5.33కి

29.10.2018 సోమవారం
తిథి: పంచమి మ. 3.04 వరకు
నక్షత్రం: మృగశిర ఉ. 6.017 వరకు. ఆర్ద్ర తె. 5.06 వరకు
వర్జ్యం: మ. 2.16-3.47 వరకు
దుర్ముహూర్తం : మ. 12.16 నుండి 1.04 వరకు.మ. 2.39-3.27 వరకు
రాహుకాలం: ఉ. 7.25-8.54 వరకు
మంచి సమయం: సా. 7.30 నుండి 9.00 వరకు
సూర్యోదయం: 6.01కి
సూర్యాస్తమయం: 5.32కి

30.10.2018 మంగళవారం
తిథి: షష్ఠి మ. 1.08 వరకు
నక్షత్రం: పునర్వసు రా. 3.51 వరకు
వర్జ్యం : సా. 4.28-5.59 వరకు
దుర్ముహూర్తం: ప. 8.17-9.05 వరకు రా. 10.40-11.28 వరకు
రాహుకాలం: మ. 2.50-4.19 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 6.02కి
సూర్యాస్తమయం: 5.32కి

31.10.2018 బుధవారం
తిథి : సప్తమి ప. 11.10 వరకు
నక్షత్రం: పుష్యమి రా. 2.34 వరకు
వర్జ్యం: ప. 11.25-12.56 వరకు
దుర్ముహూర్తం : ప. 11.27 నుండి 12.15 వరకు
రాహుకాలం: ప.11.52-1.21 వరకు
మంచి సమయం: ఉ. 7.20-9.25 వరకు. ప. 2.00-3.00 వరకు
సూర్యోదయం: 6.02కి
సూర్యాస్తమయం: 5.31కి

* ఇక ఆనందం మీ స్వంతం.

మీ టూ ఉద్యమం ఎందుకు? ఎటువైపు?

అమెరికాలో ప్రారంభమైన మీ టూ ఉద్యమంకి అమెరికన్ సంస్కృతి లాంటి సంస్కృతే కలిగిన ఇతర ఐరోపా ఖండాలలో ప్రతిధ్వనించటంలేదు.కాని ఆమెరికాకి అతి దూరంగావున్న మనదేశంలో పతాకశీర్షికల్లోకి ఎక్కింది.మీ టూ లో రేపెవరి పేరు? అన్న రీతిలో ప్రముఖులంతా వణికిపోతున్న పరిస్థితి.

ఇక మీ టూ ఉద్యమం మీద సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చ, పుట్టు కొస్తున్న వ్యంగ్యాస్త్రాలు పెడుతున్న బొమ్మలు వగైరాలు కలిపి చరిత్రకాలం దాటి ఇక పురాణకాలంలోకి చేరుతున్నాయి. ఇదంతా ఎక్కడికి దారితీస్తుందో తెలియక పోయినా మొత్తం సమాజంలో పురుషులంతా స్త్రీలను వేధించుకు తినేవారే అన్న ఇమేజ్ ప్రచారంలోకి వెళుతున్నది. మీ టూ ఉద్యమంలో వస్తున్న ఆరోపణలన్నీ అబద్ధాలన్నది కాదు వాదన.

స్త్రీల వేధింపులు భారతీయ సమాజంలో లేనే లేవని అనటం లేదు. కాని ఆ విషయం ప్రారంభమైన తీరు విస్తరించిన పద్ధతి, ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖులు, ఆరోపణల గళం విప్పుతున్న అతివలు అందరూ ఒక్కసారి ఇది ఎలా ప్రారంభమైంది, ఎక్కడికి దారితీయబోతున్నది అనేది ఆలోచించాల్సిన అవసరం వచ్చింది.

లైంగిక దాడులు చేస్తున్నారంటూ గళం విప్పటం చాలాకాలం క్రితమే మొదలైంది సమాజంలో. ఆ దాడులకు విరుగుడుగానే పలురకాల చట్టాలను భారతదేశం తెచ్చింది. అందులో గృహహింస చట్టం వుంది. పనిచేసే చోట రక్షణ కల్పించేందుకు, వేధింపులు నిరోధించేందుకు అవసరమైన చర్యలు, బాధితుల గోడు వినేందుకు తగిన కమిటీలు, నిజనిర్ధారణ తర్వాత శిక్ష విధింపుల సౌకర్యం కల్పించే చట్టాలు మనదేశంలో వచ్చాయి.

ఆ చట్టాల రూపకల్పన సమయంలో కూడా ఎవరూ బయటకువచ్చి తాము గతంలోలైంగిక వేధింపులు ఎదుర్కొన్నా మని చెప్పలేదు. మహిళల ఇబ్బందులు పరిష్కరించేందుకు జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో మహిళా కమిషన్లు పని చేస్తున్నాయి.వాటి ముందుకు ఎటువంటి ఫిర్యాదు వచ్చినా వెంటనే స్పందిస్తున్నాయి. అనుమానితుల మీద విచారణ జరుపుతున్నారు.

కాని నేడు మీ టూ అంటూ గళం విప్పుతున్న వారెవరూ తమ వేధింపుల గురించి ఆ సంస్థలకు ఫిర్యాదు చెయ్యలేదు. ఇవే కాకుండా కొందరు ప్రముఖుల మీద లైంగిక వేధింపుల ఫిర్యాదులు వచ్చాయి.

ఇన్ఫోసిస్‌లో ఉన్నత స్థానంలోవున్న ఒకరిమీద అమెరికాలోని మహిళవేధింపుల ఫిర్యాదు చేస్తే వందల మిలియన్లు చెల్లించుకుని ఆయన బయటపడ్డాడు. కోర్టులో కేసు పెడితే అమెరికాలో శిక్ష తీవ్రంగా వుంటుందని భావించి అలా చేశాడు ఆయన.

అంతకు ముందు పంజాబ్ రాష్ట్ర పోలీసు డి.జి.పి.గా పని చేసిన కె.ఎస్.పి.గిల్ అనే వ్యక్తి సాటి ఐ.ఎ.ఎస్. అధికారిణి డియోల్‌పట్ల ఒక పార్టీలో అనుచితంగా ప్రవర్తించాడన్న ఫిర్యాదువచ్చింది.

ఐ.పి.ఎస్. అధికారి మత్తుమందు ప్రభావంలో చేసిన ఆ పనికి కోర్టు శిక్ష విధించింది.

అయన సిక్కుల ఉగ్రవాదం అణచివేయటంలో చేసిన సేవలను దృష్టిలో పెట్టుకుని జైలుకు పంపలేదు అది వేరే సంగతి.

నోబెల్ బహుమతి పొందిన ఆర్.కె.పచౌరీ మీద ప్రముఖ ఎడిటర్ తరుణ్‌తేజ్‌పాల్ మీద లైంగిక వేధింపుల కేసులు వచ్చాయి. ఇవన్నీ గడిచిన దశాబ్ద కాలంలో వచ్చినవే. అయితే ఆ రోజు ఈ వ్యక్తుల వేధింపుల విషయం వెలుగులోకి వచ్చినా నేడు మీ టూ అంటూ గళం విప్పుతున్న వారంతా మౌనంగానే వున్నారు.ఆ రోజు వచ్చిన అవకాశాన్ని ఎందుకు వినియోగించుకుని గొంతు విప్పలేదు?

సరిగా 2017లో అమెరికాలోని ఒక నటి ఆలిసా మిలానో తాను ఎదుర్కొన్న లైంగిక వేధింపుల విషయం బహిరంగపరిచే వరకు మనదేశంలో మహిళలకు ధైర్యంరాలేదా! సరిగా సంవత్సరం క్రితం హాలీవుడ్ ప్రముఖుడు హార్వే కైన్‌స్టీన్ తమని ఎలా వేధించింది, సినీ అవకాశాల పేరుతో లొంగ తీసుకుని, అనుభవించినది వరసగా బయటపెట్టారు. ఆ తర్వాత ఇంకా అనేకమంది మీద అదే మోస్తరు ఆరోపణలు వచ్చాయి.

తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ దేశ సుప్రీమ్‌కోర్టు జడ్జిగా ఒక వ్యక్తి పేరు ప్రతిపాదించాడు. వెంటనే ఒక మహిళ ఆయన హైస్కూల్ విద్యార్థిగా వున్నప్పుడు తనమీద లైంగికంగా దాడి చేశాడని, ఆత్యాచారం చేశాడని కోర్టుకు ఎక్కింది. అటువంటి వ్యక్తిని సుప్రీమ్‌కోర్టుకు ఎలా జడ్జిని చేస్తారన్న ప్రశ్న వేసింది ఆ బాధిత మహిళ.


ఆమెకు మద్దతుగా చాలామంది ఉద్యమించారు. అయినా డొనాల్డ్ ట్రంప్ ఆ ఆరోపణలను కొట్టిపారేసి ఆ వ్యక్తిని జడ్జిగా నియమించాడు.

సరిగా ఇప్పుడు మనదేశంలో ఒక కేంద్రమంత్రి ఎమ్.జె.అక్బర్ మీద లైంగిక వేధింపుల ఫిర్యాదులు రాజకీయ దూమారం లేపాయి.

ఎమ్.జె.అక్బర్ పేరున్న పాత్రికేయుడు, ఎడిటర్. చాలా చిన్న వయసులోనే ఎడిటర్ స్థాయికి చేరుకున్న మేధావి. కొంత కాలం కాంగ్రెస్‌లో వున్నాడు. ఇప్పుడు బి.జె.పి.లో చేరి మంత్రి అయ్యాడు.

ఆయన మీద లైంగిక ఆరోపణలు సంపాదకుడిగా వున్న కాలంనాటివి. మహిళా జర్నలిస్టులను ఒంటరిగా గదిలోకి పిలిచేవాడని, వెర్రిజోకులువేసి, లైంగిక సంబంధాన్ని అడిగేవాడని అంటూ ఒకరు కాదు ఇద్దరుకాదు అరడజనుమంది మహిళా జర్నలిస్టులు, ఇప్పుడు చాలా ప్రముఖ స్థానంలో వున్నారు. అటువంటివారు ఇరవై ఏళ్ళక్రితం తమ మీద వేధింపులు జరిగితే ఇప్పుడు గళం విప్పటం ఆశ్చర్యంగానే వుంది. పాత్రికేయ వృత్తిలో వున్నవారికే ధైర్యం లేకుంటే ఇక సామాన్యుల సంగతేమిటి!

చివరికి ఒక బాలీవుడ్ సినీనటి తాను ఔట్‌డోర్ షూటింగ్‌లో వుండగా సహనటుడు నానాపటేకర్ లైంగికంగా



ఐదేళ్ళలో ఒకసారి సచివాలయంలోకి వెళ్ళే సి.ఎమ్. వల్ల తెలంగాణ ఏమి అభివృద్ధి చెందుతుంది.

-అమిత్ షా, బి.జె.పి. అధ్యక్షుడు

వేధించాడని అని అంటే తప్పించి నోరు విప్పలేనంత పిరికివారా ఈ మహిళా పాత్రికేయులు! అన్న సందేహం కలుగుతుంది.

ఆ మహిళా నటి వేధింపుల గళం విప్పిన ముహూర్తం ఎటువంటిదో కాని ఇప్పుడు 'మీ టూ' అంటూ ముందుకు వస్తున్న మహిళల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ఆ రంగం ఈ రంగం అంటూ లేదు. స్త్రీ, పురుషుల కలిసి పనిచేసే ప్రతిరంగంలోనూ ఇలాంటి వేధింపులు విషయాలు బయటకొస్తున్నాయి. పైగా ఆరోపణలు ఎదుర్కొంటున్నవారంతా సమాజంలో ఒక ఉన్నతస్థానంలో వున్నవారు.

సినీరంగంలో ప్రముఖ దర్శకుడు సుభాష్ ఘాయ్, నటుడు నానా పటేకర్, అలోకనాథ్, నిర్మాత భూషణ్‌కుమార్, వికాస్ భట్, తమిళ సినీ గేయ రచయిత వైరముత్తు, ప్రముఖ రచయిత చేతన్ భగత్, ఎందరో సినీతారలను పరిచయం చేసిన ప్రముఖ సినీ ఏజెంట్లు ముఖేష్ చాబ్రా, విక్కీ సదానలు, ప్రముఖ కార్పొరేట్ సంస్థలలోని సీనియర్లు, కొన్ని ప్రతికల రెసిడెంట్ ఎడిటర్లు... ఇలా ఎందరెందరి మీదనో ఫిర్యాదులు వస్తున్నాయి. వాటిలో కొన్ని చాలా చాలా పాత కాలానికి చెందినవి. కొన్ని మాత్రం తాజావి.

మహిళలు మీటూ ఉద్యమంలో భాగంగా చేస్తున్న ఫిర్యాదుల పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మహిళలు చేసే ఆరోపణన్నింటినీ వాస్తవమైనవిగా భావించి పురుషులమీద చర్యలు తీసుకోవాల్సిందేనని కొందరు అంటుండగా, ఆ ఆరోపణలలో పసలేదని, దురుద్దేశపూర్వకంగా చేస్తున్నవని కొందరు కొట్టిపారేస్తున్నారు.

కేంద్రమంత్రి ఎమ్.జె.అక్బర్ తనమీద వచ్చిన ఆరోపణలను కొట్టిపారేశాడు. తన పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించే విధంగా ఆరోపణలు చేసిన మహిళలకు లాయర్ నోటీసులు పంపిస్తున్నానన్నాడు. చేతన్ భగత్ కూడా అటువంటి నిర్ణయమే ప్రకటించారు. నటుడు అలోక్‌నాథ్ తరపున ఆయన భార్య రంగంలోకి దిగి నోటీసులు పంపింది.

తమ మీద ఆరోపణలా! అంటూ ఆశ్చర్యపోతున్నవారు, అవును అప్పుడెప్పుడో తప్పు జరిగింది క్షమించండి అని అడుగుతున్న వారు, ఆరోపణలు రాగానే గప్‌చిప్‌గా తమ పదవులలోనుండి తప్పుకుని నేరాన్ని పరోక్షంగా అంగీకరించినవారు వున్నారు.

కొంతమంది మీద వస్తున్న ఆరోపణల వల్ల తమ సంస్థ ప్రతిష్ఠ దెబ్బతింటుందని, ఆ పురుషులను తామే కొంతకాలం బయటకు పంపుతున్న సంస్థాధిపతులున్నారు. సినీరంగానికి సంబంధించిన స్పందనలు పలు రకాలుగా వున్నాయి. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఆరోపణలను ఖండిస్తూనే తమ తమ సినిమాల నుండి తప్పుకుంటున్నారు.

ఆరోపణలు తేలేవరకు పరిశ్రమకు దూరం అంటున్నారు. ఆరోపణలకు గురయిన వారితో సినిమాలు చెయ్యనని అమీర్‌ఖాన్, అజయ్‌దేవగణ్ వంటి వారు స్పందించారు.

ఆరోపణలు చేస్తున్న కంగనా రౌత్ మీద రిచాభట్ మూడో భర్త విరుచుకుపడటం పరిశ్రమలో ఆశ్చర్యం. కంగనా రౌత్ ఇష్టం వచ్చినట్టుగా తిరిగి ఇప్పుడు ఆరోపణలు చేయటాన్ని ఆమె ప్రశ్నిస్తున్నది.

అదేవిధంగా హృతిక్‌రోషన్ మాజీ భార్య సుసానే కూడా "ఈ ఆరోపణలు అన్నీ నిజం కావు... ఊహాజనితమైనవి వున్నాయన్నది నా నమ్మకం. సరైన సాక్ష్యాధారాలు లేకుండా ఎవరి మీదా ఆరోపణలు చెయ్యటం సరికాదు" అన్నది. ఇలాంటివి సినీరంగంలో చాలా సాధారణం అనేది మరో అభిప్రాయం.

సినీరంగపు స్త్రీ, పురుషుల మధ్య లైంగిక సంబంధాలు ఒక్కరాత్రి సంబంధాలుగా జరిగేవి, అవకాశాల కోసం అందించేవి, అవకాశం తీసుకుని అనుభవించేవిగా వుంటాయి అని ఒక సినీప్రముఖుడు అన్నారు.

- సరికొత్త సామాజిక ఉద్యమం 'మీ టూ'
- లైంగిక వేదింపులపై ఫిర్యాదులు
- ప్రముఖులందరి పేర్లు బయటకొస్తున్నాయి
- పాత పాత ఆరోపణలకు పస వుంటుందా!

సాగినంత కాలం హాయిగా సాగుతుంది. అనుకున్నది మరేదో తీరని సమయంలో లైంగిక వేధింపుల ఆరోపణలు వస్తాయి అన్నది మరో నటి అంటున్న మాట. అయితే నటీనటుల స్థాయి దాటిపోయిగాయని, ఇతర విభాగాలలో పనిచేస్తున్న వారు కూడా లైంగిక వేధింపులకు గురికావటం,ఆ వేధించినవారు నటులు, దర్శకులు కాకపోవటంతో కొందరి ఆరోపణలను నమ్మాల్సివస్తుంది.

అన్ని వయసుల మహిళలు, సినీరంగా నికే కాదు ఏ ఇతర రంగానికి చెందనివారూ వేధింపులకు గురవుతున్నారని గణాంకాలు చెపుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురిలో ఒకరు తమ జీవితకాలంలో ఏదో ఒక దశలో లైంగిక వేధింపులకు గురవుతున్నారని ఐక్యరాజ్యసమితి మహిళా విభాగం అంటున్నది. ఆఫీసుల్లో, ఇతర కలిసి పనిచేసే ప్రదేశాలలో ప్రతి నలుగురిలో ఒకరు లైంగిక వేధింపులు అనుభవిస్తున్నారు.

లైంగిక వేధింపులంటే మీద పడి, అత్యాచారయత్నంచెయ్యటమే కాదంటుంది 2013 నాటి చట్టం. అసంబద్ధ సందేశాలు, మొయిల్స్, సెక్సీ చిత్రాలు పంపంటం, ద్వంద్వార్థ జోకులు, వ్యాఖ్యానాలు, దురుద్దేశ చూపులు వంటివన్నీ వేధింపుల కిందకే వస్తాయి.

అయితే ఇది మరీ స్త్రీ పక్షపాత చట్టంగా వుందని, తమ మాట వినని, తమకు సహాయం చెయ్యని వారిని వేధించేందుకు వినియోగించుకునే చట్టంగా వుందన్నది పురుషుల అభిప్రాయం.

ఒక మహిళా ఉద్యోగిని తన క్యాబిన్‌లోకి పిలిచేందుకు భయపడే పరిస్థితి అని వాపోతున్న అధికారులు వున్నారు. పరస్పర విశ్వాసంతో పని చేయాల్సిన చోట మీ టూ ఉద్యమం వల్ల సందేహాలు వస్తున్నాయి.

అలాగని తమని వేధిస్తున్న మహిళలు నోరు మూసుకుని కూర్చోవాలని కాదు. తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవటం అవసరమే.ఐతే సామాజిక వాతావరణం తాము తక్షణం స్పందించలేని విధంగా వుందంటున్నారు మహిళలు.

ఫిర్యాదు చేసిన మహిళ ప్రవర్తనమీదే సందేహపు ప్రశ్నలు వేస్తున్నారు. ఇంటి దగ్గర భర్త కుటుంబసభ్యుల నుండి మద్దతు లభిస్తుందన్న నమ్మకం కరువైంది వారికి.పైగా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నవారు ఉన్నత స్థానాలలోవున్నవారైతే, తమ కెరీర్‌నిపూర్తిగా తొక్కిపట్టగలిగిన శక్తివంతులైతే ఈ ఆరోపణల పర్వం తిరిగి తమ వ్యక్తిత్వాన్ని దెబ్బ తీస్తుందన్న భయం మగువలది.


వాదోపవాదాలు ఎలా వున్నా మీ టూ ఉద్యమం మనసులో వున్న బాధను బయటకు తెచ్చింది. మహిళలు ఎదుర్కొంటున్న ఒక పెద్ద సమస్యకి ఇప్పుడు సమాజం సమాధానం చెప్పాల్సివుంది.

ఆ మహిళలు ఎవరైనా, రేపు మనవారికి అటువంటి వేధింపులే మరెవరి నుండో రావచ్చనే ఆలోచన పురుషులలో కలగాలి. లైంగిక దృష్టితో కాక స్నేహంగా, సాటి ఉద్యోగితో వ్యవహరించగలిగిన స్థాయిలో పురుషుడి మనస్తత్వం వుండాలి. ఆఫీసులో లైంగిక ఫిర్యాదుల మీద విచారణ, స్పందన త్వరితగతిన జరగాలి. స్త్రీలకు భరోసా కలిగించే వాతావరణం సర్వత్రా ఏర్పడటం అవసరం.

అయితే అనుకూల చట్టాలను దుర్వినియోగం చేస్తున్న మహిళల ఎత్తుగడలను మహిళలే అడ్డుకోవాలి. ప్రముఖుల పేర్లు చెప్పివారు తలవంచుకునేలా చేయటం మహిళల కుట్రలో భాగం కారాదు. చట్టం దుర్వినియోగం చేస్తే ఆ తర్వాత వారికి మద్దతు తగ్గిపోతుందనే విషయం మహిలలు గుర్తెరగాలి. 'మీ టూ' ఉద్యమం మహిళలకు మేలు చేసే దిశగా ముందుకు వెళితే మంచిది.

ఇటీవల బిగ్‌బాస్‌లో విజేతగా నిలిచిన శిల్పాషిండే మీ టూని ఒక చెత్త ఉద్యమం" అన్నది. "సమస్య ఎదురైనప్పుడే విషయం బయటపెట్టాలి" అన్నది ఆమె అభిప్రాయం. అదేవిధంగా సోషల్ మీడియాలో చర్చలు, మీడియాలో విచారణ చేసి కొందరు ప్రముఖులను దోషులుగా చిత్రీకరించటాన్ని చాలామంది నిరసిస్తున్నారు. ఇప్పటికైనా చట్టప్రకారం చర్యలుండే దిశలో ఫిర్యాదులు వుంటే 'మీ టూ' ఉద్యమానికి ఉపయోగం. లేకుంటే కొంతకాలం మీడియాలో ఒక ఊపు ఊపి తర్వాత చచ్చుపడిన అనేక ఇతర ఉద్యమాలలో భాగంగా నిలిచిపోతుంది.

డా॥ దుగ్గరాజు శ్రీనివాసరావు



ఒక చిన్నమాట



డాక్టర్ జె.భాగ్యలక్ష్మి
E-mail: jbhagyalakshmi43@yahoo.in

పం చెయ్యనివారెవరో చెప్పండి అన్నట్లు కోపం రానివారెవరో చెప్పండి అంటే చెప్పేది కష్టం. బౌద్ధమతంలో కోపానికి తావులేదంటారు. ఆ లెక్కని ఏ మతంలోనూ కోపానికి తావు ఉండదు. ఏడు భయంకరమైన పాపాలున్నాయి. అవి గర్వము, దురాశ, మోహము, తిండిపోతుతనము, ఈర్ష్య, క్రోధము, సోమరితనము.

ఇవి వేరువేరుగా కనిపించినా ఒకదానికి మరొకటి ముడిపడి ఉంటాయి. వీటిగురించి భగవద్గీతలో కూడాచక్కగా వివరించారు. కోపము వాంఛించదగినది కాదు. అది వినాశకారిగానే పనిచేస్తుంది.

'ఏ పాయిజన్ ట్రీ' (విషవృక్షము) అనే కవితలో విలియమ్ బ్లేక్ కోపంగురించి ఇలా చెబుతారు.

'నా స్నేహితునిమీద కోపమొచ్చింది బయటికి చెప్పాను, కోపం పోయింది నా శత్రువుమీద కోపం వచ్చింది చెప్పలేదు, నా కోపంపెరిగింది.కోపాన్ని వెలి బుచ్చకపోతే అది ఇంతితై మనల్నే దహించివేస్తుంది''

"కోపానికి, ప్రకోపానికి ఉన్న తేడా ఏమిటి?" ఒక పాప ఏదో హోమ్‌వర్క్ చేసుకుంటూ అనుమానం వచ్చితండ్రిని ఈ ప్రశ్న అడిగింది.

"అదేమిటో వివరిస్తాను రా" అని తండ్రి పాపను టెలిఫోన్ వద్దకు తీసుకెళ్ళాడు.

ఏదో ఒక నెంబరు డయలు చేశాడు. (మొబైల్స్ కాలంలో టెలిఫోనా అని ఆశ్చర్య పడకూడదు. ఇంకా చాలా టెలిఫోన్లున్నాయి. చాలా మంది టెలిఫోన్లలో మాట్లాడటమే ఇష్టపడతారు.) అవతలి నుండి 'హలో' అని వినిపించింది.

"ఏమండీ రామారావుగారున్నారా?"

"ఇక్కడెవరూ రామారావు లేరు. డయలుచేసే ముందు నెంబరు చూసుకోకూడదా?"అని అవతలాయన జవా బిచ్చాడు. టెలిఫోను పెట్టేశాడు. తండ్రి మళ్ళీ అదే నెంబరుకే ఫోను చేసి "రామారావుతో మాట్లా డాలి" అన్నాడు. అవతలి నుండి కోపంగా సమాధానమొచ్చింది.

"ఇదివరకే చెప్పాను రామారావు లేడని. మళ్ళీ అదే నెంబరుకు ఫోనుచేసి అడగటానికి ఎంత ధైర్యం!" అని టప్‌మంటూ ఫోనుపెట్టేశాడు.

తండ్రి కూతురువైపు తిరిగి "ఇదీ కోపమంటే. ఈసారి ప్రకోపం చూపిస్తాను" అన్నాడు. మళ్ళీ అదే నెంబరుకు ఫోను చేశాడు. 'హల్లో' అన్న స్వరం తీవ్రంగా ఉంది. "నేను రామారావును మాట్లాడుతున్నాను. నా కోసం మీకు ఎవరైనా ఫోను చేశారా?"

ఆ తర్వాత పరిణామం ఊహించుకోవలసిందే. కోపానికి, కోపం రావటానికి కారణాలేమిటి?

కోపం తీవ్రమైన సమస్యే. మూల కారణం ఇదివరకు బాధపడిన అనుభవం, అపరాధ భావం. ఈ రెండూ కలిసినప్పుడు కోపంవస్తుంది.

ఇదివరకటి బాధను గుర్తుచేసుకోవాలి. తిరస్కారానికి సంబంధించినదా? మన జీవితంలో మార్చలేని వాటిపట్ల మన స్పందనా?

మనల్ని కాదని ఇతరుల పట్ల ఎవరైనా పక్షపాతం చూపుతున్నారని బాధా? లేకపోతే చెయ్యని అపరాధానికి మీరు గురవుతున్నారా?

అపనిందలు బాధిస్తున్నాయా? బాధాకరమైన అనుభవాలతోపాటు మన దృక్పథంకూడా కోపానికి దారితీస్తుంది.గర్వం, మనకు లేని ప్రాముఖ్యాన్ని మనం ఆపాదించుకుంటే కొన్ని సందర్భాలలో ఇది కోపానికి దారితీస్తుంది. కోపం తెచ్చుకోటం మానవనైజము. కోపాన్ని అణచుకుంటే "తన కోపమె తన శత్రువు"లా అది శారీరక, మానసిక రుగ్మతలకు దారితీస్తుంది. ఒత్తిడితో,టెన్షన్‌తో తలనొప్పి, బ్లడ్ ప్రెషర్, గుండెజబ్బుల వంటి వాటికి దారితీయవచ్చు.

క్యాన్సరుకు కూడా కారణమవుతుం దంటారు. అణచివేసుకున్న కోపం క్యాన్సరుకు,ఆ తర్వాత అది పెరగటానికి మూలమవుతుందని పరిశోధనలు చెపుతాయి. కోపాన్ని అదిమిపెట్టినప్పుడు అది వ్యక్తికి వ్యతిరేక భావన కలిగిస్తుంది.

తనని తనే విమర్శించుకోవటం, తనని తనే ద్వేషించుకోటం చేస్తారు. క్రుంగుబాటుతో ఆలోచనలు ఆత్మహత్యవైపు పరుగులు పెడతాయి. అణచుకున్న కోపంతో ఇతరులు తమ మీద కోపంతో ఉన్నారన్న భ్రమకు లోనవుతారు.

బయటి పరిస్థితులు తమకు పరాయిగా, ప్రమాదకరంగా కనిపిస్తాయి.మానసిక ఆరోగ్యం దృష్ట్యా లోపలి భావాలు పైకి ప్రకటించటం మంచిదని మానసిక వైద్యులు చెపుతారు. కోపం వెలిబుచ్చినప్పుడు దానికి మంచి ఫలితాలు కూడా కలుగవచ్చు కాని అది వెలిబుచ్చే తీరును బట్టి ఉంటుంది.

ఎవరైనా చేసిన పనికి కోపం వచ్చినప్పుడు కోపగించే బదులు "నీవలా చేసినందుకు నాకు చాలా కోపమొచ్చింది" అని నిష్కపటంగా మాట్లాడితే పరిస్థితి చక్కబడవచ్చు.

కోపం చాలా చెడ్డది, అది సంబంధాలు చెడగొట్టి సామరస్యం లేకుండా చేస్తుంది. ఇరుగుపొరుగుల మధ్య, భార్యాభర్తల మధ్య, కుటుంబసభ్యుల మధ్య, దేశాల మధ్యకూడా సంబంధాలు విషపూరితం చేస్తుందని అంటుంటారు.

చాలా శాంతంగా ఉంటూ, కోపానికి గురికాని వ్యక్తికూడా ఒక్కొక్కసారి తను నమ్మిన విలువలకు విరుద్ధంగా ఏదైనా జరిగితే కోపాన్ని నిగ్రహించుకోలేడు. కోపం వచ్చినప్పుడు అది చల్లారేవరకు ఆగాలంటారు. కోపం వచ్చినప్పుడు వెంటనే భావాలు వెలిగ్రక్కకుండా పదివరకు లెక్కించుకోమంటారు.

మృదువైన జవాబు కోపాన్ని తరిమివేస్తుంది అని బైబిల్ చెపుతుంది. కోపంలో ఏదో ఒక వాదన ఉంటుంది కాని అది సరైన వాదనైతే కాదు. కోపం కొంతకాలమే ఉండే పిచ్చిఅని హొరేస్ చెపుతారు.

మార్క్‌ట్వైన్ సరదాగా ఇలా అంటారు. "కోపంగా ఉన్నప్పుడు నాలుగుదాకా లెక్క పెట్టు. మరీ కోపంగా ఉంటే నోరారా తిట్టెయ్"

కోపంలో ధర్మబద్ధమైన కోపం ఉందా? ఉందంటారు చాలామంది. అది సామాజిక మార్పుకు అవసరమంటారు. కోపంలో ఉన్న ప్రతి వ్యక్తీ తన కోపాన్ని వెలిబుచ్చితే పరిస్థితులు ఘోరంగా ఉంటాయి. సామూహికంగా జీవించటానికి కోపాన్ని సంబాళించుకోవలసిన అవసరముంటుంది.

కోపాన్ని వినాశనానికి వినియోగించకుండా, ఇతరులు వాస్తవ ప్రపంచాన్ని గుర్తించేటట్లు చేయటంలో ధ్యానం సహాయకారిగా ఉంటుంది. కోపమెందుకో గుర్తించండి. అది నేర్పే విషయాలు ఎన్నో ఉంటాయి. అది మన నియంత్రణలోఉండాలిగాని కోపం నియంత్రణలో మనం ఉండకూడదు.

సరసమైన కథల పోటీ


లక్ష రూపాయల బహుమతులు

బహుమతి పొందిన ప్రతి కథకు ₹10,000 చొప్పున 10 కథలకు లక్షరూపాయలు

పసందైన పరువాలప్రాయంలోని యువతీ యువకులు, గాఢపరిష్వంగంలో, చుంబన దరహాస చంద్రికలతో, సరస శృంగార సమారాధనకు సమాయత్తమయ్యే వేళ, ఆ వెన్నెల రేయి ఎంత మధురమో కదా!

ఆ హాయైన వేళ అన్ని వయసుల జంటలు సరసమైన కథలను తప్పక చదివితీరాలి. అవి హెల్దీ స్టోరీస్. కుటుంబ సంక్షేమాన్ని కోరుకునేవి. దాంపత్య సుఖాన్నిచ్చేవి. అమృతగుళికలతో సమానం.

అందుకే మూడు దశాబ్దాలకుపైగా ఈ సరసమైన కథా వేదిక అమోఘమైన ప్రయోజనాన్ని, అశేష పాఠకాదరణనూ పొందింది. పత్రికా లోకంలో ఇంతగా ఆదరణ పొందిన కథా శీర్షిక ఇంతకు మునుపు లేదు. ఇకముందు రాదు.



Courtesy : MISIMI

సాధారణ ప్రచురణకు తీసుకున్న ప్రతి సరసమైన కథకు రూ 2,500

ఈ పోటీలో పాల్గొనే రచయిత(త్రు)లు ఈ క్రింది విషయాలను గమనించవలసిందిగా మనవి.

1. సరసమైన కథలుగా పరిగణింపబడనివాటిలో బాగున్నవాటిని స్వాతి సపరివార పత్రికలోగాని, స్వాతి సచిత్ర మాసపత్రికలోగానీ మామూలు కథలుగా ప్రచురిస్తాం.
2. మితిమీరిన శృంగారం మంచిదికాదనే విషయం గుర్తుంచుకోవాలి.
3. అనువాదాలు, అనుకరణలు, ఇతర పత్రికలకి పంపబడి పరిశీలనలో ఉన్న రచనలు పంపవద్దు.
4. కథల ఎంపికలో స్వాతి సంపాదకునిదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావులేదు. ఈ సరసమైన కథల పోటీ గడువు తేదీని పొడిగించేందుకు గానీ, పోటీని రద్దుచేసేందుకుగానీ స్వాతి పబ్లికేషన్స్ యాజమాన్యానికి సర్వహక్కులు ఉన్నాయి.
5. కథ తమ స్వీయరచన అని, అముద్రితమని, తమ స్వదస్తూరితో రాసిన హామీపత్రాన్ని విధిగా జతపరచాలి.
6. కథ అరఠావు సైజులో **6 పేజీలు** మించరాదు.
7. కథలను త్రిప్పి పంపగోరువారు తగినన్ని స్టాంపులు అంటించిన స్వంత చిరునామా గల కవరు జతపరచాలి. కవరుమీద **'సరసమైన కథల పోటీకి'** అని రాయాలి.

కథలను పంపవలసిన చిరునామా : ఎడిటర్, స్వాతి సపరివార పత్రిక, అనిల్ బిల్డింగ్స్, సూర్యారావుపేట, పోస్ట్ బాక్స్ 339 విజయవాడ 520 002

రచనలు మాకు చేరవలసిన ఆఖరు తేది: 15.12.2018

అంతా రాజకీయమే

గెలుపు ముంగిట బోర్లా

మార్పును ప్రజలు మాత్రమే కోరుకుంటే సరిపోదు. ప్రజలు కోరుకునే ఆ మార్పును అర్థంచేసుకునేందుకు రాజకీయ పార్టీలు సిద్ధంగా వుండాలి. అదే ఇప్పుడు మధ్యప్రదేశ్‌లో పరిస్థితి. 15 ఏళ్ళుగా ఆ రాష్ట్రాన్ని బి.జె.పి. పాలిస్తున్నది.

ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ చక్కగా పనిచేసి అభివృద్ధిపథంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళాడు.

అవినీతి ఆరోపణలు తక్కువే. అయినా ప్రజలకు మార్పు కావాలని వుంది. ఎంతకాలం ఒకే పార్టీకి అధికారం అనే ప్రశ్న వారు వేసుకుంటున్నారు.

అయితే ప్రజల మనసును అర్థంచేసుకుని వారిని తమవైపు తిప్పుకోవటంలో కాంగ్రెస్ విఫలమవుతున్నది. ముందుగా ఆ పార్టీ అంతర్గత సర్దుబాట్లు కుదరటంలేదు. కాబట్టి ఇతర పార్టీలతో సర్దుబాట్లు కుదుర్చుకోలేకపోతోంది.

మధ్యప్రదేశ్‌లోని నాలుగు కాంగ్రెస్ గ్రూప్‌లు నాలుగువైపుల లాగుతున్నాయి. ఆ గ్రూపుల గోలలో ఇమడలేం అని బి.ఎస్.పి., ఎన్.సి.పిలు రెండూ కాంగ్రెస్ కూటమికి బై చెప్పాయి. ఆ రెండు చిన్న పార్టీలు తాము గెలవకపోయినా కాంగ్రెస్ గెలుపును అడ్డుకోగలవు. గెలిచే అవకాశం కనిపిస్తున్నా గెలుపు గీతకు ముందే జారిపడుతోంది కాంగ్రెస్. ◆

తేడాలున్నాయి

ప్రాంతీయ పార్టీలు కుటుంబ పార్టీలుగా మారిన తర్వాత పార్టీ వారసత్వంకోసం కుటుంబంలో కొట్లాటలు రాకుండా వుండవు. డి.ఎమ్.కెలో సోదరులు కొట్టుకుంటున్నారు. అది బహిరంగం.

ఇప్పుడు లాలూప్రసాద్ యాదవ్ కుటుంబ పార్టీ ఆర్.జె.డి.లో కూడా వారసత్వ పోరు మొదలైంది.

లాలూప్రసాద్ యాదవ్ జైలుకు వెళ్ళటం, బీహార్‌లో అధికారం కోల్పోవటంతో లాలూ కొడుకుల మధ్య విభేదాలు మరీ పెరిగాయి.

తండ్రి రెండవ కొడుకు తేజశ్వీమీద ఎక్కువ ప్రేమ చూపటం పెద్దకొడుకు తేజ్‌కి గుర్రుగా వుంది. అందుకే తండ్రిని విడిపించటంకన్నా, తండ్రి విడుదలై వచ్చేలోగా పార్టీ ఎవరిదో తేల్చుకోవటంకోసం సోదరులు పోటీపడుతున్నారు. ఈ విభేదాలగురించి ఎవరో చెపితే నమ్మేవారు కాదు ప్రజలు.

కాని స్వయంగా లాలూప్రసాద్ పెద్ద కూతురు మీసా భారతి అన్నదమ్ముల విభేదాల గురించి పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రస్తావించటంతో అసలు విషయం అందరికీ తెలిసిపోయింది. ◆

రికార్డా! బ్రేకా!

డిశంబర్‌లో ఎన్నికలు జరగబోతున్న రాజస్థాన్ రాష్ట్రానికి ఒక ప్రత్యేకత వుంది. ఏ ఒక్క పార్టీన వరసగా రెండుసార్లు గెలిపించరు ఆ రాష్ట్ర ఓటర్లు.గత ఇరవై-పాతిక ఏళ్ళగా అలాగే సాగుతోంది.

అధికార పార్టీని తిరస్కరించే రికార్డు రాజస్థాన్‌ది. సిద్ధాంతాలకు అతీతంగా ఓట్లువేసేవారి సంఖ్య అధికంగా వుండటంతో అలా సాగుతోంది అంటారు.

ఇప్పుడు 2018లో మళ్ళీ ఎన్నికలు వస్తున్నాయి. బి.జె.పి. అధికారంలో వుంది.సాంప్రదాయంగా మాదే అధికారం అనే ధీమా కాంగ్రెస్‌వారిలో కనిపిస్తోంది. పాత రికార్డునే ప్రజలు కొనసాగిస్తారని, కాంగ్రెస్‌కి పట్టంకడతారని కాంగ్రెస్ నేతలు భావించుకుని సి.ఎమ్. ఎవరు అనేదాని దగ్గర పోటీపడే దశకు చేరారు.ఇక బి.జె.పివారు పాత రికార్డులను తిరగరాసే పార్టీ మాది అంటున్నారు.

2018లో రాజస్థాన్ ఓటర్లు తొలిసారిగా రెండవసారి బి.జె.పికి పట్టంకట్టబోతున్నారు. కొత్త రికార్డుతో వసుంధర రాజే మళ్ళీ సి.ఎమ్. అవుతారు అని ఆ పార్టీవారు చెపుతున్నారు. ఓటర్లుమాత్రం మహాగుంభనంగా వున్నారు. ఎవరిని అడిగినా ఇంకా సమయం వుంది కదా అప్పుడు చెపుతాం బ్రేకా... కొనసాగింపా అనేది అంటున్నారు. ◆

ఐ.టి. భయాలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ఐ.టి. అనే పదం వింటేనే చిరాకు వస్తోంది. ఆ చికాకు ఆయన ఇష్టపడే ఐ.టి.వల్ల వస్తున్నది కాదు. ఐ.టి. అంటే ఇన్‌కమ్‌ట్యాక్స్ సంక్షిప్తనామం అవటంవల్ల.

ఆంధ్రప్రదేశ్‌లో ఎడాపెడా ఐ.టి. దాడులు జరుగుతున్నాయి. అదికూడా అధికార పార్టీకి ఆత్మీయులుగా వుంటున్నవారిమీదే జరుగుతున్నాయి.

ఇప్పుడు ఐ.టి. దాడులు ఎదుర్కొంటున్నవారు ఆ దాడులకు అర్హులే. నిజానికి అలా చూస్తే ముందుగా వ్యాపారాలు, కాంట్రాక్టులు చేసి వందలకోట్లు కూడగట్టి, వాటిని సంరక్షించుకునేందుకు, ఆ అక్రమ డబ్బు పెట్టుబడిగా పెట్టి రాజకీయాలలోకి వచ్చి పార్లమెంట్‌కి వెళ్ళినవారే. అయితే ఇప్పుడు గొడవ అంతా ఐ.టి. దాడుల టైమింగ్‌మీదే.

ఎన్.డి.ఎ.లో నుండి బయటకు వచ్చినతర్వాత, ఎన్నికలు వస్తున్న వేళ తెలుగుదేశంమీద కక్షతో చేయిస్తున్న దాడులు అనేది చంద్రబాబు ఐ.టి. చిరాకు. అయితే మేము ఐ.టి. అంశాలన్నీ పరిశీలించే ఐ.టి. విప్లవదాడులు చేస్తున్నామంటున్నది ఆ శాఖ, దానిని నడిపించే బి.జె.పి. ఎన్నికలవరకు ఏలినవారికి ఐ.టి. భయాలు తప్పేలా లేవు. ◆

ఆట మొదలైంది

తెలంగాణ సి.ఎమ్‌కి ముహూర్తాలమీద నమ్మకం ఎక్కువ. 6 ఆయన లక్కీ నెంబరు. కీలక నిర్ణయాలన్నీ ఆ నెంబర్ ఆధారంగానే తీసుకుంటాడు. సెప్టెంబర్ 6న అసెంబ్లీ రద్దుచేశాడు.

మంత్రివర్గ సమావేశానికి ముందే ఆరుగంటల ముహూర్తానికే ఆయన అసెంబ్లీ రద్దు సంతకం చేశాడన్నది అందరూ అనుకుంటున్నమాట.

అంతా తాను అనుకున్నట్టే వెళుతుంది. నవంబర్ 6న ఎన్నికలుంటాయి అని కె.సి.ఆర్. అనుకుంటే చివరికి ఎన్నికల కమిషన్ డిశంబర్ 7న ఎన్నికలుగా ప్రకటించింది. అదేమో అమావాస్య రోజు.

డిశంబర్ 6 అయోధ్యలో వివాదాస్పద కట్టడం కూల్చిన రోజు. ముస్లిమ్‌లు గత అనేక సంవత్సరాలుగా బ్లాక్‌డేగా పరిగణిస్తున్న రోజు. టెన్షన్ వుండే వాతావరణం. అవన్నీ తన ముహూర్తాలకు అనుకూలంగా లేవన్నది కె.సి.ఆర్. బాధ.

ఓట్ల లెక్కింపు ముహూర్తంకూడా బాగోలేదని వాపోతున్నాడట సి.ఎమ్. దీనికితగ్గట్టే ఎన్నికల షెడ్యూల్‌ప్రకటించినప్పటినుండి టి.ఆర్.ఎస్. పార్టీలో లుకలుకలు మొదలయ్యాయి. కె.సి.ఆర్. ప్రసంగిస్తుంటే సభల్లో అసమ్మతివాదులు కేకలు వేయిస్తున్నాయి. తన ఆధిపత్యం తగ్గి అసలైన ఆట ఇప్పుడే మొదలైందా అన్న సందేహం కె.సి.ఆర్‌లో పెరుగుతోంది. ◆

శత్రుఘ్న బాణం

వాజ్‌పేయి హయాంలో మంత్రిగా పనిచేసి, నరేంద్రమోడీ హయాంలో ఎటువంటి పదవీ దక్కక అసమ్మతి నేతగా మారిన మాజీ సినీ హీరో శత్రుఘ్న సిన్హా పార్టీ ఫిరాయించటమే కాదు ఏకంగా నరేంద్ర మోడీని ఢీకొనటానికి సిద్ధమవుతున్నాడు.


శత్రుఘ్న సిన్హాది బీహారు.అక్కడనుండి ఆర్.జె.డి. అభ్యర్థిగా పోటీ చేద్దామనుకున్నాడు.


అయితే దానివలన తనకు రావాల్సినంత ప్రచారం రాదని అనుకున్నాడు. అందుకే ఇప్పుడు సమాజ్‌వాది పార్టీ (ఎస్.పి)లో చేరి వారణాసి నుండి నరేంద్రమోడీ మీద పోటీకి దిగాలన్న నిర్ణయం చేశాడు.

వచ్చే ఎన్నికల్లో నరేంద్రమోడీని గద్దె దించటమే నా లక్ష్యం అంటూ శత్రుఘ్నసిన్హా బాణాలను ఎక్కుపెడుతున్నాడు. శత్రుఘ్నసిన్హాకి ఓటర్లను కదిలించే వాగ్దాటి వుంది. సినీ ఆకర్షణ, ఎస్.పి. స్థానిక బలంతో తాను నరేంద్రమోడీని ఓడించగలనని, 2014 సంవత్సరంలో అరవింద్ కేజ్రీవాల్ చేయలేని పని తాను 2019 సంవత్సరంలో చేసిచూపుతానని సన్నిహితుల దగ్గర చెప్పుకుంటున్నాడు.



ప్రతి కారం శ్రీ బొమ్మ





స్ట్రెస్.. మహిళలకు

ఒత్తిడి అనేది ఏదో ఒక సమయంలో ఎంతో కొంతమోతాదులో ప్రతి ఒక్కరికీ వుంటుంది. ఒత్తిడి స్త్రీ, పురుషులు ఇద్దరినీ ప్రభావితం చేసినప్పటికీ మగవారికంటే మహిళలను మానసికంగా, శారీరకంగా ఎక్కువగా ప్రభావితం చేస్తుంటుంది.

ఈ రోజుల్లో స్త్రీ, పురుషులిద్దరూ ఉద్యోగాల్లో, వృత్తుల్లో సమానంగా వుంటున్నారు.

ఒత్తిడి, యాంగ్జయిటీ, డిప్రెషన్ అనేవి ఇద్దరినీ ప్రభావితం చేస్తుంటాయి. మానసికంగా టెన్షన్, దిగులు, ఆవేదన, అభద్రత, లక్ష్యం లేకపోవడం అత్యంత హానికర ఒత్తిడి కారణాలు.

ఇవి మైగ్రేన్, తలనొప్పులు, అల్సర్లు, హార్ట్‌ఎటాక్స్, హైపర్‌టెన్షన్, మానసిక వ్యాధులు, నిరుత్సాహం, నిత్తేజం వంటివాటికి తరచూ దారితీస్తుంటాయి. యాంగ్జైటీ, ఒత్తిడి, గుండెజబ్బులు, స్ట్రోక్స్, ఇతర రుగ్మతలు సాధారణంగా మగవారిని ప్రభావితం చేస్తాయనుకుంటారు. కాని, ఇవన్నీ ఇప్పుడు మహిళలకు ఎక్కువ అయ్యాయి. ఒత్తిడి స్త్రీ, పురుషులు ఇద్దరినీ ప్రభావితం చేస్తుంది. అయితే,ఒత్తిడి మహిళల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మగవారికంటే ఎక్కువగా ప్రభావితం చేస్తుంది.

భావోద్రేకపరమైన ప్రతిస్పందనవల్ల మహిళల్లో ఒత్తిడి ప్రభావం వివిధ రకాలుగా అత్యధికంగా ఉంటున్నది. ఒత్తిడివల్ల కలిగే సాధారణ అనారోగ్యాలతోపాటు సెక్స్ పట్ల నిరాసక్తత, అస్తవ్యస్త ఋతుక్రమం, మొటిమలు, సంతాన అవకాశాలు సన్నగిల్లడం, గుండెజబ్బులు, స్ట్రోక్స్ వంటి అనారోగ్యాలు అదనంగా జత అవుతాయి.

పదహారు రకాలు

మామూలుగా సాధారణ దైనందిన కార్యకలాపాల్లో తేలికపాటి ఒత్తిడి కావాలి. ముఖ్యంగా ఈ పోటీ ప్రపంచంలో ఓ మోస్తరు ఒత్తిడి అనేది ఓ మోటివేషన్ లాంటిది. అయితే మోతాదుకు మించిన, తీవ్రమైన ఒత్తిడి మానసిక, శారీరక అనారోగ్యాలకు హేతువు అవు తుంది. ఒత్తిడినుంచి మానవ జీవితాన్ని విడదీయడం సాధ్యపడదు.

కాబట్టి దాన్ని తగ్గించుకునే, నివారించుకునే, ఎదుర్కొనే చర్యలు చేపడుతుండాలి. ఒత్తిడి మేనేజ్‌మెంట్ అనేది ప్రతి ఒక్కరూ అభ్యసించాల్సిన అంశం. వ్యక్తిత్వాలను అనుసరించి కూడా ఒత్తిడి స్థాయిలు వుంటుంటాయంటారు మానసిక శాస్త్రవేత్తలు.

వ్యక్తిత్వాలు పదహారు రకాలున్నా వాటిని ప్రధానంగా ఎ, బి, సిలుగా చెప్పుకోవాలి. 'ఎ' రకం వ్యక్తులు ఎమోషనల్‌గా, సున్నితంగా వుంటారు. వీళ్ళు సులువుగా ఒత్తిడికి లోనవుతుంటారు. లక్ష్యాలు ఎక్కువ. సహనం తక్కువ. సున్నితమనస్కులు.

ఎమోషనల్‌గా, ఉద్రేకంగా ఉండి చాలా పనుల్ని ఒకేసారి చేయాలని భావిస్తుంటారు. హార్డ్‌వర్క్ చేస్తారు. బహుళపనుల్ని ఇష్టపడతారు.

బి టైప్ పర్సనాలిటీగలవారు అనారోగ్యాలకు త్వరితంగా గురికారు. బ్యాలెన్స్‌డ్‌గా వుండే వ్యక్తులు. కామ్‌గా, పోటీతత్వంతో,సులువైన దృక్పథంతో కొనసాగుతారు కాబట్టి ఒత్తిడికి తక్కువగా గురవుతారు.

టైప్ సి పర్సనాలిటీగలవారు డిప్రెషన్‌తో,

కోపంతో, ఎమోషన్ల లేమితో, ఎవరితో మనస్సు విప్పి మాట్లాడకుండా, దిగులుగా, ఉత్సాహం లేనట్లు వుంటారు. వారిలో ప్రతికూలభావాలు, దృక్పథాలు శీఘ్రంగా వచ్చేస్తుంటాయి. వీరికి తీవ్ర రుగ్మతల ముప్పు ఎక్కువ.

ఒత్తిడి రకాలు : ఒత్తిడిని ప్రధానంగా రెండు రకాలుగా విభజించుకోవాలి.

తీవ్ర ఒత్తిడి : ఏదైనా నచ్చనీ హానికర అంశాలు జరిగినప్పుడు ఎదురయ్యే శారీరక ప్రతిస్పందన. ఇది శరీరాన్ని ఫైట్ లేదా ఫ్లైట్ ప్రతిస్పందనకు సిద్ధం చేస్తుంది.గుండెవ్యవస్థకు ఇది హానికరమైన ఒత్తిడి.

దీర్ఘకాలిక ఒత్తిడి : నిరంతర ఎమోషనల్ ప్రెజర్ వల్ల వస్తుంది. రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తుంది.కొన్నిసార్లు కొన్ని హార్మోన్లవల్ల ఒత్తిడి కలుగుతుంది. వీటిని స్ట్రెస్ హార్మోన్లు అంటారు.

ఎడ్రెనలైన్ లేదా ఎక్యూట్ స్ట్రెస్ హార్మోన్ : శరీరాన్ని ఫైట్‌లేదా ఫ్లైట్‌అన్న ధోరణికి సిద్ధంచేస్తుంది. శరీరంలో మార్పులకు దారితీసి, పోరాటధోరణికి సిద్ధం చేస్తుంది. ఇందుకోసం మరింత శక్తిని అందివ్వడానికి జీవక్రియ పెరుగుతుంది.

శరీరానికి మరింత ఆక్సిజన్ ఇవ్వడానికి హార్ట్‌బీట్ వేగం పెరుగుతుంది. బ్రీతింగ్ రేటూ పెరుగుతుంది. జీర్ణక్రియ మందగిస్తుంది. ఇలా వివిధ శారీరకమార్పులు సంభవించి ఫైట్ /ఫ్లైట్ అన్న ధోరణికి చేరతారు.

కార్టిసాల్ లేదా క్రానిక్ స్ట్రెస్ హార్మోన్ : ఇది ప్రత్యేకంగా దీర్ఘకాలిక ఒత్తిడి కింద విడుదలవుతుంది. దీర్ఘకాలిక ఒత్తిడి హైపర్‌టెన్షన్, కరొనరి ఆర్టరీల పూడికకు కారణమవుతాయి. రోగనిరోధక వ్యవస్థను బలహీన పరుస్తాయి. ఆస్టియోపోరోసిస్, జ్ఞాపకశక్తి ఇబ్బందులు తలెత్తుతాయి. నేటి జీవన శైలిలో ఒత్తిడి అనేది ప్రధాన సమస్యగా పరిణమిస్తు



మీ నేహాయింపు లేదు

న్నది. శారీరక ప్రతికూల స్పందనకు దారితీసి, మానసిక సమస్యలకు, దీర్ఘకాలిక అనారోగ్యాలకు కారణం అవుతున్నది. దీర్ఘకాలిక ఒత్తిడి డిప్రెషన్, డయాబెటిస్, అధిక రక్తపోటు, గుండెజబ్బులు, స్ట్రోక్‌కు దారితీస్తున్నది. అనారోగ్యం నుంచి కోలుకోవడాన్నికూడా జాప్యం చేస్తుంది.

మహిళలకే ఎందుకు ఎక్కువ!

మహిళలు ప్రధానంగా మూడు పాత్రల్ని పోషించాల్సివున్నందుకు ఎక్కువగా ఒత్తిడికి లోనవుతున్నారు.ఉద్యోగినిగా, భార్యగా, తల్లిగా వారి బాధ్యతలు ఎక్కువ.ఒత్తిడి, హార్మోన్లు, రోగనిరోధక శక్తిల నడుమ ప్రధాన లింకులు వుంటాయి. ఒకటి ఇంకోదాన్ని ప్రభావితం చేస్తుంటుంది.

మహిళల్లో తరచూ ఆందోళన, కోపం, బాధ, ఆత్రుతవంటి గుండెజబ్బుల అవకాశాలు పెంచుతాయి. టెన్షన్‌తో కలిగే ఒత్తిడి రోగనిరోధక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

ఇన్‌ఫెక్షన్ల అవకాశాలూ పెరుగుతాయి. ఒత్తిడి తెల్లరక్తకణాల ఉత్పత్తిని, పనితీరును తగ్గించి, థైరాయిడ్ గ్రంధుల సమస్యలకూ దారితీస్తుంది.

ఒత్తిడిగా ఉన్నప్పుడు ఛాతీనుంచి గాలి పీల్చుకుంటాం. డయాఫ్రాగమ్ (ఉదరం) నుంచి పీల్చుకుంటే అది డీప్ బ్రీతింగ్ అవుతుంది. చెస్ట్ బ్రీతింగ్ వల్ల ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని 10-15 శాతంకన్నా ఉపయోగించుకోలేము.

కాబట్టి రక్తంలో తక్కువ ఆక్సిజన్ వుంటుంది. తాజాదనంకూడా తక్కువ. నిలుచుని లేదా కూర్చుని లేదా పడుకుని, ఛాతి కదపకుండా ఉదరంనుంచి గాలి బాగా పీల్చుకోవాలి. 1, 2, 3, 4 అని మనస్సులో లెక్క పెట్టుకుంటూ గాలి పీల్చాలి.

ఒకటినుంచి పదహారుదాకా మనస్సులో లెక్కించుకుంటూ గాలిని హోల్డ్ చేయాలి. ఉదరాన్ని పుష్ చేస్తూ గాలి వదిలేయాలి. చెస్ట్ కదలిక వుండకూడదు. ఒకటినుంచి ఎనిమిదిదాకా లెక్కిస్తూ గాలి వదిలేయాలి. ఇలా ఐదుసార్లు రిపీట్ చేయాలి.

దీర్ఘాయుష్షు కలిగిన దేశాలవారి జీవనప్రమాణాలు గమనిస్తే, వారు ఎక్కువగా వృక్షసంబంధిత ఆహార పదార్థాలు తింటారని, ఒత్తిడి లేని జీవితాన్ని గడుపుతారని తెలుస్తుంది. స్ట్రెస్ మేనేజ్‌మెంట్ అంటే ఒత్తిడి స్థాయిని నియంత్రించుకోవడం.

దాన్ని పూర్తిగా నిర్మూలించడమో, తొలగించుకోవడమో కుదరదు. వీలయినంతవరకు తగ్గించుకునే చర్యలు చేపడుతుండాలి. దీనిని అనేక పద్ధతులద్వారా కొనసాగించాల్సివుంటుంది. స్వీయ సహాయం, వ్యక్తిగత నియంత్రణలు, దృఢంగా వుండగలగడం, ఇతరత్రా ప్రశాంతతను ఇచ్చే టెక్నిక్స్ అనుసరించడంవంటివి చేస్తుండాలి. వీలయినంత సరదాగా వుండడం అన్నింటికీ మించిన మందం టారు మానసిక నిపుణులు.

నిరంతర ఒత్తిడి

నిరంతరం కొన్నాళ్ళపాటు ఒత్తిడి సాగితే ప్రవర్తనా సంబంధిత మార్పులు తలెత్తుతాయి. దీనివల్ల వ్యక్తిగతంగా, కుటుంబపరంగా మరిన్ని సమస్యలు ఎదురవుతాయి. భగవంతునిపట్ల విశ్వాసంగలవారు కూడా ఒత్తిడినుంచి త్వరితంగా కోలుకుంటారని కొన్ని అధ్యయనాలు పేర్కొంటున్నాయి.

ఈ విశ్వాసం సాయపడే తత్వాన్ని, నిజాయితీ, కరుణాగుణాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ గుణాలు ఒత్తిడి స్థాయిల్ని తగ్గిస్తాయి.సంతోషపూరిత, ఒత్తిడి లేని జీవితాన్ని అందిస్తాయి. యాంగ్జయిటి, మానసిక ఒత్తిడి, డిప్రెషన్ శరీరంలో ఫ్రీర్యాడికల్స్ పేరుకుపోవడానికి కూడా కారణమవుతాయి. వీటన్నింటికీ మంచి చికిత్స మెడిటేషన్.

ధ్యానం

ధ్యానం రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఒత్తిడిని, డిప్రెషన్‌ను బలహీనపరుస్తుంది. వీటితో పాటు మహిళలు చక్కని సామాజిక అనుబంధాల్ని కూడా అనుసరించాల్సివుంటుంది.

సామాజిక అనుబంధాలు, మంచి స్నేహితురాళ్ళతో మనస్సువిప్పి మాట్లాడడంవంటివి ఒత్తిడి తగ్గించుకునే మార్గాలు. మొదట్లో మెడిటేషన్‌ను ఐదునిమిషాలతో ఆరంభించి, నెమ్మదిగా ఏకాగ్రతను, సమయాన్ని పెంచుకుంటూ పోవాలి. మహిళలు ఒత్తిడిని నివారించుకునే అవకాశంలేదు.కాబట్టి, దాన్ని సమర్థవంతంగా ఎదుర్కోగల చర్యలు చేపట్టాలి.

- వాస్తవిక లక్ష్యాలు ఏర్పరచుకోవాలి. సమయపాలన కార్యక్రమాన్ని అనుసరించాలి. సమయం విషయంలోనేమహిళల్లోఒత్తిడిఎక్కువగావుంటుంటాయి.
- జీవితంలోని వైఫల్యాలు, నిరుత్సాహాలను పదేపదే గుర్తుచేసుకోవద్దు. వీటి బదులు అనుకూలతల్ని, విజయవంతమైన విషయాలను స్మరించుకుంటూ వుండాలి.
- వ్యాయామాలు క్రమంతప్పకుండా చేస్తుండాలి. ఇష్టమైన ఆటలు ఆడాలి. వారంలో కనీసం మూడు సార్లయినా వ్యాయామాలు చేస్తుండాలి. వ్యాయామాలు ఉత్తమ ఒత్తిడి నివారణా మార్గాలు.
- ప్రతిరోజూ ఆరేడుగంటలు నిద్ర పోవాలి. తక్కువ ఫ్యాట్ వుండే శాకాహారాన్ని తింటుండాలి. పీచు ఎక్కువగా వుండే ఆహారం, పండ్లు, తాజా కూరగాయలు తింటుంటే శరీరం, మనస్సు రిలాక్సవుతాయి.ఎప్పుడూ సంతోషంగా,జీవితాన్ని ఎంజాయ్ చేస్తూ వుండాలి. ఏవైతే సంతోషాన్ని, రిలాక్సేషన్‌ను ఇస్తాయో, ఆ మార్గాలను అనుసరించాలి.
- ఇంట్లోని పనులన్నీ నెత్తిన వేసుకుని హైరానాపడకుండా, ఇతర సభ్యుల సహాయ సహకారాలు, మద్దతు తీసుకుంటుండాలి. బంధుమిత్రులతో చక్కని అనుబంధాలు కొనసాగించాలి.
- కొద్దినిమిషాలు ధ్యానం, యోగా, ప్రాణాయామాలను క్రమంతప్పకుండా, ప్రతిరోజూ చేయాలి.

అస్సలు ఒత్తిడిలేని వారంటూ ఎవ్వరూ వుండరు. ఒత్తిడి అవసరంకూడా. కాని, అది జీవితంపై స్వారీ చేయకుండా జాగ్రత్తపడాలి.

చెయ్యి దాటని మోతాదులో ఎప్పటికప్పుడు చక్రం బిగించుకుంటూవుంటే జీవితం పరిపూర్ణంగా,ఆరోగ్యవంతంగా సాగుతుంది.

కె.అనుపమ

ఎవరూ చూడడంలేదని భరోసాతో ఒంటిమీద ఏ ఆచ్ఛాదనాలేని బింకమైన, లేత శరీరంతో స్వచ్ఛమైన నిగారింపుగల చర్మసౌందర్యం... చూసేసరికి అతనిలోని ఉడుకు రక్తం చివ్వున చిమ్మింది. 'ఎంత చదివినా, ఎంత నేర్చినా, ఎంతవారలైనా కాంతాదాసులే' అంటారుగా. ఆమె యవ్వనపు కాటా అతన్నో ఊపు ఊపేసింది మరి...

అపురూప దృశ్యం

గంటి రమాదేవి



ఎయిర్ ఇండియా విమానం మూడువంతులు ఖాళీగా ఉంది. న్యూయార్క్ నుంచి హైదరాబాద్ మధ్యాహ్నం ఫ్లైట్. ఎకానమీ క్లాసులో ముందు సీట్లలో కూర్చుని ఉన్నారు హాసినీ, హారతి. హైమ... మరీ మరీ పిలి చింది తన పెళ్ళికి! ఇంటర్మీడియట్‌లో మన క్లాస్‌మేట్స్ అందరినీ పిలిచిందట.

"మనవాళ్ళందరూ వస్తారు. మీరూ రండి. పల్లెటూళ్ళో పెళ్ళి... అయిదు రోజుల పెళ్ళి... జీవితంలో గుర్తుండిపోయే అరుదైన సంఘటనల్లో ఒకటి అవుతుందని నా నమ్మకం...

కొన్నాళ్ళు మీ కంప్యూటర్స్‌కీ, మీ అండర్ గ్రౌండ్ లోకల్ ట్రైన్స్‌కీ, పద్నాలుగు గంటల బిజీ ఉద్యోగాలకి 'గుడ్ బై' చెప్పండి తాత్కాలికంగా.

మీ డాలర్స్ ఎప్పుడైనా సంపాదించుకోవచ్చు... కానీ మన దేశంలో, మన ఊరిలో, మన దగ్గరవాళ్ళతో, మన స్నేహితులతో... జాలీగా గడపవచ్చు.

విమానం టేక్ ఆఫ్ అయింది.

హాసిని ముభావంగా ఉంది. "ఏమే! డల్‌గా వున్నావేమిటి? మన ఊరు వెళ్ళడం, మనవాళ్ళందర్నీ చూడడం, నాకు చాలా ఉత్సుకతగా ఉంది. నువ్వేమిటి మూతి ముడుచుకుని..."

హాసిని హారతిని చూసి అంది భారమైన కంఠంతో "నాకు భరద్వాజ్ గుర్తుకొస్తున్నాడు. ఎక్కడున్నాడో!" దిగులు ధ్వనించింది హాసిని గొంతులో.

"ఇంకా మరిచిపోలేదా?"

"ఎలా మరిచిపోవడం? పదహారేళ్ళ వయసులో చేసిన చిలిపి పని... దాంతో భరద్వాజ్ కనపడకుండా పోవడం! ఎలా మరచిపోవడం?"

"అప్పుడు చదువులో నువ్వూ, భరద్వాజ్ టాపర్స్. ఒకళ్ళని ఇంకొకరు మించాలని విపరీతంగా శ్రమ పడ్డారు. నీ వరకు నీవు కృషి చేశావు. కానీ గెలవాలని నువ్వు చేసిన 'ఆ' పని తక్కువదా? దాంతో వాడి దిమ్మతిరిగిపోయి వుంటుంది. యుద్ధంలోనూ, ప్రేమ



కథ కన్విన్సింగ్‌గా ఉండాలి

'ఆర్ ఎక్స్ 100'లో బోల్డ్ సన్నివేశాలను అలవోకగా చేసేసి అలలు సృష్టించిన పాయల్ రాజ్‌పుత్‌కు మామూలుగానూ ధైర్యం చాలా ఎక్కువట. అయితే తొలి చిత్రంలోనే ముద్దులు కురిపించానుకాబట్టి. అదే ఇమేజ్‌తో మళ్ళీ మళ్ళీ చేయమంటే చేయనంటున్నది.

ఆఫర్లు బావున్నప్పుడు ఐటమ్‌సాంగ్స్ ఎందుకంటే, హుందాగా నవ్వేసింది. "నేను పూర్తిగా ప్రొఫెషనల్. తెరమీద ఎంతసేపు కనిపిస్తాను, హీరోయిన్ పాత్రా? ఇంకోటా? అనేవి నేను చూడను. కథ నాకు కన్విన్స్‌గా ఉంటే ఎటువంటి పాత్రకైనా రెడీ" అంటున్నది.

లోనూ ప్రతీచర్య సమర్థనీయమే! ఇప్పుడు బాధ పడడం అనవసరం!''

"హారతీ! ఆ ఐడియా ఇచ్చింది నువ్వే కదా!''

భరద్వాజ్‌ని కొట్టాలంటే, అలాంటి ట్రిక్ చేయాలని... ఆ ప్రేరణతో నేను నీకు ఆ ఆలోచన చెప్పాను. ఆ ఆలోచన నీకు అన్వయించాను. నువ్వు చక్కగా అభినయించావు... మరిచిపోయావా?''

ఇంటర్ ఫైనల్ పరీక్షలో 'టాప్' వచ్చిన వాళ్ళకి... బంగారు పతకం, పదివేలు నగదు బహుమతి... ఇంజనీరింగ్ మొదటి సంవత్సరములో పూర్తి ఫీజు మినహాయింపు'' అని ప్రకటించారు.

ఆ పోటీలో ఇద్దరి పేర్లు ప్రముఖంగా వినబడేవి. ఒకటి హాసిని... అదే నువ్వు. రెండోది భరద్వాజ్... ఆ బహుమానం ఒక్కరికే వస్తుంది. అది ఎవరు? నువ్వా? భరద్వాజా? నాకే గొప్ప టెన్షన్‌గా ఉండేది. ఇక నీ సంగతి ఊహించలేనిది.

అంత ఉత్కంఠ... అప్పుడు నేను చదివిన నవల్లోలా చెయ్యమని నేనే సలహా ఇచ్చాను దానిప్రకారం. ఏదో మిషతో భరద్వాజ్‌ని మన రూమ్‌కి పిలవాలి. ఆ తర్వాత భరద్వాజ్‌తో ఎలా ఆటాడుకోవాలో నిర్ణయించుకున్నాం! మన పథకం విజయవంతమైతే వాడు ఔట్. బహుమతి మొత్తం నీదే! అదే నా గమ్యం...

అప్పటి మన గోల్! అమెరికాలో ఉద్యోగం. ఎలాగైనా నేను అమెరికా వెళ్ళగలను. ఆ ఆర్థిక బలం నాకు ఉంది. కానీ నువ్వు రావాలి. పై చదువులు చదవాలి! అందుకే నేను అలా చేశాను.

అప్పటి నా ఆలోచనల్లో, నేను చెప్పిన 'ఆ' సలహా తప్పుగా అనిపించలేదు' "అనుకున్న ప్లాన్ ప్రకారం... భరద్వాజ్‌ని పిలిచాము... సబ్జెక్టులో సందేహాలు తీర్చుకోవడానికి అనే మిషతో. ఆ రోజు ఆదివారం.

భరద్వాజ్ వచ్చాడు. హాసినికి ఫిజిక్స్‌లో డౌట్‌లు ఉన్నాయని, 'నువ్వు ఇంటెలిజెంట్ కాబట్టి, ఆ డౌట్స్ నువ్వే తీర్చాలి!' అని చెప్పాను.

ముందు నేను అడిగినప్పుడు అతను అంగీకరించలేదు. నేను 'ప్లీజ్' అనగానే 'నో' అనలేకపోయాడు.

భరద్వాజ్ బిడియపడుతూ మన గదిలో ప్రవేశించాడు. 'హాసిని' ఇప్పుడే వస్తుంది. నువ్వు కూర్చో!' అని నేను బయటకు వచ్చేశాను. భరద్వాజ్ సోఫాలో కూర్చున్నాడు... సోఫాకి ఎదురుగా నిలువుటద్దం! టీపాయ్‌మీద వున్న పుస్తకాలు తిరగేస్తున్నాడు.

యధాలాపంగా అద్దంలో చూశాడు. బాత్‌రూమ్‌లో హాసిని స్నానఘట్టం నడుస్తూ ఉంది. లోపల ట్యూబ్ లైట్ వెలుతురు అద్దంలో ప్రతిబింబిస్తోంది. లోపలి దృశ్యం చూసి అదిరిపడ్డాడు. ఉడుకు రక్తం చివ్వున చిమ్మింది. శరీరంలో ఆవిర్లు. అక్కడ నీటి ఆవిరిలు. ఇక్కడ మేని ఆవిరులు. అప్పుడు హాసిని శరీరం మంచులో తడిసిన ఎర్రగులాబీ లాంటిది.

భుజంమీద టవల్ వేసుకుని బయటకు వచ్చింది. "ఎవరు? భరద్వాజ్! నువ్వేమిటి? ఇక్కడ?''అక్కడ ఒక టీనేజ్ కుర్రాడున్నట్టు అప్పుడే గ్రహించినట్టు సిగ్గుపడింది. ఇది నటన కాదు. సహజమే.

"నేను.. నేను... హారతి రమ్మంటే వచ్చాను. సారీ... సారీ ఏదో డౌట్ సరే నే వెళతా...'' తలుపు తీసుకుని భరద్వాజ్ బైటకు పరుగెత్తాడు.

"ఏమే హాసినీ! ఎంత సాహసమే! మొత్తమంతా చూపించి... వాడి మైండ్ బ్లాంక్ చేసివుంటావు''

హారతి మాటలకి హాసిని సిగ్గుపడుతూ అంది.

"పాపం భరద్వాజ్! అసలు నా స్థానంలో నువ్వు వున్నా అంతే! నాకన్నా తక్కువ కాదు నీ సోయగం. ఆ 'షాక్' ఏదో నువ్వు ఇచ్చి ఉంటే బాగుండేది''

"ఆ... నాకేమి అవసరం? అప్పనంగా అందాలు ఆరబోయడానికి! గోల్డ్ మెడల్ కావలసినదానివి నువ్వు! నాకేమి గరజు! అఫ్‌కోర్స్ ఆలోచన నాదే! కానీ ఆచరణ నీది... ఈ దెబ్బతో భరద్వాజ్‌కి కోలుకోలేని దెబ్బ తగుల్తుంది.

"ఎంత చదివినా... ఎంత నేర్చినా ఎంత వారలైనా... కాంతాదాసులే'' అంటారు కదా! అయినా ఇది ఏమైనా సామాన్య యవ్వనపు కాటా! నూనూగు మీసాల చిన్నవాడిమీద సాగిన వేట కాకపోతే!'' ఆ సంఘటన అయినతర్వాత...

పరీక్షలకి ప్రిపరేషన్ సెలవులు మొదలయ్యాయి... పరీక్షా ప్రాంగణంలో భరద్వాజ్ కనపడలేదు. పరీక్ష రాశాడో లేదో తెలియదు. అనుకున్నట్టే హాసిని బంగారు పతకం సాధించింది! దాంతోపాటు వచ్చే నగదూ తీసుకుంది. హారతితోపాటు ఇంజనీరింగ్‌లో చేరింది. భరద్వాజ్ జ్ఞాపకాలు హాసినిని వదలలేదు.

పరీక్ష రాస్తే తప్పకుండా, మొదటి బహుమతి తీసుకునేవాడే! టక్కరితనంతో అది తాను లాక్కుంది. అతని జ్ఞాపకాలు ఆమెను వదలలేదు.



యాక్షన్ ఫిల్మ్ కోరిక

'నమస్తే ఇంగ్లాండ్'కు సిద్ధమైన పరిణీతిచోప్రా యాక్షన్ సినిమా చేయాలని తహతహలాడుతోందట. "హీరోలే ఎక్కువ భాగం యాక్షన్ అంతా చేసేస్తుంటారు. నాకు యాక్షన్ చిత్రం చేయాలని వుంది. ఏ నిర్మాత అయినా నాకు అవకాశం ఇస్తే బోల్డెంత యాక్షన్ చేస్తాను.

'నమస్తే ఇంగ్లాండ్' పూర్తి వినోదం పంచుతోంది. నాకు వివిధ నగరాలకు వెళ్ళి అభిమానులతో గడపడం చాలా ఇష్టం. అభిమానులు ఏ రకమైన ఫీడ్‌బ్యాక్ ఇచ్చినా, అభిమానం కురిపించినా నాకు చాలా చాలా ప్రత్యేక భావాలు కలుగుతాయి" అంటున్నది.

పెళ్ళి మండపం అతిథులతో నిండిపోయింది. హాసిని కళ్ళు భరద్వాజ్‌ని వెతుకుతున్నాయి. హైమ పెళ్ళి జరిగింది. పాత స్నేహితులతో విందు భోజనం ముగిసింది. అప్పుడు కనబడింది హాసిని "ఏయ్! నీ భోజనం అయిందా! నాదీ అయింది. ఎవరితోనో తెలుసా? భరద్వాజతో! నీకు చూపిస్తా! రా!

హాసిని మనసు ఝల్లుమంది. భరద్వాజ్ వచ్చాడా? "ఏమే! మాట్లాడావా? ఏమన్నాడు?"

"తను నన్ను గుర్తుపట్టలేదుట! నేనెవరో తెలియదట! చేసేది లేక వచ్చేశాను. నువ్వు కనబడు. ఎంతైనా మొదటి అనుభవం. అదే దృశ్య అనుభవం నీతోనే కదా! కానీ నిన్నయినా గుర్తుపడతాడేమో చూద్దాం!"

హేమ వివాహం అయిన నాలుగోరోజు... హారతి గదికి వెళ్ళింది హాసిని. మౌనరాగం ఆలపిస్తోంది హారతి. ఎప్పుడూ హుషారుగా ఉండే ఆమె ఎందుకో ఉదాసీనంగా ఉంది.

"సంగీత కచేరీ జరిగింది. పాటలు బాగా పాడాడు. నువ్వు రాలేదేం? సాయంత్రం నుంచి ఎక్కడున్నావు?"

హారతి హఠాత్తుగా అన్నది. "మావాళ్ళకి చెప్పేశాను. నేను భరద్వాజని పెళ్ళిచేసుకోదలిచాను" అని.

నెత్తిన పిడుగుపడ్డట్టు అదిరిపడింది హాసిని. "నీకేమైనా పిచ్చిపట్టిందా? అసలేమైంది?"

హారతి కొంత సమయం అయినతర్వాత చెప్పడం మొదలుపెట్టింది. "ఈ భరద్వాజ నాకు ఓ మొండివాడిలా కనబడ్డాడు.ఇంటర్‌లో ఉండగా నువ్వుప్రయోగించిన అస్త్రం... అదే వివస్త్ర అస్త్రం నేనూ ప్రయోగించాలని భరద్వాజని నా రూమ్‌కి పిలిచాను.

నా అందాల తలుపులు ఒక్కొక్కటి తెరిచాను. తలుపులులాంటి నా వలవలూ తెరిచాను. పరిపక్వమైన అందాలు చూసి ఈ సీనియర్ భరద్వాజ్ కుదేలు అవుతాడనుకున్నాను. అప్పుడు వాడికి బుద్ధి చెప్పాలనుకున్నాను. నేను ఓడిపోయాను.

నాకూ, నా నగ్నత్వానికి ఒక తెర మాత్రమే అడ్డు. అప్పుడు నా దగ్గరగా వచ్చాడు. నా భుజం మీద చెయ్యి వేశాడు. నాకు దగ్గరగా మూర్తీభవించిన మగతనం... ఆ స్పర్శతో నాకు ఒళ్ళు ఝల్లుమంది.

నా నరాలు బలహీనమైపోయాయి. నేనే అతన్ని బలంగా కౌగిలించుకున్నాను. అతని ఆలింగనంలో నాలో స్త్రీత్వం మేల్కొంది. నన్ను తన చేతిలోకి తీసుకుని ఎత్తుకుని వెళ్ళి ఓ సోఫాలో కూర్చోపెట్టాడు.

నేను విడిచిన ఒక్కో వ..వలువా నాపై వేశాడు. అక్కడే భరద్వాజ్ వ్యక్తిత్వం నాకు బోధపడింది.

అతనన్నాడు... "చిరునవ్వుతో, హావభావాలతో, సిగ్గుతో కలగలిసిన భయంతో, ముఖం పక్కకు తిప్పుకోవడంతో, అల్లరితో కడగంటి చూపులతో ప్రేమ నిండిన మాటలతో ఇలా ఎన్నో భావాలతో స్త్రీలు పురుషుల్ని కట్టిపడేస్తారు. అందరికీ మీలాంటి మేని సౌందర్యం వుండదు..

అందంతో కాదు చతురత... సంభాషణా... క్రీగంట చూపు... ఇవి ఆకట్టుకున్నట్టు... ఏ దశలోనూ, దిశలోనూ... దిశ మొల... ఎంత అందమైన స్త్రీదైనా ఆకర్షించలేదు. నాలాంటివాళ్ళకి కొన్ని అభిప్రాయాలుంటాయి. నాకు మీరు నిరాశని మిగిల్చారు"

అప్పుడు నేను భరద్వాజని పట్టుకుని భోరుమని ఏడ్చాను. నేను చేసినది తప్పని నాకే అనిపించింది.

భరద్వాజ మెల్లిగా నా భుజం తట్టి... నా చుబుకం చుంబించి... నా వీపుపై ఆప్యాయంగా తట్టి... కదిలిపోయాడు. అలా వెళ్ళిపోయాడు.

నాలో అతనంటే అపారప్రేమ పుట్టింది. ఇంటికి ఫోన్‌చేసి చెప్పాను. భరద్వాజ్ నా భర్త!"

హారతి ఒక్కొక్క మాటా ఒక్కొక్క తూటాలా హాసిని మనసు గాయపరిచింది. భరద్వాజ్‌కి అంత ఆలోచన వుంటే... ఆ మాట అప్పుడు... తనకెందుకు చెప్పలేదు? వికసించని మనసు వల్లా?

మౌనంగా... వెళ్ళిపోయింది హాసిని. మనసు బరువుతో, కళ్ళు బరువు ఎక్కలేదు. ఆ రాత్రి నిద్ర లేని రాత్రి గడిపింది.

మర్నాడు... భరద్వాజ్ కారు తీసుకువచ్చాడు. వాళ్ళ ఊరు దగ్గరే! హారతిని, హాసినినీ ఎక్కమన్నాడు. "ఈ రోజు ఇక్కడ రివాజు కార్యక్రమాలు జరుగుతున్నాయి. జనం పేకాటలో, పిచ్చాపాటీ కబుర్లతోనూ కాలక్షేపం చేస్తున్నారు. మనం మా ఊరు వెళదాం' అన్నాడు.

"నేనెందుకు? నేను రాను" అంది హాసిని నిరాసక్తంగా. "మీరు రాకుండా ఎలా? మా ఊరిలో మీకో ఊహించని విషయం చూపించాలి హాసిని గారూ!"

"హాసినిగారూ! అనుకుంది హాసిని. హారతీ భరద్వాజ్ ఒకటయినప్పుడు 'హాసినిగారు'గానే మిగిలిపోతుంది"

అయిష్టంగా కారు ఎక్కింది. దగ్గరయినది తాను ముందుగా. హారతి ఇప్పుడు వచ్చి ఏదో మాయచేసి భరద్వాజని దక్కించుకుంది"

భరద్వాజ్ ఊరు దగ్గరే! ఒక గంటలో అక్కడ ఉన్నారు. "మాది వ్యవసాయ... వ్యాపార కుటుంబం... మా కుటుంబాన్ని మీకు పరిచయం చేసే ముందు మీకు కొన్ని చిత్రాలు చూపించాలి"

ఇంట్లో అలికిడి లేదు. పెద్ద ఇళ్ళల్లో ఇది సామాన్యం. ప్రతి మనిషికీ ప్రత్యేకమైన గదులు. నిశ్శబ్దంగా ఉన్న గదిలో ప్రవేశించారు ఆ ముగ్గురూ.

అక్కడ అది విచిత్రమే! హాసిని పోలికలతో ఎన్నో చిత్రాలు... ఇంటర్ చదివేటప్పుడు... ఆ స్నానఘట్టం ఇప్పుడు రంగురంగుల్లో... అనేకమయిన కోణాల్లో నిజంగా దిగ్భ్రమ కలిగించే చిత్రాలు.

హాసిని దిమ్మ తిరిగిపోయింది. భరద్వాజ్ మరిచిపోలేదు. ఆ రోజు. తన చక్షుకటకంలో హాసినిని ఫొటో తీశాడు. అదే ఈ చిత్రాల సమాహారం. తన నగ్నం సౌందర్య చిత్రాలు. శరీరంపై జాలువారే

దళితులగురించి మాట్లాడితే అగ్రవర్ణాలవారి ఓట్లు రావన్న భయంలో మాయావతి వుంది.

-రామ్‌విలాస్ పాస్వాన్, కేంద్రమంత్రి



నీరు ఎంతో సహజంగా ఉంది. మొగ్గ విచ్చుకుంటున్నట్టు మనోహరంగా వుంది తన శరీరం.

అప్పటి ఆ శరీరం. హాసిని కళ్ళు ఎరుపెక్కాయి. ఏమిటీ అవమానం? తనని చూశాడు. చిత్రాలు గీశాడు. ఇప్పుడు హారతితో పెళ్ళికి సిద్ధమవుతున్నాడు. పైగా స్త్రీ అందాన్ని గురించి పెద్ద లెక్చర్!

ఇప్పుడు ఈ బొమ్మలు చూపించి తనని మరీ గాయ పరిచాడు. అశ్లీలత లేని స్త్రీ సౌందర్యం చిత్రంగా గీయడంలో 'గుస్టావ్ కాబెట్, మొడిగ్లియా ఆమెడా' అని భరద్వాజ ఏదో చెప్పబోయేంతలో...

హాసిని చెయ్యి భరద్వాజ చెంపని తాకింది... "నీచుడా! ఏమిటి నీ ఉద్దేశ్యం! నన్ను..."

అక్కడే ఊహించని ట్విస్ట్! ట్విస్ట్ ఇన్ ది టేల్! కథ మలుపు తిరిగింది! ఆశ్చర్యమైన మలుపు! అప్పుడు గుమ్మంలో కనబడిన వ్యక్తిని చూశారు. ఆ ఇద్దరు ముద్దుగుమ్మలు అవాక్కయ్యారు. మరో భరద్వాజ్. అదే ఎత్తులోకానీ కొంచెం కలర్ తక్కువ.

భరద్వాజ్ చెంప తడుముకుంటూ అన్నాడు. "ఈ కథ కొంచెం కన్ఫ్యూషన్‌గానే ఉంటుంది. ముందు కొంచెం కుదుటపడండి! జాగ్రత్తగా వినండి! నేను... అనిల్ భరద్వాజ్! ఇప్పుడు మీరు చూసింది తమ్ముడు అఖిల్ భరద్వాజ్ వాడే ఇంటర్లో మీ క్లాస్‌మేట్!

పెళ్ళిలో హారతి నన్నుచూసి, అఖిల్ అని పొరబడింది. నన్ను పలకరించినప్పుడు... తెలియనట్టే ప్రవర్తించాను. ఎందుకంటే... నిజంగా నాకు హారతి ఎవరో తెలియదు. హాసిని ఎవరో తెలియదు. మీ కాలేజీ పేరు చెప్పినప్పుడు నాకు అర్థమైంది.

నన్ను చూసి మీరు అఖిల్ అనుకున్నారని... ఆ తర్వాత హారతి నాతో ఆ రాత్రి మీరంతా సంగీత విభావరిలో ఆనందిస్తున్నప్పుడు... నేను అపురూప సౌందర్య వీక్షణ చేస్తున్నప్పుడు. అప్పుడు నాకు కథ మొత్తం అర్థమైంది"

విషయం అర్థమవడానికి కొంత సమయం పట్టింది హాసినికీ, హారతికీ...

"లేత వయసులో మీరు ఆడిన నాటకానికి, అఖిల్‌కి మతి పోయింది. నా దగ్గరికి వచ్చాడు... నేను అప్పుడు మిడ్నపూర్ మెడికల్ కాలేజీలో మెడి సిన్ మొదటి సంవత్సరం చదువుతున్నాను. పిచ్చివాడిలా, ఉద్రాసీనంగా వున్న వాడిని చూసి గుచ్చిగుచ్చి అడి గాను. వాడు వివరంగా చెప్పాడు. వాడు ఏడుస్తున్నాడు.

చదువు మానివేస్తానన్నాడు. ఎప్పుడూ హాసిని జపమే! పిచ్చి పట్టింది. సైకియాట్రిస్ట్ రెండు వారాలు చికిత్స చేసినతర్వాత మళ్ళీ మామూలు మనిషి అయ్యాడు. నెమ్మదిగా నచ్చచెప్పి పరీక్ష రాయించాను. ర్యాంక్ రాలేదు... సీటు వచ్చింది. పెయిడ్ సీటు.

నేను వైద్యవిద్య అభ్యసిస్తున్నాను. నాకు హ్యూమన్ అనాటమీ తెలుసు... వాడికి మానవ శరీర శాస్త్రం మీద ఆసక్తి కలిగింది హాసినిగారిని చూసిన తర్వాత.... స్వతహాగా వాడు ఆర్టిస్ట్... అందుకే మీ బొమ్మలు ఎక్కడ పడితే... అక్కడ అనేక కోణాల్లో గీశాడు. అందమైన చిత్రాలు... వాటిలో అశ్లీలత లేదు. ఇదో రకం పిచ్చి. ఎవరినీ బాధించని పిచ్చి.

హాసిని తాను చేసిన తప్పర్థమైంది. హాసిని "సారీ... మీరు అఖిల్ అనుకుని" బాధపడుతూ అంది.

"మీరిద్దరూ బాధపడనక్కరలేదు. మానసిక విశ్లేషణలో ఒక కొత్త విషయం బోధపడింది.

ప్రేమలో వున్నప్పుడు మనిషి ప్రవర్తనలో మార్పు వస్తుంది. గంభీరంగా వుండే మనిషి కూడా సామాన్యుడిలా మారిపోతాడు. మిస్ హాసిని... అప్పుడు ఆ చిన్నవయసులో అఖిల్ ప్రేమలో పడింది.

అందుకే ఆమె, హారతి చెప్పిన 'వశీకరణ' ఉపాయానికి ఒప్పుకుంది. పైగా ఆమెకు అవసరం కూడా ఉంది. ఆ గందరగోళ పరిస్థితుల్లో అలా చేయడం



అసమ్మతివాదులే అసలు సిసలు దేశభక్తులు. సోషల్ మీడియాలో గళం విప్పాలి అందరూ.

-దివ్యస్పందన, కాంగ్రెస్ నేత

వింతకాదు. అఖిల్ అంటే ఉండే ఆరాధనవల్లే అప్పుడు ఆ విచిత్ర వస్త్రాపహరణకు ఒప్పుకుంది"

హాసిని తేరుకుంది. అపరాధభావన పోయింది. కోపం పోయి దాని స్థానంలో కుతూహలం ప్రవేశించింది. "అనిల్ గారూ! మరి హారతి"

అనిల్ హారతివైపు చూసి అన్నాడు.

"వలపులో వున్న వ్యక్తి ఇలా బిజ్జార్ (వింతగా)గా ప్రవర్తిస్తుంటారని చెబుతారు"

"అంటే హారతి మిమ్మల్ని..."

"ఆ సంగతి... నన్నుకాదు... ఆమెని అడగాలి"

ఆ సమయంలో అఖిల్ లోపల పని ముగించుకుని బయటకు వచ్చాడు.

"ఏ దేశమైనా, ఎంత పెద్ద ఉద్యోగాలు చేసినా, మన దేశవాసికి కొన్ని కట్టుబాట్లు వుంటాయి. మన భోజన కట్టుబాటు చూడండి. ఒక సమయం... ఒక స్థలం... మనకి అలవాటు. కోక్ తాగుతూ, బర్గర్ తిన్నా, మనం లంచ్ చెయ్యలేదని అంటాం. సమయమూ, సందర్భమూ లేని కామం అక్కడిది.

ఇక్కడ వన్ నైట్ స్టాండ్‌లాంటివి అరుదు. ఇక మన వివాహ వ్యవస్థ, దాన్లో ఉండే ఆధారాలు విశిష్టమయినవి. మన విశ్వాసాలు పవిత్రమైనవి. మీ నగ్న సౌందర్యం చూసినతరువాత నాకూ, అఖిల్‌కీ వేరే ఆలోచనే లేదు. మీరు... మీరుమాత్రమే... మా జీవిత భాగస్వాములు... అని నిర్ణయించుకున్నాం"

తిరుగు ప్రయాణంలో అఖిల్ భరద్వాజ్ కూడా వాళ్ళతో ఉన్నాడు.నాలుగో రోజు పెళ్ళితంతు అయిన తర్వాత హేమ ఖాళీగా ఉంది.

"అమ్మాయిలూ! జరిగినది నాకు అనిల్ చెప్పాడు.. నాకూ అనిపించింది... మీ జంటలు సరిగా కుదిరాయని... హారతి ఇప్పటికే ఇంట్లో వాళ్ళతో మాట్లాడింది. హాసినికి అభ్యంతరం లేకపోతే"

హాసిని లేచి లోపలికి వెళ్ళిపోయింది. "హేమా! ఇలా రా!" అని పిలిచింది.

లోపలికెళ్ళిన హేమతో, హాసిని అంది-

"నా దేహాన్ని పూర్తిగా అఖిల్ చూశాడు. అతనే ఆఖరు వాడు కావాలి"

హేమ నవ్వుతూ బయటకు వచ్చింది.

"లైన్ క్లియర్! ఇక పెళ్ళికి ఏర్పాట్లు చేసుకోవాలి. ఒకటి కాదు. రెండు... హాసినీ అఖిల్... హారతీ అనిల్. ఇంటి పేరు ఒక్కటే... భరద్వాజ్"

కన్నె వధువుగా మారింది. సాంప్రదాయబద్ధంగా వివాహాలు జరిగాయి.



నిరాశపడ్డా

'సాహబ్', 'బివి ఔర్ గ్యాంగ్‌స్టర్ 3' వైఫల్యం బాలీవుడ్ భామ చిత్రాంగదను బోల్డెంత నిరాశ పరిచిందట. "ఈ సినిమాపట్ల చాలా అంచనాలు పెట్టుకున్నాము. ఏ దర్శకుడూ చెడ్డ సినిమా తీయాలని భావించడు.

అయితే, దీన్ని సరిగ్గా రాయలేదని చెప్పాల్సి వస్తోంది. చాలా నిరాశ చెందాను" అంటున్న చిత్రాంగద 'బాజార్' సినిమాపట్ల మరోమారు ఆశల ఊసులు చెపుతున్నది. "'బాజార్'లో నా పాత్రకు పెద్దగా నిడివి లేదు. కాని ప్రాధాన్యం గల పాత్ర" అంటూ గొప్పలు విప్పింది.



మీరు ఏమి తింటున్నారు

ఎన్ని విధాలా మన ఆరోగ్యం బావుండాలి అంటే మన నోటిలోని పళ్ళు బలంగా వుండాలి. పళ్ళు ఆరోగ్యంగా వుండాలి అంటే మనం తినే ఆహారం సరిగ్గా వుండాలి. నోటియొక్క ఆరోగ్యం అతిముఖ్యంగా తినే ఆహారంమీదే ఆధారపడి ఉంటుంది. సాధారణంగా నోటి, నోటిలోని పళ్ళ ఆరోగ్యంకోసం ఎంతోమంది చెప్తారు.

ఏఏ పదార్థాలు తింటే అపాయమో కూడా మనం తెలుసుకోవాలి. కొన్ని పదార్థాలు తింటే పళ్ళు, చిగుళ్ళు దెబ్బతింటాయి.

వాటిని దూరం పెట్టాలి. నోటిని, పళ్ళను ఆరోగ్యంగా వుంచుకోవటానికి ఏఏ పదార్థాలకు దూరంగా వుండాలో తెలుసుకుందాం రండి.

కాండీలు, పంచదార తిండ్లు : చూడటానికి కాండీలు, చాక్లెట్లు మనకేమీ చెడుచేయవు అనిపించినా వాటిని ఎక్కువ తినటంవల్ల మన పళ్ళు ఎక్కువ పంచదారను స్వీకరించవలసి వస్తుంది. దానివల్ల వాటి ఆరోగ్యం బాగా దెబ్బతింటుంది.

నమిలే చూయింగ్‌గమ్‌లలో కూడా పంచదార వుండి మన పళ్ళ ఎనామినల్‌మీద పేరుకునిపోతుంది. పట్టించుకోకపోతే పళ్ళు విరిగిపోతాయి, అరిగిపోతాయి.

పంచదార లేని చూయింగ్‌గమ్‌లను నమలటం వీటికి మంచి ప్రత్యామ్నాయం.

ఐస్ చల్లదనంకోసం కాదు: చాలామంది ఐస్ నమలటంవల్లో లేదా చప్పరించటం వల్లో పళ్ళకు మంచిదనుకుంటారు.ఎందుకంటే ఐస్ ముక్కలు నీటితో తయారవుతాయి. వాటిలో పంచదార ఏమీ వుండదు. కానీ అలా అనుకోవటం సరికాదు, ఏవైనా గట్టి పదార్థాలు నమిలినప్పుడు పళ్ళు ఇబ్బందిపడతాయి. వాటిమీద వున్న ఎనామిల్ పోతుంది.అందుచేత ఐస్ ముక్కలు నమలటం, చప్పరించటం చేయకూడదు. దానికంటే నీళ్ళు తాగటం మంచిది.

పులుపు ఎంత తింటున్నారు? : అతిగా



Courtesy : STAYFIT

సిట్రస్ జాతికి చెందిన పుల్లటి పండ్లను తినటంవల్ల లేదా పుల్లని రసాలు తాగటంవల్ల పళ్ళపై ఎనామిల్ పోయి పళ్ళు తొందరగా పాడయ్యే అవకాశం ఎక్కువ. ఒక అరకప్పు నిమ్మరసంతో కూడిన ఒక గ్లాసు మంచినీళ్ళు ఎక్కువగా తాగటం మంచిది కాదు. దానికంటే మంచినీళ్ళు తాగటమే మేలు.

కెఫిన్‌తో జాగ్రత్త : సహజసిద్ధంగా కాఫీ, టీలు పరిమితంగా తీసుకుంటే ఆరోగ్యానికి మేలేచేస్తాయి. కానీ ఎక్కువశాతంమంది ప్రజలు వాటికి పంచదారను కలిపి తాగుతారు. అదే చాలా దురదృష్టకరమైన విషయం. కెఫిన్ వుండటంవల్ల కాఫీలు, టీలు తాగితే నోరు పొడిబారిపోతుంది. మాటిమాటికీ తాగటంవల్ల తెల్లగా ముత్యాలుగా మెరిసే పళ్ళవరస తన రంగు కోల్పోయి పచ్చబారిపోతుంది.

జిగురు నిండిన ఆహారం : చాలామంది ఆరోగ్యకరమైన ఆహారం అంటే మొదటగా డ్రైఫ్రూట్స్‌ను గుర్తుతెచ్చుకుంటారు. కానీ ఎక్కువ శాతం డ్రైఫ్రూట్స్ జిగురు కలిగివుంటాయి. దానివల్ల తిన్న తర్వాత అవి మిగిలిన ఆహారపదార్థాలకంటే ఎక్కువ సమయం పళ్ళకు అత్తుకుని వుంటాయి.

తరుచుగా మీరు డ్రైఫ్రూట్స్ తినేవారైతే తినటం పూర్తయిన వెంటనే నోటిని మంచినీటితో పుక్కిలించాలి. సాధ్యమైనంతవరకు బ్రష్‌తో పళ్ళను శుభ్రం చేసుకోవటం ఇంకా మంచిది.

చిప్స్ తినటం: కరకరలాడే చిప్స్ తినటం మన కందరికీ ఇష్టం. అవి బంగాళాదుంప చిప్స్ కానీ లేదా పిండి వంటలు అవనీ వీటన్నింటిలో పిండిపదార్థాలు ఎక్కువగా వుంటాయి.

అవి ఎనామిల్ దగ్గర చిక్కుబడిపోతాయి. అందుచేత చిప్స్, కారప్పూస, బిస్కెట్లో, ఏమి తిన్నా సరే అవి పళ్ళలో ఇరుక్కుపోయి, పళ్ళు దెబ్బతినకుండా వుండాలి అంటే తిన్న ప్రతిసారీ బ్రష్‌తో పళ్ళ మధ్య చిక్కుకున్నవాటిని బైటకు పంపించేయాలి.


ఆల్కాహాల్ తగ్గించండి : మద్యం తాగటం వల్ల శరీరంలో డీహైడ్రేషన్ పెరుగుతుంది. నోరు ఎండిపోతుంది. అతిగా మద్యం తాగే వాళ్ళకు దీర్ఘకాలంలో, నోటిలో ఊరే ద్రవాలు తగ్గిపోతాయి. దానివల్ల నోటికి సంబంధించిన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి.

పంటి చిగుళ్ళు దెబ్బ తింటాయి.ఆహారం తినటంవల్ల మనకు కావాల్సిన శక్తి అందటంతోపాటు మనకు ఆరోగ్యం, ఆనందం లభిస్తుంది.

అందుచేత మనకిష్టమైన, నోరూరించే పదార్థాలను తినే ముందుగా వాటివల్ల మన ఆరోగ్యానికి మంచిదా, కాదా అన్నది ఆలోచించాలి.

ప్రత్యేకించి ఆహారం మన శరీరంలో ప్రవేశించటానికి ముఖద్వారమయిన నోరు, పళ్ళు చక్కగా వుండేట్టు చూసుకోవాలి.

సత్యాన్వేషణ



అట్లతద్దె
(తేది: 27.10.2018)

నిజానికిది ఆటలతద్దె. కన్నెపిల్ల లంతా ఆటలాడి, పాడి ఒకరి కృషినీ, ప్రతిభనీ మరొకరికి చూపించుకునే తదియ (తద్ది-తద్దె) ఇది.

శ్రీమద్రామాయణంలో సీతమ్మ బంతి ఆటని ఆడుతున్న నెపంతో 5000 మంది యోధులు లాగితే తప్ప కదలని పెద్ద ఇనుపభోషాణం కిందకి వెళ్ళిన బంతిని అవలీలగా ఎడమచేతితో నెట్టి బంతిని తీసుకుంది.

ఆ భోషాణంమీద బరువైన శివ ధనుస్సుండి ఉండడం మరో విశేషం. అలాగే సత్యభామ తన యుద్ధ నైపుణ్యాన్ని చిన్నప్పుడే ఆటపాటలలో చూపింది. కన్నెపిల్లల్లో దాగిన శక్తీ, ప్రతిభా, నైపుణ్యమనేవి ఆటలద్వారా తెలుసుకోగలమన్నమాట. అందుకు ఏర్పడిన పండుగ ఇది. ❐

త్రికాలజ్ఞాని

షిర్డీ సాయికి భూత భవిష్యత్ వర్తమానాలు మూడూ తెలుసు.

గోవా నుండి భక్తుడు రాగానే 'నీ మొదటి జీతం నాకిస్తానన్నావుగా! ఆ 15 రూపాయలూ ఇయ్యి చాల!'న్నాడు. ఇది భూతకాల జ్ఞానం. షిర్డీ గొప్ప భవంతులతో, భక్తుల రాకపోకలతో ఓ పెద్ద దివ్య పుణ్యక్షేత్రంగా మారుతుందన్నాడు. అది భవిష్యత్ జ్ఞానం.

తన పసిబిడ్డ పాలు తాగుతుంటే భర్త తనని పిలిచాడనే పరధ్యానంతో కొలిమికి గాలితిత్తి వేస్తూన్న తల్లి కాస్తా లేచింది. ఆ బిడ్డ నిప్పుల కొలిమిలో పడుతుంటే సాయి తన చేతిని పంపి రక్షించాడు. ఇది వర్తమాన జ్ఞానం. కాబట్టి సాయి త్రికాలజ్ఞాని. ❐

యతో ధర్మస్తతో జయః

దుర్యోధనుడు కురుక్షేత్ర యుద్ధానికి వెళ్ళబోతూ తల్లి గాంధారికి పాదాభివందనాన్ని చేయగానే ఆమె- ధర్మం ఎటువైపుంటే జయం అటే లభించుగాక! **(యతో ధర్మస్తతో జయః)** అని ఆశీర్వదించిందేతప్ప 'నీకే విజయం లభించుగాక!' అని దీవించలేదు.

దానిక్కారణం దుర్యోధనుణ్ణి తాను మార్చుకోగల్గినదే అయినప్పటికీ వాడి మీద ధృతరాష్ట్ర-శకుని-కర్ణ ప్రభావం హెచ్చుగా ఉన్న కారణంగానూ, జరిగిన అవమానములూ, దుస్సంఘటనలూ ద్వారానైనా వాడికి జ్ఞానం లేని- రాని కారణంగానూ వాడి చావు నిశ్చయమని భావించి అలా దీవించింది! ❐

శ్రీ దక్షిణామూర్తి స్తుతి

అపార కారుణ్య సుధాతరంగైః
అపాంగ పాతైరవలోకయంతమ్।
కఠోర సంసార నిదాఘ తప్తాన్
మునీనహం నౌమి గురుం గురూణామ్॥

అపారమైన దయామృత తరంగాలను తన కడకంటి చూపులనుండి జాలువారేలా చూసేవాడు, ఆ చూపులతో కఠోరమైన సంసారపుటెండ సెగలతో తపించేవారిని చల్లబరిచి శాంతినిచ్చేవాడు, గురువులకు గురువు అయిన దక్షిణామూర్తికి నమస్కారం. ❐

శుక్రమౌఢ్య త్యాగం
(తేది: 30.10.2018)

సూర్యునికి సమీపంగా ఏ గ్రహం వచ్చినా ఆ గ్రహం తనకుండే ప్రకాశాన్ని

{ మానవ ప్రయత్నం మంచిదైతే, దైవ సహకారం తప్పక ఉంటుంది. }

(ప్రభావాన్ని) కోల్పోతుంది.

దాంతో భార్యా సహకారాన్నిఅందించే వాడూ, సంతానాన్ని కలిగించగల శక్తిని ఇచ్చేవాడూ **(కళత్రకారకః వీర్యప్రదాయకః)** అయిన శుక్రుడు సహకరించాలని ఉన్నా సహకరించలేకపోతాడు. అందుకని దాన్ని శుక్రమౌఢ్యం సమయంగా చెపుతారు.

అలాంటి శుక్రమూఢమి 30వ తేదీతో తొలిగిపోతున్న కారణంగా శుభ ముహూర్తాలని పెట్టించుకోవచ్చు.

30వ తేదీన శుక్రుడు తొలగిపోవడాన్నే 'త్యాగం' అంటారు. ❐

గోవిందనామం

'గో' అనేసంస్కృతపదానికితొమ్మిది అర్థాలు వున్నాయి. కొన్నిటిని తెలుసుకుందాం! 'విందా' అంటే రక్షించేవాడు అని అర్థం. 'గో' అనే పదానికున్న ఒక అర్థం 'వంశం' అని. కాబట్టి 'గోవిందా!' అంటే 'మా వంశాన్ని రక్షించేవాడా!' అని ప్రార్థించడం దీనర్థం.

అలాగే 'గో' అనే పదానికి 'మాట' అని కూడా అర్థంకాబట్టి 'గోవిందా!' అంటే 'నేను మాట్లాడే మాటని రక్షించేవాడా!' అని అర్థం.

ఏదైనా ఓ మాటని నేను గనుక అంటే ఆ మాటమీద నిలిచే శక్తినీ, మాట తప్పనితనాన్నీ అనుగ్రహించు అని కోరుకోవడమన్నమాట! ఎంత గొప్ప నామం 'గోవింద!' అనేది. ❐

ఆరోగ్య అంశాలు

కొత్తకాలం, కొత్తనాగరికతా వచ్చాక వెనకటిదంతా కొట్టిపారేస్తున్నాంగాని కాలం గడుస్తున్నకొద్దీ వెనక కాలంలో ఎలా ఉండేవారో ఆ విధానమే మంచిదని నిరూపణ అవుతోంది.

మంచినీళ్ళని మనమే పట్టుకెళ్ళడం, సూర్యోదయానికి ముందే నిద్రలేవడం, వ్యాయామంపేరిట భార్యకి ఇంటి పనులలో సహాయపడడం, ప్రాణాయామాన్ని చేసుకుంటూ ఒత్తిడినీ, కోపాన్నీ, ఆవేశాన్నీ అదుపులో ఉంచుకోవడం, ఇవన్నీ శరీరంతోపాటు మనసుకీ ఆరోగ్యాన్ని ఇచ్చే అంశాలు.



షోలా సింగారీలు

సంస్కృతీ, సంప్రదాయాల విషయంలో మనదేశం మిగతా ప్రపంచానికి విభిన్నంగా వుంటుంది. అనేక ఆచారాలు, సంప్రదాయాలు, అలవాట్లు దేశంలోని ఆ యా ప్రాంతాలను అనుసరించివుంటాయి.

భారతీయుల విశ్వాసాలు, సంప్రదాయాలు వారి జీవితాల్లో విడదీయరానంతగా పెనవేసుకుని వుంటాయి. దేశంలో ఎంతటి భిన్నత్వం ఉన్నప్పటికీ ఆచార, వ్యవహారాలు, సంస్కృతీ, సంప్రదాయాల విషయంలో ఏకతాటిపై నడుస్తుంటారు.

ప్రతి కార్యక్రమం వెనుక ఓ పద్ధతి, ఆచారం వుంటాయి. మిగతా ప్రపంచం మాదిరి మన దేశంలో ఆభరణాలను ధరించడమన్నది ఫ్యాషన్ పోకడ కాదు.


ప్రతి పండుగకు, ప్రతి ఉత్సవానికి, ఇంట్లో బిడ్డ పుట్టిన దగ్గరనుంచి జరిగే ప్రతి కార్యక్రమానికి ఓ ప్రత్యేకత, అనుబంధం వుంటాయి. వివాహిత స్త్రీలకు ప్రత్యేక చిహ్నాలు,ప్రత్యేక ఆభరణాలు వుంటాయి. అలంకారం కోసం మాత్రమే అన్నట్లు కాకుండా, ఆచార సంప్రదాయాల ప్రకారం వధువు ఆభరణాలు ధరిస్తుంది.

పాపిట పెట్టుకునేపాపిట బిళ్ళనుంచి, కాలివేళ్ళకు పెట్టే మెట్టెలు దాకా ప్రతి దానికీ ఓ గుర్తింపు, ప్రత్యేకత వుంటాయి. వాటిలో ముక్కుపుడక ఒకటి.

హిందీలో నథ్ లేదా నథ్ని తమిళంలో మూక్కుథి, బెంగాలీలో నాకా పిన.కన్నడలో ముగుటి, తెలుగులో ముక్కుపుడకగా పిలుస్తారు.

పెళ్ళిరోజు తప్పకుండా పెద్ద ముక్కెర ధరించే సంప్రదాయం కొన్ని ప్రాంతాల్లో వుంది. తర్వాత దాన్ని చిన్నగా మార్చుకుంటారు.జీవితమంతా దాన్ని ఓ వైవాహిక చిహ్నంగా ధరించే ఆచారం కొందరికి ఉంది. వివాహి తల ఆభరణంగా దీన్ని ధరిస్తారు.

బంగారం, ప్లాటినం, వెండి తదితరాలలో విలువైన వజ్రాలు, ముత్యాలు, రాళ్ళు పొదిగి తయారు చేస్తారు. తమ ముఖానికి సూటయ్యే, అందాన్ని పెంపొందించుకునే రకాలను ఎంచుకునే ఛాయిస్‌లు అనేకం. భారతీయ వధువుల షోలా శింగార్‌లో ముక్కుపుడక వేదకాలం నుంచి అంతర్భాగంగా వుంది. నథ్ అన్న పదం 'నాథ్' అన్నదాన్నుంచి జనించింది. అంటే భర్త అని అర్థం.



హైందవ గ్రంథాల్లో

వేదాలు, శాస్త్రాలను అనుసరించి ముక్కుపుడకుకు ఎనలేని ప్రాధాన్యం ఉంది. చెవులు, ముక్కు కుట్టించుకోవడమనేది హైందవులకు పవిత్ర కార్యక్రమం. 'కర్ణవేధ' అంటారు. ఆడపిల్లలు రజస్వల వయస్సుకు వచ్చినప్పుడు లేదా వివాహానికి ముందు వారికి ముక్కు కుట్టించే ఆచారాన్ని 'శుశ్రుత సంహిత' అంటారు.

ప్రేమ, భక్తి, సంతానోత్పత్తి దేవతగా పేరొందిన పార్వతీదేవి ధగధగాయమానంగా ముక్కు పుడక ధరిస్తుంది. ఆదిశంకరాచార్యుడు రాసిన అనేకవైదిక. హైందవగ్రంథాలలో లక్ష్మీదేవి ధరించిన ముక్కుపుడక వర్ణనలు వుంటాయి.

లక్ష్మీదేవి భక్తురాళ్ళంతా తమ కోరికలు నెరవేరడానికి ముక్కుపుడక ధరించాల్సిందిగా 'త్రిపురసుందరి స్తోత్రం'లో వుంటుంది. ప్రతి దేవతామూర్తులకు ముక్కుపుడకలుంటాయి. కొల్హాపూర్ మహాలక్ష్మీదేవి, పార్వతీదేవి, రాధాదేవి,

తుల్జాపూర్ ఉగ్రరూప శ్రీభవాని, బెజవాడ కనకదుర్గమ్మ- ముక్కుపుడకలతో కళకళలాడుతుంటారు. కామసూత్రలో సైతం దీని ప్రస్తావన వుంది.

ముక్కును సరైనప్రదేశంలో కుట్టించుకుని, పుడక ధరించడంవల్ల మహిళల్లో నెలసరి నొప్పులు తగ్గించడంలో ఉపకరిస్తుందని 'శుశ్రుత సంహిత' ఆయుర్వేద గ్రంథం పేర్కొంటున్నది.

కుడిపక్కకంటే ఎడమవైపు ముక్కుపుడక ధరించడం ఉత్తమం. ఎందుకంటే మహిళల పునరుత్పత్తి అవయవాలతో అనుసంధానమయ్యే నరాలు ఈవైపునే ఎక్కువగా వుంటాయి.

ఐతే ప్రాంతాలు, వర్గాలను అనుసరించి ముక్కెర ఏవైపు ధరించాలన్నది ఆధారపడివుంటుంది. సింధూరం, మంగళసూత్రాలకు ఎంతటి ప్రాధాన్యం వుంటుందో దీనికీ అంతే ఇస్తారు.

ఒక వేళ ముక్కుపుడక పోతే, అది అశుభ సూచకంగా భావిస్తారు. కొన్నిచోట్ల భర్తమాత్రమే ముక్కెరను భార్యకు బహుమానంగా ఇవ్వాలి. ఇతరులనుంచి తీసుకోవడం అనేది అనైతికంగా పరిగణిస్తారు.

దేశంలో ఏ రాష్ట్రం, ఏ ప్రాంతంలో వున్నా వారి వారి ఆచార సంప్రదాయాలను అనుసరించి వివాహితులకు కొన్ని తప్పనిసరి ధారణలు వుంటాయి. అమ్మాయి వివాహితగా మారగానే, తన కొత్త ప్రయాణం ఆరంభం అవుతుంది.

ఆమెకు వివాహిత గుర్తింపు ఇచ్చే ధారణలనే 'పంచమాంగల్యాలు'గా పరిగణిస్తారు. ఇవి ఆమె తన భర్త ఉన్నంతకాలం ధరిస్తుంది.

సిందూరం : సిందూరం లేదా కుంకుమ వివాహితకు సైలెంట్ చిహ్నంవంటిది. ఎర్రని కుంకుమను వివాహితులు తమనుదుటన, పాపిట నడుమ ధరిస్తారు. నుదుటి నడుమ ఎర్రనిబొట్టు ధరిస్తారు.

చరిత్రను పరికిస్తే సిందూరం ధరించే ఆచారం ఐదువేల సంవత్సరాల నాటిది. దీనికి ఎంతో ప్రాధాన్యం ఉంది. మహాభారతంలో తన ఐదుగురు భర్తలు తనను కాపాడలేదన్న నిరసన, అవమానభారంతో ద్రౌపది తన నుదుటి సిందూరాన్ని చెరిపి వేస్తుంది. రామాయణంలో సీత తన భర్తను ఆహ్లాదపరిచేందుకు సిందూరం ధరిస్తుంది.

వనవాసకాలంలో ప్రత్యేకంగా కుంకుమరాళ్ళు



నూరుకుని, స్వయంగా సిందూరాన్ని తయారుచేసుకునేది. సిందూరధారణ మహిళాశక్తిగా పరిగణిస్తారు. ఇలా నుదుటన ఎర్రని కుంకుమ ధరించడం 'సౌభాగ్యం'గా భావిస్తారు.


శృంగార ఉద్దీపనలకు ఇది అవసరంగా భావించే విశ్వాసమూ వుంది. స్వచ్ఛమైన కుంకుమరాళ్ళనుంచి తయారయ్యే సిందూరంలో మెటల్ మెర్క్యూరీ రక్తపోటు నియంత్రణలో సాయపడుతుంది.

ముక్కుపుడక: దీని ప్రాముఖ్య, ప్రాశస్త్యాలను ముందే పేర్కొన్నాము. ఇటీవలికాలంలో ఫ్యాషన్ పోకడగా అవివాహితలు ధరించవచ్చునేమో కాని, ఇది నవవధువుల పదునారు శింగారాల్లో ఒకటి. ముక్కు కుట్టించుకోవడమనేది పార్వతీదేవికి ఇచ్చే గౌరవంగా భావిస్తారు.

మంగళసూత్రం : వివాహ మహోత్సవంలో మంగళసూత్రానిదే ప్రాధాన్యం. పచ్చని పవిత్రమైన తాడుకు, సూత్రాలు కట్టి వరుడు, వధువు మెడలో మూడు ముళ్ళు వేస్తాడు. ఇది వారిద్దరి నడుమపవిత్ర బంధాన్ని పెనవేస్తుంది.

దీనితోపాటు నల్ల పూసల్ని పసుపుదారానికి గుచ్చి కూడా ముడివేస్తారు. ఏడేడు జన్మలకు ఈబాంధవ్యం పదిలంగా వుండాలని పెద్దలు దీవిస్తారు.

గాజులు : హైందవ సంస్కృతిలో వివాహిత ధరించాల్సిన మరో పవిత్ర చిహ్నం గాజులు. అవివాహితులు కూడా ధరిస్తారు కాని, వివాహితులకు సౌందర్యానికి మించిన ప్రతీక ఇది.



అదృష్టానికి, ఆరోగ్యానికి, సిరిసంపదలకు, హైందవతనానికి చిహ్నం. ప్రాంతాలు, సంప్రదాయాలను అనుసరించి గాజుల రంగును ఎంచుకుంటారు. ఎరుపు ఎనర్జీకి, సంపదకు, ఆకుపచ్చ అదృష్టానికి, సంతానోత్పత్తికి, పసుపు సంతోషానికి, తెలుపు కొత్త ఆరంభానికి, నారింజ విజయానికి, వెండి శక్తికి మనోధైర్యానికి, బంగారం అదృష్టానికి, సంపదకు చిహ్నాలుగా భావిస్తారు.

మెట్టెలు : వివాహిత స్త్రీల సౌందర్య వస్తువుల్లో, అలంకారాల్లో, తప్పనిసరిగా ధరించాల్సిన వాటిలో మెట్టెలు అంతర్భాగాలు. కాలి బొటనవేలి పక్కవేలికి మెట్టెలు ధరిస్తారు. పెళ్ళిలో వీటిని మేనమామ వధువుకు బహూకరిస్తాడు. వెండిమెట్టెల్ని మాత్రమే ధరించే ఆచారం ఉంది.

బంగారాన్ని పాదాలకు ధరించడం సరికాదన్నది శాస్త్రం. బంగారం లక్ష్మీదేవి ప్రతిరూపంగా భావిస్తారు కాబట్టి, నడుము కింది భాగంలో బంగారాన్ని ధరించడం భావ్యం కాదన్నది సంప్రదాయం.

వెండిని పాదాలకు ధరించడాన్ని మంచి చిహ్నంగా, ఆరోగ్యంగా భావిస్తారు. భూమి నుంచి శక్తిని శరీరానికి ప్రవహింపజేయడంలో సహకరిస్తుంది. శరీరానికి శక్తిని చేకూర్చుతుందన్నది విశ్వాసం.

పాదంలోని రెండోవేలికి వెండి మెట్టెను ధరించడం వల్ల కొన్ని నరాలపై, ప్రెజర్‌వుండి పునరుత్పత్తి వ్యవస్థకు అనుకూలంగా వుంటుందని ఆయుర్వేదం పేర్కొంటున్నది. అనేక ప్రసూతి సంబంధిత సమస్యలకు పరిష్కారంగా పరిగణిస్తారు.

ఋతుక్రమం సజావుగా సాగుతుందని ఆయుర్వేద గ్రంథాలు పేర్కొంటున్నాయి. ఈ ఐదు చిహ్నాలు మహిళలను చూడగానే వివాహితగా చెప్పకనే చెప్తుంటాయి. ఏ వ్యక్తిని చూసినా ముందుగా చూపు మరలేది ముఖంవైపునకే.

తలపై ఆకర్షణీయమైన ఆభరణాలంటే చూపు మరల్చడం కష్టమౌతుంది. ఆడవారి అలంకరణలో శిరస్సు ఆభరణాలదికీలకస్థానం.

తలపై అందాల అల్లికలు


వివాహ సమయంలో ఈ ప్రాధాన్యం మరీ ఎక్కువ. ముఖానికి, వస్త్రధారణకు నప్పేవాటిని ఎంచుకోవాలి. వివాహ సమయంలో తల ఆభరణాలు ధరించడం తప్పనిసరిగా వుంటున్నది.

మట్టపట్టి: పాపిటను రెండువైపులా కలుపుతూ చెవుల దాకా ధరించే రకరకాల ఆభరణాల ఛాయిస్ వుంటుంది. పాపిటబిళ్ళకు రెండువైపులా పరుచుకుని అందంగా, ఆకర్షణీయంగా వుంటుంది.

వీటిలో ముత్యాలు, రాళ్ళు, బంగారం, వజ్రాలు పొదిగిన ఎన్నో రకాలుంటాయి. సందర్భం, ముఖాకృతులను అనుసరించి ఎంచుకోవచ్చు.

బహుళ వరసలతో భారీగావుంటాయి. పెళ్ళిళ్ళలో ధరించే ఆభరణాలివి.

పాపిటబిళ్ళ : ఇది సంప్రదాయమే కాదు ఫ్యాషన్ యాక్ససరీ కూడా. ఎన్నో ఆకృతులు, సైజుల్లో లభించే విస్తృతమైనవి. చాంద్ టిక్కా- చంద్రవంకను పోలి వుంటుంది. భారతీయ వధువులు విస్తృతంగా వాడే



రకం. మార్వారీ వివాహాల్లో కనపడేవి 'బొర్ల' పాపిట బిళ్ళలు. మొఘలాయి డిజైన్లు మరో రకం.

పోల్కి వజ్రాలు, పూసలు పొదిగి వుంటాయి. సింపుల్‌గా ధరించేవి టియర్ డ్రాప్స్. పేరులోనే రూపం ఉంది. తెల్లరాళ్ళు, ముత్యాలతో ముచ్చటగా వుంటాయి. గుండ్రంగా వుండేవి మరో రకం.

పాపిట బిళ్ళల ఎంపికలో అనేక ప్రత్యామ్నాయాలు వుంటాయి. ఎవరికి నచ్చినవి, మెచ్చేవి వారు ఎంచుకోవచ్చు. పాపిటబిళ్ళల్ని ఏ సందర్భంలోనైనా ధరించవచ్చు. చిన్నఫంక్షన్లలో సైతం అందాన్ని పెంచే యాక్ససరీ.

టియరా : వధువు అలంకరణలో ఆధునిక టచ్ ఇవ్వాలంటే ఈ శిరోజాల యాక్ససరీలు బావుంటాయి. ఈ రోజుల్లో చాలామంది ఆధునిక వధువులు ఇష్టపడుతున్నారు.

రీగల్, హెడ్‌బ్యాండ్, బన్‌ర్యాప్ రకాలు పాపులర్ అయ్యాయి. ముడిపెట్టి, చుట్టూ యాక్ససరీగా బన్‌ర్యాప్‌లు పెట్టుకోవడం లేటెస్ట్ ట్రెండ్.

రిసెప్షన్ వంటి వాటిలో బావుంటాయి.

ఎస్. హైమవతి

పరదేశంలో ప్రేమకథ

సీరియల్

గొర్తి శ్రీనివాసరాజు

"మనం చేసేది ఏముంది. పోలీస్ కంప్లయింట్ ఇచ్చాము కదా, పోలీసులు ఇన్వెస్టిగేషన్ చేసి సమాచారం చెప్పేవరకు వేచి ఉండడమే" అన్నాడు, ఆ గుంపులోని విద్యార్థి ఒకడు.

"వాళ్ళు చేసేది వాళ్ళు చేస్తారు. మనం చేసేది మనం చేద్దాం?" అన్నాడు. అతని మాటలకు మేరీ స్పందించింది. "ఏం చేద్దాం. నేను సిద్ధం" అంది.

"గుడ్! మనం ఈశా పోటో మన క్యాంపస్‌లో అన్నిచోట్లా పెట్టాలి. ఆమెను ఈరోజు చూసినవాళ్ళు మనకు సమాచారం ఇవ్వమని రిక్వెస్ట్ కూడా ఆ ఫొటో క్రిందప్రింట్ చేయాలి. అలాగే మన ఫ్రెండ్స్‌కి సోషల్ మీడియాలో ఆమె పిక్ పెట్టి మెసేజి పోస్ట్ చేయాలి. ఆమెను ఈ రోజు చూసినవాళ్ళను మనకు కాల్ చెయ్యమనాలి" అన్నాడు.

"అవును. అదే కరక్ట్. ఆమె తనంతట తనే వెళ్ళినా, మరెవరైనా ఆమెను తీసుకెళ్ళినా ఆమెగురించి సమాచారం మనకు తెలుస్తుంది. ఆ వివరాలతో మనం ఆమె గురించి వెతకడం సులభం అవుతుంది" అన్నాడు మరో విద్యార్థి.



నొచ్చుకుంటా... కాని

పొగడ్త కోరని, దాని ఆనందాన్ని అనుభవించనివారెవరూ దాదాపుగా వుండరు.

అయితే సరైన ఎదుగుదల కావాలంటే విమర్శలూ వుండి తీరాలి.విమర్శలు ఎదురైనప్పుడు ఎలా వుంటుందని అడిగితే, కన్నడతార మంజిమా మోహన్ బాధగానే వుంటుందంటూ ఫ్రాంక్‌గా సమాధానం చెప్పింది.

"నటనపై విమర్శలు వచ్చినప్పుడు ఎవరైనా బాధపడతారు కదా. నేనూ అంతే. కాని, సదరు విమర్శల్ని విశ్లేషించుకుంటాను.

తప్పులుంటే సరిచేసుకుంటాను" అంటున్న మంజిమా మోహన్ ఎన్టీఆర్ బయోపిక్‌లో నటించే అవకాశాన్ని పొందింది.

అలాంటి చోట్లన్నిటినీ మనం వెళ్ళి వెతకాలి. దానికోసం ఒక్కొక్కళ్ళు ఒక్కో దిక్కుకి వెళ్దాం. చీకటి పడకుండానే ఈ వెతుకులాట కంప్లీట్ చెయ్యాలి. అలా వెతికేటప్పుడు, ఎలాంటి అనుమానాస్పదమైన వ్యక్తి గాని, వస్తువుగాని ఉన్నా పిక్ తియ్యాలి. ఈశాకి చెందిన వస్తువు అనిపిస్తే వెంటనే ఇక్కడకు కాల్ చెయ్యాలి.

ఇక్కడ మేరీ, ఆమె స్నేహితులు ఉంటారు. ఇదే మన సెంట్రల్ కంట్రోల్" అన్నాడు ప్రఫుల్.


"ఓకే నేను రెడీ" అన్నాడు ఒక విద్యార్థి.

చూస్తుండగానే పదిహేను మంది వాలంటీర్ చేశారు. వారిలో సాబిత్రి అన్న ప్రసేన్ జిత్ కూడా ఉన్నాడు. అందులో ముగ్గురిని కంట్రోల్ దగ్గర ఉండమన్నాడు. అవసరం అయితే వెళ్ళడానికి ఫోన్‌లలో కాంటాక్ట్ కంటిన్యూ చెయ్యడానికి వాళ్ళను రెడీగా ఉండమన్నాడు...

తక్కినవాళ్ళను ఇద్దరిద్దరుగా జట్లను చేసి, ఒక్కొక్కళ్ళకి వాళ్ళు వెళ్ళే డైరెక్షన్ చెప్పి పంపించాడు. వెళ్ళిన వాళ్ళు ప్రతి గంటకు ఒకసారైనా కంట్రోల్‌కి కాల్‌గాని, మెసేజి గాని చెయ్యాలి అని చెప్పాడు.

అందరికీ ఎగ్జయిటింగ్‌గా ఉంది ఈ సెర్చ్‌ప్రక్రియ. ఇది ఒక రియాలిటీ షోలా ఉంది అనుకున్నారువాళ్ళు. కానీ దీనికి షోకి ఉన్న మైన్ తేడా ఇందులో తమఫ్రెండ్ ఆపదలో ఉంది అన్న నిజమైన ఛాలెంజి.

ఎప్పుడు వచ్చిందోగాని సోహిణి అక్కడే ఉండే ప్రఫుల్ ఇస్తున్న డైరెక్షన్స్ అన్నీ గమనించింది. అంతా అవ్వగానే చప్పట్లు చరిచింది అందరినీ ఎంకరేజ్‌చెయ్యడానికి. ఆమె చప్పట్లు చరిచేసరికి తక్కిన విద్యార్థులు



కూడా కరతాళధ్వనులు చేశారు.

"అమేజింగ్" అంది సోహిణి.

"అవును" అంది మేరీ.

"మనం చాలా చేయగలం. కానీ బాధపడుతూ నిష్క్రియగా ఉండకుండా ప్రఫుల్ చక్కగా మన ఎనర్జీని ఛానలైజ్ చేశాడు.

థ్యాంక్యూ ప్రఫుల్" అంది మేరీ.

"నేను కూడా వెతకడానికి వెళ్తాను" అన్నాడు ప్రఫుల్.

"నీతో ఎవరొస్తారు?" అంది మేరీ.

"నేను వస్తా!" అంది సోహిణి.

"నువ్వెందుకు?" అన్నాడు ప్రఫుల్ కొంచెం ఇబ్బందిగా.

"మరేం ఫరవాలేదు. నీకు ఈ క్యాంపస్ గురించి తెలియదు. నాకు ఇక్కడ ప్రతికార్నర్‌కూడా తెలుసు" అంది సోహిణి.

అదీ నిజమే అనుకున్నాడు ప్రఫుల్. ఇప్పుడు తన ప్రయారిటీ ఈశాని కనుక్కోవడం. లేనిపోని సంకోచాలతో చేయాల్సిన పనిని లేట్ చేయకూడదు అనుకున్నాడు. "సరే పద" అన్నాడు.

సంతోషంగా అతని వెంట వెళ్ళింది సోహిణి. అందరూ ఏయే దిక్కులకు వెళ్ళారోరాసి ఉన్న కాగితాన్ని తమ ఫోన్‌లో క్లిక్ చేశాడు ప్రఫుల్ దాన్ని తనకు షేర్ చేయమంది సోహిణి. ఆ పిక్ ఆమెకు షేర్ చేశాడు ప్రఫుల్.

దాన్ని బాగా స్టడీ చేసి "మనం ఈ డైరెక్షన్‌లో వెళ్తే మంచిది. ఎందుకంటే ఈ రెండు డైరెక్షన్లమధ్యలో ఉంది ఇది. నాకు తెలిసి ఎవరూ ఇటువైపు వెళ్ళడానికి ఇష్టపడరు. ఎందుకంటే ఇక్కడ ఇదివరకు ఒకటి రెండు క్రైమ్స్ జరిగాయి" అంది సోహిణి.

"అలాగా...? ఏముంది ఇటువైపు" అన్నాడు ప్రఫుల్.

"ఆ దారిలో ఇక్కడ ప్రవహిస్తున్న కోపాయి నది ఉంది. నీకు తెలుసో లేదో, ఈ ప్రాంతంలో శాంతి నికేతన్ రావడానికి ముందు ఇది దారిదొంగలకు పెద్ద అడ్డా. ఒక డెకాయిట్ ఇక్కడ నివాసం ఏర్పరుచుకుని ఉండేవాడు.

ఆ కాలంలో కొందరు పడవలపైన కూడా ప్రయాణించేవారు. కొందరు కాలిదారిన, మరికొందరు ఎడ్లబండులలోనూ వెళ్ళేవాళ్ళు. అలాంటివాళ్ళు ఎక్కడ బయల్దేరి ఇటువైపు వెళ్ళినా ఒక చోటుని మాత్రం తప్పక దాటి వెళ్ళాల్సివచ్చేది.

అటువంటి చోట ఈ డెకాయిట్ కాపుకాసి ఉండేవాడు. అతని పేరు భుబన్.అతన్ని భుబన్ డాకత్ అని పిలిచేవారు.అంటే భుబన్ డెకాయిట్ అని అర్థం! అతను చాలా దుర్మార్గుడు. ఎంతోమందిని చంపివేశాడు. నిర్దాక్షిణ్యంగా దోచుకునేవాడు.అతనంటే అప్పట్లో టెర్రర్. కానీ దేబేంద్రనాథ్ టాగోర్ ఇక్కడ స్థలం కొన్నతర్వాత మెల్లమెల్లగా ఈ ప్రాంతం అతని దురాగతాల నుంచి విముక్తి పొందింది.

16

జరిగిన కథ

అలోక్‌కు ఎటువంటి సహకారం ఇవ్వద్దని దత్తుని హెచ్చరిస్తుంది సోహిణి.

బిప్లవ్, దత్తు, అతని మిత్రులు అంతా ఇక మంచి పనులే చేయాలని నిర్ణయించుకుంటారు. దత్తు,

ప్రఫుల్ హాస్పిటల్‌నుండి డిశ్చార్జవుతాడు. తనపైన హత్యాయత్నం జరిగిందేమోనని పించి ఆందోళనపడతాడు ప్రఫుల్.

మన క్యాంపస్‌లో జరగబోయే పెద్ద ఫెస్ట్‌లో నీ పెయింటింగ్స్ పెడదామని మా ఫ్రెండ్స్ అంతా అనుకున్నామని ప్రఫుల్‌తో చెబుతుంది శర్మిష్ఠ.మీ కాలేజీలో ఏదో క్రైమ్ జరగబోతోందని సోహిణిని హెచ్చరిస్తాడు ఆమె ఎస్.పి. బ్రదర్ అభిజిత్.

ఆత్మరక్షణార్థం స్త్రీలకు స్పెషల్ క్లాసెస్ కండక్ట్ చేస్తున్న మేరీని అభినందిస్తాడు ప్రఫుల్. క్యాంపస్‌లో ఈశా కనిపించకపోవడంతో పోలీసు కంప్లైంట్ ఇస్తారు.

ఇక జరగబోయేది చదవండి.

ఆ భుబన్ డాకత్ ఎలా చనిపోయాడో ఎవరికీ తెలియదు" అంది సోహిణి.

ఆమె చెప్తున్న విషయాలు వింటూ ఉంటే అప్పటి కాలంలో పరిస్థితులు లీలగా కళ్ళముందు కనబడి ఒళ్ళు జలదరించింది ప్రఫుల్‌కి.

అప్పట్లో జీబురు జీబురుగా చెట్లు, నడవడానికి దారిలేక అడ్డదిడ్డంగా పెరిగిన పొదలు, పాములు, తేళ్ళు వంటి విషపురుగులతో భయంకరంగా ఉండి ఉంటుంది కదా అనుకున్నాడు.

తని వెంట నడుస్తూ "అప్పట్లో ఈ ప్రాంతంలో చాలాచోట్ల డాకత్‌లు ఉండేవారు. అసలు ఇంగ్లీషులోని డెకాయిట్ అనేమాట డాకత్ నుంచే పుట్టిందట.వాళ్ళ వృత్తి ఇలా దారి దోపిడీ చేసి బ్రతకడం. వాళ్ళ కులదైవం కాళీమాత. వాళ్ళు పూజించే కాళీమాతను డాకత్‌కాళీ అనేవారు" అంది.

"బాగుంది. రామకృష్ణులకు ఆమే దిక్కు. దారి దోపిడీ వాళ్ళకూ ఆమే దిక్కు. అయితే పేరు మాత్రం విచిత్రంగా ఉంది" అన్నాడు ప్రఫుల్.

"బాగా చెప్పావు. అమ్మకు అందరూ ఒకటే!" అంది సోహిణి నవ్వుతూ.

ఏమీ మాట్లాడలేదు ప్రఫుల్. వాళ్ళు నడుచుకుంటూ కాలేజి బిల్డింగ్స్ నుంచి కొద్దిగా దూరంగా వచ్చేశారు. కనుచూపుమేర వరకు పెద్దపెద్ద చెట్లయితే ఏమీ లేవుగానీ, చిందరవందరగా ఉన్న పొదలు ఉన్నాయి. అవిగుబురుగానే ఉన్నాయి.

దగ్గరగావచ్చి చూస్తేగానీ వాటివెనుక ఏముందో తెలియడం కష్టం. అలా అనుకో గానే, ఉలిక్కిపడ్డాడు. ఎవర్నయినాకొట్టిఅక్కడ పడేస్తే ఎప్పటికి తెలుస్తుంది ఆ విషయం?

చుట్టూ జాగ్రత్తగా చూస్తూ నడవడం మొదలు పెట్టాడు.ఇంతలో అతని మొబైల్‌లో అలారం మోగింది. చటుక్కున అందుకుని చూశాడు.

"ఏంటది?" అంది సోహిణి.

"మనం వచ్చి గంట అయింది. ఒకసారి మనం కంట్రోల్‌కి ఫోన్ చెయ్యాలి"అంటూ కాల్ చేశాడు. సిగ్నల్ వీక్‌గా ఉంది. ఈ పాయింట్ మనం ఊహించలేదే అనుకున్నాడు. వెంటనే కాల్ కట్ చేసి మెసేజి చేశాడు. కొద్దిపాటి సిగ్నల్ ఉన్నా మెసేజి వెళ్ళిపోతుంది, అనుకుంటూ. "ఏం చేశావు?" అంది సోహిణి.

"మెసేజి చేశాను. సిగ్నల్ వీక్‌గా ఉన్నప్పుడు అదే బెస్ట్. ఎప్పుడు సిగ్నల్ దొరికితే అప్పుడు మెసేజి వెళ్ళిపోతుంది" అన్నాడు.

"ఓకే" అంది అన్ని దిక్కులకూ జాగ్రత్తగా చూస్తూ.

"ఏమైనా కనిపించిందా?" అడిగాడు ప్రఫుల్.

"ఎవరో కదిలినట్లు అనిపించింది...!" అంది సోహిణి. అలర్ట్ అయ్యాడు ప్రఫుల్.

కాళాభవన్‌లో విద్యార్థులంతా కలిసి ఈశాను వెతకడానికి ఏదో కొత్త పథకంవేశారని విందిశర్మిష్ఠ. ఆ వార్త తీసుకువచ్చింది రీతూనే. ఆమెకి వాళ్ళ అన్న సౌబిక్ చెప్పాడు ఆ విషయం.

అయితే ఆ విషయంలో ప్రఫుల్ లీడ్ తీసుకున్నట్లు చెప్పాడు సౌరబ్. "నీకు తెలుసా, ఆ పరదేశీనే ఈ ప్లాన్ చెప్పాడు. అందరూ అతన్ని పొగుడుతున్నారు. ఈశా గురించి అందరూ వెతకడంమొదలుపెట్టారు" అంది రీతూ.

నాకు క్రికెట్ గురించి ఎంత తెలుసో గౌతమ్ గంభీర్‌కి కాశ్మీర్ గురించి అంతే తెలుసు. అతనెందుకు కాశ్మీర్ విషయంలో మాట్లాడటం.

-ఓమర్ అబ్దుల్లా, కాశ్మీర్ మాజీ సి.ఎమ్.

"అలాగా? మంచిదే కదూ!" అంది శర్మిష్ఠ.

"నీకు మరో విషయం తెలుసో లేదో?" అంది నందిని.

"ఏ విషయం?" అంది శర్మిష్ఠ.

"సోహిణి కూడా కళాభవన్‌కి వెళ్ళింది" అంది నందిని.

"ఓ అలాగా?" అంది శర్మిష్ఠ కొద్దిగా చిరాకుగా!

"పద మనం కూడా వెళ్దాం" అంది దేబ్‌జాని.

"అందరూ అక్కడ ఉంటే మనం ఇక్కడ ఎందుకు? జరిగేదాంట్లో మనం కూడా పాలుపంచుకోవాలికదా!" అంటూ అందరినీ లేవదీసింది.

"ఏమంటావు?" అంది నందిని.

"పదండి, వెళ్దాం" అంది శర్మిష్ఠ. సోహిణి చనువు తీసుకోవాలని చూడడం ఆమెకు సుతరామూ నచ్చలేదు. ఈమధ్య కొంతవరకు మామూలుగానే ఉంది. అందుకే తను పెద్దగా పట్టించుకోకుండా నార్మల్‌గానే ఉంటోంది ఆమెతో.

అయినా ఇలా తనను ఎందుకు డిస్టర్బ్ చేస్తుంది, తను కాస్త కోపంగా అనుకుంది మనసులోనే.

శర్మిష్ఠ తన స్నేహితురాళ్ళతో కలిసి వడివడిగా నడుచుకుంటూ వెళ్ళింది కళాభవన్‌కి. ఆమె వెళ్ళేసరికి మేరీ ఆమె మిత్రులు హడావుడిగా ఫోన్ కాల్స్ తీసుకోవడంలోను వచ్చిన సమాచారం రాసుకోవడంలోనూ తలమునకలుగా ఉన్నారు.

ప్రఫుల్ ముగ్గురు విద్యార్థులను అక్కడే ఉంచి వెళ్ళడం మంచిదయింది. వాళ్ళకు కూడా చేతినిండా పని ఉంది. అక్కడకు వెళ్ళగానే శర్మిష్ఠ కళ్ళు ప్రఫుల్ కోసం వెతికాయి. అతను కనబడకపోయేసరికి వెంటనే సోహిణీ గురించి కూడా వెతికింది.

ఇద్దరూ అక్కడ కనబడకపోయేసరికి ఆమెకు తిక్కరేగిపోయింది. "ఏంటి ఇద్దరూ కనబడడం లేదు" అనుకుంది.

దేబ్‌జాని వెళ్ళి మేరీని పలకరించింది "ఏమైనా సమాచారం తెలిసిందా?" అని.

అంతా చిన్నచిన్న సమాచారాలు దొరుకుతున్నాయి. ఒక జిగ్‌సా పజిల్‌లో చిన్నచిన్న ముక్కలు దొరికినట్లుగా ఉన్నాయి.

వాటిని అమర్చి చూస్తున్నాం. ఇంకా పూర్తి పిక్చర్



కామెడీ నేర్చేశా

రాజస్తానీ అమ్మాయి ఆకాంక్షసింగ్ నాలుగేళ్ళనాడే తన చిరకాల మిత్రుడిని పెళ్ళాడినా కెరీర్‌కు ఆటంకం లేకుండా కొనసాగిస్తున్నది. సినిమాలు, సీరియల్స్‌తో బిజీ.

'మళ్ళీ రావా...' సినిమా తర్వాత 'దేవదాస్'లో జాహ్నవిగా తళుక్కుమన్నది.

'మళ్ళీ రావా' తర్వాత నాగార్జునగారి సినిమా అనగానే నాకు నోటమాటరాలేదు. ఆయన సెట్స్‌లో చాలా కూల్‌గా నాకు తెలుగు పదాలు ఎలా పలకాలో నేర్పించేవారు. నాకు పాటలు పాడడమూ ఇష్టం. సినిమాల్లోకి వచ్చాక ఇంతకు ముందు ముక్తసరిగా మాట్లాడే నేను బ్రహ్మాండంగా కామెడీ చేయడాన్ని నేర్చుకున్నాను" అంటూ పండు వెన్నెల్లా పకాలుమన్నది.

ఏమీ తెలియడంలేదు" అంది మేరీ.

"ప్రఫుల్ ఎక్కడ?" అంది దేబ్‌జాని. సమాధానం కోసం శర్మిష్ఠ తన చెవులను రిక్కించింది.

"ప్రఫుల్, సోహిణీ కూడా సెర్చ్ పార్టీలో ఉన్నారు" అంది మేరీ.

"ఎటు వెళ్ళారు" అంది శర్మిష్ఠ ఆత్రంగా.

"ఏమో తెలియదు. వాళ్ళు వెళ్ళే డైరెక్షన్ చెప్పలేదు. కానీ వాళ్ళు చేస్తున్న సెర్చ్ యాక్టివ్‌గానే ఉంది"

"వెతుకుతున్నాము. ఇంకా ఏమీ అనుమానంగా కనబడలేదు" అని ఒక మెసేజి వచ్చింది.

"అయిదు నిమిషాల క్రితం" అంది మేరీ.

ఇంతలో మరెవరో ఏదో ప్రశ్న అడిగితే వారికి సమాధానం చెప్పడంలో మునిగిపోయింది.

"ఎటువైపు? ఎటువైపు కదలికలు కనిపించాయి నీకు" అన్నాడు ప్రఫుల్ అటూ ఇటూ చురుకుగా చూస్తూ.

చేతితో తనకు కదలికలు కనబడ్డవైపుకి చూపించింది సోహిణి. అటువైపు చూశాడు ప్రఫుల్.

దట్టంగా పొదలు ఉన్నాయి అక్కడ కూడా. ఏమి కదిలి ఉంటుంది అటువైపు. చిన్నచిన్న జంతువులు ఏమైనా కదిలి ఉంటాయా?

లేక గాలికి కదిలిన పొదలను చూసి సోహిణి అలా భ్రమించిందా? అనుకున్నాడు ప్రఫుల్. ఏది ఏమైనా అక్కడ ప్రమాదం పొంచి ఉందనుకోవడం మంచి పద్ధతి, ఎందుకంటే తెలియని చోటికి వచ్చినప్పుడు కీడెంచిమేలెంచడం మంచిది అనుకున్నాడు.

"ఏంచేద్దాం. వెళ్ళి చూద్దామా?" అంది సోహిణి.

"ఒక్క నిమిషం. ముందు ఈ ఏరియాను ఏమంటారో చెప్పు" అన్నాడు ప్రఫుల్.

ఆమె ఆ ఏరియా పేరు చెప్పింది.

మేరీకి మెసేజి టైప్ చేశాడు "మేము ఫలానా ఏరియాలో ఉన్నాము. ఇక్కడ ఏదో అనుమానాస్పదంగా ఉంది. చూశాక కన్‌ఫర్మ్ చేస్తాము"

"నువ్వు ఇక్కడే ఉండు. నేను వెళ్ళి చూసి వస్తాను. అక్కడ ఏమైనా ప్రమాదం ఉంటే నువ్వు అందులో ఇరుక్కోకు" అని చెప్పాడు.

"నో నేనూ వస్తాను. పద" అంటూ అతనికంటే ముందు అడుగువేసింది సోహిణి.

గబుక్కున ఆమె చెయ్యి పట్టుకుని నిలబెట్టాడు. "నా వెనక నడు" అని చిన్నగొంతుతో గద్దించాడు.

మెల్లమెల్లగా అడుగులు వేసుకుంటూ అటు వెళ్ళారు ఇద్దరూ. వాళ్ళు అక్కడకు వెళ్తుంటే ఇద్దరు ముసుగు మనుషులు ఆ పొదల వెనకనుంచి భయంకరంగా అరుస్తూ దాడి చేశారు.

ముందే సిద్ధంగా ఉన్న ప్రఫుల్ వాళ్ళను ఎదుర్కున్నాడు. వేగంగా వచ్చిన మొదటివాడి కాలిపై బలంగా తన్నాడు. వాడు బాధతో అరుస్తూ కింద కూలబడ్డాడు. రెండోవాడిని నడుము దగ్గర రెండు చేతులతో పట్టుకుని పైకి ఎత్తి తన వెనక్కి విసిరేశాడు.

భయపడకుండా తమ మీదకు దాడికి దిగిన ప్రఫుల్ దెబ్బకు భయపడ్డారు వాళ్ళిద్దరూ.

అదే సమయంలో సోహిణి గట్టిగట్టిగా పోలీస్, పోలీస్ అని అరుస్తూ తనతో తెచ్చుకున్న పోలీస్ విజిల్‌ని ఊదడం మొదలుపెట్టింది.

ఆ హడావుడికి బెదిరిపోయి కిందపడ్డ ముసుగు మనుషులు వెనక్కి చూడకుండా పరిగెత్తి నదివైపు పారిపోయారు.

ముసుగు మనుషుల దాడిలో తడబడిన సోహిణికి కాలు మెలికబడి నడవడం ఇబ్బంది అయింది.

హఠాత్తుగా జరిగిన ఆ దాడినుంచి కాస్త తెప్పరిల్లి ఇంకా ఎవరైనా ఉన్నారా అని వెతికి చూశారు.

ఎవరూ రాకపోవడంతో మెల్లమెల్లగా ముందుకి వెళ్ళారు వెతుక్కుంటూ.

కొంచెం దూరంలో ఒక పాత గుడ్డల మూటలా కనబడేసరికి అలర్ట్ అయ్యారు.

చుట్టుపక్కల చూసుకుంటూ జాగ్రత్తగా వెళ్ళి చూశారు. వాళ్ళ అనుమానం నిజం అయింది. అక్కడ నేలపైన కాళ్ళు చేతులు కట్టేసి ఉన్న ఈశా ఉంది.

ఆమె నోటిలో గుడ్డలు కుక్కి ఉన్నాయి. ఒకపక్కగా పాత గోనె సంచి కూడా పడి ఉంది. వాటిని పోటో తీశాడు ప్రఫుల్. తర్వాత ఈశా కట్లు విప్పి ఆమె పల్స్ చూశాడు. వీక్‌గా కొట్టుకుంటోంది. ఆమె స్పృహలో లేదు.

ఆమెను జాగ్రత్తగా ఎత్తి భుజాన వేసుకుని పద, వెళ్దాం అన్నాడు సోహిణితో. 'ఒక్క నిమిషం' అంటూ ఈశా దొరికింది. కాల్ అంబులెన్స్, వస్తున్నాం" అంటూ మెసేజి పెట్టింది సోహిణి మేరికి.

తర్వాత ప్రఫుల్ చేతిని ఆధారంగా పట్టుకుని నడవడం మొదలుపెట్టింది. మొత్తం మీద భుబన్ డాకత్ వారసులు ఇంకా ఇక్కడ ఉన్నారన్న మాట" అంది సోహిణి. ఆయాసపడుతూ.

మనసారా నవ్వాడు ప్రఫుల్. ఈశా దొరికినందుకు చాలా రిలీఫ్ ఫీలయ్యాడు. సోహిణి తమాషాగా మాట్లాడటం నచ్చింది అతనికి.

ఇద్దరూ మెల్లమెల్లగా నడుస్తూవస్తుంటే వాళ్ళకి మేరీ, ఆమెతోపాటు ఇరవై ముప్ఫై మంది స్నేహితులు తమవైపు వస్తూ కనిపించారు.

ప్రఫుల్ భుజాన ఉన్న ఈశాను చూసి పరుగు పరుగున వచ్చింది మేరీ. ఆమె వెంట తక్కిన వాళ్ళు కూడా పరిగెత్తుకుంటూ వచ్చారు.

"ఏమైంది, ఎలాగుంది ఈశాకి" ఆదుర్దాగా అడిగింది మేరీ.

"ఆమె బాగానే ఉంది. స్పృహలో లేదు. డాక్టర్ చూస్తే మంచిది" అన్నాడు ప్రఫుల్ ఈశాను మెల్లగా కిందకు దించుతూ.

అంతలో అంబులెన్స్ నుంచి స్ట్రెచర్ తీసుకుని వచ్చారు. ఈశాను ఆ స్ట్రెచర్‌పై జాగ్రత్తగా పడుకో బెట్టి తీసుకువెళ్ళారు. శర్మిష్ఠ కూడా అక్కడకు వచ్చింది.

హర మసాలా పలావ్



కావాల్సిన పదార్థాలు : *150* గ్రాములు బ్రౌన్ బాస్మతి బియ్యం, రెండంగుళాలు దాల్చినచెక్కముక్క, నాలుగు లవంగాలు, మూడు యాలకులు, ఒక ఉల్లిపాయ,

50 గ్రాములు బఠాణీలు,*50* గ్రాములు క్యారెట్, *50* గ్రాములు క్యాలీఫ్లవర్, *300* ఎమ్ఎల్ వెజిటబుల్ స్టాక్, *75* గ్రాములు తక్కువ ఫ్యాట్ పెరుగు, రెండు టీస్పూన్లు నెయ్యి, రుచికి తగితంన ఉప్పు.

పేస్ట్ తయారీకోసం : *50* గ్రాములు తాజా కొత్తిమీర, నాలుగు వెల్లుల్లిరెబ్బలు, అల్లం ముక్క, రెండు పచ్చి మిరపకాయలు.

తయారుచేసే విధానం : బియ్యాన్ని రెండు గంటల సేపు నానబెట్టాలి. పేస్ట్ పదార్థాలన్నింటినీ గ్రైండ్ చేసుకోవాలి. నాన్-స్టిక్ ప్యాన్ వేడి చేసి నెయ్యివేసి దాల్చిన చెక్కముక్క, లవంగాలు, యాలకులు వేసి చిటపటలాడనివ్వాలి. ఉల్లిపాయలు, కూరగాయ ముక్కలు వేసి, తేలికపాటి బ్రౌన్ కలర్ వచ్చేదాకా ఉడికించాలి. నానబెట్టిన బియ్యాన్ని వడకట్టి వేయాలి.

ఐదునిమిషాలు వేగనివ్వాలి. తయారుచేసుకున్న పేస్ట్, ఉప్పువేసి బాగా కలియబెట్టి, మూడు, నాలుగు నిమిషాలుంచి, వెజిటబుల్ స్టాక్ (కూరగాయముక్కలు వేసుకుని నీరు మరిగించి వడకట్టాలి) పోసి, మూత పెట్టి, సన్నని సెగపై *30-40* నిమిషాలు ఉడికించాలి. ◆

వేధింపుల గురించి సామాజిక మాధ్యమాలలో మాట్లాడినంతమాత్రాన ప్రయోజనం ఏమిటి?

-కిరణ్ ఖేర్, బి.జె.పి. ఎమ్.పి.



భాష భయాల్లేవు

తెలుగు సినీ పరిశ్రమలోకి దూసుకువచ్చిన మరో కేరళకుట్టి అంజు కురియన్. 'ఇదం జగత్' చిత్రంతో తెలుగులోకి ప్రవేశించింది.

ఇంతకుముందు మలయాళ, తమిళసినిమాల్లో నటించిన అంజు తెలుగు నాట అవకాశాలు వచ్చినా భాష భయంతో చెయ్యలేదట.

'ఇదం జగత్' మంచి అవకాశం కాబట్టి సంతకాలు చేసేశానంటుంది. సహనటుడు సుమంత్ ఆమెకు తెలుగు టీచర్ అయ్యాడట.

ఇప్పుడు తనకు భాష భయాలు అస్సలు లేవంటున్నది. కొత్త భాషలు నేర్చుకోవడం, అన్ని భాషా చిత్రాల్లో నటించడంవల్ల పరిధి పెరుగుతుంది. భాషలు నేర్చుకోవడమే కాదు, కొత్త సాంస్కృతిక ప్రపంచంలోకి అడుగుపెడతాం" అంటున్నది అంజు కురియన్.



ప్రఫుల్ చేతిని పట్టుకుని నుంచుని ఉన్న సోహినిని చూసి ఆమె ముఖం ఎర్రబారింది. కోపంతో ముక్కుపుటాలు అదిరాయి.

సోహిణి ఆమెను చూసి ప్రఫుల్ చేతిని వదిలేసి రెండు అడుగులు పక్కకి వేసింది.

కాని కాలు నొప్పి వల్ల బాధగా అరిచి తూలిపడబోయింది. వెంటనే రియాక్ట్ అయిన ప్రఫుల్ ఆమెపడకుండా చటుక్కున పట్టుకున్నాడు.

ఇక భరించలేకపోయింది శర్మిష్ఠ. ముఖం పక్కకు తిప్పుకుని చకచకా అక్కడనుండి వెళ్ళిపోయింది.

ఈశా సేఫ్‌గా దొరికినందుకు అందరూ సంతోషించారు. ప్రఫుల్‌ని, సోహిణిని అభినందించారు.

ఈశాను ఎవరు కిడ్నాప్ చేశారు అనేది పోలీసులు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. ఆమె ద్వారా పోలీసులకు తెలిసిన సమాచారం అతి తక్కువ. కొరియర్ వచ్చిందని కబురు వచ్చాక అది తెచ్చిన మనిషి కోసం చూసింది.

ఆ మనిషి కొరియర్ వచ్చిన బాక్స్ వ్యాన్‌లో ఉందని ఆమెకి చెప్పి, అక్కడ ఆగి ఉన్న వ్యాన్ వైపుకి తీసుకెళ్ళాడు ఆమెను. ఆ వ్యాన్ దగ్గరకు వెళ్ళి తెరిచిన తలుపులో నుంచి లోపలికి చూసింది. అక్కడ కొన్ని కవర్లు బాక్సులు కనిపించాయి.

వాటిని చూస్తుండగానే, ఎవరో కర్చీఫ్ ఆమె ముక్కుకి అదిమిపెట్టారు.

ఆమె స్పృహ కోల్పోయింది.తర్వాత అంబులెన్స్‌లోనే ఆమెకు మెలకువ వచ్చింది. అప్పటివరకు ఏమైందో ఆమెకు తెలియదు. అంతకు మించి వివరాలు ఆమె నుంచి రాబట్టలేకపోయారు పోలీసులు. అయితే మేరీ మాత్రం ఆ సంఘటన వెనుక అలోక్ గ్యాంగ్ ఉండి ఉంటుందని అనుమానించింది. ఆ విషయం పోలీసులకు కూడా చెప్పింది.

కాని లిఖితపూర్వకంగా ఇవ్వడానికి ఆమె దగ్గర సరైన ఆధారాలు లేక మిన్నకుంది.

ఆ ఇన్సిడెంట్ తర్వాత సోహిణి పట్ల ప్రఫుల్ కాస్త స్నేహపూర్వకంగా ఉన్నాడు. ఆమె ఫోన్ చేస్తే పలకరిస్తున్నాడు. ఎక్కడైనా ఎదురుపడితే పలకరింపుగా నవ్వుతున్నాడు.

సోహిణికి, శర్మిష్ఠకి మధ్య సంబంధాలు కంప్లీట్ బ్రేక్ డౌన్ అయిపోయాయి. సోహిణిని చూస్తే అక్కడ నుంచి లేచి దూరంగా వెళ్ళిపోతోంది శర్మిష్ఠ.

అలాంటి ఇబ్బందికర సన్నివేశాలు ఎవాయిడ్ చేయడానికి సోహిణి ప్రయత్నిస్తోంది. ఆమె కూడా శర్మిష్ఠ ఉన్న చోటికి తను వెళ్ళడం మానుకుంది.

కొద్దిరోజులుగా శర్మిష్ఠ ఇంటి దగ్గరగాని, యూనివర్సిటీలోగాని కనబడలేదు ప్రఫుల్‌కి. ఆమెలో మార్పు ఈశా కిడ్నాప్ అయిన రోజునుంచి బాగా స్పష్టంగా తెలిసింది ప్రఫుల్‌కి.

అంతకుముందు ఏదో వంకన అతనికి మెసేజి చేసేది. ఫోన్‌లో మాట్లాడేది. ఇంటికివచ్చాక కనీసం రెండుసార్లు ఈవినింగ్ కలుసుకునేది.

ఏవేవో మాటలు చెప్పేది. అతని దగ్గరకు ఆమె రావడం తగ్గించింది. అతను మెసేజి చేసినా ముక్తసరిగా బదులు ఇస్తోంది. యూనివర్సిటీలో అందరూ అతన్ని మెచ్చుకుంటున్నారు. కానీ శర్మిష్ఠ ఆ విషయాన్నే అసలు పట్టించుకోవడంలేదు.

ఆమె బిహేవియర్‌లో మార్పుకి కారణం ప్రఫుల్ ఊహించలేక కాదు. శర్మిష్ఠకు తనపై కోపం రావడానికి కారణం సోహిణితో కలిసి తాను ఈశాని వెతకడం కోసం వెళ్ళడం అని అతనికి తెలుసు.

కానీ తనకు సోహిణిపైన ఎలాంటి ప్రత్యేకమైన ఆసక్తీలేదని, తనకు శర్మిష్ఠ అంటేనే చాలా చాలా ఇష్టం అని చెప్పాలని ఉంది అతనికి.

కాని శర్మిష్ఠ అతనికి అవకాశం కూడా ఇవ్వడం లేదు. ఎలాగో వీలుచూసుకుని ఆమె ఒంటరిగా ఉన్నప్పుడు ఆమెకు అంతా చెప్పాలనుకున్నాడు ప్రఫుల్. ఆ రోజు కళాభవన్‌లో బెనర్జీ స్టూడెంట్స్‌కి ఒక అనౌన్స్‌మెంట్ చేశాడు.

"మీలో ఎవరి దగ్గరైనా పెయింటింగ్స్ కలెక్షన్ ఉంటే వాటిని ఎగ్జిబిట్ చేయడానికి ఒక ప్లాట్‌ఫామ్ దొరుకుతుంది మీకు, రాబోతున్న పౌష్ మేళాలో. మీరు మీ బెస్ట్ పెయింటింగ్స్, అయిదుకి మించకుండా తెచ్చుకోండి. వాటిని చక్కగా ఫ్రేమ్ చేయించి ప్రదర్శిద్దాం" అన్నాడు.

ఆ అనౌన్స్‌మెంట్ వినగానే ప్రఫుల్‌కి చటుక్కున శర్మిష్ఠ గుర్తుకువచ్చింది. మొట్టమొదటసారిగా పౌష్ మేళా గురించి తను ఆమె చెప్తేనే విన్నాడు. ఇప్పుడు ఆ పౌష్ మేళా చాలా దగ్గరకి వచ్చేసింది.

కానీ ఆమె తనతో మాట్లాడటమే మానేసింది. ఆమెతో సరదాగా తిరుగుతూ పౌష్ మేళాను ఎంజాయ్ చేద్దామనుకున్నాడు.

ఆ పౌష్ మేళాలో ఆమె ఆనందంగా తిరుగుతూ ఉంటే ఆ అనుభూతిని చిత్రిద్దామనుకున్నాడు. కానీ ఆ అనుభూతి దొరికేలాలేదు. ఏం చెయ్యాలి? అంటూ మదనపడ్డాడు ప్రఫుల్.

"ఏం ప్రఫుల్ బాబూ, నీ పెయింటింగ్స్ నాకు ముందే చూపించావు కదా. చాలా బాగున్నాయి. వాటిలో నీకు నచ్చినవి ఓ ఐదు సెలెక్ట్ చేసి రేపు తీసుకునిరా"అన్నాడు బెనర్జీ.

"అలాగే" అన్నాడు ప్రఫుల్.

"క్లాస్ అయిపోయాక రా, నీతో కొద్దిగా మాట్లాడాలి" అన్నాడు బెనర్జీ.

"అలాగే" అన్నాడు ప్రఫుల్.


ఆ రోజు క్లాస్‌లో చిత్రకారుడు రంగులను ఎలా వాడాలో వివరించాడు ప్రొఫెసర్ జీమూత్ మండల్.

ఇంకా ఉంది



నాలో ఇంకా చాలా శక్తి వుంది... జీవితంలో ఏదైనా భిన్నంగా ఆ శక్తిని వినియోగిస్తా... ముందుగా కుటుంబంతో ప్రారంభిస్తాను.

-ఇంద్రానూయి, పెప్సీకో మాజీ సి.ఇ.ఓ.



పర్సనల్ ఎజెండా

మాళవికా మోహనన్

మలయాళం, కన్నడ సినిమాల్లో నటించిన మాళవికా మోహనన్ హిందీ పరిశ్రమలో భారీ అవకాశంతో అడుగుపెట్టింది.

ఇటీవల విడుదలయిన 'మజీద్ మజీది' సినిమా 'బియాండ్ ది క్లౌడ్స్'లో నటించగలిగింది. ప్రశంసలు అందుకున్నది. ఆమె చెప్పిన కబుర్లు :

▸ **ఈ చిత్ర అవకాశం :** షూటింగ్ ఆరంభానికి ఐదురోజుల ముందుగా వచ్చింది.

కాస్టింగ్ డైరెక్టర్ హనీ త్రెహాన్ ఫోన్‌చేసి చెప్పారు. అయితే, మిగతా తారలు కూడా లుక్ టెస్ట్‌కు వచ్చారు కాబట్టి, ఎక్కువ ఆశలు పెట్టుకోవద్దని హెచ్చరించారు కూడా

▸ **మా నాన్నగారు:** కె.యు.మోహనన్ ప్రముఖ సినిమాటోగ్రాఫర్. నాన్న సాయంతో ఫోటో షూట్ చేసి హనీ సర్‌కు పంపాము. తర్వాతి పనులన్నీ శీఘ్రంగా సాగిపోయాయి.

▸ **నేను ఎంతో సంతోషించిన సంగతి :** పెద్దతారల నడుమ నాకు అవకాశం రావడం

▸ **మరువలేని ప్రశంస :** నా పాత్ర తారను నాలో చూశానని మజీది సర్ చెప్పడం. నేను పాత్రకు సూటవుతానని తాను విశ్వసించిన మాటను నాతో నేరుగా చెప్పడం నాకు ఎంతగానో నచ్చింది

▸ **ప్రపంచ సినిమాను :** చూస్తూ పెరిగాను. అందుకే వారంరోజుల వ్యవధిలోనే నా పాత్రకు సిద్ధంఅయ్యాను. మా నాన్నగారు వరల్డ్ సినిమా ప్రేమికుడు.

మా ఇంట్లో అనేక సినిమా డివిడీలు వున్నాయి. నాన్నతో కలిసి చూసేదాన్ని.

మజీది సర్ సినిమాలు కూడా చూశాను. కాలేజీలో వరల్డ్ సినిమా అధ్యయనం చేశాను కూడా

▸ **పాత్రకోసం :** పదిహేనురోజుల వ్యవధిలో అనేక కిలోల బరువు తగ్గాను. జుట్టు చిందరగా కనపడడం కోసం పదిరోజులు జుట్టు వాష్ చేసుకోలేదు

▸ **మజీది సర్‌తో పని:** చాలా గొప్పది. అతని అప్రోచ్ అసాధారణం

▸ **నా సహనటుడు :** ఇషాన్ ఖట్టర్ తొలి చిత్రంలోనే అంత బాగా చేయడం చూసి ఈర్ష్యపడ్డాను

▸ **నా తొలి సినిమా :** 2013 నాటి 'పట్టమ్ పోలే'

▸ **ఇప్పుడు నేను :** అత్యుత్తమాన్ని రుచి చూశాను. దీని తర్వాత ఏదైనా ఓ అడుగు తక్కువే

▸ **నా దృష్టిలో చిత్రపరిశ్రమ :** మంచి నటీనటులను, వారి ప్రతిభను తప్పనిసరిగా ప్రశంసించే దశలో ఉంది



Courtesy : AROGYA SANJEEVANI

మీ బ్రెయిన్ పవర్ ఎంత!

మనకు ఫిట్‌నెస్ అంటే ఇష్టం. అందుకని మన శరీరములోని ప్రతి అవయవాన్నీ దృఢంగా ఉంచుకోవాలని ప్రయత్నంచేస్తాం.

ప్రతిరోజూ నిర్ణీత సమయంలో రకరకాల వ్యాయామాలు చేస్తాం. శరీరం మాట బానే వుంది మరి మన మెదడును 'ఫిట్'గా వుంచడం ఎలా? అది కూడా మన శరీరంలో భాగమే కదా.

శరీరంతోపాటు మెదడుకు కూడా వ్యాయామం ఎంతో అవసరం. మెదడుకు సరైన వ్యాయామాన్ని అందిస్తే కత్తిమొనలా పదును తేలుతుంది. వయస్సు పైబడటంవల్ల శరీరపు శక్తి కొంతవరకు తగ్గవచ్చు.

కానీ, మెదడు పనితీరు అంతే స్థాయిలో ఎప్పటికీ తగ్గదు. మెదడుకు కావాల్సిన వ్యాయామాలు చేయకపోతే అది బద్దకంగా, నిస్తేజంగా మారిపోతుంది. ఇలాంటి పరిస్థితి ఎవ్వరం కోరుకోం గదా! మెదడుకు పదునుపెట్టే కొన్ని పనులగురించి తెల్సుకుందాం.

కొత్త భాష నేర్చుకోండి

చాలామందికి కొత్త భాషను నేర్చుకోవాలనేది తీరని కోరిక. వారు రిటైర్ అయ్యేదాకా వాయిదా పడుతూనేవస్తుంది. అసలు నేర్చుకోకుండా వుండటం కంటే ఏ వయస్సులోనైనా, కొత్త భాషో, సంగీతమో నేర్చుకోవటం మేలు.

ప్రత్యేకించి వృద్ధాప్యం వచ్చిన తరువాత, యవ్వనంలో వున్నంత చురుగ్గా మెదడు కణాలు పని చేయవు ఆ సమయంలో.

కొత్తగా ఏమి నేర్చుకున్నా కణాలు కొత్త ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని పొందుతాయి.

మనం కొత్త విషయాలు నేర్చుకున్నప్పుడల్లా మెదడులో కొత్త జ్ఞానం చోటు సంపాదిస్తుంది.

దాని వల్ల బుద్ధి పదును ఎక్కుతుంది. అప్పుడు మనకు నమ్మకం పెరుగుతుంది.

నిద్రకు దూరం కాకండి

రోజువారీ నిద్ర సమయాన్ని తగ్గించుకోకూడదు. మన శరీరం, మెదడు నిర్ణీత సమయానికి నిద్రపోవటానికి అలవాటుగా, నిద్రించే సమయంవరకు మేల్కొనకుండా ఉండటానికి అలవాటుపడిపోతాయి. నిద్ర తక్కువవటంవల్ల గ్రహణశక్తితక్కువవుతుంది.

ఒకరోజు రాత్రి నిద్ర ఓ అరగంట తక్కువైతే, మరుసటి రోజు మధ్యాహ్నం ఒక చిన్న కునుకు తీయాలి. అలా చేయటంవల్ల మెదడు పునరుత్తేజితం అవుతుంది. తిరిగి విషయాలపై దృష్టి కేంద్రీకరించగలుగుతుంది. దాంతో తక్కువ సమయంలోనే అనుకున్నది సాధించగలుగుతుంది.

కార్యాలయాలలో మధ్యాహ్నంపూట ఉద్యోగులు ఓ అరగంట కునుకు తీస్తే వారి ఉత్పాదకశక్తి పెరిగినట్టుగా చాలా పరిశోధనలు తేల్చి చెప్పాయి.

ఆహారం

మీ డాక్టర్ సలహామేరకు బ్లడ్ టెస్ట్ చేయించండి. ఆ రక్తపరీక్షలో హోమోసెస్టయిన్ అధికంగా కనిపిస్తే మెదడు ఆరోగ్యం సరిగ్గా లేనట్టే.

రిపోర్టులో అలా వుంటే డాక్టర్ మీకు 'బి' విటమిన్ బాగా లభించే ఆహారాన్ని తినమని చెపుతారు.

'ఓ మరియు ఈ' విటమిన్ పుష్కలంగా లభించే పండ్లు, కూరగాయలను బాగా తినండి.

వీటిని తినటంవల్ల నరాలు మరియు మెదడు ఆరోగ్యం మెరుగుపడుతుంది.

పిస్తాపప్పు, వాల్‌నట్స్, వేరుశనగ, బాదంపప్పు మెదడుకు చాలా మేలుచేస్తాయి.

బ్రొకోలి, క్యాబేజి, తృణధాన్యాలలో బి విటమిన్ బాగా లభిస్తుంది. ఇవి రోజూ తినాలి. మసాలాలు ఎక్కువగా వుండేవి, ప్రాసెస్ చేయబడిన ఆహారాలు తినకుండా వుంటే మేలు. వాటివల్ల ఆరోగ్యానికి ఏమీ మేలుజరగదు. మనిషిని తొందరగా అలసిపోయేట్టుచేసి ఊబకాయం వచ్చేటట్టు చేస్తాయి.

మెదడు నిస్తేజంగా మారిపోతుంది. ఒమెగా-3 కొవ్వు ఆమ్లాలు వున్న చేపనూనె క్యాప్సూల్స్‌ను లేదా ఆహారాన్ని డాక్టర్‌గారి సలహామేరకు తినాలి.

ధ్యానం, శ్వాసమీద ధ్యాస

మెదడు పనితీరు మెరుగుపడటానికి ధ్యానం, శ్వాస వ్యాయామాలు ఎంతో తోడ్పడతాయి.

రోజుకు కనీసం పదినిమిషాలపాటు ధ్యానం చేయడంతో మొదలుపెట్టి నెమ్మది నెమ్మదిగా సమయం పెంచుకుంటూపోవాలి.

మెదడులో స్వేచ్ఛగా ఆలోచనలను సాగనివ్వాలి. వాటి మంచి, చెడు విశ్లేషణ చేయరాదు.వాటిని ఆపాలన్న ప్రయత్నంచేయకూడదు. ఒక సాక్షిలా జరుగుతున్నదానిని చూస్తూవుండిపోవాలి.

కొన్ని లక్షల ఆలోచనలు పుట్టుకువస్తాయి. మిమ్మల్ని విసిగిస్తాయి. అంతలోనే మాయమవుతాయి. అలా జరుగుతూవుండనివ్వండి.

రోజురోజుకూ మీ ధ్యానం మెరుగవుతున్నకొద్దీ ఆలోచనారహిత స్థితికి జేరుకుంటారు.

ఆ స్థితిలో మీలోని అంతర్గతశక్తులు అభివృద్ధి చెందటం మొదలవుతాయి. ఆ స్థితిని జేరుకోవటానికి ప్రయత్నించండి.

ఒక పదినిమిషాల ధ్యానం ఒక గంట నిద్రతో సమానం. అంటే ధ్యానం ఎంత ముఖ్యమో అర్థం అవుతుంది. అందుచేత, మెదడుకు పదునుపెట్టే పనులను నిత్యం చేస్తూవుండండి. మంచి బుద్ధిని పెంచుకోండి, కోరినది సాధించుకోండి.

అనిల్

A lack of transparency results in distrust and a deep sense of insecurity.

వీడియోగేమ్‌లు

తల్లిదండ్రులు ఇద్దరూ కెరీర్‌తో బిజీగా వున్నప్పుడు పిల్లలు సహజంగానే వీడియోగేమ్‌లవైపునకు మొగ్గు చూపుతుంటారు.

ముఖ్యంగా వారికి వీడియోగేమ్స్ ఓ వినోదంగా మారతాయి. అందుకే పిల్లలు వీడియోగేమ్స్‌పట్ల శ్రద్ధ చూపుతారు. వారికా గేమ్‌లు అంత మంచిది కాదన్న విషయం తెలియదు.

కొన్ని గేమ్‌లు సమస్యల పరిష్కారానికి, లాజికల్ ఆలోచనలకు వీలుగా వుంటాయి. చేతులకు, కళ్ళకు నడుమ అనుసంధానం, శారీరక నైపుణ్యంకూడా బాగానే మెరుగవుతుంది.

అయితే అవన్నీ పూర్తిగా ఊహాజనితం. ఏమాత్రం విద్యాపరమయిన విలువలు లేనివి. అంతేకాదు, చెవులకు కూడా హాని చేస్తాయి.

గంటలకొద్దీ వీడియోగేమ్‌లపట్ల మొగ్గుచూపుతుంటే స్కూల్ వర్క్ దెబ్బతింటుంది. పిల్లలకు చదువుపట్ల ఏకాగ్రత సన్నగిల్లుతుంది, స్కూల్‌లో అలసటగా వుంటుంది.



పైగా ఇవి ఆరుబయట ఆడుకునే ఆటలకు ప్రత్యామ్నాయం కాలేవు. కాబట్టి పిల్లల్ని ఏదోక రకంగా ఎంజాయ్ చేస్తున్నామనో, సరదాగా టైంపాస్ చేస్తున్నారనో భావించకుండా, ఎంత బిజీగా వున్నా వారికోసం మీరు కొంత సమయాన్ని కేటాయించి, సరయిన దిశలో పిల్లల్ని తీర్చిదిద్దుకోవాలి.

వీరికి కావలసిన చదువు, విజ్ఞానం పెంచే ఆటలవైపు దృష్టిని పెట్టేవిధంగా చూడాలి. అప్పుడే మీ పిల్లల ఫ్యూచర్ చాలా బాగుంటుంది.

ల్యాండ్ ఆఫ్ ఫైర్

ఎక్కడైనా మంటలు వస్తే గబుక్కున నీళ్ళు జిమ్మి ఆర్పేస్తాము. అదే నీటినుంచి మంటలు వ్యాపిస్తుంటే? భూమిలోనుంచి మంటలు వస్తుంటే ఏం చేయాలి? అజర్ బైజాన్ దేశంలో ఈ మంటలు నిత్యకృత్యం. సహజంగా అలా జ్వలిస్తూవుంటాయి.

ఈ దేశం కాస్పియన్ సముద్రానికి దగ్గరలో వుంటుంది. సహజ వనరుల నిక్షేపాలు ఎక్కువ. అనేక సంవత్సరాలుగా ముడిచమురు ఉత్పత్తి చేస్తున్న దేశాల్లో అజర్ బైజాన్ ఒకటి.

ద్వీపకల్పంలో సహజ వాయువు బయటకు వెలువడడంవల్ల మంటలు పుడుతుంటాయి. దీనివలన భూమినుంచి మంటలు వస్తున్నట్లు అనిపిస్తుంది. ఇలా వచ్చే మంటల గురించి మర్కోపోలో రాసివున్నాడు.

ఇతర చరిత్రకారులు ఈ మంటల గురించి రకరకాల కథనాలు రచించారు. అజర్ బైజాన్ జానపద కథలు, పాటలు, సంస్కృతీ, సంప్రదాయాల్లో ఈ మంటలకు సంబంధించిన విషయాలుంటాయి. అందుకే ఈ దేశం 'ల్యాండ్ ఆఫ్ ఫైర్'గా పేరుగాంచింది.

వాటర్ బర్డ్స్

'వాటర్ బర్డ్స్' అంటే నీటిలో మాత్రమే నివసించే పక్షులు. సాధారణంగా పక్షులు ఆకాశంలో ఎగురుతూ, చెట్లపై నివసిస్తూ, భూమిపై సంచరిస్తుంటాయి. వీటిని మనం చూస్తూనే వుంటాము. కాని, ఈ నీటి పక్షులు మాత్రం కేవలం నీటిలోనే జీవిస్తాయి. ఇవి చాలా అరుదయిన పక్షులు. తొందరగా మనకు కనపడవు.

విశాఖ జిల్లా కొండవర్ణ ఆవలలోని జలవనరుల్లో వీటిని శాస్త్రవేత్తలు ఆ మధ్య గుర్తించారు. ఇక్కడ తోకలేని 'కంచురెక్కల జకానా' అనే నీటి పక్షి ఎక్కువగా కనపడుతుంటుంది.

పొడవైన కాళ్ళతో, తామరాకులపై సులువుగా నడిచేస్తుంటుంది. నీటి పక్షులలోకెల్లా అందమైన పక్షి అయిన 'పిజెంట్‌టైల్ జకానా' అనే రకం కూడా విశాఖ జిల్లాలోనే కనపడుతుంది. మరి ఎక్కడా కనపడదంటారు.

ఇది చూడ్డానికి చాలా అందంగా వుంటుంది కాబట్టి 'పక్షుల సుందరి' అని పిలుస్తారు. వీటికోసం ఎదురు చూస్తుంటారు. ఈ జాతి పక్షులు రానురాను అంతరించిపోతున్నాయని, వీటిని కాపాడుకోవాలని జంతు శాస్త్రవేత్తలు చెపుతున్నారు.


ఎలా గుర్తించాలి?


'అటిజమ్' అన్నమాట తరచూ వినిపిస్తుంది. ఈ సమస్య ఆడపిల్లల కంటే మగపిల్లల్లో ఎక్కువ. అటిజమ్ సమస్య గల పిల్లల లక్షణాలన్నీ ఒకేమాదిరి వుండాలని లేదు. మెదడు ఎదుగుదల సక్రమంగా లేకపోవడంవల్ల తలెత్తే సమస్య. ఇందుకు ఓ నిర్దిష్టమయిన కారణం అంటూ లేదు. అనేక అంశాలు సమస్యకు దారితీయవచ్చు.

అకారణంగా ఎప్పుడూ ఏడుస్తూ వుండడం,వయస్సుకు తగినంత మానసిక పరిపక్వత లేకపోవడం, నలుగురిలో కలవలేకపోవడం, ఏదో ఒక ఆట వస్తువుపై దృష్టి కేంద్రీకరించడంవంటి సాధారణ లక్షణాలు కనపడుతుంటాయి. మీరు నిశితంగా పరిశీలించి అసాధారణ దృక్పథం కనపడినప్పుడు తప్పనిసరిగా పిల్లల వైద్యనిపుణులను సంప్రదించాలి.

బొమ్మల పజిల్

ఈ రెండు బొమ్మల్లోని మూడు వ్యత్యాసాలను గుర్తించండి.





జీవజలం

కుండల రాజ్యాన్ని పరిపాలించే మహారాజుకు విచిత్రమైన వ్యాధి ఒకటి పట్టుకుంది. ఆ వ్యాధి తీరని దాహం. ఎన్ని మంచి నీళ్ళు తాగినా, ఎన్నిరకాల పానీయాలు, ఔషధాలు తాగినా ఆయన దాహం తీరటంలేదు.

చివరకు మంచం పట్టాడు. రకరకాల మందులూ, మంత్రాలూ ప్రయోగించారు. వ్యాధిమాత్రం తిరుగు ముఖం పట్టలేదు. రాజ్యమంతా తల్లడిల్లిపోయింది. ఆ రాజుకు సంతానం లేదు. తల్లీ తండ్రీ లేని ముగ్గురు మేనల్లుళ్ళు మాత్రం ఆయన ఆశ్రయంలో బతుకుతున్నారు.

ఒకనాడు మేడముందున్న తోటలో విచారంగా ఆ అన్నదమ్ములు ముగ్గురూ పచార్లు చేస్తున్నారు. అప్పుడు వృద్ధుడైన తోటమాలి కనిపించి... "అబ్బాయిలూ! ఈ వైద్యులేమీ చేయలేరు. ఈ విచిత్ర వ్యాధినుంచి కాపాడగలిగింది 'జీవ జలం' ఒక్కటేనని నేను చిన్నప్పుడు విన్నాను" అని చెప్పాడు.

"ఐతే జీవజలం ఎక్కడ దొరుకుతుంది?" అని ఆత్రంగా ప్రశ్నించారు అన్నదమ్ములు.

"అది నాకు తెలియదు. కాని తూర్పుదిక్కున దొరుకుతుందని మాత్రం విన్నాను" అన్నాడు తోటమాలి. మరుసటిరోజు పొద్దునే అన్నదమ్ములలో పెద్దవాడు రాజు అనుమతి తీసుకుని, మంచి గుర్రాన్ని ఎక్కి, జీవజలం కోసం తూర్పుదిక్కుగా బయలుదేరాడు. పోగాపోగా కొన్ని రోజులకు రెండు కొండల మధ్యన ఒక లోయ కనిపించింది.

ఆ లోయలోనుంచి వెళ్ళగా, కొండమీద తపస్సు చేసుకుంటూ ఉన్న ఒక ఋషి కేకవేసి "పిన్నవాడా, ఎక్కడికీ ప్రయాణం?" అని పలకరించాడు.

"పోవయ్యా ముసలాయనా! నీ గొడవ నువ్వు చూసుకో" అన్నాడు పెద్దవాడు ఈసడిస్తూ.

"సరే, నీ ఖర్మం!" అన్నాడు ఋషి.

పెద్దవాడు అలా మరికొంత దూరం వెళ్ళేసరికి కొండల మధ్యనున్న లోయ క్రమంగా కుంచించుపోయి గుర్రం కదలడానికైనా ఖాళీ లేనంత ఇరుకైపోయింది.

దారి లేక, అతడు అక్కడే ఉండిపోయాడు. ఎంతకాలానికీ పెద్దవాడు తిరిగిరాకపోయేసరికి, మరో గుర్రంమీద రెండవవాడు బయలుదేరాడు.

పోయిపోయి అతడూ అదే లోయకు చేరుకున్నాడు. కొండమీద తపస్సు చేసుకుంటూవున్న ఋషి రెండవవాడ్ని కూడా అలానే పలకరించాడు.

రెండవవాడూ అన్నలాగే ఈసడించేసరికి-

"సరే, నీ ఖర్మం!" అని ఊరుకున్నాడు ఋషి.

రెండవవాడు మరికొంత దూరం వెళ్ళేసరికి పెద్దవాడికి పట్టిన గతే పట్టింది. అతడూ అక్కడే ఉండిపోయాడు.

ఎంతకాలానికీ రెండవవాడూ రాకపోయేసరికి మూడవవాడు బయలుదేరాడు.

అతడూ అదేకొండలోయనుంచి గుర్రంమీద పోతున్నాడు.

అంతకుముందు ఋషి అన్నలిద్దరినీ ప్రశ్నించినట్టే మూడవవాణ్ణీ ప్రశ్నించాడు. అందుకు వాడు వినయంగా "కుండల రాజ్యాన్ని పరిపాలించే మా మామగారు తీరని దాహంతో బాధపడుతున్నారు. నేను జీవజలం తెచ్చేందుకని వెళుతున్నాను" అన్నాడు.

ఆ మాటలకు ఋషిసంతోషించి "ఐతే,అబ్బాయీ! నువ్వు ఆ జీవజలం కోసం ఇంకెంతో దూరం పోనవసరంలేదు. అదుగో ఆ కనబడే గిరిశిఖరం దగ్గరకు పో. అక్కడ ఒక పెద్ద రాతిద్వారం వుంటుంది.

నేను ఇచ్చే ఈ కమండలంతో ఆ ద్వారం మీద కొట్టావంటే ద్వారం తెరుచుకుంటుంది.

కాని అదే సమయంలో రెండు సింహాలు నీ మీదకు దూకుతాయి. వాటికి ఈ మంత్రించిన గడ్డిదుబ్బులు విసిరివెయ్యి. అవి గడ్డిమేసే లోపల సరోవరంలోంచి జీవజలం తీసుకుని, బయటికి వచ్చేసెయ్యి. తోవలో ఒక విగ్రహం ఉంటుంది. దానిమీద కొంచెం జలం చల్లు" అని చెప్పాడు.

ఋషికి నమస్కరించి, మూడవవాడు కమండలం, గడ్డిదుబ్బులూ తీసుకుని సరాసరి ఆ రాతిద్వారం దగ్గరకు పోయాడు.

కమండలంతో ద్వారాన్ని తాకగానే అది తెరుచుకోవడం, అదే సమయంలో రెండు సింహాలు గాండ్రిస్తూ అతని మీదికి దూకటం జరిగింది.

ఋషి చెప్పినట్టే గడ్డిదుబ్బల్ని వాటిముందు పడవేసి మూడవవాడు సరాసరి లోపలకు పోయాడు. అక్కడ విశాలమైన పూలతోటా, అందులో సరస్సూ కనిపించినాయి.


ఆ సరస్సునుంచి తన చెంబు నిండుగా జీవజలం తీసుకుని వెనుదిరిగేసరికి, సమీపంలోనే ఒక స్త్రీ విగ్రహం కనిపించింది.

ఋషి చెప్పిన విగ్రహం ఇదే కాబోలని మూడవవాడు దానిమీద కొంచెం జీవజలం చల్లాడు.


వెంటనే ఆ విగ్రహం ప్రాణం పోసుకొని ఒక చక్కని రాజకుమారిగా రూపొందింది.

"నీవెవరవు? ఎందుకని నీకు ఈ గతి పట్టింది?" అని అడిగాడు మూడవవాడు.

అందుకు ఆమె "నేను ఈ రాజ్యానికి రాణిని. దేవతల శాపంవల్ల నా రాజ్యం పాడుబడిపోయింది. నేనొక శిలావిగ్రహాన్ని ఐపోయాను. ఈ శాపం నుంచి విడిపించినందుకు మీకు కృతజ్ఞురాలిని.




శంకర్ : చందమామ సౌజన్యంతో



సంవత్సరం తరువాత మీరు తిరిగి ఇక్కడికి రావలెనని నా కోరిక. తప్పకరండి" అన్నది.

'అలాగే వస్తా'నని వాగ్దానం చేసి, మూడవవాడు జీవజలంతో ఇంటికి బయలుదేరాడు. దారిలో ఋషిని మళ్ళీ దర్శించి తన అన్నలను కూడా రాతి చెరనుంచి విడిపించమని కోరాడు.

ఋషి జరిగినదంతా చెప్పి, "నీ అన్నలను గురించి జాగ్రత్తగా వుండు సుమా!" అంటూ సలహా ఇచ్చాడు. కల్లాకపటం తెలియని మూడవవాడు, ససేమిరా అన్నాడు. ఋషి ఒప్పుకొనక తప్పింది కాదు.



కొద్దిరోజులకల్లా ఇంటికి చేరుతారనగా అన్నలిద్దరూ మూడవవాడి కనుగప్పి, ఆ జీవజలం దొంగిలించి, అతడి కమండలం నిండా ఉప్పునీళ్ళు నింపారు. దీనివల్ల రాకుమార్తెను తామే పరిణయం ఆడవచ్చునని వాళ్ళు ఆశించారు.

సోదరులు ముగ్గురూ తిరిగివచ్చేసరికి రాజు వ్యాధి ఏమాత్రమూ తిరుగుముఖం పట్టలేదు. మూడవవాడు తనకు జరిగిన మోసం తెలియక,

తెచ్చినది జీవజలమే అనుకుని ఆ ఉప్పునీళ్ళు మామకు ఇచ్చాడు. ఆ జలం గొంతులో పోసుకుంటూనే రాజు ఉక్కిబిక్కిరయ్యాడు. మూడవవాడికేసి చూసి, ఉగ్రుడయ్యాడు.

అప్పుడు పెద్దవాళ్ళిద్దరూ తాము మాయచేసి తెచ్చిన జీవజలం రాజుకిచ్చాడు.

వెంటనే రాజు వ్యాధి కుదిరిపోయింది. అప్పుడు మూడవ వాడు మోసకారి అని భావించి వాడిని రాజ్యాన్నుంచి వెడలగొట్టాడు రాజు.

వెడలగొట్టబడిన మూడవవాడు అడవులలోనే నివాసం ఏర్పరచుకున్నాడు. ఆనాడు అతనిచేత రక్షింపబడిన రాజకుమారి, సంవత్సరం గడిచినప్పటికీ అతను తిరిగి రాకపోవటంతో,

సేవకులను పిలిపించి "రాతిద్వారం దగ్గర నుంచి ఒక మైలు పొడుగున ఒక బంగారుబాట నిర్మించండి, ఎవరైనాసరే బాట మధ్యగా గుర్రం మీద వస్తే ద్వారం తెరవండి.

బాటకు అటూ ఇటూ పక్కగా వచ్చేవారికిమాత్రం ద్వారం తెరవకండి" అని ఆజ్ఞ ఇచ్చింది.

మూడవవాడు ఎటో దేశాలు పట్టిపోయాడని నిశ్చయించుకున్న పెద్దవాడు, రాకుమార్తెను వివాహం చేసుకోవాలనే దురుద్దేశంతో ఒకనాడు గుర్రాన్ని ఎక్కి రహస్యంగా బయలుదేరాడు.

సరిగా బాటవద్దకు వచ్చేసరికి "ధగధగమంటున్న ఈ బంగారు బాటమీద నా గుర్రాన్ని నడిపితే పాడైపోతుందే. తప్పుకొని ఒక పక్కగా వెళ్తాను"

అనుకుంటూ బాటకు కుడివైపుగా వెళ్ళి రాతిద్వారం తట్టాడు. ద్వారం పక్కనే కంతలలోనించి చూస్తూవున్న రాణీసేవకులు వానిని గెంటివేశారు.

తరువాత రెండవవాడు వెళ్ళాడు.

వాడూ బంగారు బాట చూసి అన్నలాగే గుర్రాన్ని బాటకు ఎడంపక్కగా నడుపుకొనిపోయాడు.

వాడికీ రాణిసేవకులు శాస్తి చేశారు.

మరికొంత కాలానికి మూడవవాడు బయలుదేరాడు. వాగ్దానం చేసి, చెప్పిన విధంగా సంవత్సరాని కల్లా రాణి దగ్గరకు వెళ్ళలేకపోయానే అనే ఆత్రం ఒక్కటే అతని మనసును గట్టిగా పట్టివున్నది.

ఆ ఆత్రంతో మరొక యోచన ఏదీ మనసులో లేకుండా బాటనే గమనించకుండా, సరాసరి బాట మధ్యగా గుర్రాన్ని దౌడు తీయిస్తూ పోయి,

రాతి ద్వారం తట్టాడు. సేవకులు తక్షణమే ద్వారం తెరిచారు. రాకుమారికీ, మూడవవానికీ అతి వైభవంగా వివాహం జరిగిపోయింది.

తరువాత ఆ దంపతులిద్దరూ కుండలరాజ్యానికి వచ్చి జరిగినదంతా రాజుకు విన్నవించారు.

అన్నలు ఇద్దరి మోసం గ్రహించిన రాజు ఇప్పుడు మొదటివాడినీ, రెండవవాడినీ దేశంనుండి బహిష్కరించి, మూడవవాడికి తన రాజ్యం ఇచ్చి పట్టం కట్టాడు.


సి.వరలక్ష్మి



₹ 10,000
బహుమతి పొందిన కథ

కామెడీ కథ

కిరాక్ పార్టీ



గంధం

తిరుపతి శ్రీ

'డి-డే' సమీపిస్తూంటే చాలా హుషారుగా ఉంది నాకు. వచ్చే ఆదివారం రాఘవేంద్ర దంపతుల మ్యారేజ్ సిల్వర్ జూబిలీ... ఓ ప్రముఖ కేంద్ర ప్రభుత్వ సంస్థలో ఆఫీసరుగా పనిచేస్తున్నాను నేను.

రాఘవేంద్ర దాని హెడ్. వయసులో నాకంటె పదేళ్ళు పెద్దవాడు. ఇప్పుడే యాభయ్యోపడిలో అడుగుపెడుతున్నాడు. సన్నిహితంగా ఉంటాము మేము.నగర శివార్లలో రాఘవేంద్రకు ఓ ఫామ్‌హౌస్ ఉంది. పార్టీని అక్కడ ఏర్పాటుచేస్తున్నాడు.

అత్యంత సన్నిహితంగా ఉండే పది కుటుంబాలను ఆహ్వానిస్తున్నాడు.'ఇకో' థీమ్‌తో సాగే ఆ పార్టీకి 'కిరాక్ పార్టీ' అని సరదాగా నామకరణం కూడా చేశాడు. ఆహూతులందరూ తమకు తోచిన జంతువుల రూపాల్లో ఆ పార్టీకి హాజరుకావలసియుంది.

అదే పార్టీ డ్రెస్ కోడ్! పిల్లలు ఇద్దరూ సెలవులకు అమ్మమ్మగారి ఇంటికి వెళ్ళడంతో నేను, నా భార్యే వున్నాము.

పార్టీకి మేము ఏం వేషాలు వేయాలన్న విషయంమీద నాకు, నా శ్రీమతికీ మధ్య పెద్ద చర్చే జరిగింది.

"పెద్దపులి మన జాతీయ జంతువు. నేను పులి వేషం వేస్తాను" అన్నాను నేను చాలా సంబరంగా.

"ఇంట్లో పిల్లి, బయట పులీనా! నేను ఒప్పుకోను..." అంటూ కొట్టిపారేసింది గోపిక. ఉడుక్కున్నాను నేను. తనెప్పుడూ అంతే! నా మాట అసలు పడనివ్వదు.తన అందమైన వదనం, నీలాలకన్నుల్తో నన్ను మెస్మరైజ్ చేసేస్తూంటుంది.

"నేను క్యాట్ - ప్రిన్సెస్ వేషం వేస్తున్నాను. నువ్వు ర్యాట్- క్లౌన్ వేషంవెయ్యి" హుకుం జారీచేసింది.

"ఇది అన్యాయం! బయటకూడా మనం పిల్లీ - ఎలుకేనా! ఐ ప్రొటెస్ట్.." అన్నాను.

ఫక్కుమంది. నా ముఖాన్ని తన వక్షానికి ఆన్చుకుని ప్రేమగా నా జుట్టులో వ్రేళ్ళు జొనిపింది. "చూడు డియర్! నా కళ్ళు క్యాట్ ఐస్‌లా ఉంటాయని నువ్వే అంటావు కదా! అందుకే క్యాట్-ప్రిన్సెస్ వేషం వేస్తున్నాను. నీ పర్సనాలిటీకి ఎలుక అట్రైర్ సూట్ అవుతుంది. మనం వెళుతున్నది కిరాక్ పార్టీకి. వేషాలు ఫన్నీగా ఉండాలికదా!"అంది.

అంత మురిపెంగా చెబితే ఏ మొగుడు ఫిదా అయిపోడు? ఆదివారం రానే వచ్చింది. ముందుగానే ఆర్డర్ చేసి సిద్ధం చేసుకున్న కాస్ట్యూమ్స్‌ని ధరించి మేకప్ అయ్యాము మేము.

నిజం చెప్పాద్దూ, క్యాట్‌ప్రిన్సెస్ రూపంలో మరింత ముద్దు వస్తోంది గోపిక. ముద్దు పెట్టుకుందామంటే తన పిల్లి మీసాలూ, నా ఎలుక మూతీ అడ్డు వచ్చాయి. థర్డ్‌ఫ్లోర్‌లో ఉన్న అపార్ట్‌మెంట్ నుండి లిఫ్ట్‌లో కిందకు దిగి, కార్ పార్కింగ్‌వైపు నడిచాం మేము.


ఎవరో అనుకుని, "ఏయ్!" అంటూ మా దగ్గరకు పరుగెత్తుకువచ్చాడు వాచ్‌మేన్. ఏదో అనబోయి, మా ముఖాలలోకి పరీక్షగా చూశాడు.

అయోమయంగా బుర్ర గోక్కుంటూ తిరిగి తన క్యాబిన్‌వైపు వెళ్ళిపోయాడు.

కాంపౌండ్‌లో ఆడుకుంటూన్న పిల్లలు మమ్మల్ని చూసి పరుగెత్తుకువచ్చారు.

మా చుట్టూ మూగి, "హాయ్... క్యూట్ క్యాటూ, జోకర్-ర్యాటూ" అంటూ నవ్వులతో చప్పట్లతో గోల చేశారు. ముసి ముసిగా నవ్వుకున్నాము మేము.

అగ్గిపెట్టెల్లాంటి 'నానో' కారులో ఓ మార్జాల యువరాణితో క్లౌన్ వేషంలోని ఓ ఎలుక డ్రైవ్ చేస్తూంటే, జనం వింతగా



కులం, మతం, వర్గానికి అతీతంగా రాజ్యాంగబద్ధంగా నడుచుకోవటమే రాజధర్మం. అది నేను పాటిస్తున్నాను.

-దేవేంద్ర ఫడ్నవీస్
మహారాష్ట్ర సి.ఎమ్.

చూడక ఏంచేస్తారు! తోటి వాహనదారులు చోద్యంగా నవ్వుకుంటూ, కామెంట్లు చేస్తూ, చతుర్లు విసురుతూ, "పిల్లి కారుకు డ్రైవర్ ఎలుకరోయ్!" అని అరుచుకుంటూ సాగిపోతున్నారు.

ముసిముసిగా నవ్వుకోసాగాము మేము.

కొంత దూరం వెళ్ళేసరికి ఓ బానబొజ్జ ట్రాఫిక్ ఎస్సై మా కారునాపాడు. మా ఇద్దరివంకా మార్చి మార్చి చూస్తూ "మార్జాల యువరాణి, ఎలుక జోకరూను!" అంటూ ఫకాలున నవ్వాడు.

"వాట్ ఎ వండర్! డ్రైవింగ్ లైసెన్స్ ఉందా?" అని అడిగాడు.

నా డ్రైవింగ్ లైసెన్స్ తీసిచ్చాను.


దాన్ని ఎగాదిగా చూసి "గోకుల్... గుడ్‌నేమ్! నేను అడిగింది, ఎలుకను లైసెన్స్ ఉందా అని...! మనిషికి కాదమ్మా!" అన్నాడు. "ఎలుక వేషంవేసిన గోకుల్ని సార్, నేను" అన్నాను.

"నో! నా కళ్ళకు ఎలుక కనిపిస్తోంది. జంతువులు కారు డ్రైవ్ చేయడానికి రూల్స్ ఒప్పుకోవు. అది డబ్బా కారు అయినా సరే!" అన్నాడు ఎస్సయ్.

"బండి దిగు"

మేము ఓ ఫ్యాన్సీ డ్రెస్ పార్టీకి వెళుతున్నామని చెప్పినా వినిపించుకోలేదు అతను. కారు వదిలేసి, చలాన్ తీసుకుని వెళ్ళిపోమన్నాడు.

మర్నాడు కోర్టుకు వచ్చి బండిని విడిపించుకోమన్నాడు. మా చుట్టూ జనం మూగడంతో, శ్రీమతి నా చెవిలో మంత్రోపదేశం చేసింది.



వెంటనే జేబులో చేయి పెడితే, రెండువేల రూపాయల నోటు ఒకటి బయటకు వచ్చింది.

దాన్ని రహస్యంగా ఎస్సై చేతిలో కుక్కబోయాను.

"నువ్విచ్చే బోడి రెండు వేలకు సీక్రెసీ ఒకటా...?" అంటూ బాహాటంగానే దాన్ని తీసుకుని జేబులో పెట్టుకున్నాడు అతను.

మా రథం ముందుకు కదిలింది. 'వన్స్ బిటెన్-ట్వైస్ షై' అన్నట్టు, ఎందుకైనా మంచిదని, మెయిన్ రోడ్స్‌ని ఎవాయిడ్ చేస్తూ సందులగుండా ఫామ్ హౌస్‌కు చేరుకున్నాం మేం.

ఫామ్ హౌస్ చక్కగా అలంకరింపబడింది. విశాలమైన ప్రాంగణంలో పెద్ద రంగుల షామియానా వేయబడింది. జంతువులు కూర్చోవడానికి అనువుగా వివిధ రకాల ఆసనాలు అమర్చబడ్డాయి.

అప్పటికే ఓ జిరాఫీ... ఓ లేడీ, దాని పిల్ల.. ఓరైనో... ఓ మర్కటం, దాని పిల్ల.. ఓ కుందేలు, దాని పిల్లలు రెండు... ఓ కంగారూ, దానిపిల్ల... ఆవరణ అంతటా తిరగేస్తున్నాయి. లోపల ఓ గదిలో రాఘవేంద్ర. అతని శ్రీమతి సింహాల వేషాల్లో ఆసీనులైవున్నారు.

దంపతులకు బెస్ట్ విషెస్ చెప్పి, గిఫ్ట్‌లు ఇచ్చాం. మా వేషాలు బాగున్నాయని అభినందించారు.

మిగతా ఆహూతులు రాసాగారు. వారిలో పెద్దపులి దంపతులు, వాటి కబ్స్ (పిల్లలు) రెండు... ఏనుగు... ఎలుగుబంటి... జీబ్రా... చిరుతపులి... డైనోసార్... గుర్రం... ఆవు.. ఉన్నాయి.

తరువాత ఓ నెమలి తన ఇద్దరు పిల్లలతోవచ్చింది. తోడేలు, నక్కా చాలా ఆలస్యంగా వచ్చాయి. అందరూ తమతమ ఫిజిక్ (శరీరాకృతి)కి తగినట్టుగా వేషాలు వేయడంతో, కాస్ట్యూమ్స్ చక్కగా అమరాయి. జంతువుల వేషాలలో ఫన్నీగా ఉన్నారంతా.

వారిలో ఆడవారిని పోల్చుకోవడం కష్టం కాలేదు

నా శరీరాకృతి, నా మేకప్ ఆడవాళ్ళకు ఒక భరోసా... వాళ్ళ మొగుళ్ళు నావైపు ఆకర్షితులు కారన్నది వారి నమ్మకం. -ఉషా ఉతుప్

పాప్ గాయని



నాకు. ఎందుకంటే ఆవేషాల్లోకూడా ఒంటిపైన నగలు దిగేసుకోవడం మరచిపోలేదు వాళ్ళు! అతిథులందరం రావడంతో సింహం, శివంగీ గుహ (గది)లోంచి బైటకు వచ్చాయి. ఏనుగు, జిరాఫీ కలసి ఓ భారీ కేక్‌ని మోసుకువచ్చాయి.

వెడ్డింగ్ కపుల్ కేక్‌ని కట్ చేస్తూంటే, హ్యాపీ వెడ్డింగ్ డే! అంటూ జంతువులన్నీ గళం కలపడంతో సందడి వాతావరణం నెలకొంది అక్కడ.

ఫామ్‌హౌస్ చప్పట్లతో మార్మోగింది. ఒక్కొక్క జంతువే క్యూలో నిలుచుని వెడ్డింగ్ కపుల్‌కి కేక్ ముక్కల్ని తినిపించాయి. మిగిలినదాన్ని అన్నీ పంచుకున్నాయి. సాఫ్ట్ డ్రింక్స్‌ని స్ట్రాలతో పీల్చేశాయి.

"మై డియర్ సబ్జెక్ట్స్! ఇది బిగ్‌బాస్ హౌస్ కాదు, బిగ్ బ్యాష్. కెమెరాలు, ఆంక్షలూ ఉండవు ఇక్కడ. మీ మీ వేషాల స్వభావాలకు తగ్గట్టు... యాక్ట్ నేచురల్ అండ్ ఫీల్ ఫ్రీ. ఎంజాయ్ యువర్జెల్ప్స్!" ప్రకటించింది జంగిల్ కింగ్.

జంతువులన్నీ హుషారుగా గంతులువేశాయి. వెంటనే వివిధ ఆటలకు శ్రీకారం చుట్టబడింది. మగపులి, లేడి వెంటపడితే, ఎలుగుబంటి వాటి వెనుకే పరుగెత్తింది. బహుశా ఆ లేడికి భర్త అయ్యుంటుందది! జిరాఫీ, ఒంటె పరుగుపందాలు వేసుకున్నాయి. డైనో, రైనోలు కుస్తీ పోటీకి సిద్ధమయ్యాయి.

ఏనుగు, జీబ్రా ఒకచోట చేరి మెమొరీ గేమ్ ఆడ నారంభించాయి. గుర్రం, ఆవు తొక్కుడు బిళ్ళ లాటకు ఉపక్రమించాయి. కుందేలు, కంగారూ రోప్ తెచ్చుకుని స్కిప్పింగ్‌కు పూనుకున్నాయి.

కోతి, చీతా క్యాచింగ్ గేమ్... నక్క, తోడేలు దాగుడుమూతలూ ఆడసాగాయి. నెమలి తన పిల్లలతో కలిసి ఓ చెట్టునీడన నృత్యం చేస్తోంది. గోపిక క్యాట్-ప్రిన్సెస్ రూపంలో క్యూట్‌గా ఉంది. 'మ్యాం... మ్యాం...' అంటూ అంతటా కలయదిరుగుతోంది. ఆడపులి, గోపికవెంటే తిరుగుతూ బ్యూటీ టిప్స్‌ని అడిగి తెలుసుకుంటోంది.

వివిధ జంతువుల శబ్దాలతో, గర్జనలతో ఆ ఫామ్ హౌస్ రియల్ జంగిల్‌ని తలపిస్తోంది... సింహం జోడీ చేతులు పెనవేసుకుని వనమంతా తిరుగుతూ, ఒక్కో జంతువునీ పరామర్శించుతోంది.

పిల్ల జంతువులు, "హేయ్... జోకర్ ర్యాట్...!" అంటూ నన్ను చుట్టుముట్టాయి. అల్లరిగా నా తోక, మూతి, మీసాలు, చెవులు, టోపీ పట్టుకుని లాగసాగాయి. 'పిల్లలకు చెలగాటం... ఎలుకకు ప్రాణ

నచ్చిన ప్రదేశం

సైనా నెహ్వాల్ బయోపిక్‌తో కఠిన శిక్షణలు, కసరత్తులతో బిజీబిజీగా ఉన్న శ్రద్ధాకపూర్ రిలాక్సయ్యే తొలి ప్రదేశం తన ఇల్లేనట. తరువాతి ఛాయిస్ షిల్లాంగ్ అంటున్నది.

"అది నాకు బాగా నచ్చిన ప్రదేశం.అక్కడకు వెళ్తే మనస్సూ, శరీరం రెండూ రిలాక్సవుతాయి. అవకాశం వుంటే అక్కడే ఉండిపోతే బావుండు ననిపిస్తుంటుంది. ప్రకృతి విలువ బాగా అర్థం అవుతుంది. శుభ్రంగా ఎలా జీవించాలో అక్కడి గ్రామాలను చూస్తే అర్థమవుతుంది. ఏమాత్రం ఖాళీ దొరికినా షిల్లాంగ్ వెళ్ళిపోతుంటాను" అంటూ హుషారుగా చెప్పింది.

సంకటం' అయ్యింది. మ్యాజిక్‌లు, లాజిక్‌లు చేస్తూ వారికి వినోదం పంచసాగాను.

అంతలో పులికి చిక్కిన హరిణి బేల అరుపులు వినిపించాయి. లేడి విడిపించుకోవడానికి పెనుగులాడుతోంది. భల్లూకం నిస్సహాయంగా చూస్తోంది. అక్కడికి పరుగెత్తాను నేను. వాటిమధ్య దూరి లేడిని రెస్క్యూ చేశాను.

ఆ దృశ్యం కంటపడినట్టుంది, ఓ పిల్ల కుందేలుతో అర్జెంట్ సమన్స్ పంపించింది గోపిక నాకు.

"ఏం పిచ్చి పిచ్చిగా ఉందా, ఆ లేడీని కౌగలించుకుంటున్నావ్?" అంటూ కసరుకుంది నన్ను.

లబ్బోయి "లేడీ కాదే... పులిబారిన పడ్డ లేడి!" అన్నాను.

"లేడి అయినా, లేడీ అయినా... ఆడ జంతువుల వెంట పడ్డావంటే... జాగ్రత్త!" వార్నింగ్ ఇచ్చింది.

"ఒకవేళ వాళ్ళే నా వెంట పడితేనో?" అమాయకంగా అడిగాను.

"అరటాకు-ముల్లు సామెత తెలుసుగా? అందులో అరటాకు నువ్వే!" అంది.

పిల్ల జంతువులన్నిటినీ ఒకచోటచేర్చి కబడ్డీ ఆడించాను నేను. వాటి కేరింతలకు పెద్ద జంతువులన్నీ అక్కడ చేరి చీర్ చేశాయి. అనంతరం నా జోకర్ చేష్టలతో అందరినీ ఎంటర్‌టైన్ చేశాను.



అంతా మాస్క్‌ల వెనుక నుండి మాట్లాడుతుంటే తమాషాగా ఉంది.

మ్యూజిక్ సిస్టమ్‌లో వెస్టర్న్ మ్యూజిక్ పెట్టడంతో, జంతువులు అన్నీ డ్యాన్స్ చేశాయి, సింహం-శివంగీ లతోసహా.

కాంగ్రెస్‌తో పొత్తు కావాలి... కాని ఆ పార్టీ నిర్ణయంకోసం అలా చాలా కాలం ఎదురుచూస్తుండలేము.

-అఖిలేష్ యాదవ్, ఎస్.పి. నేత



శాకాహార జంతువులకు, మాంసాహార జంతువులకూ ఆ యా థీమ్‌లతో వేర్వేరుగా ఏర్పాటు చేయబడింది లంచ్.

సర్వర్స్ మేకపోతుల వేషాలను ఆశ్రయించారు. రుచికరమయిన పలురకాల పదార్థాలతో సంతృప్తిగా భుజించారంతా.

అనంతరం హౌసీ హౌసీ ఆరంభమయింది. ఆట హుషారుగా సాగుతూవుండగా తోడేలు లేచి "అయాం ఊల్ఫ్ ద తీఫ్!" అంటూ ఆడజంతువులవద్దకు వెళ్ళి అందరి నగలూ దొంగిలించింది.

వాటిని నక్క మూటకట్టి ఇంట్లోకి తీసుకుపోయింది. సాయంత్రం రిఫ్రెష్‌మెంట్‌లు పూర్తికాగానే, ఇళ్ళకు వెళ్ళడానికి సిద్ధమయ్యారంతా.

సింహం, శివంగి అతిథులకు ధన్యవాదాలు తెలుపుకుని, అందరికీ రిటర్న్ గిఫ్టులు ఇచ్చారు.

"మరి మా నగలో?" అని క్యాబ్-ప్రిన్సెస్ అన్నప్పుడు కానీ, ఆడ జంతువులకు తమ నగల విషయం గుర్తుకురాలేదు. గుంపులో తోడేలు, నక్క కనిపించలేదు.

"లోపల ఉన్నారేమో చూద్దాం" అని లోపలికి వెళ్ళిన సింహం. గోడకు కొట్టిన బంతిలా తిరిగొచ్చింది. "కొంప మునిగింది. మా బెడ్‌రూమ్‌లోని డబ్బూ, నగలూ దోచుకుపోయారు!" అంది.

ఉలిక్కిపడి, లోపలికి పరుగెత్తామంతా. గదిలో తెరచివున్న బీరువా, ఖాళీ అరలూ వెక్కిరించాయి.

"ఇది ఆ తోడేలు, నక్కల పనే అయ్యుంటుంది. వెతుకుదాము పదండి.." అని అన్నారెవరో.

"పెద్దపులి కూడా కనిపించడంలేదు" అన్నారు ఇంకొకరు... దాంతో కలకలం రేగింది అక్కడ.

"అంతా కూడా మనవాళ్ళే. లెటజ్ హోప్ ఇటీజ్ జస్ట్ ఎ ప్రాంక్"అన్నాడు రాఘవేంద్ర.

అంతలోనే తోడేలును, నక్కను మెడలు పట్టుకుని తోసుకుంటూ వచ్చింది టైగర్. వాటి చేతుల్లో మూటలు వున్నాయి. టైగర్ చెప్పిన సంగతులు అందర్నీ నిర్ఘాంత పరచాయి.

"పెద్దపులి వేష ధారి ఓ పోలీస్ ఆఫీసర్. ఆరంభం నుండీ ఎందుకో తోడేలు, నక్కలమీద అనుమానంగా ఉంది అతనికి. వాళ్ళు ఆడవాళ్ళ ఒంటిమీద నగలను ఒలుచుకుపోవడం అతని పోలీస్‌బుద్ధికి పదును పెట్టింది. వారిని రహస్యంగా గమనించసాగాడు.

అయితే రిఫ్రెష్‌మెంట్‌ల సమయంలో కొంచెం ఏమరుపాటుగా ఉన్నాడు. తరువాత అవి కనిపించక పోవడంతో వెతకకడానికి పూనుకున్నాడు.

ఫామ్ వెనుక ఉన్న పాలాల దగ్గర గుబురుపొదలలో దాక్కున్నారు వాళ్ళు. పట్టుకోబోతే అతన్ని ఎటాక్ చేసి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటపడి వాళ్ళను ఓవర్ పవర్ చేశాడు అతను. వారి మాస్క్‌లు తీసి చూసిన రాఘ వేంద్ర ఆశ్చర్యపోయాడు.

"వాళ్ళు అతిథులు కారు! తోడేలు వేషధారి అంతకుమునుపు అతని ఫామ్‌లో పని చేసిన యాదయ్య! నక్క వేషగాడు తన స్నేహితుడు రవి అని చెప్పాడు యాదయ్య.

ఇద్దరూ పాతికేళ్ళ వయసువాళ్ళే. దేహశుద్ధి చేయడంతో, ఆ కిరాక్ పార్టీ గురించి ఆలకించి ఆ దొంగతనాన్ని ప్లాన్ చేసినట్లు ఒప్పుకున్నాడు యాదయ్య. మహిళల నగలు, బీరువాలోంచి దొంగిలింపబడ్డ డబ్బూ, వస్తువులూ చెక్కుచెదరకుండా ఉండడంతో తేలికగా ఊపిరి పీల్చుకున్నారంతా.

టైగర్ ఫోన్ కాల్‌తో పోలీసులొచ్చి దొంగల చేతులకు అరదండాలు తగిలించి కొట్టుకుంటూ తీసుకుపోయారు. ఇకమీదట ఇటువంటి పార్టీలు ప్లాన్ చేసేటప్పుడు ప్రాథమిక జాగ్రత్తలు కొన్ని తీసుకోవడం అవసరం!" అని జనాంతికంగా చెప్పాడు టైగర్.

ఎంతో సరదాగా జరిగిన ఆ కిరాక్ పార్టీ చివరకు చిరాకు పార్టీగా మారడం కించిత్తు నిరుత్సాహాన్ని కలిగించింది అందరికీను.

నానో ఎలుక-జోకర్ సారథ్యంలో మార్జాల యువరాణితో తిరుగు ప్రయాణమైంది.

ఫ్రెష్ ఫేస్

తమిళంలో అజిత్‌తో కలిసి 'విక్రమ్‌వేద' సినిమాలో నటించి ఫేమ్ అయిన శ్రద్ధా శ్రీనాథ్ తెలుగులోకి భారీగా దిగుమతి కాబోతున్నది. కమర్షియల్ తారగా గుర్తింపు తెచ్చుకున్న శ్రద్ధా శ్రీనాథ్‌ను నాని సరసన జెర్సీకి ఎంపిక చేశారు అన్నది వినికిడి.

ఈ చిత్రంలో నటించే హీరోయిన్‌కోసం బోల్డెంత కసరత్తు జరిగింది. 'జెర్సీ' హీరోయిన్ ఎవరనేదానిపై కొంత సస్పెన్స్ సాగింది కూడా. ఫ్రెష్ ఫేస్‌కోసం గాలించి, చివరకు ఈ అమ్మాయిని ఎంపికచేశారట.

ఫర్ U

A person who won't read has no advantage over one who can't read

ఎండుద్రాక్షలో

అనేక స్వీట్లలో అలంకరణగా ఎండుద్రాక్ష వాడతాం. నిజానికి ఇవి అలంకరణను, రుచిని పెంచడమే కాదు,అనేక ఆరోగ్య ప్రయోజనాలనూ అందజేస్తాయి. వీటిలో ఐరన్ అత్యధికంగా వుంటుంది కాబట్టి రక్తహీనత నుంచి కాపాడుతుంది.

ప్రతిరోజూ క్రమంతప్పకుండా ఉదయాన్నే తీసుకుంటుంటే రోజుకు కావాల్సిన శక్తి అంతా సమకూరుతుంది.

రాత్రిపూట ఎండుద్రాక్షను నీటిలో నానబెట్టి ఉదయాన్నే తీసుకుంటే అనారోగ్యం దరిచేరదు.

యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా వుంటాయి కాబట్టి, రోగనిరోధకశక్తి పెరుగుతుంది. యాంటీ బ్యాక్టీరియల్ గుణాలుండి, ఇన్‌ఫెక్షన్లనుంచి పరిరక్షిస్తుంది. గుండెసంబంధిత వ్యాధుల నుంచి కాపాడే గుణాలున్నాయి. ◆

జీర్ణక్రియకు తోడ్పాటు

అనేకమంది అస్సలు పట్టించుకోరుకాని, సబ్జా గింజల్లో పోషక పదార్థాలు అనేకం ఉంటాయి.

కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్‌లు, పీచు, ఐరన్, అత్యవసర కొవ్వులు, ఎంజైములు, యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ 'ఎ, కె'లు లభిస్తాయి.

మధుమేహాన్ని అదుపులో వుంచడంలో, గుండెలో మంటను తగ్గించడంలో, అధిక బరువు నియంత్రణలో ప్రయోజనకరంగా వుంటాయి. నీళ్ళలో నానబెట్టిన సబ్జాగింజలు తీసుకోవడం వల్ల జీర్ణక్రియకు సహకరించే ఎంజైములు విడుదల అవుతాయి.

నోటిపూత, అల్సర్లు ఉన్నప్పుడు ప్రయోజనము దక్కుతుంది. సబ్జాగింజలు పొడికొట్టి, కొబ్బరినూనెలో కలిపి, చర్మానికి రాసుకుంటే చర్మం మృదువుగా, నునుపుగా వుంటుంది.

సబ్జాగింజలు క్రమంతప్పకుండా కొన్నాళ్ళపాటు తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇతరత్రా ప్రయోజనాలు సైతం కనిపిస్తాయి. ◆

పోషకాల భద్రత

మైక్రోవేవ్‌లో కూరగాయలు వండడంవల్ల పోషకాలు కోల్పోతామని అనేకమంది భావిస్తుంటారు. నిజానికి ఏ పద్ధతిని ఉపయోగించి వండినా, ఎంతో కొంత పోషకాలు కోల్పోవడం సహజం.


వండడంవల్ల కొన్ని కూరగాయల్లో పీచుసైతం తగ్గిపోతుంటుంది. మైక్రోవేవ్‌లో పోషకాలు ఎక్కువగా వుండాలంటే వీలైనంతవరకు కొద్ది నీటిని మాత్రమే వాడాలి. అతిగా దేన్నీ ఉడికించవద్దు. కూరగాయలపై మూతపెట్టి వండాలి. ఇరుకుగా కాకుండా, పెద్ద బౌల్స్‌లో, ముక్కలు కొంచెం పెద్దగా ఉండేలా కట్ చేసుకుని ఉడికించుకోవాలి. ఇలా చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తుంటే పోషకాలు ఎక్కువగా నశిస్తాయన్న సందేహం అక్కర్లేదు. ◆

ఇన్‌ఫెక్షన్ దూరం

యాలకులు అంటే పదార్థాలకు సువాసన ఇచ్చేవని అందరూ భావిస్తారు కాని, వాటి ప్రయోజనాలు చాలా వుంటాయి. యాలకులు దంతాల్లోని ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. నోటి దుర్వాసనను దూరం చేస్తాయి. రక్తప్రసరణ వ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది.

ఉదయం లేచాక, రాత్రి పడుకునే ముందు ఒక యాలక్కాయ నమిలి, గోరువెచ్చనినీరు తాగుతుంటే గొంతు సంబంధిత సమస్యలు తగ్గుతాయి.

వీటిలో పొటాషియం, క్యాల్షియమ్, మెగ్నీషియం, విటమిన్‌లు అధికంగా వుంటాయి. కళ్ళు తిరుగుతున్నట్లు అనిపిస్తే నోట్లో యాలక్కాయ వేసుకుని విశ్రాంతి తీసుకుంటే తగ్గుతుంది. S



Courtesy : MAXIMINDIA

SEX AND సైకాలజీ



డా॥జి. సమరం

ఆర్.ఆర్. యలమంచిలి

నాకు పొట్ట పెద్దదిగా ఉంది. పొట్ట పెద్దదిగా ఉన్నవాళ్ళకి పురుషాంగం చిన్నదిగా మారి పోతుందా? ఇప్పుడు నా పురుషాంగం కనిపించకుండా అవుతోంది. కేవలం అంగం స్తంభించినప్పుడే బయటకు వస్తుంది. లేనప్పుడు పొట్టలోకి పోతోంది. నా పొట్ట తగ్గితే తిరిగి పురుషాంగం పెరుగుతుందా? నాకు భయంగా ఉంది. ఏం చేయమంటారు?

మగవాళ్ళకి పొట్టరావడంవల్ల పురుషాంగం చిన్నది అవడం ఉండదు. కాని పొట్ట బాగా పెరిగిపోవడంతో పురుషాంగం అందులో కూరుకుపోయినట్లు అవుతుంది. దానివల్ల అంగం చిన్నదైనట్లు అనిపిస్తుంది. అంతే తప్ప చిన్నది అవడం కాదు.

పొట్ట ఉండటం ఆరోగ్యానికి మంచిది కాదు. అంతేకాకుండా పొట్ట ఎక్కువగా ఉంటే సెక్స్‌లో పాల్గొనడానికి కూడా ఇబ్బంది అవుతుంది.

త్వరగా పొట్ట తగ్గడానికి కృషి చేయండి. దాంతో కొవ్వులో మునిగిపోయిన పురుషాంగం తిరిగి మళ్ళీ మామూలుగానే కనబడుతుంది.

బి.కె. విశాఖపట్టణం

ఒకే గోత్రం ఉన్నవాళ్ళు పెళ్ళి చేసుకోవచ్చా? చేసుకో కూడదా? దయచేసి జవాబు ఇవ్వగలరు.

సైన్సు ప్రకారంగా దగ్గర రక్త సంబంధీకుల్లో వివాహాలు మంచిది కాదు. దగ్గర రక్తసంబంధీకులలో

డా॥ జి.సమరం వాసవ్య నర్సింగ్‌హోమ్ బెంజిసర్కిల్
విజయవాడ 520 010 ఫోన్ 0866-2472370
E-mail drsamaram@hotmail.com
www.gsamaram.com

To enjoy sex better, women need to feel connected to the guy emotionally

పడకగదిలో రెండో ఇన్నింగ్స్

వివాహం అయిన పదేళ్ళతర్వాత ఆమెలో ఏదో తెలియని మార్పు కనిపిస్తున్నదా! ఆ మార్పు మీలో అర్థంలేని ఆలోచనలు తెస్తున్నాయా! అయితే ఆ ఆలోచనలదుపుతప్పి అక్రమ మార్గంలోకి మళ్ళక ముందే ఆమె గురించి, ఆమెలో వచ్చిన ఆ మార్పు గురించి అర్థంచేసుకునే యత్నం చెయ్యండి.

పాతికేళ్ళ వయసులో ఆమె ఎంతో హుషారుగా, ఏ నిమిషం చెయ్యివేసినా సెక్స్‌కి స్పందిస్తూ, మిమ్మల్ని ఒక క్షణం కూడా విడవటానికి ఇష్టపడకుండా ఉండేదా! అది మీకు ఎంతో ఆనందం ఇచ్చి, జీవితం ఎంత ఆనందంగా ఉంది అనిపించిందా!

ఆ తర్వాత ఏడు ఎనిమిదేళ్ళ వైవాహిక జీవితం తర్వాత కొన్ని మార్పులు కనిపించాయా! ఆమెకు మీమీద శ్రద్ధ తగ్గిందని, మీకు సమయం కేటాయించటంలేదు అనిపించిందా! అదంతా సహజం. మీకేకాదు చాలామంది మగాళ్ళకు కలిగే అనుభవం ఇది.

తమాషా ఏమిటంటే ఆ విషయం మీరు మరచిపోతారు. ఆ సమయంలో ఎదుర్కొన్న నిరుత్సాహం కూడా గుర్తుండదు. ఎందుకంటే ఆమె వయసు ముప్పైఐదుదాటి నలభైలలోకి చేరుతుండగా ఆమె ప్రవర్తన మీరు దాంపత్య జీవితం మొదలుపెట్టిన రోజులలో ఎలా ఉండేదో అలా అనిపిస్తుంది.

ఆమెలో సెక్స్ కోర్కెలు పెరుగుతాయి. మీరు చేసే చిలిపి పనులకు స్పందిస్తుంది. మిమ్మల్నే అంటి పెట్టుకునివుంటుంది. ఆమెను పట్టించుకోకపోతే కోపం వచ్చి అల్లరి చేస్తుందికూడా. ఆ సమయంలో ఆ మార్పులు చాలా సహజమని తెలుసుకోవటం, తగినవిధంగా స్పందించటం మగవాడి బాధ్యత.

నలభైలుదగ్గర పడుతుండగా ఆడవారి ఆలోచనలు సెక్స్‌పరంగా మారిపోతాయి అంటున్నారు సెక్సాలజీ నిపుణులు. ఆ వయసులో వారు సెక్స్ గురించి ఎక్కువగా ఆలోచిస్తారు.


సెక్సీ ఊహలగురించి కూడా కలలు కంటారు. దానికి కారణం ఇక తమ సెక్స్ జీవితం ముగుస్తున్నదనే భయం. ఇక తల్లిని కాలేనేమోనని కొందరు ఆదుర్దా పడితే, మిగిలినవారికి పిల్లలు పెరిగి వారి పనులు వారు చూసుకునే వయసుకు చేరతారు.

తల్లికి దూరంగా స్నేహితులతో ఎక్కువ సమయం గడపటానికి పిల్లలు ఇష్టత చూపుతుండటంతో ఆమెకు తిరిగి భర్త తప్పించి మరో తోడు కనిపించదు. అందుకే తిరిగి ఆయనతో ఎక్కువ సమయం గడపటానికి ఇష్టపడుతుంది. అలా భర్తకు దగ్గరవటం వల్ల ఆమెలో తిరిగి పాత జ్ఞాపకాలు వస్తాయి.

పడకగదిలో రెండో ఇన్నింగ్స్ మొదలుపెడుతుంది ఆమె. గతంలో తనకు గర్భం వస్తుందేమోనన్న భయం ఉండేది. పరిమిత కుటుంబానికి అలవాటు పడినతర్వాత ప్రతి రాత్రి గర్భం వస్తే ఎలా అనుకుంటారు. నలభైల వయస్సుకు చేరుతుండేసరికి అటువంటి భయాలు పూర్తిగా దూరమవుతాయి.

అందుకే ఆ సమయంలో వారిలో చురుకుతనం పెరుగుతుంది. దానికి పదేళ్ళముందు వారి ఆలోచన భిన్నం. అనుభవించటానికి ఇంకా సమయముందన్న ధీమా ఆమెలో కనిపిస్తుంది. ఆ ధీమా తగ్గింది అంటే ఆమె మొగుడిని చేరటం పెరుగుతుంది.

అన్ని వయస్సుల్లో ఉన్న అవివాహిత, వివాహితులను ఎంపికచేసి వారి సెక్స్ జీవితాలను అధ్యయనం చేయటంద్వారా ఈ విషయాన్ని తేల్చారు. ◆



వివాహం చేసుకున్నప్పుడు కొన్ని జన్యుపరమైన ఇబ్బందులు తలెత్తుతాయి.

కొందరు పిల్లల్లో అంగవైకల్యాలు, జన్యుపరమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. గోత్రం ఒకటే అయినప్పటికీ దూరం సంబంధం అయినట్లయితే ఇటువంటి అవకాశం ఉండదు.

హెచ్.ఎస్. హైదరాబాద్

నాకింకా పెళ్ళికాలేదు. సెక్స్ కోరికలు విపరీతంగా ఉండేవి.మనసులో శృంగార పరమైన ఆలోచన రాగానే అంగం స్తంభించేది. ఒక సారి ఒక అమ్మాయితో *30* నిమిషాలు గడిపాను. ముద్దులు పెట్టుకున్నాను. కాని ఎంతకీ నా అంగం లేవలేదు. చేసేదిలేక తల దించేసుకుని బైటకు వచ్చేశాను. మరికొన్ని రోజుల తరువాత ఇంకో అమ్మాయితో రొమాన్స్‌లో పాల్గొన్నాను. అక్కడా ఇలాగే జరిగింది. నేను సెక్స్‌కి పనికిరానా?

కొందరిలో పర్‌ఫార్మెన్స్ యాంగ్జయిటీ ఉంటుంది. సరిగ్గాస్త్రీతో సెక్స్‌లో పాల్గొనే సమయానికి మనస్సులో తెలియని భయం, కంగారు వస్తాయి. దాంతో ఎంతకీ అంగం గట్టిపడదు. అంగం గట్టిపడకపోవడంతో కంగారు పెరుగుతుంది. చివరికి ఏమీ చేయలేక పోతారు. రెండుచోట్లా మీకిదే పరిస్థితి ఎదురైంది.

మీకు కొంత సైకలాజికల్ కౌన్సిలింగ్ అవసరం. దాంతో భయంతొలగి మామూలుగా సెక్స్‌లో పాల్గొనగలుగుతారు. మీరు సెక్స్‌కి పూర్తిగా అర్హులే.

జి.వి. విశాఖపట్టణం

నా వయసు *50* సంవత్సరాలు. సుగరు పేషెంట్‌ని. ఇటీవల నాకు స్టంట్ వేశారు. నాకు శృంగారంలో పాల్గొనాలనే కోరిక ఉంది. కాని నా అంగం మెత్తబడిపోతున్నది. దీనివల్ల ఎంతో నిరాశకు గురి అవుతున్నాను. ఎప్పటికైనా నా అంగం గట్టిపడుతుందా? నేను సెక్స్‌లో పాల్గొనగలనా, లేదా?

షుగరు ఉన్నవాళ్ళకి కొంతకాలానికి రక్తనాళాలు సన్నబడటంవల్ల అంగం సరిగా స్తంభించదు. అంతే కాకుండా డయాబెటిక్ న్యూరోపతి డెవలప్ అయ్యి అంగస్తంభనలు సరిగా ఉండవు. మీ విషయంలో సుగరుని పూర్తిగా అదుపులో ఉంచుకోండి.

గుండె విషయములో మీరు నైట్రేట్ బిళ్ళలు వాడటం, లేకపోతే సిలిడినాఫిల్ లేదా టాడాల్ఫిన్ బిళ్ళలు డాక్టరు సలహాపై వాడవచ్చు. ఈ బిళ్ళలు వాడటంతో అంగస్తంభనలు బాగానే వస్తాయి.



తోడు నీడ

"అయితే... వైశాలిగారు సత్యకు భార్యకాకముందు నుంచీ మీతో రిలేషన్‌లో ఉన్నారన్నమాట. అలాంటప్పుడు ఆమెకి మీ విషయం తెలిసివుండాలే... ఎందుకడుగుతున్నానంటే ఇన్నేళ్ళపాటు అర్ధాంగి కళ్ళుకప్పి వేరే ఆడదానితో సహజీవనం సాగించడం దాదాపు అసంభవం" అన్నాడు ధనుంజయ్ తానెరిగిన కొన్ని కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని.

"ఆయన నాతో ఎక్కువసేపు ఉంటున్నారని, వేరే పెళ్ళి చేసుకోలేదని వాళ్ళ అమ్మగారు గోలపెడితే నేనే ఆయన్ను బలవంతంగా ఒప్పించి వైశాలిని పెళ్ళిచేసుకునేలా చేశాను. వైశాలికి కూడా మా విషయం తెలుసు.

పెళ్ళయిన తొలిరోజుల్లోనే మా విషయం ఆమెకి చెప్పానని, మా బంధాన్ని ఆమె కూడా ఆమోదించిందని ఆయన చెప్పారు.

అప్పుడప్పుడు దూరంగా చూడడమే తప్ప...ఇంత వరకు ఆమెని కలిసి మాట్లాడటం మాత్రం జరగ లేదు" చెప్పింది కాంతి మ్లానమైన వదనంతో.

"అన్‌బిలీవబుల్.. తెలిసికూడా వైశాలి ఇందుకు సమ్మతించిందంటే ఆమెమామూలు మనిషికాదు. అందుకు చాలా మనోనిబ్బరం కావాలి" తనలోతనే అనుకుంటున్నట్లుగా బయటకు అనేశాడు ఎస్సై ధనుంజయ్.

కాంతిముఖంలో ఏదోవేదన స్పష్టంగా కదలాడింది.



తాను అనవసరంగా ఆమెను బాధపెట్టాడా! అనుకున్నాడు ధనుంజయ్ ఆమెను ఆ స్థితిలో చూశాక.

"మీకు పిల్లలు?"

"లేరు... కావాలని కూడా నేనెప్పుడూ అనుకోలేదు. తాదూరసందులేదు... మెడకో డోలా అన్నట్లు... నాకే ఠికాణా లేదు. ఇక పిల్లలు కూడానా! పుట్టే పిల్లలకి తండ్రి ఫలానా అని ధైర్యంగా చెప్పలేని నాలాంటి దానికి తల్లి అయ్యే అర్హత లేదనిపించింది.

అందుకే... పిల్లలు వద్దనుకున్నాను" ఉబికివస్తున్న దుఃఖాన్ని బలవంతాన ఆపుకుంటున్నట్లుగా కాంతి డొక్కలెగసిపడుతున్నాయి.

మాతృత్వాన్ని ఇచ్ఛానుసారం కాలదన్నుకున్న ఒక స్త్రీమూర్తి అంతస్సంఘర్షణను కళ్ళారా చూసి చలించిపోయాడు ఎస్సై ధనుంజయ్.

"సారీ మేడమ్... పాత జ్ఞాపకాలని కెలికి మిమ్మల్ని బాధపెట్టేందుకు ఇవన్నీ అడగడం లేదు.

మీరుచెప్పే విషయాలు మా పరిశోధనకి ఏ మాత్రమైనా ఉపయోగపడతాయేమోనన్న ఆశతో అడుగుతున్నాను. సత్యకుమార్‌గారికి మీతో కాకుండా వేరే ఇతర స్త్రీలతో సంబంధం ఉందా!" ధనుంజయ్ అడిగాడు.

"ఏమో సార్...సంబంధం ఉన్నదీ లేనిదీ ఖచ్చితంగా చెప్పలేను కాని, ఆయనకి పరస్త్రీల పట్ల ఆకర్షణ ఎక్కువ. అందమైన ఆడవాళ్ళు కన్పడితే వాళ్ళ అందచందాలు, రూపురేఖావిలాసాదులు వర్ణించకుండా ఉండలేరు" ఇంచుమించు వైశాలి చెప్పినట్లే చెప్పింది కాంతి.

"అంటే ఆయన మీముందు కూడా..." వాక్యాన్ని పూర్తిచేయకుండా ఉండిపోయాడు ధనుంజయ్.

"అవును... నా ముందు కూడా ఆయన అలాగే ప్రవర్తించేవారు... అంతేకాదు...." ఏదో చెప్పబోయి సంకోచంతో ఆగిపోయింది కాంతి.

"పరవాలేదు చెప్పండి" అన్నాడు ధనుంజయ్.

"అదీ... అదీ..." నీళ్ళు నమిలింది కాంతి.

"చెప్పడానికి ఇబ్బందిపడే విషయమైతే వద్దులెండి. కాని, మీరు చెప్పబోయే విషయం మాకు యూజ్‌ఫుల్ అనుకుంటే మాత్రం అస్సలు దాచద్దు. మీరు చెప్పే విషయాలు గోప్యంగా ఉంచడానికి సాధ్యమైనంతవరకు ప్రయత్నిస్తాను..." హామీ ఇచ్చాడు ఎస్సై ధనుంజయ్.

కాంతి కాసేపు ఆలోచించి చెప్పింది "నా ఎదుట పరాయి ఆడవాళ్ళను పొగడడమే కాకుండా... ఇద్దరం ఏకాంతంలో ఉన్నప్పుడు కూడా పదేపదే వాళ్ళని తలుచుకునేవాడు" అని బెడ్‌రూమ్ సీక్రెట్స్ చెప్పాల్సి వచ్చినందుకో ఏమో కాంతి వదనం లజ్జాభారంతో కందిపోయింది.

అందునా పరపురుషుడితో తమ రహస్య విషయాలు పంచుకోవాల్సిరావడం ఆమెకు సంకటంగా పరిణమించిందనడంలో ఏమాత్రం సందేహంలేదు. ధనుంజయ్‌కి విషయం బోధపడింది. సత్యకుమార్ ఆమెతో శృంగారంతో పాల్గొన్నప్పుడు కూడా వేరే స్త్రీలని స్మరిస్తూనేఉండేవాడన్నమాట!

అంటే తాను సెక్స్ చేస్తున్న ఆడదాని స్థానంలో వేరే ఆడదాన్ని ఊహించుకుని ఎంజాయ్ చేయడం అతడికి ఒక అలవాటు అన్నమాట.

సెక్స్‌లో ఈ రకమైన ఫాంటసీలు సర్వసాధారణం అని సెక్సాలజిస్ట్‌లు చెప్తున్నా అభిమానం ఉన్న ఆడదానికి ఈ రకమైన భర్త ప్రవర్తన ఒక శిక్షలాంటిది.

జరిగిన కథ

(11)

భర్త రామప్పడు ఇచ్చిన పెద్ద నోట్ల డబ్బు కట్లను చూసుకొని ఆనందపడిపోతుంది ఆదిలక్ష్మి.దీంతో ఇక తనకష్టాలన్నీ తీరిపోతాయనుకుంటుంది. అంత డబ్బు ఎక్కడ్నించి వచ్చిందని భర్త రామప్పడుని అపనమ్మకంతో అడుగుతుంది ఆదిలక్ష్మి.

అది తన కష్టార్జితం అంటాడతను. అంత ఎక్కువసొమ్ము ఎక్కడినించి తెచ్చాడో తెల్సుకోవాలన్న ఊహను విస్మరిస్తుంది.

సుష్మ,వినీత్ ఓ పార్కులో కలుస్తారు.తమ కష్టాలను చెప్పుకుంటారు. చివరికి ఒకరికొకరు తమ ప్రేమను పంచుకుంటారు.

సత్యకుమార్ గురించి విచారించేందుకు కాంతి ఇంటికి వెళ్తాడు ఎస్సై ధనుంజయ్. తనని తను పరిచయం చేసుకుంటాడు సత్యకుమార్ గురించి కొన్ని వివరాలు అడిగి తెలుసుకోవడానికి ఇక్కడకొచ్చాను అంటాడు ధనుంజయ్. ఆ తర్వాత చదవండి.

కె.కె.భాగ్యశ్రీ

ఆ క్షణాన మగాడి మనసులో ఎవరున్నారో తెలియకపోతే వేరేసంగతి.అతడు కురిపించే ప్రేమంతా తనకోసమే అని నమ్మి అతడితో మనస్ఫూర్తిగా ఆనందాన్ని అనుభవిస్తుంది.

అలాకాక... మనసా, వాచా, కర్మణా, తననే ఆరాధించి, ఆదరించాల్సిన మగవాడు పడకవేళలో వేరే ఆడదాన్ని ఊహించుకుంటూ తనని కౌగిట్లోకి తీసుకున్నాడని తెలిస్తే ఆమె ఎంత రంపపుకోతకు గురౌతుంది! తన స్త్రీత్వానికి అవమానం జరిగినట్లుగా భావించి ఎంతగా తల్లడిల్లుతుంది!

ఆడమగా తేడాలేకుండా ఇలాంటి పర్వెర్షన్స్ తలెత్తడం సహజమేనని శృంగారనిపుణులు తెలియజేస్తున్నారు. మనుషులలో వెర్రితలలువేసే విపరీత ప్రవర్తనలని అంచనా వేస్తూనే, కాంతిచెప్పిన మాటలని బట్టి సత్యకుమార్ లోలోపలి స్వభావాన్ని పరిశీలించడం ప్రారంభించాడు ధనుంజయ్.

"మీరు తప్పుగా అనుకోకపోతే... మీతో గడుపుతున్నప్పుడు ఇటీవలికాలంలో ఆయన ఏ పేరును ఎక్కువగా తలచుకున్నాడో కాస్త చెప్పగలరా?" ఇబ్బందికరమైన ప్రశ్నే అయినా వేయక తప్పలేదు అతడికి. "అదీ... అదీ..." చప్పున గుర్తురానట్లు మాటలకోసం తడుముకుంది కాంతి.

ధనుంజయ్ ఆసక్తిగా, కుతూహలంగా ఎదురు చూస్తున్నాడు ఆమె చెప్పేదానికోసం. బహుశా



చిలిపి

సినీ విలన్ కామెంట్ ప్లీజ్!

ధైర్యం, బలం ఉండికూడా హీరోని కొట్టలేనివాడు.

ఆడవారికి మంగళసూత్రం, మగవారికి మొలత్రాడు ఎందుకు?

పిన్నీసులు దాచుకోవడానికి.

ఆడాళ్ళ జుట్టు ఎప్పుడూ నల్లగా ఉంటుంది ఎందుకు?

కళ్ళకి పెట్టుకోగా మిగిలిన కాటుక తలకి రాసుకుంటాడు కాబట్టి.

యాక్సిడెంట్ జరిగిందా? అయితే అక్కడున్న 'ట్రాఫిక్ పోలీసు' ఏం చేస్తున్నాడు?

యాక్సిడెంటు జరిగింది 'ట్రాఫిక్ పోలీసు'కే.

చిల్లరపైసలకు ఎందుకు కరువొచ్చింది?

గోదావరిబ్రిడ్జిమీద రైల్లోపోతూ చిల్లర వేసే భక్తులు ఎక్కువైనందుకు.

భార్య 'ఇంటికో రుద్రమ్మ' అయితే?

భర్త 'కటకటాల రుద్రయ్య' అవుతాడు.

హనీమూన్‌కు ఎక్కడికెళ్ళొచ్చారోయ్ సుబ్బారావూ?

నేనేమో కాశ్మీర్ వెళ్ళొచ్చా. మా ఆవిడేమో ఊటి వెళ్ళొచ్చింది.

ఎలుక పిల్లిని తిన్నదంటే నమ్మమంటారా?

కోర్టుకు వెళ్ళండి తెలుస్తుంది.

వైశాలితో శృంగారం సాగిస్తున్నప్పుడు అతడు తన మనసుని అదుపులో పెట్టుకుని ఉండి ఉండాలి.

ఎందుకంటే వేరే ఆడదాన్ని తలచుకుంటూ తనతో గడిపితే ఏ భార్యా ఊరుకోదు.

ఇల్లాలి దగ్గర తీర్చుకోలేని వాంఛలను, మనోవికారాలను ప్రియురాలి సమక్షంలో నెరవేర్చుకోవాలని ఉవ్విళ్ళూరుతాడు పురుషుడు.

ఇక్కడ జరిగినది అదే... తనలో రేగే కొంటె తలపుల తలుపులను అతడు కాంతి కౌగిట్లో మైమరచిపోతున్నప్పుడు తెరిచేవాడు. ఆమెలో తానిష్టపడే అతివను ఊహల్లో ప్రతిష్ఠించుకుని అంతులేని తృప్తిని, ఆనందాన్ని పొందేవాడు.

"ఆ... గుర్తొచ్చింది. ఈమధ్య తరచుగా 'సుహా సినీ... సుహాసినీ' అంటూ కలవరిస్తున్నారు. అస్తమానం ఆమె పేరే జపిస్తున్నారు. నిజం చెప్పాలంటే నాకు కాస్త కోపం కూడా వచ్చింది" గుర్తుచేసుకుని చెప్పింది కాంతి.

స్తంభించిపోయాడు ధనుంజయ్. సందేహమే లేదు... సుహాసిని మీద సత్యకుమార్ మరలుగొన్నాడు. అవకాశం దొరికితే ఆమెను అనుభవించాలని ఉవ్విళ్ళూరాడు. అయితే అది ఇప్పట్లో నెరవేరే సూచన లేకపోవడంతో కాంతిలో ఆమెను ఊహించుకుని తృప్తి చెందుతున్నాడు. అయితే.... రిజిస్టర్‌లో సుహాసిని పేరెందుకు రాసేవాడో మాత్రం అతడి బుద్ధికి అందడంలేదు. కాని, సత్యకుమార్ క్యారెక్టర్ గురించి మాత్రం స్పష్టమైన అవగాహనకి వచ్చాడు.

స్త్రీ అతడి బలహీనత అని తెలుసుకున్నాక ఇక కాంతిని ప్రశ్నించాల్సినదింకేమీ లేదని నిర్ధారణ చేసుకుని ఆమె దగ్గర వీడ్కోలు తీసుకుని... అక్కడినుంచి బయటపడ్డాడు. అదే అతడు చేసిన తప్పు. కాంతిని ఇంకా కాసేపు ప్రశ్నించి ఉంటే అతడికి మరికొన్ని విషయాలు తెలిసే ఉండేవి. అవి ఖచ్చితంగా అతడి పరిశోధనని మలుపుతిప్పి ఉండేవి. ఎంత పోలీస్ మనిషైనా ఒక్కోసారి బుర్రపని చేయదు. అతడు సుహాసిని కోణంలోనుంచే ఆలోచించి కాంతిని ప్రశ్నించడం వలన జరిగిన పొరపాటు.

"ఈ మధ్యన సుష్మ కనబడడంలేదేమిటి?" అంటూ ఆ రోజు రాత్రి భోజనాల దగ్గర కూతురిని అడిగింది సుహాసిని.

"ఏం లేదమ్మా... తను గేట్ కోచింగ్‌లో జాయిన్ అయ్యింది. మా కాలేజ్‌లో కండక్ట్ చేస్తున్న గేట్ క్లాసులు, ఇంకా వేరే కాంపిటీటివ్ కోర్సులకి అటెండ్ అవడంతో కాలేజ్ విడిచిపెట్టేసరికి సాయంత్రం ఆరైపోతోంది.

వీకెండ్స్‌లో బయట వేరే అకాడమీ వాళ్ళ గేట్ క్లాసులు... వీటితో తను చాలా బిజీ అయిపోతోంది. అందుకే... మన ఇంటికి కూడా రాలేకపోతోంది" తల్లి చేసిన ఆలూపరాఠాని తుంచి, రైతాలో ముంచి నోట్లో పెట్టుకుంది అభిజ్ఞ.

"అలాగా! గుడ్... కాని, ఇలాంటప్పుడు ఆమెకి సిస్టమ్ అవసరం బాగా ఉంటుంది కదా! మరి దాని కోసమైనా మనింటికి రావచ్చు కదా!" అంటూ అనుమానం వ్యక్తపరిచింది సుహాసిని.

"వచ్చు... కాకపోతే ఈ మధ్యన వాళ్ళ చిన్నాన్న గారు డబ్బుపంపిస్తే సెకెండ్ హ్యాండ్ ల్యాప్ టాప్ ఒకటి కొనుక్కుంది. సో... ప్రాబ్లమ్ సాల్వ్..." మామూలుగా చెప్పింది అభిజ్ఞ.

"అయితే... ఆమె తన అవసరాలు తీర్చుకునేందుకే మన ఇంటికి వచ్చేదన్నమాట... నీతో ఉన్న స్నేహం కోసం కాదా!" సుహాసిని సుష్మ మనస్తత్వాన్ని విశ్లేషించే ప్రయత్నం చేస్తోంది.

"అబ్బబ్బ...! హాయిగా తింటూ ఉంటే ఏంటమ్మా నీ ఇంటరాగేషన్! పోలీస్ జాబ్‌కి బాగా పనికొస్తావు... సుష్మ మన ఇంటికి రావడం, రాకపోవడం ఆమె ఇష్టం... దాన్ని నేనంతగా పట్టించుకోలేదు.

ఇలాంటి అనవసరవిషయాలకు నా బుర్రలో స్థానం ఇచ్చి నా ప్రశాంతత పాడుచేసుకోదలచుకోలేదు. నువ్వుకూడా ఈ విషయం ఇక్కడితో వదిలేస్తే సంతోషిస్తాను" విసురుగా చెప్పింది అభిజ్ఞ.

ఎన్నడూ లేనిది కూతురికి తనమీద అంతకోపం ఎందుకొచ్చిందో... ఎందుకలా తనమీద విరుచుకుపడుతోందో అర్థం కాలేదు సుహాసినికి.

కాని, సుష్మకి, ఆమెకి మధ్యన ఏదో చెడిందని బోధపడింది. మొదటినుంచీ తాను సుష్మ వైఖరిని సందేహిస్తూనే ఉంది.

ఎందుకో ఆమె స్వార్థపరురాలు అని తన మనసు గట్టిగా చెప్తూ వస్తోంది. కాని, అభిజ్ఞ ఆమెని తన తోడబుట్టినదానికన్నా ఎక్కువగా చూసుకుంది. తను కూడా ఆమెను కూతురితో సమానంగా అనుకుంది. అలాగే చూసింది కూడా. కాని, ఆమె అవకాశవాది. ఏరు దాటాక తెప్ప తగలేయడం ఆమె సహజ లక్షణం అని అభిజ్ఞ తెలుసుకునేందుకు ఇన్నాళ్ళు పట్టింది.

ఎక్కడ విశ్వాసమో - అక్కడ ప్రేమ
ఎక్కడ ప్రేమో - అక్కడ శాంతి
ఎక్కడ శాంతియో - అక్కడే సత్యం
ఎక్కడ సత్యమో - అక్కడే దైవం
ఎక్కడ దైవమో -
అక్కడే ఆనందం

నమ్మిన స్నేహితులని వంచించేందుకు కొంద రెంతమాత్రం వెనకాడరు. అన్నాళ్ళ స్నేహాన్ని గంగలో కలిపేసి, ప్రాణంలా చూసుకున్న స్నేహితులని హఠాత్తుగా దూరంగా నెట్టేస్తారు.

మైత్రీబంధానికి విలువనివ్వనివాళ్ళంటే సుహాసినికి చిరాకు. ఇప్పుడు సుష్మ చేసినది అదే... అన్నాళ్ళుగా పెనవేసుకున్న మైత్రీ బంధాన్ని తృటిలో తృంచివేసి అభిజ్ఞకి వీడ్కోలు పలికేసింది.

అభిజ్ఞ నోరువిప్పి చెప్పకపోయినా అదే జరిగుంటుందని సుహాసిని ఊహించగలిగింది.

మరింక మాట్లాడకుండా తను కూడా కంచం పెట్టుకుని వడ్డించుకోసాగింది. "సారీ అమ్మా... అనవసరంగా నిన్ను విసుక్కున్నాను" తల్లి మౌనంగా భోజనం చేయడం చూసిన అభిజ్ఞకు తాను చేసిన తప్పేమిటో తెలిసివచ్చింది.

"మీ ఫ్రస్ట్రేషన్స్, కోపతాపాలు కన్నవాళ్ళమీద కాకపోతే మరెవరిమీద చూపిస్తారు? ముందు భోజనంచేయి..." అని ముక్తసరిగా అనేసి తలవంచుకుని తినసాగింది సుహాసిని.

తల్లి తీవ్రంగా హర్ట్ అయిందని అభిజ్ఞ గ్రహించింది. సాధారణంగా తాను ఆమెమీద చూపే చిన్న చిన్న చిరాకులను, అలకలను అంతగా పట్టించుకోదు తల్లి. ఖరాబైన తన మూడ్‌ని సెట్‌చేసి, తనని నవ్వించడానికే చూస్తుంది.

అలాంటిది... ఇవాళ ఒక్కసారి తాను కసురుకున్నందుకే అలా అయిపోయిందంటే తానామెని ఏ స్థాయిలో బాధపెట్టిందో కదా!

"రియల్లీ వెరీసారీ అమ్మా... నువ్వన్నది నిజమే. సుష్మ నాతో అవసరం కోసమే స్నేహం చేసింది. ఈ మధ్యన తను ఒకబ్బాయితో క్లోజ్‌గా తిరుగుతోంది. అది గమనించిన నేను తనను తప్పని మందలించాను. ఇంట్లోవాళ్ళ కళ్ళుగప్పి అలా తిరగడం మంచిది కాదని హెచ్చరించాను.

అంతగా ఆ అబ్బాయిపట్ల ఇష్టముంటే, తనని నిజంగా ప్రేమిస్తే చదువయ్యేవరకు వెయిట్ చేసి, అప్పుడు ఇంట్లో వాళ్ళకి చెప్పమని హితవు పలికాను. కాని, సుష్మకి అవేమీ తలకెక్కలేదు.

తన పర్సనల్ ఇష్యూస్‌లో తల దూర్చవద్దని, ఏం చేయాలో తనకి బాగా తెలుసునని నామీద మండిపడింది.అయినా నేను పట్టించుకోలేదు.ఒక ఫ్రెండ్‌గా నేనామె క్షేమాన్నే



కోరుకుంటానని చెప్పి తనని దారి మళ్ళించాలని చాలా ట్రై చేశాను. కాని, తను వినలేదు.

వద్దంటున్నా వినకుండా నేను తన పర్సనల్స్‌లో జోక్యం చేసుకోవడం తనకి నచ్చలేదంటూ నిర్దాక్షిణ్యంగా మా స్నేహాన్ని కట్ చేసేసింది.

ఇన్నాళ్ళ మా స్నేహాన్ని తను స్వార్థానికి వాడుకుందని తెలిశాక నా మనసు విరిగిపోయిందమ్మా.

తన ప్రవర్తనకి నా మనశ్శాంతి దెబ్బతింది. అది బుర్రలో ఉండే ఇందాక నీమీద చిరాకుపడ్డాను. ఏమనుకోకమ్మా" దుఃఖాన్ని ఆపుకోలేక బావురుమంది అభిజ్ఞ తింటున్న చేత్తోనే తల్లిని చుట్టేసుకుని.

కూతురలా ఏడుస్తూ ఉంటే సుహాసిని కన్నపేగు కలుక్కుమంది. సున్నితమైన కూతురి హృదయం అంతగా గాయపడడానికి హేతువైన సుష్మమీద ఆమెకి పట్టలేనంత కోపం కలిగింది.

ఆ పట్టునే వెళ్ళి సుష్మ అమ్మతో విషయం అంతా చెప్పేసి కూతురిని కట్టుదిట్టాల్లో పెట్టుకోండి అని హెచ్చరించివద్దామా అని బలంగా అనిపించింది.

అంతలోనే వివేకం వెన్ను తట్టింది. సుష్మలాంటి అవకాశవాదులకి దూరంగా ఉండకపోవడం తమతప్పు. మనుషులని తమ అవసరా

మాటల తూటా

బాలీవుడ్ కండల వీరుడు హృతిక్‌రోషన్ పేరు వింటేనే కంగనా రనౌత్ కరకరలాడుతున్నది. సందు దొరికితే చాలు అతనిపై మాటలతో బాంబుల వర్షం కురిపిస్తున్నది.

తాజాగా మీ టూ వేదిక దొరికిందేమో, అతనితో కలసి ఎవ్వరూ పనిచేయనేకూడదంటూ మరో సంచలన వ్యాఖ్య చేసింది.

"పరిశ్రమలో స్త్రీలతో సరిగ్గా ప్రవర్తించని వాళ్ళు ఎంతోమంది ఉన్నారు. వాళ్ళందర్నీ శిక్షించాలి.తమ భార్యలను పతకాలుగా ఉంచుకుని యవ్వనంలో గల స్త్రీలను గాళ్‌ఫ్రెండ్స్‌గా భావించేవాళ్ళను శిక్షించాలి. నేను హృతిక్‌రోషన్ గురించే మాట్లాడు తున్నాను.అతనితో కలసి పనిచేయడం మానేయాలి"అంటూ ఘాటుగా మాటల్ని పేల్చింది కంగనారనౌత్.

లకు వాడుకుని, తీరా అది తీరిపోయాక వాళ్ళని కూరాకుల్లో పురుగుల్లా ఏరిపారేయడం వాళ్ళకి వెన్నతో పెట్టిన విద్య.

'కొలనునుండి కొండకేగిన కలహంసది తప్పు కాని, కాకిది తప్పా!' అనేది అమ్మమ్మ ఎప్పుడూ. నేరమంతా సుష్మని అంతగా చేరదీసిన తమదేకాని, ఆమెది కాదు. ఆమె ఎలా పోతే తమకెందుకు!

ఆమెని సంస్కరించే బాధ్యత తనకి అవసరంలేదు. తన సమస్యలే తనకి బోలెడున్నాయి. వాటికి పరిష్కారం దొరక్క ఊపిరాడక కొట్టుకుంటోంది.

అన్ని సమస్యలు ఒకెత్తు. తనమీద నిరాధారంగా మోపబడిన నిందొక ఎత్తు. దాన్నుంచి విముక్తి పొందే రోజుకోసం ఎంతో ఉద్విగ్నంగా ఎదురుచూస్తున్న తను ఇంకొకరి సమస్య గురించి ఆలోచించి నలిగిపోవడం అప్రస్తుతం.

కాని, సుష్మ యుక్తవయసులో ఉన్న ఆడపిల్ల. ఈ రకమైన స్వేచ్ఛ ఆమెను ఏ తీరాలని చేరుస్తుంది! అద్దంలాంటి స్వచ్ఛమైన ఆమె జీవితానికి ఏమరకలంటుకోనున్నాయి! తెలిసికూడా తాను ఉదాసీనంగా ఉండడం సబబేనా!

ఎంత వద్దనుకున్నా సుష్మ సంగతి తనకనవసరం అని అనుకోలేకపోతోంది సుహాసిని.

అలాగని కనకాన్ని కలిసి పరిస్థితి ఇదీ అని వివరించాలని కూడా అనిపించడంలేదు.

చాలాసేపు అంతులేని మానసిక సంఘర్షణను అనుభవించాక ఆ విషయం అక్కడితో మరచిపోవాలనే నిర్ణయానికొచ్చింది సుహాసిని.


అదే ఆమెచేసిన తప్పు... ఆమె కనకాన్ని కలిసి విషయం చెప్పివుంటే సుష్మ జీవితం కొంతైనా చక్కబడివుండేదేమో!

స్టేషన్‌లో కూర్చుని ఏవో కేసుల తాలూకు ఫైల్స్ చూసుకుంటున్న ధనుంజయ్ సెల్ మోగింది. ఎవరా అని తీసి చూస్తే... ఆ కాల్ వైశాలి దగ్గరనుంచి



డాలర్ మారకంతో రూపాయి విలువ తగ్గినా పలు ప్రపంచ దేశాల కరెన్సీ విలువలకన్నా భారతీయ రూపాయే మెరుగ్గా వుంది.

-ఉర్జిత్ పటేల్, ఆర్.బి.ఐ. గవర్నర్



'కీర్తి' పెంచుతాయా!

'మహానటి'తో ఒక్కసారిగా అందలం ఎక్కేసిన కీర్తి సురేష్ ఆ తర్వాత తెలుగులో స్ట్రయిట్ సినిమాలేవీ చెయ్యలేదు. తమిళంలో రెండు భారీసినిమాలు చేసింది, అవి తెలుగులోనూ అనువాదాలుకాబట్టి భారీ అంచనాలతో ఉంది. 'పందెంకోడి 2' ప్రేక్షకుల ముందుకు సిద్ధంగా ఉండగా, ఇంకోటి 'సర్కార్'.

తనకు ఈ రెండు సినిమాలూ మరోమారు పేరు తెచ్చిపెడతాయని ప్రగాఢంగా ఫీలైపోతున్నది. నేరుగా తెలుగు సినిమాలు అంగీకరించకపోతేనేం ఈ సినిమాలు టాలీవుడ్, కోలివుడ్ రెండింటిలోనూ ఊపు ఇస్తాయి అంటోంది. అంత నమ్మకమా....

వస్తోంది. చటుక్కున అలర్ట్ అయ్యి ఫోన్ లిఫ్ట్ చేశాడు ధనుంజయ్.

ఇప్పటివరకు వైశాలి ఎప్పుడూ ఫోన్ చేయలేదతడికి. ఆ రోజు సత్యకుమార్ గురించి అడగడానికి వాళ్ళ ఇంటికి వెళ్ళినప్పుడు అవసరమైతే కాల్ చేయమని తన విజిటింగ్‌కార్డ్ ఇచ్చి వచ్చాడు. కాని, ఆమె తనంతతానుగా ఫోన్ చేయడం ఇదే మొదటిసారి.

"హలో... ఎస్సై ధనుంజయ్ గారా?" అవతల నుంచి వైశాలి స్వరం వినిపించింది ఆదుర్దాగా.

"ఆ... నేనే మేడమ్... చెప్పండి. ఎలా ఉన్నారు? సడన్‌గా నేను గుర్తొచ్చానెందుకో!" అన్నాడు ఎస్సై ధనుంజయ్ చిన్నగా నవ్వి.

"నేను బాగానే ఉన్నాను ధనుంజయ్ గారూ... మీకో ముఖ్యమైన విషయం చెప్పాలి. అర్జెంటుగా రాగలరా?" అంది వైశాలి.

ఎంత దాచుకోవాలన్నా ఆమె గొంతులో కంగారు స్పష్టంగా తెలుస్తూనే ఉంది.

"ఏమైంది మేడమ్... ఎనీథింగ్ సీరియస్!"

"ముందు మీరు రండి చెప్తాను" అంది వైశాలి.

"ఎక్కడికి రమ్మంటారు మేడమ్... ఇంటికా, ఆఫీసుకా?"

"ఆఫీసుకే రండి..." ఠక్కున ఫోన్ పెట్టేసింది వైశాలి మరో మాటకి ఆస్కారం ఇవ్వకుండా. అతనిందాకే అనుకున్నాడు. ఏమాత్రం పురోగతి లేని ఈ కేసుని ఎవరన్నా ప్రైవేట్ డిటెక్టివ్‌కి అప్పచెప్దామా... లేకపోతే ఆధారాలు దొరకలేదని చెప్పి క్లోజ్ చేసేద్దామా అని...

కాని, ఇప్పుడు వైశాలి ఫోన్ చేయగానే ధనుంజయ్‌లో అణగారిపోతున్న ఆశలు మళ్ళీ జీవం పోసుకుని పైకి లేచాయి.

తానీ మర్డర్ మిస్టరీని ఛేదించగలనన్న నమ్మకం కొత్తచివుళ్ళు తొడిగింది. ఊరికివెళ్ళిన సోమయాజులు ఇంకా జాయిన్ అవలేదు.

హెడ్‌కానిస్టేబుల్ కూర్మస్వామిని స్టేషన్ చూసుకోమని చెప్పి, టేబుల్ మీదున్న టోపీని తలపై పెట్టుకుని లాఠీని చేతపుచ్చుకుని కర్తవ్యోన్ముఖుడై బయటికి నడిచాడు ఎస్సై ధనుంజయ్.

"ఆ రోజు నేను సుహాసినిని అనవసరంగా అనుమానించానని, ఆమె ఏ పాపం ఎరుగదేమోనని భావిస్తున్నానని అన్నారు మీరు.

కాని, మీ ఆలోచన తప్పు అని చెప్పడానికి నాకో ఆధారం దొరికింది" ధనుంజయ్ రూమ్‌లోకి అడుగు పెట్టగానే చెప్పింది, అతడి రాకకోసమే ఆత్రంగా ఎదురుచూస్తున్న వైశాలి.

"నేను కూర్చోవచ్చా మేడమ్..." అడిగాడు ఎస్సై ధనుంజయ్ వైశాలి ముఖంలో చాలారోజుల తరువాత కనిపిస్తున్న హాసరేఖలని చూస్తూ.

"ఓ... సారీ... నా ఎక్సైట్‌మెంట్లో... కనీసమర్యాదలను సైతం మరచిపోయాను. ప్లీజ్ బి సీటెడ్. ఏమన్నా తాగుతారా?" అడిగింది వైశాలి తన ప్రవర్తనకు కొంచెం సిగ్గుపడుతూ. "నో థాంక్స్... కొంచెం చల్లని నీళ్ళు ఇప్పించండి చాలు" అన్నాడు ధనుంజయ్.

వైశాలి ఎదురుగా ఉన్న కుర్చీలో ఆసీనుడైన ధనుంజయ్ తన చేతిలో లాఠీని, టోపీని అక్కడున్న టేబుల్ మీద ఉంచాడు.

"విత్ యువర్ పర్మిషన్" అంటూనే.

వైశాలి అభ్యంతరం చెప్పలేదు. బాయ్‌ని కేకేసి మంచినీళ్ళతో పాటు రెండు కూల్‌డ్రింక్స్ తీసుకురమ్మని పురమాయించింది.

"ఇప్పుడు చెప్పండి మేడమ్... ఎందుకో సంతోషంగా ఉన్నట్లు కనిపిస్తున్నారు" అడిగాడు ధనుంజయ్ ఆమె వదనం మీద పుచ్చపువ్వులా విరిసిన చిరుదరహాసాన్ని తదేకంగా పరిశీలిస్తూ.

"ఎవరు ఎస్సైగారూ... సత్యకుమార్ గారి హత్య కేసు సాల్వ్ చేయడానికి మీరెంతగా తపనపడుతున్నారో, ఏ దారీ దొరక్క ఎంతగా తలబద్దలుకొట్టుకుంటున్నారో నేనెరుగుదును.

ఆరోజు సుహాసిని మీద నాకు అనుమానం ఉందని చెబితే మీరు దాన్ని ఖండించారు. కేవలం ఆమె ఉంటున్న అపార్ట్‌మెంట్‌లోకి వెళ్ళినంతమాత్రం చేత ఆమెనెలా అనుమానిస్తారని అడిగారు.

గుర్తుందా!" ఉత్సాహంగా అంది వైశాలి.

"లేకేం... మీరు అన్నారని ఆమెని విచారించాం కూడా. కాకపోతే సత్యకుమార్ గారు వెళ్తున్నది సుహాసిని గారి ఇంటికి కాదు..." అనేసి నోరు జారినందుకు విచారించాడు ధనుంజయ్.

"సుహాసిని ఇంటికి కాదా! మరెందుకక్కడికి వెళ్తున్నట్లు?" ఆశ్చర్యంగా అడిగింది వైశాలి.

అసలు విషయం ఆమెకు చెప్పాలో, వద్దో బోధపడనట్లుగా తటపటాయించాడు ధనుంజయ్. అతడు వెళ్ళేది కాంతిదగ్గరకు అన్న నిజం బయటపడితే వైశాలి ఎలా రియాక్టవుతుందో అనూహ్యం.

అసలే భర్తకి సుహాసినితో అఫైర్ ఉందేమోనన్న అనుమానంతో అంతులేని మానసికక్షోభని అనుభవిస్తున్న ఆమె, తనకన్నా ముందు భర్తజీవితంలో వేరే అతివకి స్థానముందని తెలిస్తే ఇంకెంత హింసనను భవిస్తుందో!

ఏం చేయాలి! వైశాలిని ఎలా మభ్యపెట్టాలి! ధనుంజయ్ ఇలా ఆలోచనలతో సమరం చేస్తూ ఉండగానే "ఏమిటి ఎస్సైగారూ... ఏమిటో చెప్పబోయి ఆగిపోయారూ... నేనేమీ అనుకోనుగాని, చెప్పండి ప్లీజ్" అడిగింది వైశాలి అదోలా చూస్తూ. "ఏమీ లేదు మేడమ్" తడబడ్డాడు ధనుంజయ్.

"ఫరవాలేదు ఎస్సై గారూ... మీరు చెప్పబోయే విషయం ఏదైనా విని తట్టుకోగలిగిన స్థామినా నాకుందనే అనుకుంటున్నాను.నా జీవితాధారం అయిన నా భర్త చనిపోతేనే గుండెదిటవు చేసుకుని బండరాయిలా బతుకుతున్నాను. అంతకన్నా నన్ను బాధించేది, వేధించేది ఇంకోటి ఉండదనే నా భావన" రివాల్వింగ్ చైర్‌లో చిన్నగా చుట్టూ తిరుగుతూ హుందాగా అంది వైశాలి. **ఇంకా ఉంది**

ప్రజల్లోని జాతీయతాభావం, సాంస్కృతిక అంశాలవల్లే ముస్లిమ్ ఉగ్రవాదసంస్థలు భారత్‌లో స్థానం సంపాదించలేకపోయాయి.

-ముక్తార్ అబ్బాస్ నఖ్వీ, కేంద్రమంత్రి



వారఫలం

అక్టోబర్ 25 నుండి 31, 2018 వరకు

పిడపర్తి వీరేశ్వరశాస్త్రి, పిడపర్తి భాస్కర సుబ్రహ్మణ్యశాస్త్రి

సెల్ : 9492156064



మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1వ పా. ఈ వారం మీ ఊహలకు తగినట్లుగా వ్యవహరించుకోగలరు. తెలిసినవారినుండి సహాయ సహకారములు పొందుతారు. ఇతరులకు సహకరించ లేకపోతారు. సొంత నిర్ణయాలను అమలుచేసుకొం టారు. వృత్తి, వ్యాపారాలందు ఇతోధిక లాభములు పొందగలరు.ఊహించని ప్రయాణాలు చేయవలసి రావచ్చును. అనారోగ్యభావనలువంటివి కొన్ని చికాకు పరచగలవు. ఆస్తి వ్యవహారాలపై ప్రత్యేక శ్రద్ధ వహి స్తారు. గురు, శుక్ర, సోమ వారాలు అనువైనవి.



వృషభం

కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2పా. ఆత్మీయవర్గంలో ఒకరు దూరమవ్వగల సూచనలు వున్నాయి. ఆదాయాలు,వృత్తి, వ్యాపారాలు యథాతధంగా సాగు తాయి. ఇతరులపై ఆధిపత్యధోరణిచే భవిష్య ప్రయో జనాలకు ఇబ్బందులను కలిగించుకొను సూచనలు వున్నాయి. ఆదాయాలు, ఖర్చులు మీకనుకూలంగా ఉంటాయి. స్థిరాస్తుల వ్యవహారాలను పూర్తిచేసుకో గల్గుతారు. శని, ఆది, బుధ వారాలు అనువైనవి.



మిథునం

మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3పా. రోజులు వేగవంతంగా సాగుతాయి. కొన్ని అవకాశాలు ఊహించనివి ఏర్పడ తాయి. అందిపుచ్చుకోవడానికి యత్నించండి. అధి కారులతో సంయమనాలు ఉపకరిస్తాయి. బంధు మిత్రవర్గం నుండి ఎదురుదాడిని ఎదుర్కోవలసి రావచ్చును. విద్యార్థులు టార్గెట్ విధానాలకు ప్రాధా న్యతనిస్తూ కాలనియమాలతో సాగాలి. వీరికి గురు, శుక్ర, సోమ వారములు అనువైనవి.



కర్కాటకం

పునర్వసు 4వపా, పుష్యమి, ఆశ్లేష. ఈ వారంలో అదనపు స్థిరాస్తులకు యత్న ములు వుండు సూచనలు వున్నాయి. ఖర్చులకు, అప్పులకు లెక్కించకుండా వ్యవహరించు కోగలరు. ఒంటరి ప్రయత్నములతో సాగుతారు. విద్యా-ఉద్యోగాలకై చేయు ప్రయత్నములు అను కూలించగలవు. ఆధ్యాత్మికతలకు ఎక్కువ ప్రాధా న్యతనీయగలరు. ఈ రాశివారికి గురు, శుక్ర, శని, ఆది, బుధ వారములు అనువైనవి.



సింహం

మఘ, పూర్వఫల్గుని, ఉత్తరఫల్గుని 1వ పా. ఈ వారమందు బంధుమిత్రు లకు ఎక్కువ సమయము కేటాయించవలసిరావ చ్చును. తెలిసినవారికి సహకరించవలసిరావచ్చును. వృత్తి, వ్యాపకాలు కొన్ని పోస్టుపోన్‌మెంటులకు గురి కాగలవు. కాలాతీత నిర్ణయములు ఏర్పడకుండా ప్రయత్నములను వేగవంతం చేయండి. ఆదాయాలు మీ ఊహలకు తగినట్లుగా ఉంటాయి. ఈ రాశి వారికి శని, ఆది, సోమ వారాలు అనువైనవి.



కన్య

ఉత్తరఫల్గుని 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2పా. వృత్తి, ఉద్యోగములలో అద నపు బాధ్యతలు, అదనపు ఆదాయ ములు, చిన్నతరహా ప్రమోషన్లువంటివి పొందగలరు. కొన్ని అనుకొన్న ప్రయాణాలు వాయిదా పడడము, కొన్ని ఊహించనివి చేయవలసిరావడం ఉంటాయి. ఆదాయ-వ్యయాలు మీకనుకూలంగా ఉంటాయి. వాహన ఏర్పాట్లు చేసుకోగలరు. గురు, శుక్ర వారము లందు అన్నిటా మెలకువలు అవసరం.



తుల

చిత్త 3, 4పా, స్వాతి, విశాఖ 1,2,3పా. అనారోగ్యం ఊహించుకొన్న వ్యక్తులచే సహకార లోపత్వములు ఉంటాయి. గత వాగ్దానములు నిలబెట్టుకోగలుగుతారు. ఇచ్చి పుచ్చుకోవడాలు అనుకూలిస్తాయి. వృత్తి, ఉద్యోగము లందు అధికారులచే ఒత్తిడులు పొందు సూచనలు వున్నాయి. సంతానపు వ్యవహారాలను చక్కదిద్ద వలసిరావచ్చును. రానివాటికై చేయు యత్నాలందు సంయమనాలతో సాగాలి. ఆదిత్యారాధనలు తప్పని సరి చేయండి. గురు, శుక్ర, బుధ వారాలనువైనవి.



వృశ్చికం

విశాఖ 4వ పా, అనూరాధ, జ్యేష్ఠ. ఈ వారమందు విద్యార్థులు అన్యవిషయక ఆలోచనలతో సాగక దృఢచిత్తంతో సాగవలసివుంటుంది. ఉద్యోగులకు అధికారిక హోదాలు ఏర్పడతాయి. వ్యాపార, వ్యవహారాలందు, స్పెక్యులేషన్లందు మంచి ఆలోచనలతో సాగగలరు. ఆర్థిక అవసరాలపట్ల అవగాహనలతో సాగండి. స్థిరా స్తులపై ఏర్పడిన వివాదాలను సమర్థించుకోగలరు. గురు, శుక్ర, శని, ఆది వారములు అనువైనవి.



ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పా. ఈ వారమందు వ్యక్తిగతంగా నేర్పు ఓర్పులతో వ్యవహరించుకో గలుగుతారు. భ్రాతృవర్గంచే ప్రయోజనాలు పొందు తారు. ముఖ్యమైన ప్రయత్నాలను కుటుంబ వ్యక్తు లతో కలసి ప్రయత్నించుకోండి. ఆదాయాలు మీ అవసరాలకు తగినట్లుగా ఉంటాయి. గతమందు వాయిదా వేసిన చెల్లింపులను పూర్తిచేసుకోగలుగు తారు. శని, ఆది, సోమ వారాలు అనువైనవి.



మకరం

ఉత్తరాషాఢ 2, 3, 4పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2పా. బంధుమిత్ర వర్గములచే ఉత్సాహాలు పొందుతారు. మానసికంగా ఉత్సాహాలు పొందుతారు. అనారోగ్యభావనలు కొన సాగుతాయి. స్థిరమయిన ఆలోచనలతో ప్రయత్నా లను ముమ్మరం చేసుకోగలరు. వాహన-యంత్రా దుల వాడకంలో నియమాలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చుకోండి. కొత్త ప్రాంతాలను సందర్శించు అవ కాశాలు ఏర్పడగలవు. కుటుంబంలో ఉత్సాహాలుం టాయి. శని, ఆది, సోమ, బుధ వారాలనువైనవి.



కుంభం

ధనిష్ఠ 3, 4 పా, శతతార, పూర్వాభాద్ర 1, 2, 3పా. గత వారంకంటే ఒకింత అనుకూలత. మానసిక ఉత్సాహాలు, మనో ధైర్యాలు కొనసాగుతాయి. సంతానంచే కొంత ఒత్తిడిని ఎదుర్కొనే సూచనలున్నాయి. ఖర్చులకు తగిన ప్రయోజనాలను పొందలేకపోతారు. అవసరా లకు తగినట్లు ఆదాయాలుంటాయి. ప్రయాణాలలో డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి. గత ఇబ్బందులను మధ్యేమార్గంగా పరిష్కరించుకొనేందుకు అనువైన సమయం.గురు, శుక్ర, బుధ వారాలు అనువైనవి.



మీనం

పూర్వాభాద్ర 4వపా, ఉత్తరాభాద్ర, రేవతి. ఈ వారములో స్వల్ప అనారోగ్య భావనలున్నా ధైర్యంగా వ్యవహరించుకో గలరు. నూతన గృహోపకరణాలను, వాహనాలను ఏర్పరచుకోగలరు. మీ నిత్యకృత్యములందు ఇతరు లపై ఆధారపడక స్వయంగా చేపట్టుకోండి. ప్రయా ణాలు కొన్ని చేయవలసిరావచ్చును. జీవిత భాగ స్వామి ఆరోగ్యమునకై స్వల్ప జాగ్రత్తలు అవసరం. సంతానపు వ్యవహారాలు అర్థంకానివిగా ఉన్నా సహ కరించవలసిరావచ్చును. ఈ రాశివారికి శని, ఆది, సోమ వారములు అనుకూలం.

మన ఆలోచనకు, ఆచరణకూ పొంతన ఉన్నప్పుడే సరైన ఫలితాలను సాధించగలం.



Courtesy : YOU & I

మీ పిల్లలు మంచివారు

పిల్లల పెంపకమనేది క్రమంగా సాగే ఓ ప్రక్రియ. పిల్లలూ, పెద్దలూ కలిసి ఎదుగుతున్నకొద్దీ ఎన్నో దశలు, దిశలు వుంటాయి. ఇద్దరిలోనూ ఎవరి వయస్సుకు తగినట్లు వారికి పరిణతి, వికాసం వుంటాయి.

ప్రతి దశలో కూడా అమ్మా-నాన్నలు తమ పిల్లలకు వారు మార్గదర్శక మవుతూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతారు.

గర్భందాల్చిన దగ్గరనుంచి పిల్లలు పెరిగి, స్థిరపడి ఇల్లువిడిచి వెళ్ళేదాకా తల్లిదండ్రుల పెంపకాన్ని ఆరు ప్రధాన భాగాలుగా విభజించుకోవాలి.

తల్లిదండ్రులు ఒక దశనుంచి ఇంకో దశకు మారుతూ, పురోగతి సాధిస్తూ సాగుతారు.ప్రతి దశలోనూ తల్లిదండ్రులూ తమ స్వీయవిజయాలు, వైఫల్యాలను అంచనా వేసుకుంటారు.

ఇమేజ్ రూపకల్పన (గర్భధారణ సమయం)

నిజానికి, గర్భం దాల్చీదాల్చగానే అసంకల్పితంగా పెంపక చర్య మొదలయిపోతుంది. ఇదే తొలి పెంపక దశ. తన శరీరంనుంచి భూప్రపంచంలోకి రాబోయే బిడ్డకోసం పోషించాల్సిన పాత్రను షేప్ చేసుకోవడం ఆరంభిస్తారు.

దైనందిన షెడ్యూల్, జీవనశైలి ఎలా మారిపోతుంది పాపాయి ఎదుగుదలలో ఎటువంటి సపోర్ట్ ఇవ్వాలి వంటి శిశువుకు సంబంధించిన అనేకానేక అంశాలను చర్చిస్తారు. కడుపులోపల పాపాయి ఆరోగ్యం, ప్రసవానికి సంబంధించిన అనుభవాలు, పాపాయి తొలిరోజులకు సంబంధించి వైద్యునితో సంప్రదింపులు సుదీర్ఘంగా వుంటాయి.

తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రక్రియ ఊహల్లో ఈ దశలోనే ప్రారంభం అవుతుందన్నమాట. తల్లిదండ్రులుగా వారిలోని సమూల మార్పు అనివార్యం, అవశ్యం.

పెంపక గారాబం (18-24 నెలలు)

ఈ దశలో బిడ్డతో దృఢమైన బంధము ఏర్పడుతుంది. తల్లి దండ్రులకు కొత్త బాధ్యతలు కాబట్టి, జీవితంలో, జీవనశైలిలో అనేక మార్పులు సంభవిస్తాయి.

బిడ్డ అవసరాలు తీర్చడం, స్వీయ పనుల నడుమ సమతౌల్యం సాధించడం కష్టంగానే ఉంటుంది. పిల్లలను ఎత్తుకోవడం, స్నుజించడం, ముద్దులాడడం,పరిరక్షణా చర్యలతో కొత్త బాధ్యతలు పులకరింపజేస్తుంటాయి.



స్వంత ప్రాధాన్యక్రమాలు, సమయ పాలన, పాపాయి పనులువారి అవసరాలు, జీవితంలో ఇతర పనుల నడుమ సమయాన్ని విభజించుకోవడంవంటి విషయాలలో సందేహాలు తరచూ తలెత్తుతుంటాయి.

ఇంట్లో భార్యాభర్తలు సావకాశంగా మాట్లాడు కోవడం, ఉద్యోగ నిర్వహణ, స్నేహితులతో వ్యక్తిగత సమయాన్ని గడపడం వంటి అంశాలు ఛాలెంజింగ్‌గా పరిణమిస్తాయి.

అదే సమయములో గతంలోకి ఊహలు, వాస్తవ అనుభవం నడుమ పోలికలు సహజంగానే తలెత్తుతాయి. వాస్తవంలో వ్యత్యాసాలను పాపాయిలే అసంకల్పితంగా చెరిపేస్తుంటారు.

ఈ దశలో బిడ్డతో అనుబంధం అనంతంగా వుండి, బిడ్డ పరిరక్షణ పట్ల నిర్ణయాలను సులువుగా తీసుకోగలుగుతారు.

అధికారిటీ (రెండు నుంచి ఐదు)

ఈ దశలో తల్లి దండ్రులు బిడ్డకోసం ప్రతిదీ చేస్తారు. వైద్యుని పాత్రమాదిరి సాగుతుంది.

ఏం తినాలి, ఏం చేయాలి, ఎప్పుడు పడుకోవాలి, క్రమశిక్షణగా ఎలా వుండాలి, ఏ విధంగా ప్రవర్తించకూడదువంటి సకల విషయాల్లో వైద్యులు, మార్గదర్శకులు అన్నీ అమ్మానాన్నలే. తల్లిదండ్రులు క్రమశిక్షణాపూరిత చర్యలు తీసుకునే దశ.

పిల్లల పోషక బాధ్యతలు, సరయిన మార్గదర్శకత్వం కీలకంగా వుంటాయి. వారి ఎదుగుదల, వికాసాలకు తగినంత స్వేచ్ఛ ఇస్తూనే, తల్లిదండ్రులూ పెంపకానికి సంబంధించి అనేక కొత్త బాధ్యతలు అభ్యసిస్తారు. ఎంతో పరిణతి సాధిస్తారు.

కోపం తెచ్చుకోకూడదు, బేషరతు ప్రేమ చూపిం

చాలి లేదా తమ తల్లిదండ్రులకంటే భిన్నంగా వుండాలన్న ముద్రలను ఏర్పరచుకుంటారు.

పిల్లలగురించి కొన్ని సూత్రాలను అంటే వారెలా వుండాలి, ఎల్లప్పుడూ ఎలా చక్కగా వుండాలి లేదా ఏడాదికేడాది వారిలో ఎటువంటి పరిణతి సాధించాలి వంటి విషయాల్లో స్పష్టత ఏర్పరచుకుంటారు.

సామరస్య ఎదుగుదలలో భాగంగా తల్లిదండ్రులు, పిల్లలు ఇద్దరూ కొన్ని పరిస్థితులను అందిపుచ్చుకోవాలి. వాటిని తమ ప్రవర్తనలో ప్రతిబింబింపజేయగలగాలి. ఇద్దరినడుమా తలెత్తే సమస్యల్ని అర్థంచేసుకోవాలి.

ప్రవర్తన
(ప్రీస్కూల్‌నుంచి యుక్తవయస్సువరకు)

పిల్లల ఎదుగుదలలో ఎంతమేరకు కలిపించుకోవాలి, ఏ విషయాలలో, ఏ సందర్భాల్లో ఎలా ప్రవర్తించాలన్నది కీలకం.

సాధారణ జీవితం గురించి వారికి వివరించాలి. వారిని వారు విశ్లేషించుకోవడం నేర్పాలి, ఇతరులతో వారు ఎలా ప్రవర్తించాలో, ఇతరుల ప్రవర్తనను ఏవిధంగా అవగాహన చేసుకోవాలో నేర్పించాలి.

ఈ దశలో పిల్లలపై స్నేహితుల ప్రభావం తల్లి దండ్రులకు ఆందోళన కలిగించినప్పటికీ వారి చర్యల తాలూకూ ప్రభావాన్ని, ఫలితాలను అర్థం చేసుకోవడంలో పిల్లలకు సహాయపడాల్సిన దశ.

పిల్లల వాస్తవిక ప్రవర్తనతో కొన్నిసార్లు తల్లిదండ్రుల అంచనాలసలు సరిపోలవు. తమకుతాము ప్రశ్నలు వేసుకుంటూ, పెంపకతీరును విశ్లేషించుకుంటూ, కొన్నిసార్లు ఆందోళనకు సైతం గురవుతుంటారు.

పెంపకం తీరుపై తాము సృష్టించుకున్న ముద్రలు, ఊహలను సమీక్షించుకుంటూ వుండాలి. తమ గురించి, తమ పిల్లలగురించి వ్యక్తిగతంగా విశ్లేషించుకుంటూ వాస్తవ దృక్పథంతో కొనసాగాల్సివుంటుంది.

తమ పిల్లలు ఏ రకం జీవితాన్ని కోరుకుంటున్నారు, తాము ఎటువంటిది అందించగలుగుతున్నామన్న విషయాలనడుమ సమతౌల్యాన్ని సాధించాలి.

ఈ దశలో ఇది చాలా కీలకచర్య. పిల్లల అభ్యర్థనలకు ఎప్పుడు 'ఎస్' చెప్పాలి, ఎప్పుడు 'నో' చెప్పాలన్న విషయంలో ఖచ్చితంగా వ్యవహరించాలి. సరైన అవగాహన అవసరం. వాస్తవాలు, నైపుణ్యాలు, అనుభవాలగురించి పిల్లలకు వివరించాలి, వర్ణించాలి.


పిల్లల ఆలోచనలు, ప్రవర్తన చాలాసార్లు అస్తవ్యస్తంగా సాగి నొప్పిస్తుంటుంది. అన్నింటినీ సమర్థవంతంగా ఎదుర్కోగల ఓర్పు, సహనం పెద్దవాళ్ళకు ఈ దశలోనే అవసరమవుతుంది. పిల్లల్ని షేప్ చేయగల ప్రధాన ప్రక్రియ ఈ దశలోనే వుంటుంది.

వాళ్ళెలా ప్రవర్తించాలో అవగతం చేయాలి. ఇంటి పనుల్లో వారి బాధ్యతలను తెలియజెప్పాలి. వీటి అన్నింటినీ మించి పిల్లలతో ఎంత సమయాన్ని గడపగలుగుతున్నారు? అనేది ముఖ్యం.

స్వతంత్రత (యుక్తవయస్సు)

ఈ దశలో తమ ఇంట్లోని యుక్తవయస్సు పిల్లల్ని కుటుంబ నిర్ణయాల్లో భాగం చేస్తుంటారు. తల్లిదండ్రులు, పిల్లల నడుమ బాంధవ్య వికాసానికి ఇదో గుర్తు. టీనేజర్లకు ఇది ఒత్తిడిపూరిత దశ.

అలాగే పెద్దలు కూడా ఈ వయస్సు పిల్లలపై సుదీర్ఘ జోక్య ప్రభావం ఉండకూడదని గుర్తించాలి. పిల్లలు తమ స్వంత గుర్తింపును ఏర్పరచుకునే ప్రయత్నంలో వుంటారు. తమపై ఆధారపడే దశనుంచి స్వేచ్ఛను కోరడాన్ని ఒకింత జీర్ణించుకోలేకపోతారు.



వస్త్రధారణ, ప్రవర్తన, భాష, శారీరక ఎదుగుదల వంటి అనేక విషయాలు పిల్లలు, పెద్దలూ కోరే మార్పులకు, వాంఛలకు నడుమ సమతౌల్యము సాధించలేక ఇద్దరి నడుమ వాదాలు అనేక సందర్భాలలో జోరు అందుకుంటాయి.

చిన్నప్పటి మాదిరి ప్రతి చిన్న విషయంలోనూ జోక్యం చేసుకోవడాన్ని తగ్గించాలని, పిల్లలకు ఈ దశలో కొంత గౌరవాన్ని ఇవ్వాలన్న అంశాన్ని పెద్దలు తప్పనిసరిగా గ్రహించాలి.

నిర్ణయాలు తీసుకోవడంలో బాధ్యతగా వ్యవహరించేందుకు వారిని ప్రోత్సహించాలి. అలాగే నిర్ణయాల ఫలితాల గురించి హెచ్చరిస్తూ, ఎక్కువ సందర్భాల్లో నిర్ణయాలు తీసుకోవడానికి స్వేచ్ఛ ఇవ్వాలి.

ఇదే సమయంలో వారిని ప్రభావవంతముగా హ్యాండిల్ చెయ్యగలగాలి. స్వంత ప్రయోగాలు, అంచనాల్ని తెలుసుకుంటూనే టీనేజర్లకు అవసరాన్ని బట్టి గైడెన్స్ ఇస్తుండాలి. ఇద్దరూ సామరస్యంగా మాట్లాడుకోగల వాతావరణాన్ని సృష్టించుకోవాలి.

కొన్ని పరిధులు, పరిమితులు విధిస్తూ మార్గదర్శకంగా వ్యవహరిస్తూనే అవసరమైనప్పుడల్లా స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అనుమతిస్తుండాలి. చిన్నవిషయాలే అయినా సున్నితంగా వ్యవహరించడం అవసరం.

వీడ్కోలు

ఇది పిల్లలు ఇంటిని వదిలివెళ్ళే దశ. పెద్దలు స్వయంగా తమకోసం తాము వికసించాల్సిన దశ. పిల్లలతో వాంఛించిన బంధాన్ని సాధించగలిగారో లేదో సమీక్షించుకోవాల్సిన సమయం.

స్వంత జీవితంలో పూర్తిస్థాయి విజయాలు, వైఫల్యాలు ఎలా వున్నాయో విశ్లేషించుకోవాలి. పిల్లలు ఇంటిని వదిలే దశలో తల్లిదండ్రులకు, పిల్లలకు నడుమ సరికొత్త బాంధవ్యాలు ఏర్పడతాయి. తల్లిదండ్రులు తమ వ్యక్తిగత జీవితానికి కొత్తగా ఇంకోమారు శ్రీకారం చుట్టుకోవాలి.

పిల్లల భవిష్యత్తుకు బాటలుపరిచే దశ. ఈ దశలో పిల్లల్ని ఇంటినుంచి పంపుతున్నప్పుడు పెద్దల భావోద్రేకాలను వర్ణించడానికి మాటలు సరిపోవు.

ఇకపై, పిల్లల జీవితంలో తమకు చురుకయిన పాత్ర వుండదన్న సంగతిని స్పష్టంగా అర్థంచేసుకుని, జీర్ణించుకోవాలి. ప్రతి పెంపకదశలోనూ ఎప్పటికప్పుడు క్లిష్టతలు వుంటూనే ఉన్నప్పటికీ వీడ్కోలు దశ అనేది అత్యంత క్లిష్టమైనది.

పిల్లలకు అవసరం అయినప్పుడు సాయపడే తత్వమేతప్ప వారిని డ్రైవ్‌చేసే అవసరంలేదని గ్రహించాలి. అంటే పిల్లల స్వతంత్రతను గౌరవించడమన్న మాట. దూరంగా వుండడాన్ని ఆమోదిస్తూ, కొత్త కనెక్షన్‌కు సంసిద్ధం కావాలి.

టి.అనూరాధ

చుక్కేసుకోకు

వెంకటసుబ్బి కూర్పు





"ఓ లచ్చెమ్మక్కో... వో సత్తెవతక్కో... వో కాజోలక్కో...వో పడుకునేయక్కో" కొమ్మదాసరి చెట్టుకోసం చుట్టూ చూశాడు. చెట్లు లేకపోయేసరికి రోడ్డుపైన గుడ్డ పరిచి గంగారావు ఇంటిని ఆనుకుని ఎత్తుగా వున్న పాడుబడిన గోడ ఎక్కాడు.

అక్కడే నిల్చునివున్న గంగారావు "ఏరా... చెట్లెక్కడం రాదా? గోడలెక్కుతున్నావ్..." అని దాసరోడ్ని దెబ్బలాడాడు. "ఎందుకు రాదు బావ... శెట్లెక్కడున్నాయి... ఎక్కడానికి?"

"దిగు... దిగు... దిగు తావా దిగవా..." అని గద్దించాడు గంగారావు.

"ఓ యక్క! బావకి కొద్దిగ సెప్పక్క.... మేం నీతిగలోళ్ళం... అది మా జాతి లచ్చనం... గోడలు దూకి తప్పుడేశాలు ఎయ్యం... పట్నాలల్లో శెట్లునేక గోడల్నెక్కి యాచిస్తన్నం... కొద్దిగ సెప్పక్కా బావకి.." అడుక్కోడానికి రకరకాల ఏశాలు?! గంగారావు వినిపించుకోలేదు చోద్యం చూస్తూ నవ్వు కుంటున్నారందరూ. ఎవ్వరూ ముందు కొచ్చిబియ్యం వెయ్యలేదు, ఓ రూపాయివ్వలేదు. దాసరి గొంతు పెంచాడు.





పాటతో రెచ్చగొట్టాడు. పక్కింటిలో అంట్లు తోముతున్న రమణిని చూశాడు.

బట్టలు ఉతుకుతున్న సత్యవతిని చూశాడు.

"అంట్లుతోంతున్న అంకాలమ్మక్కో
గుడ్డలుతుకుతున్న గంగమ్మక్కో"

సత్యవతికి కోపమొచ్చింది. "యేరా వొళ్ళెలా ఉంది?..." అని రుసరుసలాడుతూ లేచి పాయ్యిమీద పాలు పొంగుతున్నాయేమోనని చూడ్డానికి ఇంట్లో కెళ్ళింది. అందరూ గొల్లున నవ్వారు.

వాకిలి తుడుస్తున్న లీల ముసిముసిగా నవ్వుకుంది.

ఇదంతా దూరంనుంచి గంగారావు చూస్తున్నాడు. తన భార్యసత్యవతిని వెటకారమాడినందుకు చిర్రెత్తు కొచ్చింది. ఎవరు నవ్వినా ఏమీ అనిపించలేదు. కానీ లీల నవ్వుతుంటే మాత్రం సహించలేకపోయాడు. లీల భర్త పాము శేషగిరిరావంటే తనకి పడదు.

శేషగిరిరావుకు తనింటి పేరంటే పడదు. ఆ వీధిలో కుర్రాడు బంటూని పిలిచి దాసరోడి చెవిలో చెప్పమని వాడి చెవిలో ఏదో చెప్పాడు గంగారావు. బంటు మెల్లిగా గోడెక్కి దాసరోడి చెవిలో దాన్నిఊదాడు.

గంగా రావు ఎదురింట్లోనే శేషగిరిరావువుంటున్నాడు. ఆయన ఓ కంపెనీలో జూనియర్ ఇంజినీర్. రాత్రి నైట్‌డ్యూటీ చేసొచ్చి పడుకున్నాడు. బారెడు పొద్దెక్కింది.

ఇంకా లేవలేదు.వీధిలో దాసరిపాటలు లీలగా అతని చెవినపడుతున్నాయి. ఆ పాటలతో క్రమంగా మెలకువ వచ్చింది. మంచంపైనుంచి లేవ లేదు. ఆదిశేషుపై విష్ణుమూర్తిలా శయనించి సాలోచనగా ఆ పాటలు వింటున్నాడు.

భార్య లీలావతి "ఏవండీ! లేవండి... బెడ్ కాఫీ తాగుతారా..." అంటూ వచ్చి పలకరించింది.

"బయట ఏమిటే గోల"

"కొమ్మదాసరోడు వచ్చాడండీ..."

శేషగిరిరావు లేచి కిటికీదగ్గరకొచ్చి కొమ్మదాసరి చేష్టలను నిల్చుని చూస్తున్నాడు.

సన్నగా చిన్నగా నవ్వుకుంటున్నాడు. కొమ్మదాసరి గుడ్డలో పెద్దగా బియ్యం వచ్చిపడలేదు. లాభం లేదనుకున్నాడు. అక్కల్ని వదిలేశాడు.

"శంటోడి ముడ్డికడుగుతున్న వో సుబ్బడిబావో... పేపరి సదుంతున్న పాపాలరావు బావో..." కొత్త రాగం అందుకున్నాడు.

ఇందాక ఓ కుర్రాడు చెవిలో చెప్పింది గుర్తొచ్చి "పాములుపట్టే పాము శేషగిర్రావు బావో... దూకేస్తున్నా... ఉరికేస్తున్నా..."

శేషగిరిరావు అదిరిపడ్డాడు. ఇంటిపేరు పెట్టి పిలిస్తే శేషగిరిరావు అస్సలూరుకోడు. అలా పెళ్ళాం పిలిచినా ఊరుకోడు. కోపం ఒక్కసారిగా నషాళానికెక్కింది. ఒక్క ఉదుటున గదిలోంచి బయటకు వచ్చాడు.

"ఎవడ్రా అది... ఎవడు..." అని కర్ర కోసం చుట్టూ చూశాడు. గేటు తీసి బయటకొచ్చాడు. కర్ర కోసం అంతా వెతికాడు. కర్ర వెతుకుతూనే కొమ్మదాసరి ఎక్కిన గోడ దగ్గరకొచ్చాడు. "ఏమిటీయన ఇలా పరిగెడుతున్నారు... ఏం జరిగింది..." అని భయపడుతూ ఇంటి వెనుకనుంచి గాభరాగా వచ్చింది లీల. కొమ్మదాసరితో శేషు గొడవపడుతున్నాడు.

"ఎవడ్రా నా పేరు చెప్పింది... నన్నెవడ్రా అలా పిలవమంది..."

ఊహించని పరిణామానికి కొమ్మదాసరి బిత్తర పోయాడు. తిట్టేవాళ్ళను చూశాడుగానీ ఇంతవరకు కొట్టడానికి వచ్చినవాళ్ళను చూడలేదు.

"బాబు... బాబు... ఆడేదో సరదాగా అన్నాడు. కోపగించుకోకండి బాబు..." రామయమ్మ అడ్డుపడింది. చెయ్యి పట్టుకుని బతిమాలింది.

నలుగురూ వారించబోయారు. వాళ్ళందర్నీ విదిలించుకుని శేషు గోడ ఎక్కేశాడు. చేతికి దొరికితే చితకేసేస్తాడేమోనని భయపడి దాసరి గోడ దూకేశాడు. బియ్యం ఇక్కడ కాకపోతే ఇంకోదగ్గర అడుక్కోవచ్చు అని బిచ్చం వదిలేసి పరుగు లంఘించుకున్నాడు.

శేషగిరిరావు కూడా గోడ దూకేశాడు.

ఎప్పుడూ అలవాటు లేని పని. కొమ్మదాసరోడిలా ఎప్పుడైనా చెట్లెక్కేనా పుట్లెక్కేనా? పాపం! కాలు బెణికింది. కదలలేకపోయాడు. నొప్పెడుతున్న కాలును పట్టుకుని పారిపోతున్న దాసరోడ్ని తిడుతూ అక్కడే కూర్చుండిపోయాడు. "ఏవండీ... ఏవండీ... ఏంటండీ ఇది..." లీల వచ్చి భర్తను లేపి చంకలో చెయ్యివేసి ఇంట్లోకి తీసుకెళ్ళిపోయింది.

"ఏంటండీ... మీరు... మీరేనా? ఏంటిలా ప్రవర్తిస్తున్నారు. మీ స్థాయికి తగ్గట్టుగానే ప్రవర్తిస్తున్నారా? ఛ... పరువు పోయింది" తల పట్టుకూర్చుండిపోయింది లీలావతి. తన భర్త ఎంతో హుందాగా వుంటాడు.

ఒక్కసారిగా ఇలా ప్రవర్తించేసరికి సిగ్గుతో చచ్చిపోయింది. "లీలా నీకు తెలుసుకదా... నా ఇంటిపేరు పెట్టి పిలిస్తే సహించనని..." కోపంతో కేకలేశాడు శేషు.

"పేరు పెట్టి పిలిస్తే ఏంపోయింది మీకు... అలా గోడెక్కి వీరంగం వేస్తారా..."

"ఏంటే... నీక్కూడా అలుసైపోయానా?... నిన్ను" అనిమీదకు లేచి లీల చెంప చెళ్లుమనిపించాడు. "ప్రతి ఒక్కడికీ వేళాకోళమైపోయాను. అసలు నిన్ను కాదే... నాకీ పేరుపెట్టిన వాళ్ళను అనాలి" అని చెడామడా తిట్టిపోశాడు. ఇద్దరూ గొడవపడ్డారు. వేడెక్కిన వాతావరణం అరగంటకు కానీ చల్లబడలేదు.

లీల అమృతాంజన్ తెచ్చింది. వద్దన్నా బలవంతంగా కాలు పట్టుకుని రాసి వెళ్ళింది. ఎవరో పిలిచినట్లయితే గుమ్మంలోకి వెళ్ళిచూసింది.

"మేం ప్రజా సాధికార సర్వేవాళ్ళం మేడమ్. మీ ఇంటి వివరాలు నమోదు చేసుకోవాలి. అందుకే వచ్చాం. మీ ఇంట్లో ఎంతమంది ఉంటారు. వాళ్ళ పేర్లు, వయస్సులు చెప్పాలి... ముందు ఇంటి యజమాని పేరు చెప్పండి..." అని రిజిస్టర్ పట్టుకుని నిల్చుంది కార్యకర్త.

"శేషగిరిరావు" అని ముక్తసరిగా చెప్పింది లీల. అనుమానంగా కిటికీలోంచి అవతలిగదిలోవున్న భర్త వైపు చూసింది. "ఇంటి పేరు... చెప్పండమ్మా..."

"మీరో పని చేస్తారా... మళ్ళీ రండి. ఇప్పుడు కుదరదు. నాకు అవతల పనుంది..." అని లోనికి గబగబా వచ్చేసింది. 'పాము' అని చెప్తే మళ్ళీ ఏం గొడవొచ్చి



పడుతుందోనని!

"అదేంటి... ఇంటి పేరు చెప్పమంటే అలా వెళ్ళిపోయింది... ఏమైంది ఈవిడకి... మేడమ్... మేడమ్" అనిపిలిచింది. లోనికివెళ్ళిన లీల ఇకబయటికిరాలేదు. కార్యకర్తఅయోమయంగా పెన్నుతో బుర్రగోక్కుంటూ ఇంకో ఇంటికి వెళ్ళిపోయింది.

శేషగిరికి అర్థమైనా అర్థంకానట్టు వుండిపోయాడు. ఓ గంటలో తయారై టిఫిన్ చెయ్యకుండానే ఆఫీసుకు వెళ్ళిపోయాడు.

"ఏవండీ.. టిఫిన్ చేసి క్యారేజీ పట్టుకెళ్ళండి..." అని లీల వెనుకనే గేటు వరకూ వచ్చింది. వినిపించుకోకుండా శేషు బైక్‌పై వెళ్ళిపోయాడు.

కిందటేడాది ఇదే రోజున శేషగిరిరావు పెళ్ళికి పసుపు రాటవేశాడు.ఆ రోజూ ఇలాగే! పెళ్ళి కార్డుల్లో ఇంటి పేరు లేదని గొడవ! లీలకు ఆవిషయం గుర్తొచ్చింది. నవ్వాలో ఏడ్వాలో తెలియని పరిస్థితి!

అప్రయత్నంగా ఏడుపులాంటి నవ్వు! పాము వెంకట్రామయ్య, పాము శేషమ్మగార్ల ప్రథమపుత్రుడు అనివుండాల్సినచోట ఇంటిపేర్లు లేకుండా ఒట్టి వెంకట్రామయ్య, శేషమ్మగార్ల పేర్లు మాత్రమే అచ్చయి వుంది. ఇదంతా పెళ్ళికొడుకు పనేనని తేలింది.

ఇంటిపేర్లు లేని కార్డులను ఎలా పంచు తామని, మళ్ళీ ముద్రించి పంచుదామంటే శేషగిరిరావు ఒప్పుకోలేదు. పెళ్ళికూతురు తరపు పెళ్ళి కార్డుల్లోనూ తన ఇంటిపేరు పెట్టవద్దని లీలావతిపై ఒత్తిడితెచ్చాడు.

కానీ లీల తాత రామకృష్ణారావు ససేమిరా ఒప్పుకోలేదు. ఆయనకు శేషగిరంటే పడేదికాదు. శేషగిరికి లీలావతినిచ్చి పెళ్ళిచేయడం ఆయనకస్సలు ఇష్టంలేదు. శేషగిరిరావును ఎప్పుడూ పేరుపెట్టి పిలిచేవాడు కాదు, "పాముగాడు" అనేవాడు. ఆ "పాముగాడి"తో పెళ్ళొద్దని పట్టుబడ్డాడు.

అందుకే శేషగిరిరావుకు రామకృష్ణారావుగారంటే మహాకోపం! పెళ్ళయి అత్తారింటికి పండగలకీ పబ్బాలకీ వెళ్ళినప్పుడు కూడా పెద్దగా ఆయనతో మాట్లాడేవాడుకాడు. ముంగిసను చూసినట్టు చూసేవాడు.

మంచంపై ముభావంగా కూర్చున్న లీలను ఆ రోజులు గిలిగింతలుపెట్టాయి. కానీ చెంపదెబ్బ పెడుతున్న బాధను అవి మరిపించలేకపోయాయి. శేషు తనను ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు.

తన ప్రేమ మూణ్ణాళ్ళ ముచ్చటకాదు. శేషు వ్యక్తిత్వం వున్న మనిషి. విలువలెరిగి నడుచుకుంటాడు. ఇంతవరకు తననెప్పుడూ సరదాకయినా కొట్టలేదు. అలాంటిది ఈరోజు చెంపదెబ్బ కొట్టాడు.

ఎప్పుడు గొడవొచ్చినా ఈ ఇంటిపేరుతోనే వచ్చి పడుతోంది. ఈరోజు ఇద్దరి మధ్యా సమస్య ఆ పేరుతోనే! ఇంటి పేరు పెట్టి పిలిస్తే చాలు కోడెనాగులా అంతెత్తున పడగవిప్పి బుసకొడతాడు శేషు.

ఆలోచనలతో లీల బుర్ర వేడెక్కిపోయింది.

లీల లేచేసరికి సాయంత్రంనాలుగైంది. తలంతా భారంగా వుంది. మధ్యాహ్నం భోజనం కూడా చేయలేదేమో ఒళ్ళంతా నిస్సత్తువ ఆవరించింది.

లేచి మొహం కడుక్కుంది. ఒంటిన పట్టిన చిరాకు కాస్త పోయింది. మనసు మాత్రం తేలికపడలేదు.

బయటకొచ్చి రోడ్డువైపు చూసింది. తన భర్తకోసం కాదు, నిన్ననగా విజయనగరం వెళ్ళిన అత్తయ్య, బామ్మగారు ఇంకా రాలేదు. ఈపాటికి రావాలి. ఎదురుచూస్తోంది.

లోనికొచ్చి ఇంటిపనిలో పడింది. ఇంతలో గేటు చప్పుడైంది.అత్తయ్య,బామ్మగారువచ్చారు. ప్రయాణ బడలిక!వచ్చినవాళ్ళు వచ్చినట్లే కుర్చీల్లో కూలబడిపోయారు. "అమ్మా! కొద్దిగ టీవుంటే ఇవ్వమ్మా..." నీరసంగా అడిగింది బామ్మగారు.

లీల టీపట్టుకొచ్చి ఇద్దరికీ ఇచ్చింది. లీల మొహం అదోలావుండటంచూసి అత్త శేషమ్మ "అలా వున్నావేం" అనడిగింది. ఏమీ లేదంది లీల.

"ఏం లేదంటావేటి... ఏదో వుంది..." రెట్టించింది శేషమ్మ. ఏదీ పెద్దగా దాయడం లీలకు అలవాటు లేదు. వుంటే నోర్మూసుకుని వుండటం తప్ప! విషయం చెప్పేసింది.

"వీడితో ఎప్పుడూ ఇదే గొడవ... మాయదారి గొడవని... మాయదారి గొడవ..." చికాకుపడుతూ సంచీ తీసుకుని తన గదిలోకి వెళ్ళింది శేషమ్మ.

సాయంత్రం ఐదయింది.

మళ్ళీ గేటు చప్పుడైంది. ఈసారి శేషు డ్యూటీ నుంచి తిరిగొచ్చాడు. విషయం తెలుసుకదా! "ఏరా మొహం అలా వుంది?" అనడగలేదు శేషమ్మ.

ఇంటికొచ్చి అరగంటైనా శేషు "ఎప్పుడొచ్చారమ్మా" అని శేషమ్మను పలకరించలేదు. కదిపితే కందిరీగ అవుతాడని శేషమ్మ కూడా నోరెత్తలేదు.

పిల్లని కొట్టడమేంటని బామ్మ ఊరుకోలేదు. శేషమ్మ నెమ్మదిగా అడగమంటే, "ఏరా నాన్నా పిల్లని కొట్టావట...తప్పుగదరా..." అనడిగింది. విషయం పూసగుచ్చి వీళ్ళ మెడల్లో వేసేసిందన్నమాట. శేషు లీలవైపు చూశాడు. లీల మొహం దించుకుంది.

"ఏరా మాట్లాడవు..." మళ్ళీ అడిగింది బామ్మ.

"అసలిదంతా నీవల్లేనే..."

"నేనేం చేశానురా...?"

"నువ్వు కాదూ... నాకీ పేరు పెట్టింది..."

"మంచి పేరేగా..." "ఆ... మా గొప్ప మంచి పేరని... పాము శేషగిరిరావు!" అని సాగదీశాడు.

"ఓరి ఆ పేరు గొప్పతనం నీకేం తెలుసురా సన్నాసి... నువ్వు ఆదిశేషువ్వీరా!" "గాడిదగుడ్డేం కాదూ... నేనేమైనా పాముల్ని పట్టేవాడినా..."


"తప్పు నాన్నా అలా అనకూడదు. ఆదిశేషు వంటే భగవంతుడురా.పాముల్లో మొదటి వాడు... లోక సంరక్షకుడు. విష్ణుమూర్తికి సంరక్షకుడురా ఆదిశేషువు...అందుకేరా నీకు శేషు అనిపేరుపెట్టాం...తెలిసిందా..." అంది.

"ఆ...మా గొప్పగా పెట్టారు.ఇంటిపేరు ఎలాగూ పామేకదా...మళ్ళీ శేషుఅని ఎందుకు పెట్టారు... ఒక పాము చాలదా? ఒక పాముకి ఇంకో పాము తోడా?..."

"అరె నాయనా... మనం నాగులంరా.. శివుడి మెడలోవున్న పాము మన కుల దేవత. అందుకే మనకు పాము అని

ఒక మహిళ కాదు, కూడదు అని చెప్పినా ఆమెను కోరుకోవటం లైంగికంగా వేధించటమే.

-మహేష్‌భట్, దర్శకుడు



ఇంటి పేరొ చ్చింది" బామ్మ తనకు తెలిసింది ఏదో నమ్మ కంగా చెప్పింది.శేషు వినిపించుకోలేదు. చాలాసేపు వాదించాడు.

"ఒరే నాయనా... నేన్నీకు చెప్పలేను..." నోరు పీకిన బామ్మ అక్కడ్నుంచి వెళ్ళిపోయింది. శేషు తన గదిలోకి వెళ్ళిపోయాడు.లీల వంటింట్లో గుత్తి వంకాయ కూరను శేషు ముక్కుపుటాలదిరేలా వండుతోంది. కూర కమ్మని వాసనవస్తోంది.శేషుకి ఆ కూరంటే మహా ఇష్టం!

ఆ కూర వండిన రోజు ఎప్పుడూ తిన్నదానికంటే ఓ ముద్ద ఎక్కువే తింటాడు.ఆ విషయం లీలకు కూడా బాగా తెలుసు. అందుకే ఎప్పుడు గొడ వొచ్చి శేషు అలిగినా ఆ కూరే వండుతూంటుంది. ఈ లోగుట్టును శేషు ఎప్పుడో గ్రహించాడు.

అయినా చాలాసార్లు ఆ కూరపైవున్న మోజుతో అలకమాని అన్నం తినేసేవాడు. ఈసారీ అలాగే వచ్చి భోజనం చేస్తాడనుకుంది లీల. కానీ బెట్టు చేశాడు. లీలకు ఆకలి వేస్తోంది.

వెళ్ళి పిలిచింది. మంచంపై ఇటు కూర్చున్న వాడు అటు తిరిగాడు. లీల వెళ్ళి మెల్లిగా భుజంపై చెయ్యి వేసింది "రండి" అని. చెయ్యి విసిరికొట్టాడు.

ఇంకేమైనా చేస్తే మళ్ళీ గొడవపెడతాడని ఊరుకుంది.వంటింట్లోకి వెళ్ళి గ్లాసుడు మంచినీళ్ళు తాగి వచ్చి శేషుపక్కనే పడుకుంది.

ఎంతగా ప్రేమించాడు తనను! లీలకూడా తనే కావాలని పెద్దలను ఎదిరించి పట్టుబట్టి మరీ పెళ్ళి చేసుకుంది. తనకే తన పేరంటే ఇష్టంలేనిది.


ఆమెకు తనన్నా, తన పేరన్నా ఎంతో గౌరవం! 'పాము శేషగిరిరావుగారి భార్యను' అని సగౌరవంగా చెప్పుకుంటుంది. మనసావాచా తనను ఎంతగా ప్రేమిస్తోంది తను! తననా కొట్టింది!!

కొట్టినా తనతో మామూలుగానే వుంటోంది. తనెప్పుడూ ఇంతే! తను దక్కడం ఒక వరం! లీలే గనక తనకు దొరక్కపోతే? ఆ ఆలోచన వచ్చేసరికి మనసులో చిన్నగా సంచలనం రేగింది.

గుండె గతు క్కుమంది. లీల తనకు దక్కింది. ఇక భయం దేనికి?పాతరోజులు గుర్తొచ్చాయి. ఎంత గాఢమైన ప్రేమ తమది! మనసు దారి మళ్ళింది.

శేషు పిల్ల గాలిలో అలా అలా అలలా తేలి పోయాడు. ఆరోజు సరిగా గుర్తులేదు.

తను ఏదో పుస్తకంతో కుస్తీపడుతున్నాడు. ఇంట్లో ఫోన్ మోగుతోంది. ఎవ్వరూ తీయక పోయేసరికి



తెలంగాణలో నయా భూస్వామ్యవిధానం మళ్ళీ పుట్టుకొచ్చింది కె.సి.ఆర్. ద్వారా.

-గద్దర్, ప్రజా గాయకుడు



చిరాకుపడుతూనే లేచి వెళ్ళి తీశాడు. ఫోన్లో అవతలి నుంచి భయం భయంగా అరుపులు!

లీల గొంతు వణుకుతోంది.

"శేషు... మా ఇంట్లో పాము దూరింది. ప్లీజ్..." అని అర్ధింపు. లీల ఇల్లు తనింటికి కొద్ది దూరంలో వుంటుంది. లీల ఇంటి చుట్టూ తుప్పలూ చెట్లే. ఎప్పుడూ పాముల బెడదే.

ఇంట్లో మగాళ్ళు ఎవరూ లేనట్టున్నారు. అందుకే లీల ఫోన్ చేసింది. శేషు వెళ్ళాడు.

పెద్దాయన రామకృష్ణారావుగారు మాత్రమే ఉన్నారు. ఆయన మూడు కాళ్ళ ముసలివాడు. ఆ మూడో కర్రతో పామును కొట్టలేడు.

శేషు "పామెక్కడ?"అనడిగాడు.వంటగది చూపించింది లీల. కర్ర పుచ్చుకుని లోనికి వెళ్ళాడు.

అది తోడేలు పాము. ప్రమాదకరమైనది. చెట్లపై ఎక్కువగా తిరుగుతుంటుంది. గోడలు కూడా అవలీలగా దూకేస్తుంది. వంటగదిలో అలమరాల్లో బోర్లించిన గిన్నెలమీద నుంచి దూకింది.

గిన్నెలన్నీ దబదబామని పడిపోయి ఇల్లంతా గొల్లుమంది. ఆ శబ్దానికి పాము కూడా బెదిరి బయట గది లోకొచ్చేసింది. బయటగదిలోవున్న లీల ఒక్కసారిగా భయపడి శేషు దగ్గరకొచ్చి అతని చేతిని గట్టిగా పట్టుకుని బిగుసుకుపోయింది.

అదే వారి తొలి స్పర్శ.

ఆఫర్ల జోరు

'నన్ను దోచుకుందువటే' అంటూ తెలుగు చిత్రసీమలోకి ప్రవేశించిన నభానటేష్ ప్రేక్షకుల ఆదరణను, పరిశ్రమ దృష్టినీ దోచేసింది.

టాక్ ఆఫ్ది టౌన్గా నిలచిన నభానటేష్కు ఆఫర్లు వరసబెడుతున్నాయి.

ఇప్పటికే రవితేజ సినిమాలో నటిస్తున్నది. అశోక్గల్లా సినిమాలోనూ ఈమె హీరోయిన్ అన్నది టాక్. చిత్రకథ నభాకు బాగా నచ్చిందట. టాలీవుడ్లో కథాబలంగల సినీఅవకాశాలు తనకు రావడం చాలా చాలా సంతోషంగా ఉందంటూ ఉబ్బితబ్బిబ్బయిపోతున్నది.

శేషు ధైర్యంగా వుండమని చెప్పి కర్రతో పామును బయట గుమ్మంలోకి తోసేశాడు. అక్కడ్నుంచి పాము గోడపైకి ఎగిరి తుప్పల్లోకి పారిపోయింది. హమ్మయ్య అనుకుంది లీల. ఆమె కళ్ళు ఆరాధనగా శేషువైపు చూశాయి.

పెదాలు గులాబి రేకుల్లా విచ్చుకున్నాయి. శేషుకి "థ్యాంక్స్" చెప్పాయి. ఆమెపైనుంచి చూపు మరల్చ లేకపోయాడు శేషు. లీల అతని కళ్ళల్లోకి చూడలేక పోయింది. సిగ్గుతో తలదించేసుకుంది.

రామకృష్ణారావు సకిలించాడు. శేషుకి అర్థమైంది.

వెళ్ళొస్తానని చెప్పి వెళ్ళిపోయాడు. 'థ్యాంక్స్' అన్న మాట శేషు చెవుల్లో చాలారోజులు మార్మోగిపోయింది. లీలపైకి గాలిమళ్ళింది. ఆమెను చూడాలని ఏదో వంకతో వాళ్ళింటివైపు వెళ్ళేవాడు.

శేషును రామకృష్ణారావు ఓ కంటకనిపెట్టేవాడు. 'ఎధవ పాములు ఇంటి చుట్టూనే తిరుగుతున్నాయి' అని తిట్టుకునేవాడు.శేషుకు అదేంపట్టేది కాదు. తను కనిపిస్తే లీల అరనవ్వు నవ్వేది.

అనవ్వుకి పురిపెట్టిన తాడులా మెలితిరిగి పోయేవాడు. ప్రేమ బలపడింది. బంధం ముడిపడింది. శేషు ఆలోచనలు సాగిపోతున్నాయి.

అర్ధరాత్రి దాటింది. ఆ 'గ్రహం' శాంతించింది. లీలవైపు చూశాడు. ఎప్పుడు వేసిందో చెయ్యి తన గుండెలపైన వేసి పడుకుంది.

ఆమె చెయ్యి వేసినట్లు తనకూ తెలియదు.

అంతగా ఆలోచనల్లో మునిగిపోయాడు శేషు. ఆమె చేతిని ప్రేమగా తన చేతుల్లోకి తీసుకున్నాడు. ఆరోజు ఆ పామే గనక లేకుంటే ఈరోజు లీల నాకు దక్కేదా? అవును పామే మమ్మల్ని కలిపింది.

ఎంత మంచి పాము! తొలిసారిగా అప్రయత్నంగా పాము గురించి మంచిగా ఓ తలంపు శేషుకి. 'అరే' అనుకున్నాడు. తనను తానే నమ్మలేకపోయాడు. నిజమే పాము తనకు లీలనిచ్చింది. మనసు తేలిక పడింది. ప్రశాంతంగా తెల్లారింది.

లీల లేచింది. తన చెయ్యి శేషు చేతుల్లో వుంది. ఆమె అతడికి మరింత చేరువైంది. అనుబంధం మరింత గాఢంగా పెనవేసుకుపోయింది.



Courtesy : GRUHASOBHA

Courtesy : STAYFIT

స్థూలకాయమా

ఏవర్ని కదిలించినా బిజీ లైఫ్ అంటున్నారు.

కదలకుండా కూర్చునే డెస్క్‌జాబ్స్, తీరిగ్గా ఇంటి భోజనం వండుకోలేక బయటి ఆర్డర్లు, ఖాళీ దొరికితే టెలివిజన్ ముందు సెటిలైపోవడం, పార్టీలు, అతిథుల్ని ఎంటర్‌టైన్ చేయడం- ఇవన్నీ ఆధునిక జీవన శైలిలో భాగమయిపోతున్నాయి.

ఇంట్లో వంట అరుదు, జిమ్‌కు వెళ్ళడానికి సమయం లేదు. ఇంట్లో చిన్నపాటి వ్యాయామాలు చేయాలన్నా, ఏ వాకింగ్ వంటివో చేయాలన్నా కుదరడం లేదనేవారు కోకొల్లలు.

ఈ ఆధునిక జీవనశైలిలో శరీరంలోని మిగతా భాగాలన్నింటికంటే మెదడు ఎక్సర్‌సైజులే ఎక్కువ. సగటు వ్యక్తి, సులువుగా లభ్యమయ్యే అత్యధిక క్యాలరీ ఆహారంవైపే ఆకర్షితుడవుతున్నాడు.

నగరాల్లో నాలుగు అడుగులు వేస్తే ఆహారం దొరికే సౌలభ్యాలు వుంటున్నాయి. ఇటువంటి జీవన విధానం జీవితాలను పూర్తిగా మార్చేస్తున్నది. ఈ విధానాలన్నీ స్థూలకాయానికి దారితీస్తున్నది.

గతంలో స్థూలకాయం అనేది అతిగా తినడం వల్ల, వ్యాయామాలు చేయకపోవడంవల్ల, వ్యక్తిగత నియంత్రణ, విల్‌పవర్ లోపించడంవల్ల తలెత్తేవి.

వైద్య పరిశోధనలు విస్తృతంగా సాగుతున్న నేటి కాలంలో ఇతరత్రా కారణాలూ వుంటున్నాయి.

వారసత్వం, వాతావరణం, ప్రవర్తనా సంబంధిత కారణాలు, సామాజిక స్థితిగతులు కూడా స్థూలకాయానికి కారణమవుతున్నాయన్నది వాస్తవం.

ఉదాహరణకు వారసత్వ కారణాలు వున్నప్పుడు స్థూలకాయానికి అత్యధిక అవకాశాలుంటాయి.

ఇది ప్రాథమిక కారణమే అయినప్పటికీ, అనారోగ్యకరమైన జీవనశైలి, శారీరక చురుకుదనం లోపించడం మరింతగా దోహదపడుతుంటాయి.

వీటికి ప్రవర్తనాపూరితమైన, సామాజిక కారణాల ప్రభావం అత్యధికంగా వుంటున్నది.

నేటి ఆధునిక కాలంలో ఇంటినుంచి కాలు బయటకు పెట్టాల్సిన అవసరం లేకుండా దుస్తులు, పచారీ సరుకులు, మందులు- ఒకటేమిటి అన్నీ ముంగిట్లోకి చేరే అవకాశాలున్నాయి. పని ప్రదేశానికి ఏది కావాలంటే అది క్షణాల్లో వచ్చేస్తుంటుంది.

ఫాస్ట్‌ఫుడ్‌కు అసంకల్పితముగా అలవాటుపడిపోతున్నారు. వర్కవుట్లకు సమయాభావం. ఇటువంటి ఒత్తిడిపూరిత వాతావరణ స్థితిగతులు నాగరికతవైపునకు తీసుకువెళ్ళే సామాజిక మీడియా జత అయి ప్రతికూల ప్రభావాలకు దారితీస్తున్నది.

ఆత్మస్థైర్యం లోపిస్తున్నది. భావోద్రేకాలు తోడవుతున్నాయి. ఫలితంగా స్థూలకాయం తప్పడంలేదు. ఏ సమస్యనయినా పరిష్కరించుకోవాలంటే తొలి చర్య లోపాలను సరిచేసుకోవడం.

జీవనశైలిలోని ప్రవర్తనా సంబంధిత అంశాలను తెలుసుకుని, స్థూలకాయానికి దారితీస్తున్న కారణాలను ముందుగా గుర్తించాలి. వాటిని సమూలంగా తొలగించుకునే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టాలి.

ఆరోగ్యపూరిత ఆహార పానీయాలను అనుసరించాలి.తప్పనిసరిగా ఎక్సర్‌సైజ్ రొటీన్ వుండాలి. ప్రవర్తనలోని లోపాలు సరిచేసుకోవాలి.

ఆహారం, పోషకాహార ప్రణాళిక :

ఎటువంటి వెయిట్‌లాస్ ప్రణాళిక అయినా దీర్ఘకాలికంగా వుంటుంది. నెమ్మదిగా సాగిస్తూ పోవాల్సిన ప్రక్రియ.కాబట్టి, ఎటువంటి క్రాష్ డైట్ ప్లాన్లూ సరైనవి కావు. ఆరోగ్యవంతంగా వుంటూ, క్యాలరీలు తగ్గించుకోవాలితప్ప కడుపుమాడ్చుకుని నీరసపడకూడదు.

అనారోగ్యాలు కొనితెచ్చుకోకూడదు. తీసుకునే ఆహారం తప్పనిసరిగా పోషకాలతో కూడి వుండాలి. గుడ్లు, ఆకుకూరలు, ఉడకబెట్టిన బంగాళాదుంపలు, బీన్స్,పూర్తి స్థాయి పండ్లు, ధాన్యాలు వంటివాటిని తప్పనిసరిగా ఆహారంలో భాగం చేసుకోవాలి.

వ్యాయామాలు :

ఆరోగ్యవంతమయిన ఆహారం తినడంతోపాటు తప్పనిసరిగా వ్యాయామాలు చేస్తుండాలి. కార్డియో, స్ట్రెంగ్త్ ట్రైనింగ్ కార్యకలాపాలు బరువు తగ్గడానికి మాత్రమే కాదు, రక్తపోటును తగ్గిస్తాయి. శారీరక దృఢత్వం పెరుగుతుంది. మానసిక ఆరోగ్యమూ బావుంటుంది. ఆత్మవిశ్వాసం ఇనుమడిస్తుంది.

ప్రవర్తనా సంబంధిత మార్పులు :

ఓ పద్ధతి ప్రకారం ఆహార పానీయ నియమాలు పాటిస్తూ, క్రమంతప్పకుండా వ్యాయామాలు చేస్తుంటే విల్‌పవర్ పెరుగుతుంది.

ప్రస్తుత అలవాట్లు, ఒత్తిళ్ళు, ఇతర వాతావరణ సంబంధిత అంశాలను దృష్టిలో పెట్టుకోవాలి.

ఇవన్నీ స్థూలకాయానికి కారణమవుతాయి. ప్రవర్తనా సంబంధిత అంశాలను, ఆహారానికి సంబంధించి, భావోద్రేక విషయాలను సరిచేసుకున్నప్పుడు ఫలితాలు ఎక్కువగా వుంటాయి.

బరువు తగ్గించే మందులు :

ఆహారప్రణాళికలతో పాటు వ్యాయామాలుచేస్తూ, బరువును తగ్గించే మందులు తగుమాత్రంగా వాడుతుంటే అదనపు ప్రభావం వుంటుంది.

ఆరోగ్య చరిత్రపట్ల సంపూర్ణంగా అవగాహనగల కుటుంబ వైద్యుని సలహాలు తీసుకోవాలి.



జీవితంలో ప్రతి పరిచయానికీ ఒక కారణం ఉంటుంది. వారివలన మన జీవితంలో మార్పు రావచ్చు లేదా మనం వారి జీవితంలో మార్పుకు కారణం కావచ్చు.

*

*

* ఇంగ్లీషు పదాలు 'SWORD' మరియు 'WORDS' ఒకే అక్షరాలు ఉన్నాయి.
'SWORD' అంటే "కత్తి". 'WORDS' అంటే "మాటలు". ఈ రెండింటినీ సరిగా వాడకపోతే ఫలితాలు అంతే దారుణంగా ఉంటాయి.

*

* **ఎక్కాలు ఎంత తేలికో!**
మనకు 1 నుండి 99 వరకు ఎక్కాలొస్తే, 10 నుండి 99 వరకు ఎక్కాలను తేలిగ్గా నేర్చుకోవచ్చును, వేసి చూపవచ్చు.
ఉదాహరణకు '87'వ ఎక్కం ఎలాగో మనం చూద్దాం.

8వ ఎక్కం	7వ ఎక్కం		87వ ఎక్కం
8	7		87
16	**14**	(16 + 1)	**174**
24	21	(24+2)	261
32	28	(32+2)	348
40	35	(40+3)	435
48	42	(48+4)	522
56	49	(56+4)	609
64	56	(64+5)	696
72	63	(72+6)	783
80	70	(80+7)	870

మిగిలిన ఎక్కాలు కూడా ఇలాగే ప్రయత్నించండి. పిల్లలకు నేర్పండి.


*

* భార్య భర్తకు వాట్సాప్‌లో మెసేజ్ పెట్టింది.
"ఆఫీసు నుండి వచ్చేటప్పుడు, రైతుబజారులో కూరలు తేవటం మర్చిపోకండి. పుష్ప మిమ్మల్ని అడిగినట్లు చెప్పమంది"

భర్త : "పుష్ప ఎవరు?" మెసేజ్ పెట్టాడు
భార్య : మీరు మెసేజ్ చదివారో లేదో చూద్దామని అలా పెట్టాను.
భర్త : అలాగా? కానీ నేనిప్పుడు పుష్పతోనే ఉన్నాను. నువ్వనేది ఏ పుష్పగురించి?
భార్య : కోపంతో- మీరెక్కడున్నారు ఇప్పుడు?
భర్త : రైతుబజారుకు దగ్గరలో.
భార్య : వస్తున్నా, అక్కడే ఉండండి.
10 నిమిషాలతర్వాత
భార్య : మీరెక్కడున్నారు?
భర్త : నేను మా ఆఫీసులోనే ఉన్నాను. ఎలాగూ వచ్చావుగా, కావాల్సిన కూరలు కొనుక్కెళ్ళు.

*

* ఒకరోజు రాత్రి శ్రీకర్, సీత సెకండ్ షో సినిమాకు వెళ్ళివచ్చి అర్ధరాత్రి ఇంటికొచ్చారు. చూసుకుంటే తాళంచెవి ఎక్కడో పడిపోయింది.
సీత తన సెల్‌ఫోన్‌లో లైట్ ఆన్‌చేసింది, భర్త చేతికిచ్చి తాళంవైపు చూపమంది.
ఒక బండరాయి తీసుకొని తాళం బద్దలకొట్టటం మొదలుపెట్టింది. ఎన్నిసార్లు కష్టపడ్డా బద్దలు కొట్టడం ఆమెవల్ల కాలేదు.
"ఇంత కష్టపడుతుంటే కనీసం సాయం కూడా చేయరా...?" అంటూ రాయి భర్త చేతికి ఇచ్చి తాను ఫోను పట్టుకుంది.
ఒక్క దెబ్బతో తాళంకప్ప వూడి కిందపడింది.
శ్రీకర్, సీతవైపు గర్వంగా చూశాడు.
"ఇప్పటికైనా తెలుసుకోండి, ఫోను ఎలా పట్టుకోవాలో" అంటూ లోపలికెళ్ళిపోయింది సీత.



*

* ప్రశ్నలు-సమాధానాలు

1) భారత రాష్ట్రపతులుగా ఎన్నికయిన మలయాళీలు ఎంతమంది?
2) కేరళతో తమ సరిహద్దు పంచుకొనే రాష్ట్రాలెన్ని?
3) ఎన్ని టీ స్పూన్‌లు ఒక టేబుల్ స్పూన్‌తో సమానం?
4) వేదములెన్ని?
5) మహాత్మాగాంధీ, ఎన్నిసార్లు కేరళలో పర్యటించారు?
6) భారతదేశం కంటే విస్తీర్ణంలో పెద్ద దేశాలు ఎన్ని?
7) నీటి pH విలువ ఎంత?
8) సౌరవ్యవస్థలోని గ్రహాలెన్ని?
పై ప్రశ్నలకు, సమాధానాలు కావాలా? ఆలోచించి, ఒకచోట రాసిపెట్టుకోండి. ఆ తరువాత 'ప్రశ్న సంఖ్య'తో సరిచూసుకోండి.

*

* మనం చేసే తప్పులవల్ల అనుభవం పెరుగుతుంది. అనుభవం మెరగటంవల్ల తప్పులు తగ్గుతాయి.
మనం, మన తప్పుల నుండి నేర్చుకుంటే, ఇతరులు మన విజయంనుండి నేర్చుకుంటారు.

*

* భూమిపైనా లక్షల చెట్లు, ఉడుతలవల్ల యాదృచ్ఛికంగా నాటబడినవే.
ఉడుతలు విత్తనాలను, భూమిలో దాచిపెట్టి, ఎక్కడ దాచాయో మర్చిపోతాయి.
మంచి చేయండి, మర్చిపోండి.
మీరు చేసిన మంచి ఒకరోజు మహావృక్షంగా ఎదుగుతుంది. ◆

* ఓ పెద్దాయన సుమారు 70 ఏళ్ళు ఉండవచ్చు. రోడ్డుపై నడుస్తూ కళ్ళుతిరిగి పడిపోయాడు. తెలిసినవారు హాస్పిటల్‌లో జాయిన్ చేశారు. కొన్ని టెస్ట్‌లు చేసి, ఆయనకు రెండురోజులు ఆక్సిజన్ పెట్టారు.
హాస్పిటల్‌వారు ఇరవై వేలు బిల్లు వేశారు. బిల్లుచూసి వలవలా ఏడ్చేశాడు వృద్ధుడు. కంగారుపడ్డ డాక్టరు "మీ దగ్గర డబ్బు లేకుంటే వాయిదాలలో కట్టండి, ఫరవాలేదు" అన్నారు.
అప్పుడు ఆ పెద్దాయన-
"బిల్లు ఇరవై వేలు అని నేను బాధపడటంలేదు. నాదగ్గర క్యాష్ ఉంది, కట్టేస్తాను" అన్నాడు.
"అయితే మీరు ఎందుకంతగా ఏడ్చారు?" డాక్టరు అడిగారు.
పెద్దాయన "రెండురోజులు ఆక్సిజన్ పెట్టినందుకు 20 వేలు బిల్లు. కాని, ఆ దేవుడు 70 ఏళ్ళు నిండిన నాకు ప్రతిరోజూ ఆక్సిజన్ ఉచితంగా ఇస్తున్నాడు.
కానీ, ఈ రోజువరకు ఒక్కసారి కూడా ఆయనకు కృతజ్ఞత చూపలేదే అని వలవలా ఏడ్చాను..." అంటూ మళ్ళీ ఏడవడం మొదలుపెట్టాడాయన.

సీరియల్

డబ్బులెవరికీ ఊరికే రావు

"సో... కశ్యప్‌ని నువ్వు సందేహిస్తున్నావ్... వాట్ నెక్ట్స్?" అని అడిగాడు విశ్వాస్.

"నా అనుమానానికి మరో కారణం కూడా వుంది. అది ఏంటో చెప్పు చూద్దాం?" అంది కామ్య.

"అయ్యో! నాకు పజిల్స్ ఇవ్వకు. కశ్యప్‌మీద ఎలాంటి డౌటు లేదు. ఇన్నోసెంట్‌ఫేలో. అదేదో నువ్వే చెప్పు?" అన్నాడు విశ్వాస్.

ఆ మాటతో చిర్రెత్తికొచ్చి కోపంగా చూసింది కామ్య.

"విశ్వా! నువ్వసలు బుర్ర ఉపయోగించవా? ఇట్స్ నాట్ ఏ జోక్. ఆ బ్లాక్ వ్యాన్ విషయంలో నీకేం డౌటు రాలేదా?" కోపంగా అడిగింది.

"వాడు చెప్పిందంతా కరక్టేగదా!"

"నమ్మేస్తామా? ఆ వ్యాన్‌ను ఉపయోగించలేదని ఏమిటి నమ్మకం?"

"ఛ ఛ... చూశాంగా. వ్యాన్ రిపేర్‌లో ఉంది..."

"వాడు మెకానిక్ అని మర్చిపోకు. బండిని పాడు చేయాలన్నా బాగుచేయాలన్నా వాడి చేతుల్లో పనే. సపోజ్ మనం ఒక కారో, బైకో రిపేర్‌కి ఇచ్చి వారం తర్వాతవస్తాం చేసుంచమని చెప్పామే అనుకో, వాళ్ళేం చేస్తారు? రిపేరు చేసి సొంత పనులకు వాడుకుంటారు. అడిగితే ట్రయల్‌రన్‌కెళ్ళొస్తున్నాం అంటారు. అవునా కాదా?" అన్నది కామ్య.

కామ్యమాటలతో విశ్వాస్ బుర్రలో బల్బ్ వెలిగింది. "అంటే కశ్యప్ ఆ వ్యాన్‌లో చాలాదూరం వెళ్ళొచ్చాడంటావా?" అడిగాడు.

"జస్ట్ డౌట్ అంతే. చూడు విశ్వా ఏ కోణంలోనూ మనం ఎవరినీ విడిచిపెట్టకూడదు. ప్రతి చిన్న విషయాన్నీ ఒక క్లూ అనుకుని ఆలోచించాల్సిందే. నువ్వో పని చెయ్యి... మనవాళ్ళలో సమర్థుడికి ఫోన్‌చేసి మఫ్టీలో గ్యారేజ్ ప్రాంతంలో నిఘా ఉంచు... ఇకనుంచి కశ్యప్ ప్రతి కదలిక కూడా మనకి తెలియాలి" అంది కామ్య.



E-mail: Suryadevaranovelist@gmail.com

"ఓ.కే...!" అంటూనే తన సెల్‌ఫోన్‌ను అందుకున్నాడు విశ్వాస్.

క్రైంబ్రాంచ్‌వాళ్ళు వెళ్ళినప్పట్నుంచీ కశ్యప్‌కు మనసు మనసులో లేదు. చాలాసేపటికి భార్య గాంధార ఫోన్‌చేసి వాళ్ళు వచ్చివెళ్ళారు. నువ్వు చెప్పినట్టే చెప్పాను" అని చెప్పేవరకు కంగారుపడుతూనే వున్నాడు. తను భయపడినట్టే వాళ్ళు తమ ఇంటికెళ్ళారు.అంటే వాళ్ళకి తనమీద శంక ఉన్నట్టేకదా.

గాంధార సమాధానంతో వాళ్ళకి ఆ శంక కూడా తొలగిపోయివుంటుంది. ఏ కళనుందోగాని రిక్వెస్ట్ చేయగానే గాంధార సరేనంది. కాని భోజనానికి మధ్యాహ్నం ఇంటికి రావాలని షరతుపెట్టింది.

వెళ్ళక తప్పదుగా. కాని వెళ్తే మళ్ళీ ఏం రగడ చేస్తుందోనని భయమూ ఉంది. కుర్రాళ్ళు ముగ్గురూ పనిలోకి వచ్చేశారు. అయినా వ్యాన్ బాధ్యతను వాళ్ళకి అప్పగించలేదు కశ్యప్.

తనే పూర్తిగా వాటర్ సర్వీస్ చేశాడు. సరికొత్త వ్యాన్‌లా ఇప్పుడు మెరుస్తోంది అది. తెంచిన వైర్లు కలిపి వ్యాన్ స్టార్ట్ చేసి ప్లాట్‌ఫామ్ నుంచి దించి గ్యారేజ్‌లో ఒక పెడగా ఉంచాడు.

కుర్రాళ్ళు ఒకడు ఆక్టివా స్కూటర్ రిపేర్ చేస్తున్నాడు. ఒకడు పల్సర్ బైక్ రిపేరింగ్‌లో బిజీగా వున్నాడు. మూడోవాడు ఒక కారు డోర్‌కి టింకరింగ్ పనిలో బిజీగా వున్నాడు.

వాళ్ళకి ఏమేం చేయాలో సూచనలు ఇచ్చాక తను ఉదయం బకెట్‌లో నానబెట్టిన రెయిన్ కోటు,



సూర్యదేవర రామ్‌మోహనరావు



ప్యాంటు, షర్టు అన్నీ శుభ్రంగా ఉతికి ఓ పక్క తాడు మీద ఆరేశాడు. తర్వాత రెస్ట్‌రూమ్‌కొచ్చి ఒంటిమీద తడిసిన లుంగీ, షర్టు విప్పేసి పొడి దుస్తులు ధరించాడు. ఎంత జాగ్రత్తగా వున్నా మనసులో ఆందోళన అలాగే వుంది. భయం వెన్నంటుతోంది.

జరిగింది సాధారణ విషయం కాదు, హత్య. దొరికితే హత్యానేరం, శవాన్ని మాయం చేసిన నేరం రెండూ తన జీవితాన్ని కబళించేస్తాయి.

ఇవలా ఉంచితే సుమిత్ర మరణం తన మనసులో ముల్లులా గుచ్చి బాధిస్తూనే వుంది. రాత్రి మిగిలిన విస్కీబాటిల్, గ్లాసు, వాటర్, చిప్స్ ప్యాకెట్లు తెచ్చి టీపాయ్ మీద ఉంచి రిలాక్స్‌గా సోఫాలో కూర్చున్నాడు కశ్యప్. ఒక లార్జ్ పెగ్గు గ్లాసులో కలిపి తాగి సిగరెట్ ముట్టించుకున్నాడు. సోఫాలో జేరబడి అసలు జరిగినదంతా ఓసారి గుర్తుకుతెచ్చుకున్నాడు.

నిన్న సరిగ్గా ఒంటిగంట ప్రాంతంలో పగలు తొలిసారిగా సుమిత్ర నుంచి తన సెల్‌కు ఫోన్ కాల్ వచ్చింది. తనకో సాయం కావాలనీ అడిగింది. అలా చేస్తే ఇద్దరికీ లాభం వుంటుందనీ చెప్పింది.

కిడ్నాప్ డ్రామా గురించి క్లుప్తంగా వివరించింది. నిజానికి ఈ పని తనకిష్టం లేదు. చేయనని చెప్పలేక డబ్బడిగితే డ్రాపవుతుందన్న ఉద్దేశ్యంతో పదిలక్షలు క్యాష్ ఇస్తే సాయం చేస్తానన్నాడు.

కాని ఆమె డ్రాప్ అవలేదు. ఓకే అని చెప్పి ఫోన్ పెట్టేసింది. తర్వాతసాయంత్రం మూడున్నరకి హోరున వర్షంలో రెయిన్‌కోటుతో గ్యారేజ్‌కొచ్చింది. పది లక్షలు క్యాష్ ఇచ్చింది.

దాంతో కాదనలేక ఒప్పుకున్నాడు. వచ్చే యాభై కోట్లు చెరిసగం పంచుకుందామనీ ఆమె మాటివ్వటంతో ఆశ పెరిగింది. ఆ తర్వాత బైక్‌మీద ఆమెకు మాత్రమే తెలిసినవాళ్ళ గెస్ట్‌హౌస్ బంగ్లాకెళ్ళారు.

సుమిత్రను చైర్‌కి బంధించి ఆమె స్మార్ట్ ఫోన్‌తో ఫోటోలు తీశాడు. ఆ ఫోటోల్ని నిషాంత్ సెల్‌కి పంపించింది సుమిత్ర. ఆమెను అక్కడే వదిలివచ్చేశాడు. తర్వాత పరిణామాల్లో నిషాంత్‌తో డీల్ బాగానే కుదిరింది. చెప్పినట్టే యాభై కోట్లు క్యాష్‌తో నిషాంత్ ఎగ్మోర్ స్టేషన్‌కొచ్చాడు. కాని క్రైంబ్రాంచ్‌వాళ్ళ రంగప్రవేశంతో ప్లానంతా రసాభాస అయ్యింది.

క్యాష్ చేతికి రాలేదు. తను వెనక్కి వచ్చేశాడు. జరిగింది సుమిత్రతో చెప్పి తదుపరి నిర్ణయం తీసుకోవాలని నేరుగా గెస్ట్‌హౌస్‌కు వెళ్ళాడు. బ్యాడ్ లక్, తలమీద బలమైన గాయంతో సుమిత్ర మరణించినట్టు గుర్తించాడు.

పోలీసుల్ని ఏమార్చి కార్పెట్‌తోసహా శవాన్ని వ్యాన్‌లో వేసుకుని కోవళం దాటి మడ అడవిలో శవాన్ని పాతిపెట్టి వచ్చాడు. జరిగింది ఇదే.

అయితే సుమిత్ర ఎలా చనిపోయింది, ఎవరు చంపారనేది ఇప్పటికీ అలాగే మిగిలిపోయింది. ఎవడో రౌడీషీటర్ రేప్‌చేసి సుమిత్రను చంపేశాడనుకున్నాడు. కాని ఆలోచిస్తే అది సరికాదనిపిస్తోంది.

అవును, ఎందుకంటే గెస్ట్‌హౌస్ గదిలో రేప్ జరిగిన సూచనలేమీ కన్పించలేదు. జస్ట్ నిద్రపోతున్నట్టే కన్పించింది సుమిత్ర.

ఒకవేళ చంపింది రౌడీ షీటరయితే పోలీసులకు ఫోన్ చేయడు. తన దారిన వెళ్ళిపోతాడు. తను గెస్ట్‌హౌస్‌లో ఉండగా పోలీసులు వచ్చారంటే ఖచ్చితంగా ఎవరో తనను హత్య కేసులో ఇరికించాలనే పోలీసులకు ఫోన్ చేశారు. ఫోన్ చేసింది ఎవరై ఉండే అవకాశం ఉంది? ఉన్నట్టుండి ఒక విషయం గుర్తొచ్చి కశ్యప్‌ను ఉలిక్కిపడేలా చేసింది.

అసలు ఇలా ఎందుకు జరిగి ఉండకూడదు. తన భార్య సుమిత్ర కిడ్నాప్ డ్రామాతో డబ్బు కొట్టేసి తనను వదిలివెళ్ళిపోయే ఉద్దేశ్యంలో ఉందని, ఆమె ప్లాన్ బ్యాంకర్ నిషాంత్‌కు తెలిసిపోయివుంటే భార్య మీద అక్కసుతో ఓ పక్క ఆమెను చంపటానికి మనుషులను నియమించి మరోపక్క డబ్బు తీసుకుని స్టేషన్‌కు వచ్చుంటే?

అటు సుమిత్రను చంపటం, ఇటు కిడ్నాపర్‌గా తనను క్రైం బ్రాంచ్ వాళ్ళకు పట్టివ్వటం. పారపాటున మిస్సయితే గెస్ట్‌హౌస్‌దగ్గర బంధించటంకోసం వాడి మనుషులే లోకల్ పోలీసులకు ఫోన్ చేసుండాలి.

అంటే నిషాంత్‌కు అంతా తెలిసే పెళ్ళాం ఆడిన కిడ్నాప్‌డ్రామాని కంటిన్యూ చేస్తున్నాడనుకోవాలి.

జరిగిన కథ

8

కశ్యప్ సుమిత్ర శవాన్ని దాచేసి తెలివిగా వాళ్ళకి ఓ కథ చెప్పి టోకరా ఇచ్చేస్తాడు.

రాత్రిపూట వర్షంలో సుమిత్ర శవాన్ని ఓ వెహికల్లో వేసుకుని, ఆ శవాన్ని దాచే ప్రయత్నంలో మందు కొట్టేసి మహాబలిపురం రోడ్ మీద వెళుతుంటాడు కశ్యప్.


'మడ' అడవుల్లో సముద్రతీరంలో ఓ చోట ఇసుకను తవ్వి సుమిత్ర శవాన్ని పాతిపెట్టేస్తాడు. మరుసటి రోజు ఉదయము కశ్యప్ భార్య గాంధార గ్యారేజ్‌వద్దకు వచ్చి పోలీసులు ఇంటికి వచ్చారు, ఏం చేశావంటూ కశ్యప్‌తో ఘర్షణ పడుతుంది.

క్రైమ్‌బ్రాంచ్ కాప్స్ విశ్వాస్, కామ్య, కశ్యప్ గ్యారేజ్‌వద్దకు వచ్చి అతను సర్వీసింగ్ చేస్తున్న కారును చూసి అతన్ని అనుమానిస్తున్నారు. ఈ ఓక్స్ వ్యాగన్ ఎవరిది అని అడుగుతారు. 'పళనిసామి'ది అని చెబుతాడు కశ్యప్.

కశ్యప్‌మీద డౌటు పడుతుంది కామ్య. గాంధార ఇంటికి వెళతారు కామ్య, విశ్వాస్.

ఆమె మాటలవలన గాంధార, కశ్యప్‌లు ఇద్దరూ కూడా తమతో అబద్ధాలు చెబుతున్నారని గ్రహిస్తుంది కామ్య.

ఇక జరగబోయేది చదవండి.



పాడాలనివుంది

అవకాశాలు రావాలేగాని డబ్బింగ్ చెప్పుకోవడానికి, గళం విప్పి పాటలు పాడడానికి నేటితరం తారలు ఉత్సాహపడుతున్నారు. వీటిని అదనపు అర్హతలుగా భావిస్తున్నారుకూడా.

మలయాళీ మగువ అనుపమా పరమేశ్వరన్ డబ్బింగ్ విషయంలో ముందే ఉంది. ఇప్పుడు పాటలు పాడాలని ఆశపడుతున్నది.

తనలోని గానప్రతిభను గుర్తించి పాటలు పాడే అవకాశం ఇచ్చి ప్రోత్సహిస్తే పాడడానికి సిద్ధంగా ఉన్నానంటూ ఆఫర్ ఇస్తోంది.

'హలో గురూ ప్రేమకోసమే' క్లిక్ అయితే ఆ కిక్‌తో అవకాశం వస్తుందేమోలే!

ఇదే జరిగుండాలి. సుమిత్రను చంపించడానికి నిషాంత్‌కే ఎక్కువ ఛాన్సుంది.

తన అమాయకత్వాన్ని సుమిత్ర సొమ్ము చేసుకోవాలని చూస్తే, నిషాంత్ హత్య, కిడ్నాప్ కేసుల్లో తనను జైల్లోకి పంపించాలని చూసుంటాడు. డామిట్! తనో ఫూల్! సుడిగుండంలోంచి బయటపడాలని ప్రయత్నించి పూర్తిగా అందులోనే మునిగిపోతున్నాడు. అదృష్టంకొద్దీ ప్రస్తుతానికి తప్పించుకోగలిగినా తర్వాతైనా తను చిక్కుల్లోపడక తప్పదు.

మరునాడు ఉదయం తొమ్మిది గంటలకే తన ఆఫీస్‌కు వచ్చేశాడు నిషాంత్. అయితే మనిషిమాత్రం హుషారుగా లేడు... భార్యకోసం అతను పడుతున్న వేదన ముఖంలో ప్రతిఫలిస్తోంది. పి.ఎ. నైనా నిషాంత్ ఛాంబర్‌లోకి వచ్చేసరికి చాలా విచారంగా దైన్యంగా కన్పించాడు.

"సార్! ఏమైంది సార్? రాత్రి ఎగ్మోర్ స్టేషన్‌కెళ్ళి కిడ్నాపర్‌కి డబ్బు ఇచ్చేసినట్టున్నారు. మేడమ్‌గారు ఇంకా ఇంటికి రాలేదా?" చేతిలో ఫైల్ టేబుల్‌మీద వుంచుతూ అడిగింది. నిషాంత్ సంతకాలు చేయాల్సిన ముఖ్యమైన పేపర్లు ఆ ఫైల్లో ఉన్నాయి.

నైనా పలకరింపుతో బాధగా చూశాడు నిషాంత్. "లైఫే విచిత్రమయింది నైనా. మనం ఒకటనుకుంటాం... మరోలా జరుగుతుంది. రాత్రి వెళ్ళిన పని అవ్వలేదు. క్రైమ్‌బ్రాంచ్‌వాళ్ళ మూలంగా అంతా గందరగోళమైపోయింది. వాళ్ళు మాటువేశారని గ్రహించి డబ్బు తీసుకోకుండానే కిడ్నాపరు పారిపోయాడు... తర్వాత ఇంతవరకు ఫోన్ చేయలేదు.వాడి ఫోన్‌కోసమే ఎదురుచూస్తున్నాను. చాలా బాధగా వుంది నైనా.

పాపం అమాయకురాలు నా వైఫ్. కిడ్నాపర్ చేతిలో ఎన్ని బాధలుపడుతోందో ఏమిటో... ఇంతవరకు ఫోన్ చేయలేదంటే వాడు నా సుమిత్రను చంపేసి ఉంటాడని భయంగా వుంది" అన్నాడు.

చివరిమాటలు చెపుతుంటే అతడి గొంతు వణికింది. దుఃఖం తెలుస్తోంది. కర్చీఫ్‌తో చెమర్చిన కళ్ళు తుడుచుకున్నాడు. తన బాస్‌ని అలా చూస్తుంటే నైనాకి చాలా బాధగా ఉంది.


"ఐయామ్ సారీ సర్! ఇలా జరిగి ఉండకూడదు. మేడమ్‌గారు క్షేమంగానే ఉంటారు. తిరిగొస్తారు. మీరు అధైర్యపడకండి. మిమ్మల్ని టెన్షన్‌లో పెట్టి ఎక్కువ డబ్బు డిమాండ్ చేయటం కోసం ఫోన్ చేసుండడు" అంది ఓదార్పుగా.

"ఎస్ ఎస్... యూ ఆర్ రైట్ నైనా. నీ మాట ఫలించి నా వైఫ్ క్షేమంగా తిరిగి రావాలేగాని ఆవెధవ కిడ్నాపర్ వందకోట్లడిగినా ఇచ్చేస్తాను.

నీకు తెలీదు నైనా. ఆ పిచ్చిదాని పక్కన నేను లేకపోతే టిఫిను కూడా తీసుకోదు. పాపం ఎలా ఉందో ఏమిటో" అంటూ తెగ బాధపడిపోతూ మరోసారి కంటనీరు నించాడు నిషాంత్.

"ప్లీజ్ సర్... కంట్రోల్ యువర్ సెల్ఫ్. ఇలా జరగటం చాలా బాధగా ఉంది. ఆ క్రైమ్‌బ్రాంచ్ లేడీ ఆఫీసర్‌కి ఫోన్‌చేసి అడక్కపోయారా?" అంది.

"ఇంటినుంచి బయలుదేరే ముందే ఫోన్ చేశాను. మీ పని మీదే తిరుగుతున్నాము...



యుద్ధంలో నేరుగా పాల్గొనే విభాగాల్లోకి మహిళలను తీసుకునేందుకు చర్యలు ప్రారంభించాం.

-సుభాష్ భామ్రే, కేంద్రమంత్రి

పన్నెండుగంటలలోపే మీవద్దకొస్తాం అని చెప్పింది. ఏం రావటమో ఏమో... నాకు పోలీసులమీదే నమ్మకం పోయింది. నైనా! ఓ పని చెయ్యి" అన్నాడు.

"చెప్పండి సార్" అంది నైనా.

"నా మనసేం బాగాలేదు. ఎక్కువసేపు ఆఫీసులో కూర్చోలేను. ఈ రోజు కూడా అపాయింట్‌మెంట్స్ అన్నీ క్యాన్సిల్ చేసెయ్. సంతకాలు చేయాల్సినవి ఏమన్నా ఉంటే తీసుకురా. వెరీఫై చేసి సంతకాలు చేసేసి ఓ గంటలో ఇంటికెళ్ళిపోతాను"

"అలాగే సర్..." అంటూ ఫైల్‌ని నిషాంత్ ముందుకు తోసింది నైనా.

నిషాంత్ ఫ్యామిలీ డాక్టరు మిస్టర్ సేతుపతి. ఆయన ఫ్యామిలీ డాక్టరే కాదు వెల్ విషర్ కూడా. ఎందుకంటే సుమిత్ర తండ్రి రంగరాజన్ హయాంనుంచీ ఫ్యామిలీ డాక్టర్ ఆయనే. సుమిత్ర చిన్నపిల్లగా పొట్టిగౌన్లతో స్కూలుకు వెళ్తున్నప్పట్నుంచీతెలుసు.

అటువంటి డాక్టర్ సేతుపతిని కలిసి మాట్లాడ్డంలో కామ్య, విశ్వాస్‌లకు టైమే తెలీలేదు. సుమారు గంటన్నరసేపు హాస్పిటల్లో ఆయన రూమ్‌లోనే ఉన్నారు.

సుమిత్రను ఎవరో కిడ్నాప్ చేశారని తెలిసి చాలా బాధపడ్డాడాయన. డాక్టర్ సేతుపతివలన నిషాంత్ ఫ్యామిలీకి సంబంధించి చాలా విషయాలు తెలిశాయి. అవి వింటుంటే ఈ కేసు ఎక్కడ కొత్త మలుపు తిరుగుతుందో అనిపించింది కామ్యకు.

డాక్టర్ సేతుపతివద్ద సెలవు తీసుకుని కామ్య, విశ్వాస్‌లు బయటికొచ్చేసరికి పదకొండున్నర దాటిపోయింది సమయం. ఉన్నట్టుండి తిరిగి వాన మొదలయింది. పొద్దుట భారీవర్షం నిలిచిపోయినా చెన్నై నగరంమీద ఆగి ఆగి ఏదోపక్క వర్షం పడుతూనే ఉంది. సూర్యుడు కన్పించకుండా పోయాడు.

చలిగాలి కూడా వీస్తోంది. ఈసారి కామ్య స్టీరింగ్ తీసుకుంది. పక్కన కూర్చుని సిగరెట్ వెలిగించుకున్నాడు విశ్వాస్. "నిషాంత్‌కు ఫోన్‌చేసి ఇంట్లో ఉన్నాడో ఆఫీస్‌లో ఉన్నాడో కనుక్కో. మనం అటు వెళుతున్నాం" అని అంది కామ్య.

విశ్వాస్ తన సెల్‌నుంచి ఫోన్ చేసి మాట్లాడాడు. "ఇంటికే పోనీ. ఆఫీస్‌నుంచి వచ్చేశాట్ట..." చెప్పాడు. కారుని మైలాపూర్‌వైపు మళ్ళించింది కామ్య.

"డాక్టర్ మాటల్నిబట్టి నీకు ఏమర్థమయింది?" కామ్య ప్రశ్న. "ఇందులో అర్థంకానిదేముంది. వాడో మెంటల్ కేస్" విశ్వాస్ జవాబు.

"డామిట్! అంత పెద్ద డాక్టరు. అనుభవం పండినవాడు. ఆయన మెంటల్ కేసా!" అన్నది కామ్య.

"మరికాదా? లేకపోతే ఏంటి డియర్... తనే గాలొస్తే ఎగిరిపోయేలా వున్నాడు. సలహాలుమాత్రం చాలా బరువైనవి ఇస్తున్నాడు. అన్నీ పనికిమాలిన సలహాలు"

"పనికిమాలిన సలహాలేంటి?"

"ఏం.. నువ్వు వినలేదా? మితాహారట.

యోగా చేయాలట. ఏ చింతా లేకుండా ఎనిమిది గంటలు నిద్రపోవాలట. లిక్కర్‌కి దూరంగా ఉండాలట. ఇంకా ఏంటది? సెక్స్... అదికూడా మితంగా ఉండాలట. ఛ... వెధవ బతుకు. కడుపునిండా రుచిగా తినకపోతే నిద్రెలా వస్తుంది?

మందుకొట్టకపోతే మూడ్ ఎలా పనిచేస్తుంది? సెక్స్ చేయటం కూడా యోగాలాంటిదే గదా. సన్యాసిలా అన్నీ వదిలేసి ఎవర్ని ఉద్ధరించాలట?

ఏ ఎంజాయ్‌మెంటూ లేకపోతే జీవితం ఉప్పులేని పప్పులా చప్పబడిపోదూ? అంతెందుకు డియర్... ఓ పూట సెక్స్ చేయకపోతే నువ్వూరుకుంటావా?"

విశ్వాస్ మాటలకి విపరీతంగా కోపం వచ్చేసింది కామ్యకి. ఆ కోపానికి నవ్వూ తోడైంది.

"యూ ఇడియట్! రెచ్చగొట్టేది నువ్వు... చేసేదంతా నువ్వు. పైగా నేనూరుకోనంటావా?" అంటూ భుజంమీద చరిచింది.

"అది కాదు డియర్..."

"షటప్! డోన్ట్‌టాక్. ఛ... నీకెప్పుడూ తిండి సెక్స్‌గోల తప్ప ఇంకేమీ ఆలోచించవా?"

"అయ్యో! ఎందుకాలోచించను కామ్యా. కాదంటే తిండి, సెక్స్‌తర్వాతే ఏమాలోచించాలన్నా. అసలు మగడన్నాక అవి రెండూ లేకపోతే బుర్ర పనిచేయదు తెలుసా?" అంటూ ఆమె బలమయిన తొడమీద చేయివేసి అదిమాడు విశ్వాస్.

"నిజంగా నువ్వు నెంబర్‌వన్ ఇడియెట్‌వేరా" అంటూ ఇక ఆపుకోలేక గలగలా నవ్వేసింది.

మాటల్లోనే కారు మైలాపూర్ చేరుకుంది. అక్కడ వర్షం లేదు. మరో పదినిమిషాల్లో నిషాంత్ బంగ్లాకు చేరుకుని పోర్టికోలో కారాపింది కామ్య.

ప్రశాంతంగా రెస్ట్‌రూమ్‌లో కూర్చుని రెండు పెగ్గులు మందుకొట్టగానే స్టడీ అయ్యాడు కశ్యప్. ఆలోచనలనుంచి బయటపడ్డాడు.

లేచి షెడ్‌లోకి వచ్చాడు. నిన్న వర్షంలో తిరగటంతో తన బైక్ కూడా బురద కొట్టుకునుంది. బండి క్లీన్ చేస్తూ కూర్చున్నాడు. ఎంతో మోజుపడి పెళ్ళయిన కొత్తలో కొనుక్కున్న ఎన్‌ఫీల్డ్ బండి.

అదంటే కశ్యప్‌కు చాలా ఇష్టం. భోజనానికి ఇంటి కొస్తానని గాంధారకు మాటిచ్చాడు. వెళ్ళకపోతే అదో గొడవ. బైక్ శుభ్రం చేయటానికి అదో కారణం.

షెడ్‌లో ఇద్దరు కుర్రాళ్ళు పనిచేస్తున్నారు. టీకి వెళ్ళిన మూడోవాడు ప్లాస్క్‌తో చాలా కంగారుగా లోనకొచ్చాడు. "ఏం దన్నా వాడిక్కడ



మిత్రపక్షాలన్నీ కోరుకుంటే ప్రధాని పదవిని తీసుకుంటా.

-రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు



తిరుగుతున్నాడు?" అడిగాడు. కశ్యప్‌కి అర్థంకాలేదు. చేస్తున్న పని ఆపి "ఎవడ్రా?" అడిగాడు కశ్యప్.

"వాడే అన్నా... కరుపయ్య. పెద్ద గూండా!" గాభరా అణుచుకుంటూ చెప్పాడు వాడు.

వింటూనే లేచి నిటారుగా నిలుచున్నాడు కశ్యప్. ఆశ్చర్యంతో కశ్యప్ కళ్ళు విశాలమయ్యాయి.

కరుపయ్యమీద నాలుగు మర్డరు కేసులు, మూడు రేప్ కేసులు, అరడజను దొమ్మీ కేసులు వున్నాయి. ఎప్పుడూ అరెస్ట్ అవటం పెరోల్‌మీద బైటకు రావటం వాడికి మామూలే. వాడు ఇక్కడ తిరగటం ఏమిటి? అదే అడిగాడు. "వాడికిక్కడ పనేంటిరా?"

"తెలీదన్నా... తొమ్మిదిగంటల ప్రాంతంనుంచీ మన రోడ్డుమీదే తచ్చాడుతున్నాడు. గ్యారేజ్‌నే చూస్తున్నాడు. టీకి ప్లాస్క్ తీసుకుపోతుండగా నన్ను ఆపి, ఏరా! మీ ఓనరు షెడ్డులోనే వున్నాడా? అడిగాడు. నాకేందో భయంగా ఉందన్నా" అని చెప్పాడు.

ఈ విషయం నిజంగానే కశ్యప్‌ని ఆశ్చర్యపడేలాగా చేసింది. రౌడీషీటరుని మొదట సందేహించినా తర్వాత అనుమానం నిషాంత్‌మీదికి పోయింది.

ఇప్పుడు కరుపయ్య తనమీద నిఘా వేశాడంటే డౌటు వీడిమీదికి మళ్ళుతుంది. సుమిత్రను చంపినది వీడా... అందుకే ఇక్కడ తిరుగుతున్నాడా...? ఏం తెలుసుకోవాలని?

అందాల భరిణె

చూడగానే చటుక్కున ఆకర్షించే తీరైన బొమ్మ అనుఇమ్మానుయేల్, చేయివేస్తే జారిపోయినట్లుండే వెన్నపూసవంటి బుగ్గలు, తేనెతో పోటీపడే మధురాల అధరాలు, నిలువెత్తు అందాలు ఆమెకే దక్కాయన్నట్లుంటుంది. వీటికి ప్రతిభా పోటీపడుతుంటుంది.

అటువంటి అందాల భరిణెకు 'ఆక్సిజన్' చాలినంత ఊపిరి పోయలేదు. 'అజ్ఞాతవాసి' ఆనందాన్ని ఇవ్వలేదు.

గత నెలలో విడుదలైన 'శైలజారెడ్డి అల్లుడు' సినిమాలో మాత్రం మంచి మార్కులు వేసింది. అహం మూర్తీభవించిన అమ్మాయిగా బ్రహ్మాండమయిన బాడీలాంగ్వేజ్ ప్రదర్శించింది. హావభావాలూ అదుర్స్. ఈ జోరు భావి కెరీర్‌కు ఊపిరిని బాగా నింపేస్తుందేమోలే!

కశ్యప్ ఆలోచించేలోపలే మరో కుర్రాడు చేస్తున్న పని ఆపి వస్తూ "వాడేకదన్నా... ఇటు కుడిపక్క చూడండి. మారెప్ప సోడా బంక్‌కాడ ఒకడు తిష్టవేసి మన గ్యారేజ్‌నే గమనిస్తున్నాడు. వాడి వాటం చూస్తే మఫ్టీలోని పోలీస్‌లా ఉన్నాడు" అని చెప్పాడు.

మరోసారి షాకయ్యాడు కశ్యప్.

అంటే తను భయపడినట్టే జరిగింది. క్రైం బ్రాంచ్ వాళ్ళకి తనమీద డౌటు వచ్చింది. అందుకే పోలీస్ నిఘా ఉంచారు. మరి ఈ రౌడీషీటర్ సంగతేంటి? పైగా తనకు వీడు పాతపరిచయస్తుడే.

"ఓకే! మీరు టీ తాగండి. నేనోసారి అలా బయటికి వెళ్ళొస్తాను" అంటూ సిగరెట్ ముట్టించుకున్నాడు. లుంగీ ఎగ్గట్టి గ్యారేజ్‌లోంచి బయటికొచ్చాడు. క్యాజువల్‌గా ఓసారి అటూ ఇటూ చూశాడు. తన కుర్రాళ్ళు చెప్పింది నిజమే.

బంక్ వద్ద తిన్నెమీద కూర్చున్నవాడు ఇటే చూస్తున్నాడు. ఖచ్చితంగా వాడు పోలీసే. సందేహం లేదు. కాదంటే సివిల్ డ్రస్‌లో ఉన్నాడు. ఇటుచూస్తే ఎగువనుంచి లుంగీ ఎగ్గట్టి నడుచుకుంటూ వస్తున్నాడు కరుపయ్య. నలభై సంవత్సరాల వయసులో నల్లగా, బలంగా, దృఢంగా వున్నాడు వాడు.

కశ్యప్‌కి ఒళ్ళంతా దహించుకుపోతున్నట్టుంది కరుపయ్యను చూడగానే. ఉప్పెనలా ముంచుకొచ్చింది కోపం. రాస్కెల్! ఎంత దారుణం చేశాడు. ఎంత అఘాయిత్యం? విరిసిన పువ్వులా ఉండే సుమిత్రను చంపడానికి వీడికి చేతులెలా వచ్చాయి? ఏదో వంకతో ఆ చేతుల్ని విరిచేయాలి.

పైగా పోలీసులకు ఫోన్ చేసి తనను ఇరికించాలని చూస్తాడా! అసలు ఆ టైమ్‌లో రాత్రి వీడు తమను ఎక్కడ చూశాడు? గెస్ట్ హౌస్‌కి ఎలా వచ్చాడు? వీడ్ని కార్నర్ చేస్తే వీడి వెనకున్న కుట్రదారులెవరో తెలిసిపోతుంది. చేయాల్సిందంతా చేసి రాత్రి వెళ్ళిపోయి ఇప్పుడు తీరిగ్గా తను పోలీస్‌స్టేషన్‌లో ఉన్నాడో,



పులిలా మాటువేసి, పిల్లిలా అడుగులేస్తూ, పాములా పడగ విసిరి, టార్గెట్‌ను గద్దలా తన్నుకుపోయే చాకచక్యం కలిగిన పత్తేదార్ల గూఢచర్యం జాతీయంగా, అంతర్జాతీయంగా ప్రసిద్ధం. వారి నేర పరిశోధన రోమాంచితం. వారి సాహసం అనితరసాధ్యం. నేటి ప్రపంచం నేరచరితం. మోసపూరితం. మాఫియామయం. ఆ దుర్మార్గాన్ని వెలికితీసే ప్రయత్నంలో జరిగే ఇన్వెస్టిగేషన్ వెరీ ఇంట్రెస్టింగ్.

అపరాధ పరిశోధన సీరియల్స్ పోటీ

ఇది అక్షర లక్షల పోటీ

16 వారాల అపరాధ పరిశోధన సీరియల్స్

ఎన్నికైన ప్రతి అపరాధ పరిశోధన సీరియల్‌కు ₹ 1,00,000

ఈ డిటెక్టివ్ సాహిత్యంమీద వేలాదిమంది రచనలుచేసి, లక్షలాది పుస్తకాలను రాసి, కోట్లాది రూపాయల అమ్మకాలతో ప్రపంచమంతా విస్తరింపజేసి గొప్ప బుక్ మార్కెట్‌ను సృష్టించగలిగారన్నది అన్ని భాషా సాహిత్యాలలో జగద్విదితం. అంతటి రీడబిలిటీ కలిగిన అపరాధ పరిశోధన సీరియల్స్ పోటీలో పాల్గొని విజేతలైతే అగ్రశ్రేణికి చెందిన రచయిత(త్రు)లు కావడం ఖాయం. వెంటనే రాసి ఈ పోటీకి మీ సీరియల్‌ని పంపండి.

మీ స్క్రిప్ట్‌లో పేజీకి సుమారుగా 200 పదాలు ఉండేటట్లు 160 పేజీలు రాయాలి. ఒక పేజీలో మీరు రాసే పదాల సంఖ్యనుబట్టి మీ స్క్రిప్ట్‌లో పేజీలు ఎక్కువ తక్కువలు రావచ్చు. అందుకు అభ్యంతరం లేదు.

ఎంపికైన ప్రతి సీరియల్‌కూ అక్షరాలా

ఒక లక్ష రూపాయలు బహుమతిని అందిస్తాం.

నిబంధనలు

1. మీ రచన 16 వారాలకు సరిపడా 160 పేజీలు వుండాలి.
2. రచయిత(త్రి) పేరు, చిరునామా విడిగా రాతప్రతితో జతపరచాలి. రచన పేరుమాత్రమే నవలపైన ఉండాలి.
3. అముద్రితమనీ, దేనికీ అనువాదంగానీ, అనుకరణగానీ కాదని స్వదస్తూరితో రాసిన హామీపత్రాన్ని విధిగా జతచేయాలి.
4. స్క్రిప్ట్‌లో మార్పులు, చేర్పులు, ఎడిట్ చేసుకునే విషయంలో ఎడిటర్‌కు హక్కు ఉంది.
5. సీరియల్స్ ఎంపికలో స్వాతి సంపాదకునిదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు.
6. ఈ పదహారు వారాల సీరియల్స్ పోటీ గడువు తేదీని పొడిగించేందుకుగానీ, పోటీని రద్దు చేసేందుకుగానీ స్వాతి పబ్లికేషన్స్ యాజమాన్యానికి సర్వహక్కులూ ఉన్నాయి.
7. ప్రచురణకు స్వీకరింపని సీరియల్‌ని తిప్పి పంపగోరువారు తగినన్ని స్టాంపులు అతికించిన కవరు జతపరచాలి.
8. మీ సీరియల్ పంపే కవరుమీద '16 వారాల సీరియల్స్ పోటీ'కి అని రాయాలి.

సీరియల్స్ పంపవలసిన చిరునామా: ఎడిటర్ స్వాతి సపరివార పత్రిక అనిల్ బిల్డింగ్స్ సూర్యారావుపేట పోస్ట్‌బాక్స్ 339 విజయవాడ 520 002

సీరియల్స్ మాకు చేరవలసిన ఆఖరు తేది : 15.11.2018



గ్యారేజ్‌లో ఉన్నాడో తెలుసుకోవడానికి వచ్చుండాలి. వీడ్ని వదలకూడదు. దగ్గరికి రాగానే వాడితో గొడవ పెట్టుకోవడానికి షర్టు, చేతులు మడిచి సిద్ధంగా వున్నాడు కశ్యప్. కాని అలా జరగలేదు. ఉన్నట్టుండి పరిస్థితి మలుపు తిరిగింది. కరుపయ్య ఇంకా యాభై గజాల దూరంలో వున్నాడనగానే రివ్వున దూసుకొచ్చిన బైక్ ఒకటి కశ్యప్‌ను దాటి వెళ్ళి కరుపయ్య ముందు సడెన్ బ్రేక్‌తో ఆగింది. కరుపయ్య కశ్యప్ వంక చూసి నవ్వుతూ చేయి ఊపి బైక్ ఎక్కేశాడు.

నవ్వకపోతే ఏడ్చేస్తా

అల్లరికి మారుపేరులా కనపడే రష్మికా మండన్నా సహజంగా అంత అల్లరిది కాదట. పైగా బోల్డెంత సున్నిత మనస్కురాలు కూడా నట. అటువంటి తాను సినిమాల్లోకి వస్తుంటే నీలాంటి అమ్మాయి సినిమాల్లోకా అంటూ అమ్మ ఆటపట్టించిందంటున్నది రష్మిక.

"అంతేకాదు, నాతో ఎవరైనా నవ్వుతూ మాట్లాడకపోతే చాలా ఇబ్బందిపడతాను. ఏడ్చేస్తాకూడా. పాటలంటే ఇష్టం. మూడ్‌కు తగినట్లు విషాద గీతాలు, మెలోడీలు, హుషారుగా ఉండే ఫాస్ట్ బీట్‌లు వింటుంటా. పుస్తకం పట్టుకుంటేమాత్రం నిద్రే" అంటూ తన తత్వాన్ని విప్పిచెప్పింది.

అంతే... వచ్చినంత వేగముగా రివ్వున దూసుకుపోతూ చూస్తూవుండగానే కనుమరుగైందా బైకు.కశ్యప్‌కు ఇది మరో పెద్ద షాకు. ఈ సంఘటనను ఎలా అర్థంచేసుకోవాలి.

తన టైమ్ ఏంటోగాని ఈమధ్య ఏదనుకున్నా మరోటి అవుతోంది. కరుపయ్యను కార్నర్ చేస్తే సుమిత్ర హత్య గుట్టు బయటికొస్తుందనుకున్నాడు. అనుకోవడమే ఆలస్యం అదీ చేజారిపోయింది.

వాడు బైక్ ఎక్కుతూ తనవైపు చూసిన చూపులకి, ఆ చిరునవ్వుకి అర్థం ఏమిటి? తప్పించుకున్నావ్ పోరా అదృష్టవంతుడివి అని వెక్కిరింపా లేక రొటీన్ పలకరింపా? చేయెందుకు ఊపాడు? నీ అంతు చూస్తారేయ్ అంటూ బెదిరింపా?

ఇంకా ఉంది

కృష్ణుడు పిల్లనగ్రోవి ఊదుతుంటే ఆవులేకాదు మిగిలిన పశుపక్ష్యాదులు అలా వింటూ ఆగి వుండేవి అంటుంది మహాభాగవతం. దానిని ప్రశ్నించే వారికి సమాధానంగా సంగీతంమీద ఆధారపడిన సినిమాలు వచ్చాయి. ఇప్పుడు సంగీతాన్ని చికిత్స లోనూ వాడుతున్నారు.ఇటువంటి సమాధానాలు ఏవీ బయటకురాని సమయంలోనే ఒక బాలుడు సంగీ తానికున్నటువంటి శక్తి ఏమిటో నిరూపించాడు.

అలాగని ఆ బాలుడు సంగీత విద్వాంసుడుకాదు. వారి కుటుంబం సంగీత కుటుంబకాదు. కాని ఎలా వచ్చిందో తెలియదు. కమ్మనిగొంతు అది విప్పి పాడుతుంటే ఎంతటివారైనా ముగ్ధులైవుండాల్సిదే.

అలా శ్రావ్యంగా పాడేవారు ఆంధ్రదేశంలో చాలా మందివున్నారు. అటువంటివారిలో ఈ బాలుడు ఒకడు అనుకోవచ్చు. కాని ఆ సంగీతమే కాకుండా మరో విద్యకూడా ఆ బాలుడికి వచ్చు. దానివల్లే ఎది గాక అంతగొప్ప కళాకారుడిగా గుర్తింపు పొందాడు. ఆ కళ కూడా ఎవరిదగ్గరా నేర్చుకున్నది కాదు. అంతా భగవంతుని ప్రసాదంగా వచ్చిందే.

ఎన్నో రకాల విద్యలు వచ్చుకాని పలక, బలపం పట్టి నేర్చుకునే విద్యమాత్రం రాదు. వ్యవసాయ కుటుంబాలలో చదువురానివాడికి ఏంచేస్తారో కొత్తగా చెప్పాల్సిందేముంది.

వ్యవసాయపు పనిలో కన్నా దించుతారు లేదా గొడ్లను కాచుకు రమ్మని పంపిస్తారు. చదువురాదు కాబట్టి నువ్వుకూడా అలా నలుగురు కుర్రాళ్ళతో వెళ్ళు అంటూ గేదెలను అప్పగించారు. ఏ పని చేస్తే ఏమిటి గొంతు ఎత్తి పాడుకునే అవకాశం వస్తుంది కదా అని అదే మహాభాగ్యం అంటూవెళ్ళాడు. అప్పుడే అతను జీవితం మలుపు తిరిగింది.

తనతోపాటు గొడ్లుకాసే మిత్రులు మధ్యాహ్నం అయ్యేసరికి కనిపించకపోవటంతో బాలుడికి కంగారు పుట్టింది. గట్టిగా పిలిచాడు. సమాధానం లేదు. అటూ ఇటూ తిరిగి చూశాడు. కనిపించలేదు. ఒకరికి ఏం చేయాలో తోచక నాలుక కింద చూపుడు వేలుపెట్టి గట్టిగా ఈల వేశాడు.

అది పల్లెలో చాలామంది చేసేపనే. అయితే మిగి లినవాళ్ళు వేస్తే వచ్చే శబ్దంకన్నా భిన్నమైన శబ్దం అతని నోటివెంట వచ్చింది. అది తనకే కాదు మిగిలిన పిల్లలకు వింతగా వుంది.ఆ ఈల విని వచ్చిన పిల్లలు ఏం ఊదావురా అంటే యిదిగో ఇదే. వాయిద్యం కాదన్నాడు. అదేదో బాగుంది, కొత్తగా వుందని అందరూ మెచ్చుకున్నారు.

అప్పటినుండి ఇక అదే సాధన. తాను ఏ పాట వింటే ఆ పాటను నాలుక కింద చూపుడువేలు పెట్టి

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇన్‌లాండ్ కవర్‌పై రాసి స్వాతి చిరునామాకు 3 నవంబరు 2018 తేదీలోగా పంపించండి. కరెక్టు సమాధానాలు రాసినవారిలో లాటరీ పద్ధతిద్వారా ఒకరిని విజేతగా ఎంపిక చేసి ₹ 500/- నగదు బహుమతిని అందజేస్తాం.

శబ్దం వినిపించే యత్నం మొదలుపెట్టాడు. అడిగినదే తడవుగా పద్యాలు, కొత్తరకపు వేణువు శబ్దం వినిపించే ఈ బాలుడి గురించి చుట్టుపక్కల గ్రామా లలో కూడా చెప్పుకోవటం మొదలైంది.

బాలపాత్రలు వేసేవారికోసం వెతుకుతున్న ఒక నాటక సమాజం పెద్ద కంటపడటంతో ఆ బాలుడి జీవితం మరో మలుపు తిరిగింది. సొంత ఊరునుండి మకాం గుంటూరుకి మారింది.

ఆ రోజుల్లో గుంటూరు జిల్లా అన్ని రకాల కళలకు కేంద్రం. ఇక నాటక రంగానికి చెప్పాల్సింది లేదు. అటువంటిచోట ఒక ప్రముఖ నటుని ఆదరణతో ఆ బాలుడు నాటకరంగంలో ఎదిగాడు.

1915లో సికింద్రాబాద్‌లో నాటక ప్రదర్శనకు వెళ్ళినప్పుడు సరదాగా వేణువుతో ఈలవేసిన ఆ కుర్రాడిని నాటక ప్రదర్శన అయిన తర్వాత గురువు గారు సరదాగా నీ విద్య ప్రేక్షకులకు చూపించరా అంటే ప్రదర్శించాడు. ఆ రోజుతో అసలు నాటకం కన్నా ఆ కుర్రాడి కొత్త విద్య ప్రదర్శనకే ఆదరణ అధికమైంది. అప్పుడు ఇంటిపేరు మారిపోయింది.

ప్రారంభంలో ఆయనది గాలిపాట. కాని వయసు వచ్చేసరికి ఆయనలోని స్ఫురద్రూపం, నుదటి మీద

19.10.2018 సంచికలో ప్రచురించబడిన 'నేనెవరో తెలుసా!' శీర్షిక సమాధానాలు :
1. గణేశ్ శంకర్ విద్యార్థి, 2. ప్రతాప్
₹ 500/- బహుమతి పొందిన విజేత :
కె.హరిత, 4-1-585, ట్రూప్ బజార్,
హైదరాబాద్- 5000 095

పడే ముంగురులు తొలుత ఆడ వేషాలు, ఆపైన కృష్ణుడి వేషం ఇలా వరసగా ఎదుగుతూ అటు గుంటూరు, ఇటు విజయవాడ నాటక సమాజాలలో తిరుగులేని గుర్తింపు తెచ్చుకున్నాడు.

ఇటు మద్రాసు నుండి అటు కలకత్తా నగరం వరకు పటుచోట్ల ప్రదర్శనలు ఇవ్వటమేకాక ఆయన పాటలకు, గాలిపాటలకు ముగ్ధుడైన కవీంద్రుడు రవీంద్రనాథ్ ఠాగూర్ చేత 'నైటింగేల్ ఆఫ్ ఆంధ్రా స్టేజ్' అని ప్రశంసలు అందుకున్నాడు.

సినిమాలు మూకీ నుండి టాకీలుగా మారుతున్న తరుణంలో ఉద్దండులైన నాటకరంగ ప్రముఖులనే తారలుగా ఎంచుకున్నారు. ఆ విధంగా ఈయన నాటకరంగం నుండి సినీరంగంలోకి వెళ్ళి నారదుడు, శ్రీకృష్ణుడు వంటి పాత్రలను పోషించాడు. ఆనాడు సినిమాలు షోలాపూర్, పూనా, కలకత్తాలలో షూటింగ్ జరిగేవి. అవి క్రమంగా మద్రాసుకు తరలివచ్చాయి. అప్పటికే మంచి నటుడిగా గుర్తింపు పొందిన ఆయన్ని సినీప్రేక్షకులు బాగానే ఆదరించారు.

పౌరాణిక చిత్రాలతో మొదలై జానపద చిత్రాలు 'గొల్లభామ' వంటి వాటిలోవేసి ఆ తర్వాత సామాజిక చిత్రాలైన 'చంద్రవంక', 'ఆడబ్రతుకు' వంటి వాటిలో కూడా ఆయన నటించాడు.

1950ల చివరిలో తిరిగి నాటకరంగానికి వచ్చినా అడపాదడపా సినిమాలలో కనిపించాడు. చిన్న వయసు నటులు హీరోలుగా రావటంతో వయసు పెరిగిన ఈయనకు అవకాశాలు తగ్గాయి.

ఎ.ఎన్నార్. నటించిన 'పల్లెటూరి పిల్ల' సినిమాకి తొలిగా ఎంచుకున్నది ఈయననే. కొన్ని స్టిల్స్ కూడా తీశారు. అంజలీదేవితో కలిసి చేసిన చిత్రం. ఆ తర్వాత ఆ సినిమానుండి తప్పుకున్నారు.

చాలా చాలా సినిమాలలో ఆ తర్వాత కనిపించినా అవన్నీ చిన్నపాత్రలే. మొత్తం 40-50 సినిమాలు మించి చెయ్యలేదేమో. అయితే ఆయన పాడిన పాటలు చాలా సినిమాలలో వున్నాయి.

అంతకుముందు ఆయన పద్యాలు రికార్డులుగా వచ్చాయి. ఎన్నో రికార్డులు నాటి రికార్డులను బద్దలు కొట్టాయి. 1966 తర్వాత దాదాపుగా సినీ రంగానికి దూరమయ్యారు. అప్పటినుండి మళ్ళీ ఆయనది పూర్తిగా నాటకరంగమే.

సినిమాలు వదిలివచ్చిన తర్వాత ఆంధ్రదేశంలో దాదాపు 2000 నాటకాలు వేశాడు. తొమ్మిది సంవ త్సరాలలో అన్ని నాటకాలు వెయ్యటం ఒక రికార్డ్. సొంతగా నాటక సంస్థ పెట్టారు.మొత్తం మీద ఆయన నాటకం వెయ్యని పట్టణం, గ్రామం లేదేమో!ఆయన పాట వినటానికి రైలు ఆపి ఇంజన్ డ్రైవర్ కూడావచ్చి శ్రోతలలో చేరిన సంఘటనలు వున్నాయి.

ఎన్నో రకాల సన్మానాలు ఎన్నో చోట్ల అందుకున్నారు. ప్రభుత్వం నుండి పద్మశ్రీ అందుకున్నారు. చివరిరోజు వరకు నాటకరంగంలో చురుకుగా వ్యవహరించారాయన. ఇంతకీ...

1. ఆ నటుడు ఏ పేరుతో ప్రసిద్ధి చెందారు?
2. ఆయన అసలు పేరేమిటి?

నేనెవరో i లూగై

కొడుకొక్కటి రావాలి

₹ 9,999

బహుమతి కథ

రవళి

సెల్ : 98481 74957

"ఇందాకటినుంచీ చూస్తున్నాను... ఇచ్చిన కాఫీ కూడా తాగకుండా తెగ ఆలోచనల్లో పడిపోయారు... ముందు కాఫీ తాగండి చల్లారిపోతుంది" అంటూ వచ్చి కూర్చుంది పార్వతమ్మ. ఆ మాటలేవీ వినబడనంతగా దీర్ఘాలోచనల్లో మునిగిపోయారు అక్కడున్నవాళ్ళంతా.

"ఏంటర్రా... అంతగా తలమీదకొచ్చిన సమస్యలేమైనా ఉన్నాయా?" శ్రీధర్‌ను చూస్తూ అడిగింది.

"నువ్వుండమ్మా! నీకు అర్థంకాదులే" కాస్త చికాకు తెచ్చుకుని అన్నాడు శ్రీధర్.

"నువ్వన్నా చెప్పవే శ్రీ" కూతురువైపు చూస్తూ అడిగింది ఈసారి.

"అమ్మా! ఏవో సమస్యలు... నాన్నకు కూడా ఏం చేయాలో పాలుపోవడంలేదు. నీకెందుకులే ఇవన్నీ!" టేబుల్ మీద వున్న ప్లాన్స్, పేపర్లను తిప్పి తిప్పి చూస్తూ సమాధానమిచ్చింది శ్రీనిధి.

పార్వతమ్మ ముఖం చిన్నబుచ్చుకుంది. అదిచూసి మూర్తి నవ్వాడు. "పారూ! నీ పనే నయం. పొద్దున్నే లేచి అందరికీ కాఫీ, టిఫిన్లూ, మధ్యాహ్నం రాత్రి వంటచేసి వడ్డించడం హాయిగా ఉంటుంది. ఇందులో ఉన్నన్ని ఇరకాటాలు నువ్వు విని తట్టుకోలేవులే... వీలైతే ఇంకో కప్పు వేడిగా కాఫీ పట్రా అందరికీ, ఏమైనా కొత్త ఆలోచన వస్తుందేమో?" అన్నాడు.

వాళ్ళందరూ అలా దిగాలుగా ఉండటంచూస్తుంటే గుండె తరుక్కుపోతోంది పార్వతమ్మకు. రెండు నెలల నుంచీ అదే తంతు ఇంట్లో. పార్వతమ్మ భర్త సుందరమూర్తి ప్రముఖవ్యాపారవేత్త, రచయిత.

ఇంజినీరు చదివిన కొడుకు శ్రీధర్, వైద్యపట్టా పుచ్చుకున్న కూతురు శ్రీనిధి.

అందరూ వాళ్ళవాళ్ళ వృత్తుల్లో నిష్ణాతులు. అంతటి విద్యావంతులకి కూడా కొరుకుడుపడని సమస్య ఏమిటో అర్థంకావడంలేదు ఆమెకి.

"ఇన్నిసార్లు అడుగుతున్నానని ఏమీ అనుకోకండి. అసలు రెండు నెలలనుంచీ మీరంతా దేని గురించి బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు? తెలుసుకోకపోతే నా బుర్ర బద్దలైపోయేలా ఉంది చెప్పండి" మూర్తిని మెల్లిగా అడిగింది.

"గాలీవెలుతురూ సక్రమంగా ఉండి, సమయానికి వైద్యసదుపాయం కోసం పక్కనే హాస్పిటల్‌కి అనుసంధానిస్తూ అధునాతన సౌకర్యాలతో ఒక వృద్ధాశ్రమం నిర్మించాలనుకున్నాం.

నిర్మాణంలో పనిచెయ్యడానికి ఇంజనీర్లనీ, నిర్మాణానంతరం వారికి సేవచెయ్యడానికి డాక్టర్లనీ, కౌన్సిలింగ్ కోసం రచయితలనీ వాలంటరీగా వచ్చేందుకు కష్టపడి ఒప్పించాం. మా సర్కిల్ నుంచి కావాల్సినంత డబ్బు విరాళంగా వచ్చింది. అంతా కలిసి ఒక ట్రస్టు కూడా ఏర్పాటు చేశాం. సిటీ పొలిమేరల్లో ఉన్న మన ప్లాటుని ట్రస్టు పేర రాశాం"

వాళ్ళు చెబుతున్నది వింటుంటే పార్వతమ్మకి ఒక పక్కన సంతోషంగా అనిపించింది. "డబ్బూ, మనుషులూ అన్నీ రెడీగా ఉన్నప్పుడు ఇంకేం ఆటంకాలు?" అంది.

"ప్రాజెక్టులో ఇన్వాల్వ్ అయిన మనుషులు ఎక్కువైపోయారు. అందరూ తలొక సలహా చెబుతున్నారు. ఇంజనీర్లు చెప్పినది డాక్టర్లు ఒప్పుకోరు. డాక్టర్లు చెప్పినది ఇంజనీర్లు సాధ్యం కాదంటారు. ఇద్దరి మధ్యనా సమన్వయం కుదిరి ప్రాజెక్టు కుదిరి ప్రాజెక్టు ముందుకెళ్ళడం కష్టమైపోతోంది"

"ఇదేనా మీ సమస్య?" నవ్వింది. "ఇవికాక మరికొన్ని ఉన్నాయి.ఆ సైటు కొన్నప్పుడు దానిలోకి దారి ఇవ్వడానికి ఒప్పుకున్న పక్క సైటు యజమానులు ఇప్పుడు అది కుదరదంటున్నారు.

వాళ్ళ సైటూ, మన సైటూ కలిపి పెద్ద అపార్టుమెంటుకి డెవలప్‌మెంటుకి ఇవ్వాలని వాళ్ళ ఆలోచన.ఇప్పుడా అవకాశంలేదని వాళ్ళ బాధ.అందుకే అప్పుడిచ్చిన అగ్రిమెంటు చెల్లదని కోర్టుకెళతామంటున్నారు" చెప్పాడు శ్రీధర్. వాళ్ళు చెబుతున్నది వింటుంటే పార్వతమ్మకీ దిగులుగా అనిపించింది.

"మరిప్పుడేం చేద్దామనుకుంటున్నారు?"


"సిటీలో పేరు మోసిన సివిల్ లాయర్ అనిరుధ్. అతడు కేసు టేకప్ చేశాడంటే గెలిచినట్టే లెక్క. అతడ్ని మన కేసు తీసుకోవడానికి ఒప్పించాం.


"రేపు ఆ పక్క సైటువాళ్ళతో మాట్లాడ్డానికి వెళ్ళేటప్పుడు నేను కూడా రానా?" అంది పార్వతమ్మ.

"నువ్వేం మాట్లాడతావు?" అన్నారు. వాళ్ళ ప్రశ్నవెనుక 'మావల్ల కానిది నీవల్ల ఏమవుతుంది?' అన్న అర్థం వినిపించింది. "ఇదేమన్నా పదిమందికి వంట చేసిపెట్టడం అనుకున్నావా? లేక కథ చదివి సలహా చెప్పడం అనుకున్నావా?" నవ్వాడు మూర్తి.

"ఏదోలే నాన్నా, ఇన్నాళ్ళకి అమ్మ మన వ్యవహారాల్లో ఆసక్తి చూపించింది. ఎంకరేజ్ చెయ్యి!" అంది శ్రీనిధి. "సరే" అన్నాడు మూర్తి.

బయల్దేరేముందు తల్లికి కేసుగురించి పూర్తి వివరాలు చెప్పి బ్రీఫింగ్ ఇచ్చారు ఇద్దరూ."నువ్వు అక్కడ ఎక్కువ తక్కువ మాట్లాడకు. మనం భయపడుతున్నామని తెలిస్తే వాళ్ళు మరింత బిగుస్తారు. మన కేసు డీల్‌చెయ్యడానికి అనిరుధ్‌ని పెట్టుకున్నామని, అతడు మన చుట్టం అని చెప్పాలి.అర్థమైందా?"అన్నారు.





"సరేలెండిరా. నేను చూసుకుంటాగా?" అంది పార్వతమ్మ. "ఏం చూసుకుంటావో ఏమిటో? నువ్వు సమస్య పరిష్కరించకపోయినా ఫరవాలేదు... మరింత జటిలం మాత్రం చెయ్యకు. మనం వంద మందికి సమాధానం చెప్పాలి"

"మీరు చెప్పినదానికి మించి ఒక్కమాట కూడా మాట్లాడను సరేనా?"

పక్కప్లాటు సుందరయ్యగారింటికెళ్ళి అతడ్ని చూడగానే తాము ప్లాటు రిజిస్ట్రేషన్ చేయించుకున్నప్పుడు కలవడం గుర్తొచ్చింది పార్వతమ్మకి.

పక్కపక్కన కొన్న ప్లాట్లు ఇద్దరూ కలిసి ఒకరోజే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.

రిజిస్ట్రారాఫీసులో వాళ్ళ కుటుంబం, తామూ చాలాసేపు మాట్లాడుకున్నారు. తర్వాత వాళ్ళు తమ ఇంటికి కూడా వచ్చారు. అవన్నీ గుర్తుకురాగానే వచ్చినపని కూడా మర్చిపోయినట్టుగా "సుందరయ్యగారూ బాగున్నారా? నన్ను గుర్తుపట్టారా?"

"అవునూ మీ అమ్మగారెలా ఉన్నారు?"

తమమీద కేసులువేస్తూ కయ్యానికి కాలు దువ్వుతున్న శత్రువుతో గలగలా నవ్వుతూ మాట్లాడుతున్న పార్వతమ్మని ఆశ్చర్యంగా చూశారు శ్రీనిధీ, శ్రీధర్.

పార్వతమ్మ ప్రశ్నకి మూర్తి ఒక్కక్షణం మాట్లాడలేదు. "మా అమ్మగారు రెండు నెలల క్రితమే పోయారండీ" అన్నాడు మెల్లగా.

"అయ్యో?" అంది పార్వతమ్మ షాక్ తిన్నట్టుగా. ఆమె కళ్ళు చెమ్మగిల్లడం అందరికీ తెలుస్తుంది. డీలాపడ్డట్టుగా అయిపోయింది కొద్దిసేపు "చాలా మంచి మనిషి! ఆ రోజు నాతో ఎన్నికబుర్లు చెప్పారో" అంది. కాసేపు ఆవిడ విశేషాలు తలుచుకుంటూ ఉండిపోయింది. సుందరయ్య కూడా వాళ్ళెందుకు వచ్చారన్న విషయం మర్చిపోయి తల్లి విశేషాలు చెబుతూ ఆవిడతో మాటల్లోపడ్డాడు.

"పారూ... పక్క ప్లాట్‌వాళ్ళు ఫోన్‌చేశారు ఇందాకే మీరు ముందుకెళ్ళండి మేమూ మీకు తోడు ఉంటాం అని చెప్పారు..."

శ్రీనిధి,శ్రీకాంత్‌కూడాపార్వతమ్మదగ్గరికొచ్చారు ఆనందంగా. "నిజంగా గ్రేట్ అమ్మా.... కూడా వచ్చిన మాకే అర్థం కాలేదు. అసలు ఆయనతో నువ్వేం మాట్లాడావు? మేము వినకుండా అనిరుధ్ గురించి చెప్పావు కదూ?" అడిగారు.

"వాళ్ళ అమ్మగారి గురించి తప్ప నేనస్సలు కేసు గురించే మాట్లాడలేదు"

"మరి ఎలా ఒప్పుకున్నాడు? బయలుదేరేముందు మేము వినకుండా ఆయనతో ఏదో అన్నావు. ఏమిటి?" అనుమానంగా అడిగారు.

"అదా? ఈ ప్రాజెక్టు పూర్తయ్యాక గార్డెన్లో పెద్ద శిలాఫలకం మీద దాతలందరి పేర్లూ రాయిస్తున్నాం. అందులో మీ అమ్మగారి పేరు మొదట రాయిద్దాం. ఆవిడకి ఇలాంటి కార్యక్రమాలంటే ఎంతో ఇష్టం. బ్రతికుంటే దీనికోసం చాలా చేసేవారు" అన్నాను.

"వావ్, అమ్మా గ్రేట్! నీకు మా ప్రాజెక్టులో భాగం పంచుకోవాలనుంది అన్నావు కదా? ఇవాళ మా ఆఫీసుకి వస్తావా?" అంది శ్రీనిధి ఆనందంగా.

పార్వతమ్మతో కలిసి ఆఫీసులోకి అడుగుపెట్టిన వెంటనే శ్రీనిధికి ఫోన్ వచ్చింది.

"అమ్మా! అర్జెంటుగా కలెక్టరాఫీసుకి వెళ్ళాలి నేను. మన ప్రాజెక్టు పర్మిషన్ ఫైలు ఆయన దగ్గరికి సంతకానికివెళ్ళింది. ఆయన మాట్లాడాలి రమ్మంటున్నారట" అంది ఆదుర్దాగా.

"సరేలేవే! నేను ఆఫీసు చూస్తాను. నువ్వు కలెక్టరాఫీసుకెళ్ళి పనిచూసుకునిరా"అంది పార్వతమ్మ.

అలా వెళ్ళిన మనిషికి సాయంత్రం ఐదింటికిగానీ రావడం కుదరలేదు. వచ్చేసరికి ఆఫీసులో వచ్చిన మార్పు ఆమె కళ్ళకి స్పష్టంగా కనిపించింది.


"అమ్మా, మీ అమ్మగారు ఇంజనీర్లకీ, డాక్టర్లకీ మధ్యన సమన్వయం కుదిర్చారమ్మా!" అన్నాడు మేనేజర్ శ్రీనిధి దగ్గరకి వచ్చి.

"ఏమిటి నువ్వంటున్నది?" ఆశ్చర్యంగా అంది

చీర కట్టానండోయ్

ఇప్పటిదాకా బబ్లీ, గ్లామరస్ పాత్రలకే పరిమితమైన హాటెస్ట్ భామ త్రిధాచౌదరి తెలుగు 'థ్రిల్లర్ 7'లో భాగమైంది. నలుగురు తారల్లో ఈమె ఒకర్తె. "నా పాత్ర రాసిన తీరు నాకెంతో నచ్చింది.వివరించిన ప్రక్రియ మరీమరీబావుంది. ఇటువంటి సినిమా చేయడం ఇదే మొదటిసారి. మిస్టీరియస్ పాత్రలో నటిస్తున్నాను.

ఛాలెంజింగ్ పాత్ర. ప్రేక్షకుల్ని అబ్బురపరుస్తుంది. నేను తెరపై మొట్టమొదటిసారిగా చీర కడుతున్నాను. సినిమాలో ప్రతి పాత్రకూ ప్రాముఖ్యం వుంటుంది" అంటూ ముందుగానే నలుగురిలో ఒకర్తె కావడాన్ని తెలివిగా సమర్థించుకున్నది త్రిధాచౌదరి.



"అవునండీ"


"మంచికంటి సూర్యనారాయణగారు నీకేమవుతారు?" అడిగింది పార్వతమ్మ.

"ఆయన మానాన్నగారు.ఆయన మీకు తెలుసా?" ఆశ్చర్యంగా అన్నాడు.

"నీ నిర్ణయాన్ని మరొక్కరోజు వాయిదా వేసి,చెళ్ళపిళ్ళరామనాథంగారి కోడలు మీదగ్గరకి ఈ ప్రాజెక్టు పట్టుకువచ్చిందని రాత్రి ఇంటికి వెళ్ళినతరువాత మీ నాన్నగారికి చెప్పు బాబూ! అలాగే నీ అనుమానాన్ని కూడా ఆయనకి చెప్పు. ఆయన చెప్పిన దాన్నిబట్టి అప్పటికి కూడా తిరస్కరించాలనిపిస్తే నిరభ్యంతరంగా తిరస్కరించండి!"

"మీరు మా నాన్నగారితో ఏమైనా మాట్లాడారా? నన్ను ఇన్‌ఫ్లుయెన్స్ చెయ్యడానికి ప్రయత్నించకండి" కోపంగా అన్నాడు కలెక్టర్.

"నిజాయితీ అన్నది మనిషి వ్యక్తిత్వానికి సంబంధించినది బాబూ. అది కాగితాలమీద కనిపించదు. మీ నాన్నగారితో నేను మాట్లాడి పాతిక సంవత్సరాలవుతోంది" అని చెప్పి నమస్కరించి లేచి నిల్చుంది పార్వతమ్మ.



తొమ్మిదినెలలు ఇల్లు కదలకుండా కూర్చోటానికి గర్భం రావటం ఒక జబ్బు కాదు.

-సానియా మీర్జా, టెన్నిస్ స్టార్

"అమ్మా ఆ కలెక్టరుగారి నాన్నగారు నీకు తెలుసా? నువ్వాయనకి ఫోన్ చేశావా?" ఆతృతగా అడిగారు శ్రీనిధి, శ్రీధర్లు పార్వతమ్మని.

"నేనేమీ ఫోన్ చెయ్యలేదే? ఎందుకలా అడుగుతున్నారు?" అంది పార్వతమ్మ.

"మన ప్రాజెక్టుకి అవసరమైన అనుమతులన్నీ ఒకేసారి ఇస్తూ కలెక్టరాఫీసు నుంచి ఉత్తర్వులు వచ్చాయి!" ఆనందంగా అన్నారు వాళ్ళు.

"వస్తాయని నాకు ముందే తెలుసు" నవ్వుతూ అంది పార్వతమ్మ. "ఎలా?"

"మంచికంటి సూర్యనారాయణ గారు మీ తాత గారికి శిష్యుడు. అప్పట్లో ఆయనేదో చిన్న వ్యాపారం చేసుకునేవారు. పెద్ద సంసారం.

సంపాదన సరిపోక చేబదులు కోసం మీ తాతగారి దగ్గరికి వస్తూ ఉండేవాడు. అప్పుకి వడ్డీ కూడా పుచ్చుకునేవాళ్ళం కాదు కనుక తరచుగా అప్పుకోసం మనింటికి వచ్చే ఆయన్ని పనివాళ్ళ దగ్గరనుంచీ అందరూ చిన్నచూపు చూసే వారు.

నేను మాత్రం అందరితో మాట్లాడినట్టే ఆయన్ని ఒక మనిషిగా గౌరవిస్తూ మాట్లాడేదాన్ని. దానికి ఆయనెంతో పొంగిపోయేవారు. నన్ను 'అక్కా' అని అభిమానంగా పిలిచేవారు.

ఒకసారి నేను వాళ్ళావిడని ఇంటికి పిలిపించి, ఎవరికీ తెలియకుండా ఆమెకి కొంత సొమ్ము ఇచ్చి దాంతో ఆమెనికూడా చిన్నవ్యాపారం చేసి భర్తకి చేదోడుగా ఉండమని. సంసారాన్ని పొదుపుగా నడుపుకోమని, అప్పులు చెయ్యద్దని సలహా ఇచ్చాను.

ఆ తరువాత వాళ్ళ ఆర్థికస్థితి మెరుగుపడింది. నేనిచ్చిన డబ్బు నాకు తిరిగి ఇవ్వబోతే నేను వద్దని వారించి దాన్నీ వాళ్ళ అబ్బాయి చదువుకి వాడమని చెప్పాను. ఆనాడు చేసిన ఆ మంచిపని ఇవాళ మన పేరుని నిలబెట్టింది. నిలబెడుతుందని నాకు తెలుసు! ఎందుకంటే 'మంచి'కి ఉన్న శక్తి అలాంటిది!" నవ్వుతూ చెప్పింది పార్వతమ్మ.

"పారూ... నీ సాయమే లేకుంటే ఈ పనులన్నీ పూర్తయ్యేవే కావు" ఆప్యాయంగా అన్నాడు మూర్తి.

"అవునమ్మా... అక్క అన్నట్టుగా నువ్వొక గొప్ప ఎంటర్‌ప్రెన్యూర్‌వి. ఏమీ చదువుకోకపోయినా నీకు ఇంత జ్ఞానం ఎలా వచ్చింది?

మేమంతా ఎంతో ప్రయత్నించినా అవ్వని పనులన్నీ నువ్వు ఒక్కసారి ప్రయత్నిస్తే ఎలా పూర్తయిపోయాయి? ఏదో రహస్యం ఉంది. నువ్వు చెప్పాలి" నవ్వుతూ అన్నాడు శ్రీధర్.

ముందు ఒకమాట వెనుకొకమాట లేకుండా, నిజాయితీగా పారదర్శకంగా ఉంటూ నవ్వుతూ ఎదురు పడితే ఎటువంటి సమస్య అయినా వీడిపోతుంది. అంతే... అంతకన్నా ఏమీలేదు రహస్యం...

మీరందరూ మరీనూ. నన్ను ఆకాశానికెత్తుతున్నారు" సిగ్గుపడుతూ చెప్పింది పార్వతమ్మ.

"నాన్నా అమ్మ ఒక అద్భుతాన్నే చేసింది" అంటూ ఆఫీసులో జరిగిందంతా మూర్తికి చెప్పింది శ్రీనిధి."మనం ఇన్నాళ్ళు గుర్తించలేదు కానీ అమ్మలో నిజంగా ఒక గొప్ప 'ఎంటర్‌ప్రెన్యూర్' ఉంది నాన్నా. అమ్మని మన బిజినెస్‌లోకి లాగితే మన ఫర్మ్స్ అన్నీ ఎక్కడికో వెళ్ళిపోతాయి" ఆనందంగా అన్నాడు శ్రీధర్. మూర్తిగారు భార్యవంక ప్రశంసాపూర్వకంగా చూశారు.

మరుసటి రోజు శ్రీనిధి కలెక్టరాఫీసుకి బయలుదేరుతుంటే "నేనూ నీతో వస్తాను" అంది పార్వతమ్మ. "మీ ఫైలంతా క్షుణ్ణంగా చదివానమ్మా!

ఆలోచనలు బాగున్నా ఆచరణలో ఎంత వరకూ పాటిస్తారో తెలియదు. ఇలా అను కున్నవాటికెన్నో అనుమతి ఇచ్చాం. తర్వాత మాపైవారు మమ్మల్నే ప్రశ్నించే విధంగా తయారయ్యాయి. ప్రస్తుతం దీనికి అనుమతి ఇవ్వలేం" చెప్పాడు కలెక్టర్.

అతడి వయసు ముప్పయ్యేళ్ళు ఉంటుంది. చూడ్డానికి మంచివాడిలా కనిపిస్తున్నాడు. అతడ్ని చూస్తుంటే ఎక్కడో చూసినట్టుగా అనిపించింది పార్వతమ్మకి. అతడి బల్ల మీదఉన్న నేమ్‌బోర్డు చూస్తే ఆమెకా ప్రశ్నకి సమాధానం దొరికింది. "బాబూ నువ్వు 'మంచికంటి' వారి అబ్బాయివా?" అప్రయత్నంగా అడిగింది.

«హార్ట్ బీట్స్»

చలికాలపు జాగ్రత్తలు


చలికాలంలో శరీరం ఎదుర్కొనే ఇబ్బందులు నుండి బయటపడేందుకు విటమిన్లు, లవణాలు అధికంగా వుండే ఆహార పదార్థాలు తీసుకోవాలి.

బీట్‌రూట్ తీసుకోండి. పచ్చికూరలు, తాజా కాయగూరలు, ఆ ఋతువులో దొరికే ఫలాలు ఆరగించండి.


ఆ సమయంలో వచ్చే సూక్ష్మజీవుల ప్రభావం నుండి బయటపడేందుకు రోగనిరోధక వ్యవస్థ మెరుగ్గా వుండాలి. అందుకోసం ఉల్లి, వెల్లుల్లిని ఆహారంలో పెంచాలి. గొంతు సమస్యల నుండి విరుగుడికి తేనెను వాడండి.

తులసి, అల్లం టీనిసేవించి జలుబు, గొంతు నొప్పి, జ్వరాలనుండి బయట పడగలరు. బయటకెళ్ళినప్పుడు తల, చెవుల్ని కప్పివుంచుకోవాలి.

చలికాలం వ్యాయామం తప్పనిసరి. ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. నిద్ర తగినంత వుండాలి.శరీరాన్ని ప్రతి రోజూ ఆలివ్ నూనే లేదా ఆవనూనెతో మర్దన చేసుకోవటం అవసరం. ◆



Courtesy : GRUHASHOBA



Courtesy : B+ve

నిద్ర సరిగ్గా పోతున్నారా!

ఇటీవలి కాలంలో అన్ని వయసుల వారిలో నిద్ర తగ్గుతోంది. స్మార్ట్‌ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల వాడకం నిద్రను పాడుచేస్తున్నాయి.

ప్రపంచ జనాభాలో రాత్రి 10 గంటలకు పడుకుంటున్నది 10 శాతంకన్నా తక్కువ. దాదాపు 30 శాతం జనాభా 4 నుండి 6 గంటలే నిద్రిస్తున్నారు. ఆరోగ్యం పాడుచేసుకోవటానికి ఇంతకన్నా కావాల్సిందేముంది.

మెదడు అలసిపోగానే నిద్ర సంకేతాన్ని పంపుతుంది. నిద్రతో మెదడు కొత్త శక్తిని పొందుతుంది. మెదడులో నుండి అందే 'స్లోవేవ్ స్లీప్' అనేది మేలు చేసేది. దానినే దీర్ఘనిద్ర అంటాం.

'రెమ్ స్లీప్' అనేది పూర్తిస్థాయి నిద్ర కాదు. స్లోవేవ్ నిద్ర ఎంత ఎక్కువసేపు వుంటే మెదడుకు అంత విశ్రాంతి లభిస్తుంది. ప్రతిరోజూ ఒక వేళకు పడుకుని,ఒకవేళలో లేవటం ఆరోగ్యకరం. సరైన నిద్రవల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. నిన్నటి విషయాలు రేపటికి సరిగ్గా గుర్తుండాలంటే నిద్ర అవసరం.

నిద్ర సమయంలో మెదడు తన అనుభవాలను సమీక్షించి కీలకమైన వాటిని శాశ్వతంగా గుర్తుంచుకుని, చెత్తను వదిలేస్తుంది. నిద్ర పోకుండా జ్ఞాపకాలు పోతాయి.

నిద్రపోగలిగితే సృజనాత్మకత మెరుగవుతుంది. తగిన నిద్ర తర్వాత ఉత్సాహంగా పనిచేయటం అందరికీ తెలిసినదే. నిద్రవలన ఒత్తిడి తగ్గుతుంది. చిరాకు వుండదు. నిద్రతో శరీరంలోని రసాయనాల ఉత్పత్తి, వాటి ప్రవాహం సమతుల్యంలో వుంటుంది కాబట్టి నిద్రకు ప్రాధాన్యతనివ్వండి. ◆

గుండె లయ

గుండె లయబద్ధంగా కొట్టుకుంటుంది. పుట్టినప్పటినుండి మరణించే వరకు ఆ లయ తప్పకూడదు.

కాని కొన్ని కారణాలు, గుండెకే అనారోగ్యం కలిగినప్పుడు గుండె లయ తప్పుతుంది. అది కొట్టుకునే తీరులో మార్పు లేదా అతి వేగముగా కొట్టుకుంటుంది. గుండె కొట్టుకునేందుకు అవసరమయిన 'విద్యుత్ వ్యవస్థ'లో ఏర్పడే లోపంవల్ల అతివేగం లేదా అతి నెమ్మది లేదా ఒక పద్ధతి లేకుండా కొట్టుకోవచ్చు. గుండె లయ తప్పటానికి, మనిషి వయసుకు అంతగా సంబంధం వుండదు. ఏ వయసువారిలో అయినా ఆ తేడా రావచ్చు. అది గుండె దడగా కొందరిలో అనిపిస్తుంది.

ఒక్క క్షణం ఆగి మళ్ళీ ఆరంభం అయినట్టు అవుతుంది. తల తేలినట్టు, స్పృహ తప్పటం లేదా అలసట అనేవి గుండె తన గోడును చెప్పుకునే పద్ధతులు. గుండె లయ తప్పితే గుండెపోటు రావచ్చు, పక్షవాతానికి గురికావచ్చు లేదా ప్రాణమే పోవచ్చు.

ఇటువంటి తేడా గుండెలో కనిపించినప్పుడు వెంటనే వైద్యనిపుణుడిని సంప్రదించటం అవసరం.

నవీన పరికరాలతో పరీక్షించి, గుండె లయను సరిదిద్దటం లేదా లయలో లోపాలు వున్నా ఎలా జీవితం కొనసాగించవచ్చు అన్నది వైద్యులు నిర్ణయించి, వివరిస్తారు.



Courtesy : AROGYA MANGALAM

అందాల 'నిధి'





చిన్నతనం నుంచి సినిమా కలలు కంటూ పెరిగిన నిధి అగర్వాల్ రెండేళ్ళనాడు వాటిని పండించుకోగలిగింది. హైదరాబాద్‌లో పుట్టి బెంగళూరులో పెరిగిన ఈ అమ్మాయి, సినీ కల సాకారం కోసం ముంబై చేరింది.





Courtesy : FILMFARE

బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ఉన్నత విద్యావంతురాలే అయినా, ఆమె మనసు మాత్రం గ్లామర్‌తో చిక్కుముడి పడిపోయింది. ముందుగా మోడలింగ్‌తో కెరీర్ ఆరంభించిన డ్యాన్సర్. 2014లో అందాలపోటీలో పాల్గొన్నది. యాక్టింగ్ స్కూల్‌లో శిక్షణ తీసుకున్నది.

2017లో టైగర్ ష్రాఫ్‌తో కలిసి 'మున్నా మైకేల్'లో నటించి, తెరపై కనపడాలన్న కోరికను తనివితీరా తీర్చుకున్నది.

ఈ చిత్రానికి బెస్ట్ ఫీమేల్ డిబట్ అవార్డు పొందిన అందాల రాణి. తదుపరి తెలుగులో నాగచైతన్య సరసన 'సవ్యసాచి' సినిమాలో నటించింది.


మంచి విద్యార్థినే... కాని...

మంచి విద్యార్థినే... కాని... "నాలో అంతర్లీనంగా నటి కావాలన్న కోరిక ఉండేది. నేను మంచి విద్యార్థినే. కాని, మనసంతా నటన వైపు ఉండేది. నాకెప్పుడూ అసాధారణంగా వుండాలన్న భావం ఉండేది. దాన్నుంచే నటి కావాలన్న కోరిక పుట్టింది. అమ్మానాన్నల్ని ముంబయి వెళ్తానని అడగలేదు.

వెళ్తానని చెప్పాను. నా నిర్ణయం వారినేమీ ఆందోళనకు గురిచేయలేదు. ఎందుకంటే నా పట్ల వారికి అంత నమ్మకం ఉంది" అంటున్న నిధి అగర్వాల్‌లో అందాల నిధులెన్నో...వీటిని చూడతరమా...

అయినపూరి సుజాత

సీరియల్



సారీ రాకుండి

జరిగిన కథ

దివాణంలో దివాస్ నైట్ అనే కల్చరల్ ప్రోగ్రామ్‌ని ఏర్పాటు చేస్తుంది నిత్య. ఆ ప్రోగ్రామ్ సక్సెసవుతుంది. ముఖ్యంగా పిచ్చివాళ్ల డాక్టర్‌గా నాని యాక్షన్‌తో అంతా నవ్వులతో హోరెత్తిపోతుంది.

దశావతారాలు నృత్యరూపకం భక్తరామదాసు, ఛత్రపతి శివాజీ, మాయల ఫకీరువంటి కార్యక్రమాలన్నీ ఆకట్టుకుంటాయి. పెద్ద జమీందారుగారి గెటప్‌లో వచ్చిన నానీని చూసిన జయప్రభ ఉద్వేగానికి గురవుతుంది. ఇరవై ఏళ్ళ వయసులోకి వస్తాడు నాని.

సుమంత్, లతికారాణి, స్వరూప్, హరిప్రియలను ప్రేమికులుగా నాని కంటపడేటట్లు చేస్తుంది. అలాగైనా అతనిలో ప్రేమభావనలు కలుగుతాయేమోనని టెస్టింగ్ చేస్తుంది.

అలాంటి సంచలనం అతనిలో కనపడదు. నానితో ప్రేమాయణం జరపాలన్న ప్రయత్నంలో మనోజ్ఞ ఫెయిలవుతుంది. తండ్రికి ఆబ్దికం తనే పెడతానని ఆ కార్యక్రమం నాని నిర్వహించడం తల్లి జయప్రభను సంతోషానికి గురిచేస్తుంది.

అతనిలో వచ్చిన మార్పులకు నిత్య ఆశ్చర్యపోతుంది. దాదాపు ఇరవైమంది ఆడవాళ్ళ మధ్య నానీచేత పెంకులాట ఆడిస్తుంది నిత్య. ఇక జరిగేది చదవండి.

టాస్‌లో పారిజాతం టీముకి బొమ్మ వచ్చింది. "సో నానీ... మీ టీమ్ అందరూ సిద్ధంగా ఉండి పెంకులు చెల్లాచెదురు అయినప్పుడు బంతితో ఎవరో ఒకర్ని కొట్టి ఔట్ చెయ్యాలి..."

సెంటర్లో చిన్నటి వృత్తాకారపు గీత మధ్యలో పెంకుల్ని పేర్చి నిలబెట్టింది నిత్య. బంతిని పారిజాతం చేతికి అందించింది. పారిజాతం బంతి వెయ్యడానికి సిద్ధపడింది.

ఆమె టీం మెంబర్లంతా చెల్లాచెదురుగా సర్దుకున్నారు.

నానీ, అతని టీమ్ మెంబర్‌లూ పెంకులకి ఇటువైపు క్యాచ్ పట్టడానికి సిద్ధంగా నిలుచున్నారు. అంతా ఓకే అనుకున్నాక నిత్య విజిల్ ఊదింది.

పారిజాతం ఆరడుగుల వెనకనుంచి నడుచుకొచ్చి గీతమీద నిలబడి గురి చూసి బంతిని వేసింది. అది పెంకులకు తగల్లేదు. రెండో ప్రయత్నం కూడా అలాగే మిస్ ఫైర్ అయ్యింది.

బంతిని అటు పాస్ చేశాడు నాని. మూడో ప్రయత్నములో పారిజాతం సక్సెస్ అయ్యింది. పెంకులన్నీ చెల్లాచెదురయ్యాయి. క్షణాల్లో పారిజాతం గిర్రున వెనక్కితిరిగి పారిపోయింది.

నాని బంతిని అందుకుని ఆమెవైపు విసిరాడు. పారిజాతానికి తగలకుండా పక్కకి పోయింది బంతి.

నాని టీమ్‌లో మరో ఆమె పరుగెత్తుకు వెళ్ళి బంతిని దొరకపుచ్చుకుని ఇటు పాస్ చేసింది.

ఇలా మెరుపు వేగంతో బంతిని అందుకోవడం, అవుట్ చెయ్యాలని ప్రయత్నించడం-

మిస్ అవ్వడము, అవతలి టీమ్ మెంబర్లు అవకాశం దొరికినప్పుడు పెంకులు పేర్చేయడానికి ప్రయత్నించడం... ఇలా క్షణాలు పరుగులు పెడుతున్నాయి. అవతలి టీమ్‌లో మరో మెంబర్‌ని ఔట్ చేద్దామని విసిరిన బంతి మిస్ అయ్యి వేగంగా ఆ చివరికి పోయింది. ఇదే అవకాశంగా వీళ్ళు పెంకుల్ని పేర్చేస్తుంటే నానిబంతి కోసం పరిగెత్తాడు.

బంతి తలుపు సందులోంచి బయటికి పోయి తడికెలతో కట్టిన స్నానాల గదివైపు దూసుకుపోయింది. నాని అటు పరుగుతీశాడు.

ఏడు పెంకులూ పేర్చేలోపు ఔటు చెయ్యాలన్నది అతని పంతం.

ఇలా నాని బంతికోసం పరిగెత్తాడో లేదో అలా అందరూ ఆట ఆపేసి గోడ చాటునా, స్తంభంమాటునా నిలబడి నానిని వాచ్ చెయ్యసాగారు.

"ఎవరూ..?" అని స్నానాల గది లోపలనుంచి అరిచింది కోమలి. చిన్న తుండుగుడ్డ ఒంటికిచుట్టుకు స్నానంచేస్తోందామె.

"నేనే..." బయటినుంచి అరిచాడు నాని అక్కడే బంతిని వెతుకుతూ.

"ఆ బ్బాయిగారా..నేను లోపల స్నానంచేస్తున్నా"

"ఓహో అలాగా... ఈ పక్క బంతి వచ్చింది చూశావా నువ్వూ?"

"ఆ లోపలికి వచ్చింది..."

"ఏదీ? అడ్డంగా ఉన్న తడికను తోసుకుంటూ లోపలికి వచ్చేశాడు నాని. చాలీచాలని తువ్వాలు చుట్టుకుని చిన్న రాయిమీద కూర్చొని స్నానం చేస్తూ తలకి షాంపూను పెట్టుకుంటోంది కోమలి. ఆమె నునుపయిన జబ్బలూ, బలిష్టమయిన తొడలూ, నీళ్ళతో తడిసి మెరుస్తున్నాయి.

ఆ కూర్చున్న భంగిమకి ఉబికి వచ్చిన ఎద వత్తులు ఊరించేలాగా ఉన్నాయి. ఆచ్ఛాదన లేని నునుపైన వీపుమీద అక్కడక్కడా జారుతున్న

నురగ కైపెక్కించేలా కవ్విస్తోంది.

చిక్కిపోయినట్లు వున్న నడుముకి అటూ ఇటూ ఉన్న కొలతలకి ఎలాంటి కళ్ళయినా అక్కడ అతుక్కుపోతాయి. "అలా లోపలికి వచ్చేశారేంటి అబ్బాయిగారూ... నాతో ఏమన్నా పనుందా?" సగం వాల్చేసిన కళ్ళతో మత్తుగాచూస్తూ హస్కీవాయిస్‌తో అంది కోమలి.

"నాకు నీతో పనేంటి...?" అన్ని పక్కలా వెతుక్కుంటున్నాడు నాని.

చెయ్యని కోమలికి ఆ హఠాత్ చర్యతో ఝల్లుమనిపించి అతని కళ్ళల్లోకి చూసింది. అతని చూపుమాత్రం వేరే ఎక్కడో ఉంది.

అతను రెండో చేయి గోలెంమీద వేసి రెండు చేతుల సపోర్టుతో ఇటు నుంచి అటు దూకాడు-

"దొరికింది... ఇదుగో ఇక్కడ వుంది బంతి..." అని బంతిని తీసుకున్నాక మళ్ళీ ఇటువైపు దూకాడు నాని.

"అంతేనా అబ్బాయిగారూ"

"మనకి పాయింట్‌లు పోతున్నాయి... వాళ్ళని అవుట్ చెయ్యాలి..." తడిక మార్క్‌తో తలాడించింది.

పెదవి విరుస్తూ థమ్స్ డౌన్ చూపించింది కోమలి. ఇలా మొదలయిన ఏడు పెంకులాటని నాని చాలా శ్రద్ధగా ఆడుతున్నాడుగానీ, మిగతావాళ్ళకి ఇంట్రెస్టు పోయింది.

పిక్కబలుపుకీ, నడుం నునుపుకీ ఎలాంటి రియాక్షన్ లేదు. ఎంతసేపు ఆడినా బంతీ పెంకూతప్ప ఇంక వేటి మీదా నాని దృష్టిపెట్టడని అర్థమైంది.

"ఓసారి నన్ను పైనుంచి కిందవరకూ చూస్తే అప్పుడు పని పడొచ్చు..."

"నేను ఎందుకు చూడాలీ... నాకేం పన్లేదా?" పూబంతి బాహువులకింద నుంచీ చూస్తూ బంతి ఎక్కడుందా అని వెతుకుతున్నాడు. ఒక్కసారిగా ఆమె వీపుమీద చెయ్యివేశాడు.

నాని నుంచి ఆ రియాక్షన్ ఎక్స్‌పెక్ట్ తలుపు తోసుకుని రివ్వున బయటికి పరుగెత్తాడు. కోమలి లేచి నిలబడి నీరసించిన మొహంపెట్టి తడికదగ్గర నిలబడి నాని వెళ్ళినవైపు చూసింది.

ఓ గోడ వెనకనుంచి నూకరత్నం, ఇంకొంతమంది ఆడోళ్ళూ చిన్నగా సౌండ్ చేస్తూ ఇటే చూస్తున్నారు. నూకరత్నం థమ్స్ అప్ చూపించి క్వశ్చన్

"ఇది కాదుగానీ స్తంభాల ఆట ఆడదాం" అని సీన్ ఛేంజ్ అన్నట్లు ఆటని మార్చేసింది నిత్య.

"ఇది టీమ్‌లు ఆడే ఆటకాదు. ఎవరికివాళ్ళే ఆడాళ్ళందరూ కలిసి పంటలు వేసుకున్నాక చివరికి మిగిలిపోయిన వ్యక్తి దొంగ అవుతాడు. మిగిలినవాళ్ళు స్తంభాలు పట్టుకుని ఉండాలి.

అందరూ కలిసి ఒక స్తంభం దగ్గరకి రావడానికి ప్రయత్నించాలి. దొంగ ముట్టుకోవడానికి ప్రయత్నించినప్పుడల్లా ఏదో ఒక స్తంభాన్ని అంటిపెట్టుకుని ఉండాలి. లేదంటే అవుటైపోయి దొంగస్థానంలోనికి వెళ్ళాలి"

"బాగుంది... బాగుంది. ఈ ఆట ఆడదాం" నానికి సరదాగా ఉంది.



బురద జల్లవద్దు

మహిళలను హింసించేవారిపై నోరెత్తి మాట్లాడటానికి ఎంతో ధైర్యం కావాలని, కాబట్టి పబ్లిసిటీకోసమే సినీ తారలు వేధింపుల గురించి బయట పెడుతున్నారని అనొద్దని కాజల్ అగర్వాల్ హితవు పలుకుతున్నది.

"సమస్యను ఎదుర్కొంటున్న వారిని తక్కువ చేసి చూస్తూ, ఇంకా వారిపై బురదజల్లే ప్రయత్నాలు చేయవద్దు. అయినా ఇలా బురద జల్లేవారు ప్రతిచోటా ఉంటుంటారు. వారి మాటలు పట్టించుకోకుండా మన పని మనం చేసుకుంటూ ముందుకు సాగిపోవాలి" అంటున్నది.

పంటల్లో జగదీశ్వరి ఔటయ్యింది. నానితో పాటు మరో ఎనిమిది మంది ఆడవాళ్ళు స్తంభాలు పట్టుకుని ఆడుతున్నారు. ఒక స్తంభం నుంచి మరో స్తంభానికి షిఫ్ట్ అవుతున్నారు.

ఓ కళ్ళు జగదీశ్వరిని ఏమార్చుతుంటే మరొకళ్ళు స్తంభం మారుతున్నారు. దొరికినట్లే దొరికి స్తంభంతో కాంటాక్ట్ ఉన్న సంగతి చూపెడుతూ కామెడీ చేస్తున్నారు.

మొత్తానికి శ్రీలత దొరికిపోయింది. అప్పట్నించీ ఆమె ఇంకొకళ్ళని అవుట్ చేసే పనిలో పడింది.

అలా ఔటయినవాళ్ళంతా నాని మీద ఫోకస్ పెట్టినా చాలా ఏకాగ్రతతో ఆడుతున్న నాని దొరక్కుండా బాగానే తప్పించుకుంటున్నాడు.

ఈ ప్రక్రియలో అసంకల్పితంగా హత్తుకుపోవడం, చుట్టుకుపోవడం, చేతులు పెనవేసుకుపోవడం, ఒళ్ళు రాసుకుపోవడం ఇట్లాంటివి జరుగుతున్నా వాటిమీదకు నాని దృష్టి పోవడమే లేదు. అతని టార్గెట్ అంతా ఆఖరి స్తంభాన్ని చేరుకోవడం...

ఆటలో తమ పాత్ర పోషిస్తూనే ఈ టచ్చింగ్సూ, హగ్గింగ్సూ నానిని ఏమాత్రమైనా చలనం తెప్పిస్తున్నాయా అని చూడడం, ఏం ఫలితం లేకపోయే సరికి ఉస్సురనడం.

మొత్తానికి జలజాక్షి కూడా నానిని ఔట్ చెయ్యలేకపోయింది. టోటల్‌గా కో-ఆర్డినేట్ చేస్తూ మిగతా ఆడవాళ్ళు కూడా ఆఖరి స్తంభానికి చేరగలిగేలా చేశాడు నాని "హే... గెలిచాం... చివరి స్తంభాన్ని చేరుకున్నాం.."

ఓ తలుపు చాటునుంచి సైగలు చేస్తున్న నూకరత్నానికి ఆడోళ్ళంతా థమ్స్ డౌన్ చూపించారు. దాంతో ఆమె మళ్ళీ డీలా పడిపోయింది.

దేశవాళీ ఆటలతో ఇలాగే రోజులు గడుస్తున్నాయి... కొంగ్రొత్త ఆటల మిషతో నానికి ఇంట్రెస్టు కలిగించి ఆటలోకి దింపడం, అందాలను ఎరగా వెయ్యడం, అట్నుంచి ఏం రెస్పాన్సూ లేకపోవడం... ఇలా ఆడించిన ఆటలన్నీ నాని చాలా సీరియస్‌గా ఆడేస్తున్నాడే గానీ జారిన చెంగుకీ, ఊడిన హుక్కుకీ, కదిలిన కుచ్చిళ్ళకీ, ఎగిరిపోయిన లంగాకీ, పిట్లిపోయిన రైకకీ ఏమాత్రం చలించడంలేదు.

ఎదపొంగులూ, నడుం ఒంపులూ, తొడ బలుపులూ, పిక్క నునుపులూ ఎంతమాత్రం కదిలించడంలేదు.

ఈ తతంగాలు అన్నింటినీ రవళి, మంజులా ఇంకా ఆయాలూ తమ రూములలోంచి గమనిస్తున్నారు కానీ ఎలాంటి కామెంట్లూ చెయ్యడంలేదు. అలాగని వచ్చి పార్టిసిపేట్ చేద్దామనీ అనుకోవడంలేదు.

ఏదో ఒక మూమెంట్‌లో నానిలో మన్మథ చైతన్యం మొదలవుతుంది అనే ఆశతో వాళ్ళ ప్రయత్నాలని కొన సాగిస్తూనేవున్నారు.

వారాలు గడుస్తున్నాయి. మరిచిపోయిన ఆటలూ, మరపురాని ఆటలు, చిన్నతనాన్ని గుర్తుకుతెచ్చే ఆటలూ, పెద్దవాళ్ళకు గుర్తున్న ఆటలూ ఇలా అన్నీ ప్రయత్నిస్తున్నారు.

టగ్ ఆఫ్ వార్ ఆటలో నాని బలమైన గుంజుడుకి ఆడవాళ్ళంతా వెళ్ళి అతనిమీద పడ్డారు. పడినవాళ్ళకి నొప్పి మిగిలిందిగానీ అతనిలో ఎలాంటి సలపరం మొదలవలేదు.

డీఫ్ ఆట, నేలా బండా ఆట, బెచ్చాట, గుడుగుడు గుంజం, గోళీలాట, చింతపిక్కలాట, దొంగాపోలీస్ ఆట, గుంటాట, ఖోఖో ఇలా అన్ని ఆటలకి నడిం వాకిలి వేదికయింది.

ఇలా గడిచిన నెల చివరి రోజుకి చేరుకుంది.

"లా భంలేదు పిల్లా... హై డోసేజిలో డ్రగ్ ఇవ్వాల్సిందే" ఆ రోజు ఉదయాన్నే అందరూ కూర్చొని చాయ్ తాగుతూ సమాలోచన చేస్తున్నప్పుడు నూకరత్నం అంది.

పక్కనే కూర్చుని టీ తాగుతున్న నిత్యకి కొత్తగా ఆలోచనలు ఏమీ లేకపోవడంచేత ఎవరు కొత్త ఐడియాతో వచ్చినా వింటుంది.

"ఈరోజు ఎలాగయినా పిల్లాడిలో కదలిక తెప్పించాల్సిందే" నూకరత్నం తన ప్లాన్ చెప్పింది. మిగిలిన అందరూ ఈ ఆలోచనని సమర్థించారు.

నిత్యకూడా మరో దారి లేకపోవడంచేత ఓకే చెప్పింది.

ఈ తీర్మానం పర్యవసానంగా ఆ రోజు మధ్యాహ్నం నడింవాకిలి మధ్య భాగంలో గచ్చుమీద సున్నం గీతలు పడ్డాయి. ప్రస్ఫుటంగా కనపడేలా కబడ్డీ కోర్టు ఏర్పాటయ్యింది.

రిఫరీలా వ్యవహరిస్తున్న నిత్య విజిల్ ఊదుతూ అందర్నీ సమాయత్తం చేస్తుంది. స్పోర్ట్స్ సూటూ, షూలో ఉన్న ఆమె మధ్యమధ్యలో చిన్నగా వార్మప్ ఎక్సర్ సైజ్‌చేస్తూ అందర్నీ ఉత్సాహపరుస్తుంది.

అసలు కబడ్డీ ఆట ఎలా ఆడతారనేది నానికి వివరించి చెప్పిందామె "సో.. నాని ఒక టీమ్ లీడర్. అలాగే రెండో టీమ్ లీడర్ వెంకటలక్ష్మి. పుష్టిగా, బొద్దుగా ఉండే వెంకట లక్ష్మి ముందు కొచ్చి నాని పక్కనే నిలబడింది.


"ఇప్పుడు మీ ఇద్దరి టీముల్లో ఉండే ప్లేయర్స్ ఎవరు అంటే..." సానపట్టిన కత్తుల్లా ఉన్నవాళ్ళని ఆరుగురేసి చొప్పున ఇటూ అటూ సర్దింది.

"ఆడేది ఒకటే మ్యాచ్. ఎవరు గెలుస్తారోచూద్దాం" ఆట మొదలవడానికి ఇంకా పదినిమిషాలటైమ్ ఉండడంతో ప్లేయర్స్ అందరూ కాసేపు వార్మప్ ఎక్సర్‌సైజులు చేసి రెడీ అయ్యారు.

మ్యాచ్ మొదలయింది. కబడ్డీ కూతలూ మొదలయ్యాయి. రెండు పక్కల నుంచీ ఒక్కో ప్లేయరూ కూత పెట్టుకుంటూ వెళ్ళడం... పాయింటు రావడమో, లేకపోవడమో, ఏదీలేకుండా వచ్చేయడమో జరుగుతోంది.

నిత్య రిఫరీలా వ్యవహరిస్తుంది. నూకరత్నం స్కోర్ బోర్డు అప్‌డేట్ చేస్తోంది. రెండుపక్కల టీములు కూడా ప్రత్యర్థులలా హోరాహోరీగా పోరాడుతున్నప్పటికీ నానిని స్టిమ్యులేట్‌చేసే విషయంలో సైగలతో మాట్లాడడం, కళ్ళతో కమ్యూనికేట్ చేసుకోవడం చేస్తున్నారు.

నాని కూతకి వెళ్ళినప్పుడల్లా ఒకళ్ళ కంటే ఎక్కువమందిని ఔట్‌చేసుకుని వస్తున్నాడు. కానీ అటునుంచి వెంకట



మేక్ ఇన్ ఇండియా కింద ఎన్ని కొత్త ఉద్యోగాల సృష్టి జరిగిందనే సమాచారం ప్రభుత్వం దగ్గర లేదు.

-సి.ఆర్.చౌదరి, కేంద్రమంత్రి



మొండిబాకీలు ఇబ్బందిపెడుతున్నప్పటికీ అది బ్యాంకింగ్ సంక్షోభంగా మారే అవకాశం లేదు.

-వై.వి.రెడ్డి, ఆర్.బి.ఐ. మాజీ గవర్నర్

లక్ష్మి టీమ్ రైడర్ కూతకొచ్చినప్పుడు కూడా ఇటువాళ్ళు నానిమీదే ఫోకస్ పెట్టడంవల్ల ఔటయ్యే వాళ్ళు ఎక్కువై పాయింట్లు కోల్పోయారు.

ఆ విధంగా వెంకటలక్ష్మి టీమ్ స్కోరు రెండు పాయింట్‌లు ఎక్కువ ఉంది. ఇక టైమ్ చివరి నిమిషానికొచ్చినందున అది చివరి కూత.

అప్పటికి నాని టీమ్‌లోని మొత్తం అందరూ ఔట్ అయిపోగా అతను ఒక్కడూ మిగిలాడు.

కూతకోసం రెడీగా మిడ్‌లైన్‌మీద నిల్చున్నాడు. ఈసారి ఎలాగైనా నానిని రౌండప్ చేసి చుట్టుముట్టేసి కిందేసి మీదపడి ఊపిరి ఆడనంతగా బంధించి అతని మగటిమ మీద తట్టుకోలేనంత ఒత్తిడి పెట్టాలని కళ్ళతోనే మాట్లాడుకుని అందరూ డిసైడ్ అయ్యారు.

కూత పెట్టుకుంటూ మిడ్‌లైన్‌మీద నుంచి కదిలాడు నాని.

తీక్షణంగా చూస్తూ చేతులు చాపి ముందుకీ వెనక్కీ అడుగులేస్తూ సాగుతున్నాడు. కనీసం ముగ్గురినయినా అవుట్ చేసి మ్యాచ్ గెలవాలి అన్నది అతని లక్ష్యం. అతన్ని పడదోసేయాలన్నది వెంకటలక్ష్మి టీమ్ ధ్యేయం.

బాల్క్ లైన్‌దాటి వచ్చేసిన నాని కూతలో అతని కమిట్‌మెంట్ అర్థమవుతుంది. ఒడుపుకోసం చూస్తున్నారు ఇవతలివాళ్ళు. కూత బిగి పెరుగుతూంటే బోనస్ లైన్ క్రాస్ చేశాడు.

ఇక ఆలస్యం చెయ్యకుండా అతన్ని కట్టడి చెయ్యాలని డిసైడ్ అయ్యి చిన్నగా కేకపెట్టి ముందుకి ఉరికి అతని కాలికి చుట్టుకుపోయింది వెంకటలక్ష్మి. సేమ్ టైమ్‌లో మరో ప్లేయర్ రెండో కాలిని చుట్టుకుపోయి పట్టుకుంది. ఇక ఏమాత్రం చాన్స్ ఇవ్వకుండా మిగతా వాళ్ళూ చేతులనీ, నడుమునీ చుట్టుకున్నారు.

ఒకామె ఎగిరి వెనకనుంచి అతని మెడని చుట్టుకుంది. ఇక ఖచ్చితంగా నాని కదలలేడని, కిందపడిపోతాడనే ఊహతో చూస్తున్నారు.

కూతని కొనసాగిస్తూనే నాని వెనక్కి తిరిగాడు. అన్నిపక్కలా అందరూ అష్టదిగ్బంధనం చేసినట్లు బిగించేసినా శక్తిని కూడదీసుకుంటూ అడుగులు వేస్తున్నాడు. బాల్క్ లైన్ దాటి ఇవతల కొచ్చేశాడు. మరింత పట్టు బిగించాలంటూ ఒకరికొకరు చెప్పుకుంటూ అరుస్తున్నారు ఆడవాళ్ళు.

అందరినీ మోసు కుంటూ ఒక్కో అడుగు వేస్తున్నాడు నాని. అతన్నెలాగైనా పడగొట్టాలంటూ వెంకటలక్ష్మి గట్టిగా అరుస్తూ మోటివేట్ చేస్తోంది.

ఆడపట్టు బలంగా బిగుసుకు పోతుంటే ఒంట్లోని బలాన్ని కాలి పిక్కల్లోకేంద్రీకరిస్తూ అడుగులు వేస్తున్నాడు నాని. మిడ్‌లైన్ ఇంకో నాలుగు అడుగుల దూరంలో ఉందనగా పెనుకేక పెట్టి ఒకే ఒక అంగ తీసుకుని లైన్ అవతలకు గెంతాడు నాని.

ఆ దూకుడుకి ఆడాళ్ళందరూ పట్టు తప్పి చెల్లాచెదురుగా ఇవతలి కోర్టులో పడిపోయారు. నానిని పడదోద్దామనుకున్నవారంతా ఇలా మట్టికరిచారు. గెలిచాము అన్నట్లు చేతులు పైకెత్తి సింహనాదం చేశాడు నాని.

నిత్య, నూకరత్నంతోసహా ఆడవాళ్ళందరికీ నిరాశ ఆవహించింది. ఆశించిన ప్రయోజనము మిల్లీమీటరు స్థాయిలో కూడా దక్కకపోవడం తీవ్రమైన నైరాశ్యానికి గురిచేసింది.

తప్పకుండా వర్కవుట్ అవుతుందనుకున్న ఈ ప్లాన్ ఇలా ఫ్లాప్ అవడంతో నూకరత్నం చిన్నబోయింది. విజయధ్వానాలకు బదులు అక్కడ అంతా నిశ్శబ్దం అలుముకుంది.

ఓ స్తంభానికి ఆనుకుని చతికిలబడి కూర్చుంది నిత్య. నెక్స్ట్ ఏంటీ అన్నట్లు చూస్తున్నాడు నాని.

"బాబూ... చిన్నమాట..." నానిని ఉద్దేశించి మాట్లాడింది నూకరత్నం.

"నెల్లాళ్ళబట్టీ వీళ్ళందరితో ఇక్కడ ఇన్ని ఆటలు ఆడడం జరిగింది కదా... మీకు వీళ్ళల్లో ఎవరితో మళ్ళీ మళ్ళీ ఆడాలనిపిస్తుంది?"

అసలు నానిని ఏ ఒక్కరి అందచందాలైనా కాసింతైనా ఆకర్షించాయా అన్న కోణంలో వివరం తెల్సుకోవడం కోసం నూకరత్నం ఇలా అడిగింది.

తల అడ్డంగా ఊపాడు.

"ఏ ఒక్కరితోనూ ఆడాలనిపించడంలేదా?" అని రెట్టించి నానీని అడిగింది నూకరత్నం.

కాస్త ఆలోచించినట్లుగా రెండు మూడు క్షణాలు తీసుకుని అవును... ఆడాలనిపిస్తుందన్నట్లు తలూపాడు.

"ఎవరు? ఎవరు? ఎవరితో ఆడాలనిపిస్తుంది?" అడిగింది.

నూకరత్నంతోబాటు అందరూ ఉత్కంఠతో చూశారు. చుట్టూ చూస్తున్నాడు నాని. ఎవరిని చూపిస్తాడో అన్న కుతూహలం ఒకవైపు, కంగారు మరోవైపు ఆడాళ్ళందరినీ కలవరపెడుతున్నాయి. చెయ్యెత్తాడు.

చూపుడువేలుతో చూపిస్తూ చేతిని కదుపుతున్నాడు. ఎవరిదగ్గర ఆగుతుందో అన్న ఆసక్తితో అందరూ అతన్నే చూస్తున్నారు.

అతని చెయ్యి ఆగినవైపు తలతిప్పి అందరూ ఆశ్చర్యపోయారు.

తనవైపే చూపిస్తున్న నానినిచూస్తూ నివ్వెరబోయింది నిత్య. అందరూ అదే ఆశ్చర్యంలో ఉండగా నేరుగా నిత్య దగ్గరకు వచ్చాడు నాని. ఆమె చెయ్యి పట్టుకుని నిలబెట్టాడు.

ఆమెని అక్కడే ఉండనిచ్చి ఆమె రూమ్‌లోనికి వెళ్ళాడు. ఒక్క నిమిషం వ్యవధిలో బయటికొచ్చాడు. అతని చేతిలో ఫుట్‌బాల్ ఉంది. ఇప్పుడు అందరికీ అర్థమైంది, అతనెందుకు నిత్యతో ఆడాలనుకుంటున్నాడో.

మళ్ళా నిత్యదగ్గరకొచ్చి ఆమెని తనతోబాటు నడిపించుకుని తీసుకువెళ్ళాడు. నడింవాకిట్లో కార్నర్‌లో ఉన్న పిట్ దగ్గరకు నడిచాడు.

ఆమెని అక్కడ నిలబెట్టి తను వెనుతిరిగి నేరుగా ఉన్న కార్నర్ దగ్గరకి నడిచి అట్నుంచి ఇటు తిరిగాడు.

ఇప్పుడు బంతి నాని చేతిలో ఉంది. ఎదురుగా గోల్ కీపర్ స్థానంలో నిత్య ఉంది. అందరికి కూడా మేటర్ మొత్తం

గళాన్ని విప్పండి

ఎవరో, ఏంటో పేర్లు చెప్పక్కర్లేదని, కాని తమకు ఎవరినుంచి లైంగిక వేధింపులు ఎదురయ్యాయో ధైర్యంగా ముందుకు వచ్చి చెప్పాలని పిలుపు ఇచ్చింది శ్రీమతి అక్కినేని సమంత.

అలా చేయడంవల్ల గళం అందరికీ వినపడుతుందనేది ఆమె అభిప్రాయం. సమంత ఇప్పటికే మీటూ ఉద్యమాన్ని సమర్థిస్తూ సామాజిక మాధ్యమాల్లో బాగా స్పందిస్తున్నది. దీనిపై పోరాడేవారికి మద్దతు ఇవ్వడమే కాకుండా, వారి పోస్టులను రీ ట్వీట్ చేసిందికూడా.

మీటూను హేళనచేసేవారికీ ఆమె ఘాటుగా సమాధానాలు ఇస్తున్నది. ఎంతయినా సమంతలో సామాజిక చైతన్యం ఎక్కువలాగే వుంది.



క్లారిటీ వచ్చింది. ఫుట్‌బాల్ సీన్ పున రావృతం అవుతోంది. కాకపోతే అక్కడ స్థానాలు మారాయి.

సవాల్ ఇచ్చేంత కాన్ఫిడెంట్‌గా నాని నిలుచున్న తీరుని చూసి ఆనంద పడుతూనే గోల్ కీపింగ్‌కోసం చిన్నగా వుట్ వర్క్ స్టార్ట్ చేసింది.

క్రమంగా పూర్తి స్థాయి గోల్‌కీపర్ యాక్షన్లోనికి వచ్చిందామె.

ఆమె బాడీ లాంగ్వేజ్‌ని గమనిస్తూనే బంతిని జగ్లింగ్ చేస్తున్నాడు నాని. హటాత్తుగా కుడికాలుని వెనక్కి జరిపి మెరుపు వేగముతో ముందుకు కదిలించి బంతిని తన్నాడు.

గాలిని చీల్చుకుంటూ దూసుకు పోయిన బంతిని చూస్తూ అంతే షార్ప్‌గా రియాక్టయిన నిత్య ఆపేశాననుకుంది కానీ, అలా జరగ లేదు. బంతి పిట్‌లోనికి జారిపోయింది. శిలాప్రతిమల్లాగా అందరూ నిలబడి పోయిన ఆ క్షణంలో ఓ చిన్నపిల్లాడు చప్పట్లు చరిచాడు. అందరూ తేరుకుని చప్పట్ల వర్షం కురిపించారు.

అప్పుడెప్పుడో వేలాడదీసిన స్కోర్ బోర్డును చూసి నూకరత్నంవైపు తిరిగి చూశాడు నాని.

అతని మనోభావాన్ని అర్థంచేసుకున్న నూకరత్నం గబగబా నడిచి ఆ బోర్డుమీద నాని పేరుకింద ఉన్నసున్నాని చెరిపేసి ఒకటి నెంబర్ వేసింది.

మరో చిన్న కుర్రాడు వరండామీద నుంచి దూకి పిట్‌లో ఉన్న బంతిని తీసి నానికి అందించాడు.

అలా మొదలయిన ఆట గతంలో నిత్య రికార్డు చేసిన స్కోరుని నాని దాటేవరకూ కొనసాగింది.

ఒక్కోగోల్‌కీ వరండాలో జనం గోల రెట్టింపు అవుతోంది.

ఒక్క మాటకూడా మాట్లాడకుండా అతను ఆటలో గెలిచి చూపిస్తున్న పరిణతికి అందరూ ఫిదా అవుతున్నారు. ఫినిషింగ్ టచ్‌లాగా ఈసారి స్థానాలు మారారు. గోల్‌కీపర్ పొజిషన్‌లో నాని ఉన్నాడు. అతని నైపుణ్యాన్ని పూర్తిగా పరీక్షిద్దామని నిర్ణయించుకున్న నిత్య తన ఫేవరెట్ టెక్నిక్‌తో బంతిని ప్రయోగించింది. అంతే చాకచక్యంగా రియాక్ట్ అయ్యాడు నాని.

కుడి కాలితో తుళ్ళగొట్టిన బంతి పైకి లేచి రివ్వున ఎగిరి పంచవటి మేడ మీదుగా పోయింది.

మెస్మరైజ్ అయ్యిన జనం అంతా నడింవాకిట్లోనికి వచ్చేశారు.

ఈలలూ గోలలతో ఆ పరిసరాలన్నీ మార్మ్రోగాయి. నానిలో ఇంత చక్కని మార్పు రావడం నిత్యని చాలా ఆనందానికి గురిచేసింది. ఆమె చాలా గర్వంగా ఫీలవుతుంది.




పేర్లు చెప్పాలి

బుల్లితెర వెలుగు, వెండితెర రంగమ్మత్త అనసూయ అమ్మాయిలకు హితవు వాచకాలు వల్లెవేసింది.

"కెరీర్ కావాలా? నీతినియమాలు ముఖ్యమా? అనేది తేల్చుకోవాలి. రెండింటి నడుమ చాకచక్యంగా తప్పించుకోగలగాలి. నన్ను వేధించారంటూ ఈమధ్య చెపుతున్నవారి సంఖ్య పెరుగుతున్నది.

అటువంటి అమ్మాయి ఎవరు వేధించారో ధైర్యంగా పేర్లు చెప్తుంటే, మిగతావాళ్ళు జాగ్రత్తపడతారు" అంటున్నది. నిజమేగదా!

తమిళనాడు రాజకీయ డి.ఎన్.ఎ.ను మార్చని ఏ పార్టీ అయినా మాకు సమ్మతమే.
-కమల్‌హాసన్, ఎమ్.ఎన్.ఎమ్. నేత



ఈ హంగామా ఇలా సాగుతూండగానే సెల్‌ఫోన్ మోగడాన్ని గమనించి రూములోనికి నడిచింది నిత్య.

జయప్రభ మేడమ్‌నుంచి ఫోన్ అని గ్రహించి వెంటనే ఎటెండ్ అయ్యింది.
"గుడ్ ఈవినింగ్ మేడమ్"

"ఆ... నిత్యా... నీకెందుకు ఫోన్ చేశానంటే..." అటుపక్క ఎవరితోనో మాట్లాడ్డం కంప్లీట్ చేసి ఇటు మాట్లాడింది "ఇవాళ్టితో అయిదునెలలు పూర్తయ్యాయి కదా?"

"ఎస్... మేడమ్"

"ఇప్పటివరకూ నానిలో వచ్చిన ఇంప్రూవ్‌మెంట్స్ బాగా వున్నాయి. గుడ్... నీ ఎఫర్ట్స్ బాగానే పనిచేశాయి. ఇంకొక్క నెలే ఉంది. కానీ ఇంకా మేజర్ ఛేంజి నానిలో రావాలి"

"ఎస్ మేడమ్... ఈ నెలంతా ఆ పాయింట్‌మీదే ఫోకస్ చేస్తాను..."

"ఆ... అదే నేను చెప్పబోతున్నా... సో... ఇప్పటివరకూ అక్కడుండడం ఓకే. బట్ రేపట్నుంచి ఇక్కడికి షిఫ్ట్ అయిపోండి..."

"మేడమ్.. మరి..."

"నోనో... ఇంక అక్కడ పంచవటిలో ఉండడం అవసరం లేదు. రేపు ఉదయాన్నే నానిని తీసుకునివచ్చెయ్. డీటెయిల్స్ ఎవరికీ చెప్పనవసరంలేదు"

మరో మాటకి జయప్రభ అవకాశం ఇవ్వలేదు నిత్యకి.

అమ్మ చెప్పింది కాబట్టి పంచవటిని వదిలిపెట్టి శ్రీప్యాలెస్‌కి రావాల్సివచ్చిందన్న సమాధానం నానికి అంతగా సంతృప్తిపరచలేదు. కానీ అమ్మ మాటమేరకు నిత్య వ్యవహరించక తప్పదని ఊహించగలడు.

ఈ నెల్లాళ్ళలో తాను ఖచ్చితంగా నానిలో అతిముఖ్యమయిన మార్పుని తీసుకురావాలన్న సంగతి పదే పదే నిత్య మనస్సులో మెదులుతున్నా ఎలాంటి మార్గాలూ తట్టడంలేదు. అన్ని ప్రయత్నాలూ అయిపోయాయి.

ఇక ఏంచెయ్యాలనేది తోచడంలేదు. అన్ని సమయాల్లోనూ ఇదే ఆలోచన ఆమె బుర్రని తొలిచేస్తోంది.

ఏదో మూల బిడియముగా అనిపిస్తున్నా కూడా దాన్ని పూర్తిగా వదిలేసి హ్యూమన్ అనాటమీదో మొదలెట్టి అసలు శృంగారం అంటే ఏమిటి?

ఆ దృక్కోణంలో ఆడామగా మధ్య తేడాలేంటి? శృంగారంలో ఎవరి పాత్ర ఏంటి? అది ఎందుకంత తప్పనిసరి అవసరం...? ఈ టాపిక్స్‌మీద నానికి పూర్తి అవగాహన వచ్చేలా చెప్పాలని నిత్య నిర్ణయించుకుంది.

శ్రీప్యాలెస్‌కి వచ్చేయడము ఒక రకంగా మంచిదే అనుకుంది నిత్య. అతిసున్నితమయిన సబ్జెక్టు పాఠాలు అతనికి చెప్పేటప్పుడు ఇతరులెవరూ లేకపోవడమే మంచిది. ఏకాంతంలో ఈ లెసన్స్ చెప్పడం తనకీ ఇబ్బందిగా ఉండదని ఆమెకి అనిపించింది.

ఈ ఆలోచనల అనంతరం రోజూ నాలుగు గంటలపాటు కాలక్షేపము మాటలు మాట్లాడుతూనే అసలు సబ్జెక్టులోనికి టాపిక్‌ను మళ్ళిస్తూ ఇన్‌డైరెక్టుగా అతనికి బోధన చెయ్యడానికి ప్లాన్ చేసుకుంది నిత్య.

మర్నాడు ఉదయాన్నే నిత్య రూమ్ తలుపుకొట్టిలోనికొచ్చింది జయప్రభ. ఆమెని చూసి నిత్య విస్తుపోయింది.

"ఎల్లుండి నాని బర్త్ డే" లోపలికి వస్తూనే అంది జయప్రభ.

"ఇన్నేళ్ళూ నాని పుట్టినరోజు ఎప్పుడన్నది ఎవరికీ తెలీదు. నానికి ఉన్న ఆరోగ్య సమస్య కారణంగా ఎవరికీ చెప్పలేదు. అతన్ని ఎవరికీ చూపించలేదు" సడన్‌గా మేడమ్ ఎందుకు ఈ టాపిక్ మాట్లాడుతుందో నిత్యకు అర్థంకాలేదు.

"జమీందారుగారికి వారసులు లేరని తెలిసినప్పుడు చాలామంది బీరకాయ పీచు బంధువులు అందరూ వచ్చి ఇక్కడ తిష్టవేశారు"

ఇంకా ఉంది

గుండె మంట

గర్భం దాల్చాక వచ్చే సమస్యలు ఇబ్బందిపెడుతుంటాయి. సంశయాలు కలిగిస్తుంటాయి. గర్భిణీలు ఎదుర్కొనే సమస్యలలో గుండె మంట ఒకటి. జీవనశైలి, ఆహార అలవాట్లరీత్యా అనేకమంది నోటివెంట గుండెలో మంట అన్న మాట వినపడుతున్నది. కొన్ని చిన్న చిన్న ప్రయత్నాలతో ఈ ఇబ్బందిని అధిగమించవచ్చు.

జీర్ణప్రక్రియపై ఓ కప్పు టీ అనుకూల ప్రభావాన్ని చూపుతుంది. అసలు ఎందుకు ఈ మంట తలెత్తుతుంది, ఏ విధంగా పరిష్కరించుకోవాలన్న అవగాహన మనకు చాలా అవసరం.

పాలు :

పాలు ఉదరంలోని ఆమ్లాలను న్యూట్రలైజ్ చేస్తాయి. కొవ్వు, ప్రొటీన్లు మరింత ఎక్కువ ఆమ్లాల ఉత్పత్తిని ఉద్దీప్తం చేస్తాయి. కాబట్టి బాదంపాలు డెయిరీయేతర ప్రత్యామ్నాయంగా సహకరిస్తాయి.

అల్లం కొద్దిగా కలిపినా గుండె మంటను తగ్గిస్తాయి. రెండు టేబుల్ స్పూన్లు తేనెను రెండొందల మిల్లీలీటర్ల నీటిలో వేసి కొద్దిగా అల్లంవేసి, నలభైఐదు నిమిషాలు వుంచి, కప్పు గోరువెచ్చని బాదంపాలలో కొద్దిగా కలుపుకుని తాగాలి.



Courtesy : ABHIYAAN

అల్లం జీర్ణక్రియకు సహకరించే మరో అద్భుత ఔషధం. గుండె మంట నివారణలో శతాబ్దాల తరబడి దీని ఉపయోగం విరివిగా ఉంది.

టీలో అల్లం ముక్కవేసి మరగకాచి తాగితే కొన్నాళ్ళకు ఫలితం ఇట్టే కనపడుతుంది. బొప్పాయిపండు కూడా జీర్ణప్రక్రియ సాఫీగా సాగడానికి సహకరిస్తుంది. రోజుకు మూడుసార్లు కొద్దిగా పచ్చిబంగాళాదుంపరసం తాగితే ఉపశమనం కనపడుతుంది.◆

సపోర్ట్ :

గర్భందాల్చాక ప్రొజెస్టరాన్ కండరాలను లూజ్ చేస్తుంది. ఉదరంపైన గల వాల్వ్‌కూడా లూజ్ అవుతుంది. ఇది యాసిడ్‌ను లీక్ చేస్తుంటుంది.

ఉదరాన్ని లూజ్‌గా బిరడాగల సీసాగా ఊహించుకుంటే విషయం అర్థమవుతుంది. రాత్రివేళ గుండెలో మంట ఎక్కువ అవుతుంటుంది. వెడ్జ్‌పిల్లో వాడడం వల్ల అసౌకర్యం తగ్గుతుంది.

యాంటాసిడ్స్ :

గుండెలో మంటను తగ్గించడంలో రెండు రకాల మందులు వుంటాయి. యాంటాసిడ్స్ ఉదరంలోని ఆమ్లాన్ని న్యూట్రలైజ్ చేస్తాయి. ఆల్జినేట్స్ యాసిడ్ పెరగకుండా అడ్డుగా నిలుస్తాయి.

గుండెలో మంట ఉందనుకుంటూ స్వంతంగా ఏదో ఒకటి వాడేయకుండా కాబోయే అమ్మలు వైద్య సలహాతోనే మందులు వాడాలి.

చూయింగ్ గమ్ :

సెలైవా ఉత్పత్తిని పెంచడంద్వారా చూయింగ్‌గమ్ గుండె మంటనుంచి ఉపశమనాన్ని ఇస్తుంది. మింగడాన్ని ప్రోత్సహిస్తుంది.ఆల్కలైన్ ఫ్లూయిడ్స్‌తోకలసి ఇసోఫగస్‌కు పయనించి చికాకుపెట్టే ఆమ్లాలను క్లియర్ చేసి ఉదరాన్ని ఉపశమింపజేస్తాయి. పళ్ళకు హాని చేయని, షుగర్ ఫ్రీ గమ్స్ ఎంచుకోవాలి.

ప్రతి భోజనం తర్వాత ఓ ముక్క చప్పరిస్తుండాలి. కృత్రిమ రంగులు, ఫ్లేవర్లు లేదా సింథటిక్ పదార్థాలు ఏవీ ఉండకూడదు.

స్ట్రెచ్ :

చివరి మూడునెలల్లో ఎదిగే బిడ్డ ఉదరంపైన అప్పటికే మృదువుగా మారిన వాల్వ్‌పై అదనపు ఒత్తిడి పెడుతుంది. స్ట్రెచ్ చేయడంద్వారా ఎక్కువ ప్రదేశాన్ని సృష్టించుకోవచ్చునంటారు నిపుణులు.

కుర్చీలో నిటారుగా కూర్చుని, రెండు చేతులతో కుర్చీ వెనుక భాగాన్ని పట్టుకుని భుజాలు వెనక్కు జార్చాలి. నెమ్మదిగా ఊపిరి పీల్చి, వదిలేస్తుండాలి. ఇలా ఆరుసార్లు చేయాలి. తర్వాత ముంజేతుల్ని కుర్చీవెనుక ఉంచి, వెనుకవైపు పైభాగాన్ని స్ట్రెచ్ చేస్తూ, తలను రిలాక్సింగ్‌గా ముందుకు వంచాలి.

మరో ఆరుసార్లు ఊపిరి పీల్చి వదిలేయాలి.పగటి వేళ, సాయంత్రం కాని ఇలా రెండు, మూడుసార్లు చేస్తుంటే గుండెలో మంట తగ్గుతుంది.

కదిలే బొమ్మల కబుర్లు





అవునా? నిజమా?

రెండో ఇన్నింగ్ ప్రారంభించాక అమలాపాల్ చుట్టూ అల్లుకునే కబుర్లు ఎక్కువయ్యాయి. త్వరలో మరో పెళ్ళి అని కొందరంటే, రెండోపెళ్ళి అని ఇంకొందరు అంటున్నారు.

ఇదే విషయాల్ని ఆమెను కదిలిస్తే చక్రాల్లాంటి కళ్ళను చక్కగా తిప్పుతూ జవాబులిచ్చింది. "పెళ్ళి వార్తలు నావరకు రాలేదు. ఇప్పట్లో నాకు ఆ ఆలోచనేలేదు. చేసుకోవాలనిపించినప్పుడు చేసుకుంటా. ఎప్పుడో తెలియదు. ఇక, రాజకీయాల సంగతికి వస్తే, నాకైతే రాజకీయాలు అస్సలు తెలియవు. అభిమానులంతా కలసి రమ్మని కోరితే తప్పకుండా వస్తా. రాజకీయాల కబుర్లు ఓ సంఘటన వల్ల జోరందుకున్నాయి"అంటూ తేల్చేసింది. ◆

పేర్లు చెప్పలేను

ఇటు దక్షిణాదిలోనూ, అటు ఉత్తరాదిలోనూ కూడా తాను వేధింపులు ఎదుర్కొన్నానంటూ అమీరాదస్తర్ ఆరోపణల బాంబ్ వేసింది.

"అయితే వేధింపులకు గురిచేసినవారి పేర్లు చెప్పే ధైర్యం నాకు లేదు. ఎందుకంటే వాళ్ళంత పవర్‌ఫుల్. కాని, ఖచ్చితంగా ఏదోక రోజు వారి పేర్లు చెప్తాను. ఒక సినిమాలో పాట షూటింగ్‌లో ఒక నటుడు చాలా అసభ్యంగా ప్రవర్తించాడు.

చెవిలో గుసగుసలాడాడు. అతనితో మాట్లాడడం మానేస్తే, సదరు నటుడితో చనువుగా ఉండమని దర్శకుడు చెప్పేవాడు, సారీ చెప్పమని నిర్మాత సలహా ఇచ్చేవాడు. వేధింపులు తట్టుకోలేక చివరికి క్షమాపణలు చెప్పాల్సివచ్చింది.

రోజులు మారాయి. ఇకనైనా ఇవి మానండి" అంటూ ఆవేదన వ్యక్తంచేసింది అమీరాదస్తర్. ◆

అంచనాలొద్దు

'అరవింద సమేత'లో మంచి మార్కులు కొట్టేసిన పూజాహెగ్డె ఆలోచనలు, అభిరుచులు నేటి తరం అమ్మాయిలమాదిరే ఉన్నప్పటికీ, తన భావాలు మాత్రం సంప్రదాయబద్ధంగా ఉంటాయంటున్నది. "ఎప్పుడూ కూడా రూపురేఖల్ని, చేసే వృత్తులనుబట్టి మనిషిని అంచనావెయ్యకూడదు.

బయటికి ఒకరకంగా, లోపల మరో రకంగా ఉండే వాళ్ళు అనేకమంది తారసపడతారు. నావరకు నేను ఆధునికంగా కనిపిస్తానుకాని, చేసే పనులు మరొక రకంగా ఉంటాయి. నాతో ఎవరైనా రెండు రోజులు గడిపితే ఆశ్చర్యపోతారు. నేనూ ఎవరిగురించీ చూడగానే అంచనాకు రాను" అంటున్నది. ◆



వైవిధ్యం

ఈ మధ్యకాలంలో గ్లామర్ పాత్రలు వదిలేసి, త్రిష రూటుమార్చింది. హారర్ సినిమాల్లో, ప్రతికూల పాత్రలో నటించి, కొత్త టచ్ ఇచ్చింది.

ఎందుకలా అని అడిగితే, 'వైవిధ్యం' అంటూ నవ్వేస్తుందీ ఎవర్ గ్రీన్ తార.

"నేను సినిమారంగంలోకి వచ్చిన ఈ పన్నెండేళ్ళలో అనేక గ్లామరస్ పాత్రలు పోషించాను. ఈమధ్య కొన్ని లేడీ ఓరియంటెడ్ కథలూ నచ్చాయి. చేయగలనా? లేదా? అని ఒకటికి రెండుసార్లు ఆలోచించుకుని అంగీకరించా. గ్లామర్ పాత్రలు ఇంతకుముందు చేశా. ఇకపైనా చేస్తాను.

ఇప్పటిదాకా త్రిషతెరమీద అసభ్యంగా కనిపించిందన్నమాటే వినపడలేదు" అంటూ తన గురించి 'గొప్ప' టచ్‌నూ ఇచ్చి మరీ చెప్పుకున్నది. ◆

ఒక్క సినిమాతోనే

తెలుగు చిత్రసీమలోకి ప్రతి యేడాదీ అనేక మంది కొత్త తారలు దిగుమతి అవుతూనేవున్నారు కాని వారిలో గుర్తింపుపొంది నిలదొక్కుకుంటున్నది మాత్రం అతికొద్దిమందే.

ఈ యేడాది నేహాశెట్టి, మాళవికాశర్మ, శివానీ సింగ్, సిమ్రాన్ పరీంజ, సంయుక్త హెగ్డె మొదలైన వారంతా తెరపై తళుక్కుమన్నారు.

వీళ్ళెవరూ కూడా మరో తెలుగు ప్రాజెక్టు పొంద లేకపోయారు. తొలిచిత్రాల్లో వీరి పాత్రల ప్రభావం పెద్దగా లేదనే చెప్పుకోవాలి. వారు నటించిన సినిమాలూ బాక్సాఫీసు దగ్గర బోల్తాపడ్డవే.

దీంతో చిత్రనిర్మాతలు ఎప్పటికప్పుడు కొత్త వారినే వెతుక్కుంటున్నారు. కొత్త ప్రాజెక్టుల ఆఫర్లు ఇవ్వడం అనేది ముందటి సినిమా విజయంపై ఆధారపడివుంటుందని వాళ్ళు నిజాయితీగా చెపుతున్నారు కూడా. ఇలా ఒక్క సినిమాచేసి, మళ్ళీ అవకాశం రాకపోతుందా అని కొత్తతారలు ఆశగా ఎదురుచూస్తూనేవుంటున్నారు. ◆



అయ్యో! సన్నీ!


తనను నీలితారగా చూడవద్దంటూ మొదటి నుంచీ పాడే పాటనే సన్నీలియోన్ మళ్ళీ మళ్ళీ పాడాల్సివస్తున్నది.


ఓ దశతర్వాత బాలీవుడ్‌లో,టాలీవుడ్‌లో మంచి అవకాశాలు పొందింది. శాండల్‌వుడ్‌లో నటించే అవకాశాన్నీ పొందగలిగింది.

వంద కోట్ల బడ్జెట్ సినిమా కోసం సన్నీ పచ్చజెండా ఊపేసి, ఊహల్లో తేలిపోయింది కూడా.

అన్నీ బాగానే ఉన్నాయనుకుంటున్న తరుణంలో కన్నడ సోదరులకు సన్నీని తీసుకోవడం నచ్చలేదట. దీంతో చిత్రం వాయిదా పడింది.దర్శక నిర్మాతలూ ఆలోచనలో పడ్డారు.

పాపం! సన్నీ ఊహలు ఉఫ్‌మన్నాయి. "నన్ను పోర్న్‌స్టార్‌గా చూడకండి" అంటూ అభిమానులకు మరో విన్నపం తప్పలేదు. ◆





డైట్ అండ్ ఫిట్‌నెస్

బాలీవుడ్ భామ యామీగౌతమ్ తన ఆహార పానీయాల గురించి వివరించింది.

"నాకు ఉదయాన్నే లేవడం స్కూలు రోజులనుంచీ అలవాటు. వర్కింగ్‌అవుట్లను అస్సలు మిస్సవలేదు. విభిన్న వర్కవుట్లను మిళితం చేస్తాను.

ప్రతిరోజూ విభిన్నత కోరుకునే తత్వం నాది. వర్కవుట్లలోనైనా, ఆహారంలోనైనా రొటీన్లు, రెస్ట్రిక్షన్లు ఉండవు. పరోటాలు, బటర్, పెరుగు, బర్గర్లు, పిజ్జాలు అన్నీ తినేస్తా. అవకాశం ఇవ్వాలేకాని ఆరు బౌల్స్ అన్నంకూడా తింటాను. కాని, ఏదైనా తగుమాత్రం అన్న సూత్రాన్ని మరవను.తిండి ప్రియురాలినే, అంతే హార్డ్‌వర్క్‌లూ చేస్తుంటా" అంటూ దీర్ఘంగా ఏకరువుపెట్టింది యామీ గౌతమ్. ◆

భలే ఆఫర్లు

ఇప్పటిదాకా చేసిన సినిమాల్లో భారీ అందాలతో, నిలువెత్తు రూపంతో ప్రేక్షకుల హృదిలో సెగలు రగిల్చిన పూజాకుమార్ సామాజిక మాధ్యమం ధారావాహికకు సిద్ధం అయింది.

ఈ గ్లామరస్ బొమ్మ సరికొత్త రూపంలో మధ్య తరగతి మహిళగా కనపడుతుంది. దీంతోపాటు మలయాళంలో ఓ చారిత్రాత్మక సినిమాలో మోహన్‌లాల్‌తో కలసి నటించే అవకాశం పొందింది.

ఈ రెండు అవకాశాలతో పూజ ఉబ్బితబ్బిబయిపోతున్నది. "నెట్‌ఫ్లిక్స్‌కోసం సీరియల్‌లో నటిస్తున్నాను. భర్తకు దూరమైన మధ్యతరగతి మహిళగా, జీవనం కోసం కేఫ్‌లో పనిచేసే పాత్ర నాది. మలయాళంలో మోహన్‌లాల్‌తో కలసి నటిస్తున్న భారీ ప్రాజెక్టు కోసం కథ సిద్ధమైంది. ఈ రెండూ నా కెరీర్‌లో మైలు రాళ్ళవంటివి" అంటూ ఊదర గొట్టేసింది. ◆





18 కథలు విన్నా


సినిమాలు తగ్గాయంటే బూరెబుగ్గల హన్సిక అస్సలు ఒప్పుకోదు. ఇంత చిన్నవయస్సులో ఇప్పటికే యాభై సినిమాలు చేయడం ఎక్కువంటూ గొప్పలు పోతున్నది. "గత ఏడాది నేను 18 కథలు విన్నాను. కాని, వాటిలో నాలుగు సినిమాలకే ఓకే చెప్పాను.

ఇప్పటిదాకా గ్లామర్ పాత్రలే చేశానుకదా. ఇక మీదట అటువంటివాటికి దూరంగా ఉండాలనుకుంటున్నాను. కాబట్టి కొన్ని సినిమాలు వదిలేశా.

కొత్త పిల్లల దత్తత కూడా తీసుకోదలుచుకోలేదు. ఉన్నవాళ్ళకే మంచి జీవితం ఇస్తే చాలనుకుంటున్నా. పిల్లలు,వృద్ధులు, అనాథలకోసం ఓ ఆశ్రమాన్ని కడుతున్నా. ఇది నా డ్రీమ్ ప్రాజెక్టు" అంటోంది. ◆

ఎలా ఆడుతున్నాయి?

- 'అరవింద సమేత' జివ్వున ఎగసింది బాక్సాఫీస్ దగ్గర. కాని అంతలోనే కాస్త వెనక్కు తగ్గింది. ఫస్ట్ వీక్‌లో వరల్డ్ వైడ్‌గా 60 కోట్లకుపైగా వసూళ్ళు సాగించడం ఆ సినిమా స్టామినాకు నిదర్శనం. అయితే అంతమాత్రంచేత బయ్యర్లు సేఫ్ అయ్యారని చెప్పడానికి లేదు. ఇంకా మరో ముప్పైకోట్లు వస్తేతప్ప బ్రేక్ ఈవెన్ కాదు.
- 'నోటా' సినిమా పరమ డిజాస్టర్‌గా మిగిలింది. అయితే సినిమాను నిర్మాతే డైరెక్ట్‌గా విడుదల చేసుకున్నారుకాబట్టి, కష్టం నష్టం ఆయనది.
- 'దేవదాస్' సినిమా మెల్లగా బ్రేక్ ఈవెన్ దిశగా నడుస్తోంది. సినిమా మొత్తం అడ్వాన్స్‌లమీదే ఇచ్చారుకాబట్టి పెద్దగా సమస్య లేదు.
- దసరా సీజన్‌లో మరో రెండు సినిమాలు విడుదలవుతున్నాయి. అవెలా ఉంటాయో వారం దాటితే కానీ తెలియదు.



ఉరిశిక్ష తప్పించాలని ఆ యువకుల తరఫున పలు ప్రయత్నాలు చేశారు కొందరు ప్రముఖులు. కాని అవన్నీ విఫలమయ్యాయి.
శిక్షపడినవారే క్షమాభిక్ష అడగాలన్న ప్రతిపాదన వచ్చినప్పుడు రాజ్‌గురు ఉగ్రుడయ్యాడు. 'బ్రిటీష్ ప్రభుత్వాన్ని క్షమాభిక్ష అడగాల్సినంత తప్పు ఏం చేశాం!' మేము అంటూ ఎదురుప్రశ్న వేశాడు.

చివరి రోజుల్లో...

రాజ్ గురు (1908-1931)

స్వాతంత్ర్య సమరయోధుడు గాంధీజీ అంటే భారతీయులకు ప్రాణం. సైద్ధాంతికంగా ఆయన అహింసా విధానాన్ని వ్యతిరేకించిన అతివాదులు కూడా గౌరవించిన వ్యక్తిత్వం గాంధీజీ.

అటువంటి గాంధీ మహాత్మునిమీద కరాచీ నగరంలో ఒక్కసారి ఒక యువకుడు దాడికి పాల్పడ్డాడు. ఆ దాడికి కారణం ఆ యువకుడిలో వచ్చిన కోపం. ఆ కోపానికి మూలం నాడు బ్రిటీష్‌వారు భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లను ఉరితీయటం.

గాంధీ జోక్యంచేసుకునుంటే ఆ ఉరి ఆగి వుండేదన్న నమ్మకం నాటి యువతలో వుండేది. తన అహింసా సిద్ధాంతానికి అనువుగా వ్యవహరించనందున గాంధీ ఆ ఉరి ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేదు. అయినా ఆనాడు ఉరికంబం ఎక్కిన ఆ ముగ్గురు యువకులు గాంధీజీమీద తమకు ఏమాత్రం కోపం లేదనే అన్నారు. బ్రిటీష్ పోలీసు అధికారి హత్యకేసులో ఉరిశిక్ష విధించబడిన ఆ ముగ్గురిలో భగత్‌సింగ్ పేరు అందరికీ బాగా తెలుసు.

భగత్‌సింగ్‌తోపాటు అంతే వీరోచితంగా విప్లవ మార్గం ఎంచుకున్న యువకుడు రాజ్ గురుగురించి అంతగా గుర్తుపెట్టుకోలేదు సమాజం.

రాజ్ గురు మహారాష్ట్రకి చెందినవాడు. పూనా-నాసిక్ జాతీయ రహదారిమీద భీమ నదీ తీరంలో వున్న ఖేడ్ గ్రామం అతనిది. ఆగష్టు 24, 1908న పుట్టిన రాజ్ గురు ఇంగ్లీషులో చదవటం బానిసత్వం అని మాతృభాష మరాఠీని ఎంచుకున్నాడు.

బాలగంగాధర్ తిలక్ ప్రసంగం విని ఉత్తేజితుడై ఆయన దీవెనలు పొందాడు. 1919లో జరిగిన జలియన్ వాలాభాగ్ సంఘటన తర్వాత రక్తం ఉడికిపోయి స్వాతంత్ర్య పోరాటంలోకి వెళతానన్నాడు.

ఆ తర్వాత కాశీ పట్టణం చేరాడు. అక్కడ చంద్ర శేఖర్ అజాద్‌తో పరిచయం రాజ్ గురుని విప్లవ మార్గంలోకి తీసుకువెళ్ళింది.

అక్కడనుండి భగత్‌సింగ్ బృందం ప్రారంభించిన హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ ఆర్మీలో సభ్యుడయ్యాడు. నాటినుండి చివరివరకు భగత్‌సింగ్ అనుచరుడిగా నడిచినవాడు రాజ్ గురు.

1927లో సైమన్ కమిషన్ భారత్‌ని సందర్శించినప్పుడు 'సైమన్ గో బ్యాక్' నినాదంతో ప్రజలు నిరసన తెలియచేశారు. ఆ నిరసన ప్రదర్శనకు లాహోర్ నగరంలో నాయకత్వం వహిస్తున్న లాలాలజపత్ రాయ్‌మీద పోలీస్ లాఠీ విరిగింది.

ఆ గాయానికి ఆయన ఆ తర్వాత ఆసుపత్రిలో మరణించాడు. ఆ పోలీసు అధికారిని అంతమొందించి, ప్రతీకారం తీసుకునేందుకు పాల్గొన్న బృందంలో రాజ్‌గురు వున్నాడు. ఆ తర్వాత సెంట్రల్ అసెంబ్లీలో బాంబులు పేల్చిన కేసులో రాజ్‌గురు లేడు. తనకు అవకాశమివ్వలేదని భగత్‌సింగ్‌మీద అలిగాడు.

లాహోర్‌నుండి తప్పించుకుని, పోలీసులకు పట్టుబడక మహారాష్ట్రకు చేరాడు రాజ్ గురు. ఈలోగా భగత్‌సింగ్ అరెస్టు అవటం, అతని భాగస్వాములు కొందరు ప్రభుత్వానికి అనుకూలంగా మారటంతో రాజ్‌గురు పేరు పోలీసులకు తెలిసిపోయింది.

దాదాపుగా రెండేళ్ళ తర్వాత పూనాలో వున్న రాజ్ గురును 1929 సెప్టెంబర్‌లో అరెస్టుచేసి లాహోర్ తీసుకువెళ్ళారు. ముందు కోర్టులో విచారణ చేసినా అది ముందుకు సాగటంలేదని ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటుచేసి, నిందితులకు ఇవ్వాల్సిన అవకాశాన్ని సరిగ్గా ఇవ్వకుండా, వారి అభ్యంతరాలను తోసిపుచ్చుతూ రాజ్‌గురుకి ఉరిశిక్షను అక్టోబర్ 7, 1930న ఖరారు చేశారు. నిందితులు జడ్జి ఎదుటలేకుండా విధించిన శిక్ష అది.

సరిగ్గా ఆ సమయంలో జైలుకి రాజ్ గురు తల్లి వచ్చింది. ఉరిశిక్ష వార్త తెలిసి ఆమె కంగారుపడింది. కాని రాజ్‌గురుమాత్రం అమ్మా నీకిద్దరు కొడుకులు, అందులో ఒకరిని భరతమాతకు ఇచ్చావు. నీకు ఒక్కడే కొడుకు ఇప్పుడు" అంటూ నవ్వుతూ చెప్పాడు. అప్పటికి అతని వయసు 22.

ఉరిశిక్ష తప్పించాలని ఆ యువకుల తరఫున పలు ప్రయత్నాలు చేశారు కొందరు ప్రముఖులు. కాని అవన్నీ విఫలమయ్యాయి.

శిక్షపడినవారే క్షమాభిక్ష అడగాలన్న ప్రతిపాదన వచ్చినప్పుడు రాజ్‌గురు ఉగ్రుడయ్యాడు. 'బ్రిటీష్ ప్రభుత్వాన్ని క్షమాభిక్ష అడగాల్సినంత తప్పు ఏం చేశాం!' మేము అంటూ ఎదురుప్రశ్న వేశాడు.

చివరికి మేము సాధారణ నేరస్తులంకాము. మేము బ్రిటీష్ ప్రభుత్వంమీద యుద్ధంచేశాం. కాబట్టి యుద్ధ ఖైదీలం. కాబట్టి "మమ్మల్ని కాల్చి చంపండి... ఉరితీయటం కాదు" అంటూ ఉరికి మూడురోజుల ముందు ప్రదర్శించిన ధైర్యం రాజ్‌గురుది.

మార్చి 24, 1931ని ఉరి తేదీగా నిర్ణయించారు. ఆ విషయం తెలిసికూడా రాజ్ గురు ముఖంలో ఎటువంటి ఆందోళనా లేదు.

తన మిత్రులతో కలిసి గతంలో చేసుకున్న బాసలు గురించి మాట్లాడుకుంటున్నారు. జైలులో వుండగా ఒకసారి ముగ్గురూ నిరాహారదీక్ష చేశారు.

దేశమంతా వారి ఉరిగురించి అట్టుడికిపోతోంది. ఇక వీరిని ఇలాగే వుంచితే కష్టమని ఉరిని ఒకరోజు ముందుకు జరిపారు.

తమని సంకెళ్ళు లేకుండా ఉరికంబానికి తీసుకువెళ్ళమన్న కోరిక ఒక్కటే కోరారు.

సాధారణంగా ఉరి వేకువజామున తీస్తారు. కాని నిర్దేశించిన రోజుకన్నా ముందురోజు సాయంకాలమే వారిని ఉరికంబానికి నడిపించారు.

భగత్‌సింగ్‌కి కుడివైపున నడిచాడు రాజ్ గురు. 'ఇంక్విలాబ్ జిందాబాద్' నినాదంతో ఉరివేదిక ఎక్కారు. మిగిలినదంతా వేగంగా జరిగిపోయింది. జైలులో వున్న మిగిలిన ఖైదీలు తమ తమ గదుల్లోనుండే 'ఇంక్విలాబ్ జిందాబాద్', భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 'జిందాబాద్' అని అరుస్తున్నారు.

రాజ్‌గురు భగత్‌సింగ్‌తో చూపులు ఒక్కసారి కలిపాడు. ఉరితాడును ముద్దాడాడు.

పైలోకంలో కూడా ఒకరికొకరం తోడుగా వుందాం అన్నట్టుగా చూస్తూ మరోసారి 'ఇంక్విలాబ్ జిందాబాద్' అంటూ ఉరికంబానికి వేళ్ళాడారు. 23 ఏళ్ళుకూడా రాకుండా తన జీవితాన్ని దేశంకోసం అర్పించిన భరతమాత ముద్దుబిడ్డడు రాజ్ గురు.

ఈ శీర్షిక మీదే

ఉత్తమ ప్రశ్న-సమాధానం

➡ టి.భావన, కావలి

'పు'రుషుడు'కి ఎదురుతిరిగే మనస్తత్వం ఉంటుంది ఎందుకు?

ప్రతి అక్షరానికీ 'కొమ్ములు' ఉన్నందుకు.

➡ ఎమ్.రామచంద్ర, కదిరి

చే'తి వాచీ?

కాళ్ళకు పరుగుపెట్టేది.

ఉత్తమ ప్రశ్నకు ₹500
ప్రతి ప్రశ్నకు ₹300 బహుమతి

➡ పి.వి.రమణకుమార్ చిలకలూరిపేట

ముం'దుచూపుగల ఇల్లాలు?

ఇంటిమీద కాకి అరవగానే లీటర్ పాలు ఎక్కువ పోయించుకునేది.

➡ కె.ఎస్.శ్యామ్‌ప్రసాద్, విశాఖపట్నం

'డాక్టర్' కామెంట్ ప్లీజ్?

మన రోగాన్ని మనతోనే చెప్పించేవాడు.



B హ్యాపీ

"ఏ'ది సంవత్సరాల నుండి పనిచేస్తున్నా జీతం పెంచరా! మీ బాస్‌ని గట్టిగా అడగండి అని మా ఆవిడ పోరుపెడుతోంది సార్" అని గుమస్తా అడగ్గానే "నాదీ అదే సమస్య గుర్నాథం. స్టాఫ్‌కి రూపాయి పెంచినా చంపేస్తా అంటోందయ్యా మా ఆవిడ..." అని ఫైల్స్‌లోకి మునిగిపోయాడు బాస్.

"వె'య్యి అబద్ధాలు ఆడైనా ఒక పెళ్ళిచేయమన్నారు... నేను ఒక్క అబద్ధం ఆడినందుకు శిక్ష వేశారు... ఇది అన్యాయం" అరిచాడు నిందితుడు.



➡ టి.వి.రామకృష్ణ, కొత్తపేట

స'రిపెట్టుకుని సంతోషించేవాడు?

పీటమీద కూర్చుని 'పీఠాధిపతిని' అనుకునేవాడు.

➡ బి.పి.రంగారెడ్డి, కరీంనగర్

మ'నిషికి బండబూతులు ఎందుకు వస్తాయి?

నోట్లో కొండనాలుక వుంటుంది కనుక.

"ఏమిటి నువ్వాడిన అబద్ధం" అడిగాడు జైలర్.
"నాకు పెళ్ళి కాలేదని చెప్పి మరొక ఆమెను పెళ్ళాడటం" అన్నాడు.

శిక్షపడిన ఖైదీని విడుదల చేస్తూ "సంవత్సర కాలం ఇక్కడ వుండి నువ్వు నేర్చుకున్న గుణపాఠం ఏమిటి" అని అడిగాడు జైలర్. "ఏముంది సార్... బ్యాంక్ దోపిడీలకు వెళ్ళేటప్పుడు చేతికి గ్లౌస్‌ను వేసుకువెళ్ళాలని నేర్చుకున్నా సార్"

ఆఫీసులో డబ్బులు దుర్వినియోగం చేసిన నేరం ఎదుర్కొంటున్న చంద్రం లాయర్‌దగ్గరికి వెళ్ళి తన కష్టం చెప్పుకున్నాడు.
"నీకెందుకు... ఆ డబ్బుతో నువ్వు జైలుకు వెళ్ళవు సరేనా" అంటూ భరోసా ఇచ్చాడు లాయర్. కేసు అయ్యేసరికి అది నిజమైంది.ఆఫీసులో కొట్టేసిన డబ్బు లాయర్ జేబులోకి చేరింది. చంద్రం జైలుకెళ్ళాడు.

కోర్టు కాంపౌండ్‌లో వున్న క్యాంటీన్‌కి ఇద్దరు లాయర్లు వచ్చి కూర్చుని తమ ఇంటిదగ్గర నుండి తెచ్చుకున్న లంచ్ బాక్స్‌లు తెరిచి తినటం మొదలు పెట్టారు. "ఎవరి ఇళ్ళనుండి తెచ్చుకున్న తిండి వాళ్ళు ఇక్కడ తినకూడదన్న ఆ బోర్డు చూడలేదా" అన్నాడు క్యాంటీన్ కాంట్రాక్టర్ అయ్యర్.
"ఓహో... అలాగా... సరే" అని ఆ లాయర్లు ఒకరి లంచ్ బాక్స్ మరొకరు మార్చుకుని తినటం మొదలు పెట్టేసరికి అయ్యర్ నోరెళ్ళబెట్టాడు.

"ప'దండి ముందుకు... పదండి ముందుకు... పదండి తోసుకు... పదండి పైపైకి అన్నది ఎవర్రా" అడిగాడు తెలుగు మాష్టారు.
"మేము కాలేజీకి వచ్చేందుకు ఎక్కే సిటీ బస్ కండక్టర్ సార్" అన్నది విద్యార్థుల సమిష్టి సమాధానం.

"అ'దేమిటే సినిమాకు డిక్షనరీ తీసుకుని బయలుదేరావు" అన్నాడు భర్త.
"మీరు మరీనూ.... వెళ్ళేది ఇంగ్లీషు సినిమాకా... డైలాగ్‌లు అర్థంకాకపోతే ఎలా..."

"అ'దేంటిరా నీ సైన్స్ హోమ్‌వర్క్ బుక్‌లో చేతిరాత ఒకలా, సోషల్ బుక్‌లో మరోలా వుంది" అని అడిగింది టీచర్.
"సైన్స్ నాన్న చేస్తారు. సోషల్ అమ్మ చేస్తుంది మిస్" అన్నాడు విద్యార్థి.

➡ ఎన్.ఎస్.చంద్రబోస్, విశాఖపట్నం

'మన గురించి' మనకంటే ఎక్కువ తెలిసిన వారు?

ఇరుగు-పొరుగు.

➡ ఎ.అశోక్‌కుమార్, హైదరాబాద్

సై'నికుడు కామెంట్ ప్లీజ్?

యుద్ధానికి 'సై' అనేవాడు.

నిరంతరం వెలిగే సూర్యుడిని చూసి చీకటి భయపడుతుంది. నిరంతరం శ్రమించేవాణ్ణి చూసి ఓటమి భయపడుతుంది.

kerala
God's Own Country

It's time for

KERALA.

It's time to say goodbye to routines.
It's time to seek new perspectives
and discover breathtaking vistas.
Come, right away.

STARK.Tvm.8660

keralatourism.org

SWATI SAPARIVARA PATRIKA PRINTED AT ANIL SWATI PRESS AUTONAGAR VIJAYAWADA
RNI 38008 / 1984 REGD NO.VJ / 025 / 2018-20

VBJలో దీపావళి



₹75 /గ్రాము
బంగారు ఆభరణాల
పై తగ్గింపు*

₹50 అదనం /గ్రాము
పాత బంగారు ఆభరణాల
మార్పిడి పై*

7.5%
వజ్రాల
పై తగ్గింపు

3%
సాలిటేర్‌ల
పై తగ్గింపు

అక్టోబర్ 19 నుంచి నవంబర్ 7 వరకు

VBJ®
SINCE 1900
VUMMIDI BANGARU JEWELLERS

చెన్నై: రాణి సీతై హాల్, 603, అణ్ణా సాలై | 044 490 333 00 • AB 149, 3వ మెయిన్ రోడ్డు, అణ్ణా నగర్ | 044 428 886 00
బెంగళూరు: 33వ క్రాస్, 4వ బ్లాక్, జయనగర్ | 080 464 450 00 vummidi.com • vummidisilverware.com

*నియమ, నిబంధనలు వర్తిస్తాయి